

# సుమతి


అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-07-2025 సంపుటి -3 జులై సంచిక-5 రూ.25/-










# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)

## తెలుగు సాహితీ జగత్తులో

## అనతి కాలంలోనే ధ్రువతారగా సుమతి ని నిలిపినందుకు

## ధన్యవాదాలు తెలుపుతూ

\- ఎడిటోరియల్ బోర్డ్


## సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన

సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి

కవర్ పేజి కలర్ :రూ.5000/-

కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-

లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-

లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-


ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు

మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది.



## సుమతి పరివారం


# సుమతి

మాసపత్రిక

సంపుటి :3 సంచిక:5

జూలై 2025

సంపాదకురాలు
అవుతు శ్రీవిద్య

సహ సంపాదకురాలు
జి .జ్ఞానిక

ముఖచిత్రం
మోక్ష

గ్రాఫిక్స్
జ్ఞానిక

చందా వివరాలు

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు

రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

ప్రచురణ
సుమతి పబ్లికేషన్స్
(RC NO.:538/2006)

హౌస్ నం :26 –46 –79

వేణుగోపాల నగర్ ,గుంటూరు ,ఆంధ్రప్రదేశ్


# సంపాదకీయం

మనకు తెలియని విషయాన్ని తెలియబరిచే వ్యక్తిని 'గురువు' అంటారు. కేవలం మనుషులే కాదు ఒక్కోసారి ఒక సంఘటన, పశువులు, పక్షులు, కొండలు, గుట్టలు కూడా మన సమస్యకు పరిష్కారాన్ని సూచించవచ్చు. బాగా పరిశీలిస్తే అందరి అనుభవంలో ఇలాంటి సందర్భాలు కచ్చితంగా ఉంటాయి. కాబట్టి ప్రకృతి కూడా మనకు గురువే. కొన్ని సందర్భాల్లో మన మనసు చెప్పింది వినకుండా ప్రలోభాలకు లోనవుతాం. చుట్టూ ఉన్న పరిస్థితులు మనసుని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. నేటి ప్రపంచాన్నే చూడండి. అగ్రరాజ్యంగా గొప్పలు చెప్పుకుంటున్న అమెరికా ప్రపంచంపై ఆధిపత్యం కోసం తహతహలాడుతోంది. తనను ప్రశ్నించే దేశాలపై యుద్ధాలకు పాల్పడుతోంది. అలాంటి దేశానికి మన పాలకులు జీ హుజూర్ అంటున్నారు. 'ఏ మాటల వెనుక ఎవరి ప్రయోజనం దాగి వుందో తెలుసుకోలేనంత కాలం మళ్లీ మళ్లీ మోసుపోతూనే ఉంటాము' అంటారు చే గువేర. కనక ఏదైనా సరే మన మనసుతో ఆలోచించాలి. ప్రలోభాలకు గురికాకూడదు. ఏదేమైనా మనలోనే ఉండి మనను నడిపించే, మనసు చెప్పినట్లే సమస్యకు పరిష్కారాన్ని, ప్రశ్నకు జవాబును తెలుసుకుంటే మనం మనంగా బతకలగుతాం.

సుమతి

## సుమతి – సుభాషితాలు

మనసును మించిన శత్రువు లేదు

మెదడును మించిన మిత్రుడు లేదు

## లోపలి పేజీలలో....

# ఈ నెల సాహితి సుమాలు...

### ఫీచర్స్ అందరి కోసం


5 ముఖచిత్ర కథ
7 ఈ నెల కవిత
8 నడుస్తున్న చరిత్ర
9 అంతర్నేత్రం
33 కార్టూన్స్
39 ధారావాహిక
53 జీవన చిత్రాలు
60 నాలుగో కోతి
62 సెటైర్
64 యాత్ర
87
89 నమ్మకాలూ –నిజాలు
93 కరెంట్ అఫైర్స్
97 అవగాహన
99 యువతా తెలుసుకో
101 భేతాళ భారతం
103 మన కథానాయకులు
105 కార్టూన్స్ పేజి
106 వార్తల్లో వ్యక్తి
115 చదవాల్సిన పుస్తకం
119 చూడాల్సిన సినిమా
121 క్రాస్ రోడ్స్ కబుర్లు
124 మన పురాణాలు
127 వాల్ పోస్టర్
129 వెబ్ పోస్టర్
144 ధర్మసందేహాలు
145 సైన్స్ కథలు
147 సృజన
148 పిల్లలు పిడుగులు
149 రాశి ఫలాలు


### సీరియల్స్


14 పంచవటి( కామెడి సీరియల్ )
42 రక్షకుడు (క్రైం సీరియల్ )
47 బాబా బాబా బ్లాక్ షీప్ ( సీరియల్ )
51 యూనివర్సిటీ
55 ఓడిన గెలుపు
108 ఆమె ఎవరు (క్రైం సీరియల్ )
1 32 పది లేచిన కెరటం


### కథలు


19 ఓ అందమైన పనిమనిషి
27 కుక్కతోక
34 గురువింద
67 గడసరి కోడలు
74 హమ్మయ్య గండం గడిచింది
79 మైనస్ 2
83 ఫేక్ నంబర్
137 మోనాలిస


### కవితలు


18 ఎనిమిదో వింత
26 ఆమె మాటలు


★★★

# బోనాలు



తెలుగులో బోనం అంటే భోజనం, అమ్మవారికి ఇచ్చే నైవేద్యాలలో ఒకటి. ప్రతి సంవత్సరం, భక్తులు నృత్యాలు మరియు ఆచారాలతో అమ్మవారిని పూజిస్తారు మరియు గౌరవిస్తారు.ఈ పండుగ సందర్భంగా బోనాలను కుండలో వండుతారు. కుండ స్త్రీ గర్భానికి సంకేతం. పూర్వ కాలంలో గర్భస్థ శిశువులు, చిన్న పిల్లల మరణాలు బాగా అధికంగా ఉండేవి. ఈ నేపథ్యంలో రుతు మార్పిడి కాలంలో ప్రబలే అంటువ్యాధులు, జబ్బుల నుంచి పిల్లలను, కుటుంబాలను, గ్రామాలను కాపాడాలని గ్రామ దేవతలను వేడుకుంటూ బోనాలు నిర్వహించేవారు. ఈ బోనాల్లో వాడే వేప ఆకులు, పసుపు సూక్ష్మక్రిముల నాశినిగా పనిచేస్తాయి.

ఈ అందమైన పండుగను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది. బోనాలు 2025 పండుగ జూన్ 29న ప్రారంభమై జూలై 20, 2025న ముగుస్తుంది. తెలంగాణలో ఆషాఢ మాసం వచ్చిందంటే చాలు బోనాల పండుగ సందడి మొదలవుతుంది. పల్లె, పట్నం అని తేడా లేకుండా ఆషాఢ బోనాలు వేడుకగా జరుగుతాయి. పండుగ రోజున గ్రామ దేవతలైన ఎల్లమ్మ, పోచమ్మ, పోతరాజు వేషాలు, శివసత్తులు, డప్పుల చప్పుళ్లు వంటివి ఎటు చూసిన కనిపిస్తాయి. అసలు ఈ బోనాలు అనే మాట ఎత్తగానే మొదట గుర్తొచ్చేది మాత్రం పురాతన చరిత్ర కలిగిన హైదరాబాద్ బోనాలే. ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తుంది.
ఈ బోనాల పండగకు హైదరాబాద్ నగరం ప్రతీకగా మారింది. ఈ హైదరాబాద్ ఆషాఢ మాస బోనాల వెనుక శతాబ్దాల చరిత్ర ఉంది. 1813 ఆ ప్రాంతంలో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో ప్లేగు వ్యాధి సోకి విపరీతంగా మరణాలు సంభవించాయట. ఆ సమయంలో మధ్యప్రదేశ్ లోని ఉజ్జయినిలో విధుల నిర్వహణకు వెళ్లిన హైదరాబాద్ సైనిక దళం ఉజ్జయినిలోని మహాంకాళిని ప్రార్థించిందట.

అక్కడి నుంచి తిరిగొచ్చాక ఉజ్జయిని దేవత విగ్రహాన్ని ఏర్పాటు చేసి బోనాలు సమర్పించడంతో.. ప్లేగు వ్యాధి తగ్గిపోయిందని భక్తులు ఇప్పటికీ నమ్ముతారు. మహిళలు మట్టి లేదా ఇత్తడి పాత్రలో పాలు, బెల్లంతో బోనం (వరి అన్నం) వండుతారు. ఈ పాత్రలను వేప ఆకులు, పసుపుతో అలంకరిస్తారు. ఆ తర్వాత ఈ పాత్రలను తలపై మోసుకెళ్లి ఆలయం వద్ద ఉన్న అమ్మవారికి గాజులు, చీరలతో సహా బోనం సమర్పిస్తారు .బోనం అంటే భోజనం అని అర్థమట. భోజనం అనే పదానికి వికృతి రూపమే ఈ బోనమ్ లేదా బోనం. ఈ పండుగ సందర్భంగా కొత్త మట్టి కుండల్లో మహిళలు బోనం (వరి అన్నం) వండుతారు. అంటే తల్లిదండ్రులు కూతురు ఇంటికి వచ్చినప్పుడు ప్రేమగా భోజనం పెట్టినట్లు, ఆషాఢ మాసంలో పుట్టింటికి వచ్చే అమ్మవారికి భక్తులు ప్రేమతో సమర్పించే నైవేద్యం అని అర్థం. గ్రామ దేవతలను పూజించే సంప్రదాయం ఈ పండుగ సందర్భంగా కనిపిస్తుంది. సాధారణంగా మనం గమనిస్తే.. ప్రతి ఊరుకి ఒక రక్షక దేవత ఉంటుంది. ఎల్లమ్మ, గంగమ్మ, పోలేరమ్మ, పోశమ్మ, అంకమ్మ, మైసమ్మ, దుర్గమ్మ, అంకాలమ్మ, నూకాలమ్మ, మావురమ్మ, సారమ్మ ఇలా ఆయా ప్రాంతతాలను బట్టి వారి గ్రామ దేవతలకు జాతరలు చేయడం మనం గమనిస్తూ ఉంటాం. తెలంగాణలో బోనాల పండుగ కేవలం ఆషాఢ మాసంకే పరిమితం కాలేదు.



పలు సందర్భాల్లో వేర్వేరు రకాల బోనాల నిర్వహణ ఇక్కడ కనిపిస్తుంది. కుండలో బోనం వండి దేవతలకు నైవేద్యం పెట్టే సంప్రదాయం ఉంది. పంటలు బాగా పండాలని, ఆరోగ్యాలు బాగుండాలని ప్రకృతికి తెలిపే ఒక రకమైన కృతజ్ఞతాభావం. ఈ బోనాలు పండుగలో మహిళలదే కీలక పాత్ర. ఈ పండుగలోని ఆచార, సంప్రదాయాలు మహిళ కేంద్రంగా ఉంటాయి. వర్షాకాలం ప్రారంభంలో వచ్చే వ్యాధులను అరికట్టేలా కొన్ని ఆరోగ్య సూత్రాలు కూడా ఈ పండుగలో దాగి ఉన్నాయనేది జానపద చరిత్రకారుల అభిప్రాయం.
లష్కర్ బోనాలంటే..ఒకప్పుడు సికింద్రాబాద్ ప్రాంతం బ్రిటీష్ సైనిక స్థావరంగా ఉండేది. ఈ ప్రాంతాన్ని లష్కర్ అని పిలిచేవారు. దీంతో అక్కడ ఇప్పటికీ లష్కర్ బోనాలు అనే మాట వినిపిస్తూ ఉంటుంది. అయితే.. ఆషాఢ మాసం మొదటి ఆదివారం గోల్కొండ కోటలో బోనాలు పండుగ ప్రారంభమై.. లాల్ దర్వాజ సింహ వాహిని బోనాలతో ఈ బోనాలు ఉత్సవం ముగుస్తుంది.

# నిరీక్షణ

గుంటూరు శేషేంద్రశర్మ

వలమాన జ్వలమాన జీవన వనీ
వాసంత వేశంతమౌ
యెలబ్రాయమ్ముననున్న నన్ గని కళా
హేలా మనోవీధులన్
గల కంఠమ్ములు కూయగా తనువులం గై
పెక్కగా భామినీ
కలభంబుల్ శలభంబులాయె విలసత్
కామానల జ్వాలకున్.
అధర మధూళిధారలకు
ఆసలు మోసులువారి నన్నురో
కుధర యుగాగ్రభాగముల
గ్రుమ్మినవారలెగాని, నా మనో
మధుర లతాలవాలముల
మంజుల భావ తుషారపూర వా
క్సుధలను గ్రుమ్మరించు సుమ
కోమల ప్రేమ లభింపదక్కటా.
కోవెలవంటి నా హృదయ
కుంజములో చెలువారు మవ్వపుం
జీవన మాధురీ రుచులు
చిందరవందర చేయువారె నా
త్రోవల దారసిల్లి రొక
తూలిక పోలిక భావరేఖకుం
దావలమైన ప్రేమమయి
తార లభింపకపోయె నక్కటా.

సురుచిర ప్రేమకై యెదురు
చూచి విశాల ప్రపంచవీధులం
దరిగిన జోళ్ళతో దిరిగి
అర్రులుజాచి వృథా నిరీక్షయై
చిరిగిన నావవోలె దరి
జేరక యూరక సాగరమ్మునం
దొరిగెదనో విలాస మధు
రోహల మేడగ కూలిపోదునో.
ప్రేమ సుధారసమ్మునకు
భిక్షువునై ఫలితమ్ములేక నన్
గామ పిపాస పైకొనగ
గైకొనినాడ మదాంధ సింధురో
ద్దామల భామలన్, హృదయ
ధామ కళల్ శిథిలమ్ములాయె, నా
కోమల భావ సంపదలు
కోల్పడియెన్, బశువైతి నక్కటా.
ఓ పరమేశ్వరా! ఒక మ
హోజ్జ్వల ప్రేమ రసైకరాశినిం
జూపవు ఈ భయంకర ప
శుత్వము నాపవు గాంగనిర్ఝరీ
దీపిత శీత శృంగముల
దేలెడు వాయు తరంగడోలలం
దూపవు నా నిరీక్ష కెపు
డోయి సమాప్తము లోకరక్షకా!

# నడుస్తున్న చరిత్ర




భారత రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి చైనా. నిరుడు చైనాతో భారత్ ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు రూ. 10 లక్షల కోట్లకు చేరింది.భారత్ ముఖ్యంగా అరుదైన భూఖనిజాల(రేర్ ఎర్త్ మినరల్స్) కోసం చైనాపై ఆధారపడుతోంది.ఇలాంటి పరిస్థితుల్లో ఆర్థిక సంబంధాలను పెంపొందించుకోవడానికి సరిహద్దు ప్రాంతాలలో శాంతి చాలా అవసరం.

భారత్, చైనా మధ్య ప్రధాన సమస్య వారి 3,440 కిలోమీటర్ల సరిహద్దు. కొన్నిచోట్ల ఇది స్పష్టంగా గుర్తించలేదు. నదులు, సరస్సులు, మంచు కారణంగా కొన్ని ప్రాంతాలలో సరిహద్దు మారుతుంటుంది, దీనివల్ల రెండు దేశాల సైనికుల మధ్య ఘర్షణలు తలెత్తిన సందర్భాలున్నాయి. 2020 జూన్‌లో లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్, చైనా సైనికులు ఘర్షణ పడిన తర్వాత రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. 1975 తర్వాత ఈ రెండు దేశాల మధ్య సైనికులు ప్రాణాలు పోయినంతటి తీవ్ర పోరాటం ఇదే. ఈ ఘటనలో కనీసం ఇరవై మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికులు మరణించారు. అప్పటి నుంచి, రెండు వైపులా సైనిక ప్రతిష్టంభనలు నెలకొన్నాయి.కానీ, ఇప్పుడు వారు మాట్లాడుకోవడానికి, కలిసి పనిచేయడానికి సుముఖంగా ఉన్నట్లు కనిపిస్తోంది.

నిరుడు లద్దాఖ్ ప్రాంతంలో కొన్ని ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి భారత్, చైనాలు అంగీకరించాయి. రెండు దేశాల మధ్య డైరెక్ట్ ఫ్లైట్ సర్వీసులను జనవరిలో తిరిగి

ప్రారంభించారు, వీసా ఆంక్షలను సడలించారు. ఆరేళ్ల తర్వాత భారత యాత్రికులకు టిబెట్ అటానమస్ రీజియన్‌లోని 'పవిత్ర కైలాశ పర్వతం', సరస్సును సందర్శించడానికి అనుమతులు లభించాయి.

చైనా ఎక్కువగా తైవాన్‌పైనే దృష్టి పెడుతోంది, కాబట్టి ప్రస్తుతానికి ఉమ్మడి హిమాలయ సరిహద్దులో భారత్‌తో శాంతిని కోరుకుంటోంది. కానీ, తమ ఎదుగుదలను అడ్డుకోవడానికి అమెరికా, పాశ్చాత్య దేశాలు ఇండియాను ఉపయోగిస్తున్నాయని చైనా అనుమానిస్తోంది. కాబట్టి, సరిహద్దు వద్ద శాంతితో పాటు భారత్ విషయంలో ఇతర అంశాలలోనూ మెరుగుదల కోరుకుంటోంది చైనా. భారతదేశంతో వాణిజ్యాన్ని పెంచుకోవాలని, ఎక్కువ పెట్టుబడులు పెట్టాలని, తమ కార్మికులు, ఇంజినీర్లపై వీసా నిషేధాలను ఎత్తివేయాలని చైనా ఆశిస్తోంది (2020 సరిహద్దు ఘర్షణ తర్వాత, భద్రతా కారణాల దృష్ట్యా భారత్ అనేక చైనీస్ యాప్‌లను నిషేధించింది, చైనా పెట్టుబడులను పరిమితం చేసింది).

ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండో పదవీకాలం ప్రారంభమైన తర్వాత భౌగోళిక రాజకీయ మార్పులు కూడా భారతదేశాన్ని చైనాతో దగ్గరయ్యేలా చేశాయి. 2025 మే నెలలో పాకిస్తాన్‌తో జరిగిన సరిహద్దు ఘర్షణ సమయంలో చైనా, పాకిస్తాన్ ఎంత దగ్గరగా పనిచేస్తున్నాయో భారత్ చూసింది. ఈ పోరాటంలో చైనా యుద్ధ విమానాలు, క్షిపణులు, రక్షణ వ్యవస్థలను పాకిస్తాన్ ఉపయోగించింది.

ఇక ఘర్షణ తర్వాత కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించడంలో సహాయం చేశానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించుకున్నారు. ఇది ఇండియాను ఇబ్బంది పెట్టింది. కాల్పుల విరమణ చర్చలను నేరుగా నిర్వహించామని, మరెవరి ప్రమేయమూ లేదని భారత్ బదులిచ్చింది. తరువాత పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్‌ను ట్రంప్ వైట్‌హౌస్‌లో భోజనానికి ఆహ్వానించారు. ఈ చర్య దిల్లీని మరింత కలవరపెట్టింది.అదే సమయంలో, అమెరికా, భారత్‌లు వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ఆగస్టు 1 నాటికి ఎటువంటి ఒప్పందం కుదరకపోతే సుంకాలు విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు కూడా.

పెరుగుతున్న చైనా శక్తిని ఎదుర్కోవడానికి భారత్‌ను అమెరికా కీలక భాగస్వామిగా చూస్తోందని వ్యూహాత్మక నిపుణులు అంటున్నారు. కానీ, ట్రంప్ అనూహ్య చర్యల కారణంగా, భవిష్యత్తులో చైనాతో వివాదం తలెత్తితే

# నడుస్తున్న చరిత్ర

అమెరికా నుంచి లభించే మద్దతుపై భారత్ ఇప్పుడు సందేహిస్తోందని తెలిపారు.

ఇక ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత అమెరికా, భారత్, జపాన్, ఆస్ట్రేలియాతో కూడిన క్వాడ్ గ్రూప్ కూడా అంత చురుగ్గా లేదు.

అదే సమయంలో, ఎస్సీఓ, బ్రిక్స్ వంటి ఇతర అంతర్జాతీయ గ్రూపులలో చైనా మరింత ప్రభావం చూపుతోందని భారత మాజీ దౌత్యవేత్త ఫుంచోక్ స్టోబ్డాన్ అభిప్రాయపడ్డారు. భారత్ తన సంబంధాలను బ్యాలన్స్ చేసుకోవడానికి ప్రయత్నిస్తోందని కానీ, దేశీయ రాజకీయ కారణాల వల్ల చైనాకు ఎక్కువగా లొంగిపోవాలని కోరుకోవడం లేదని స్టోబ్డాన్ అభిప్రాయపడ్డారు.

కాగా, రష్యాను కూడా భారత్ నిశితంగా గమనిస్తోంది. తన చిరకాల మిత్రుడు, ప్రధాన ఆయుధ సరఫరాదారు అయిన రష్యా.. యుక్రెయిన్ యుద్ధం కారణంగా చైనాకు దగ్గరైంది. మాస్కోపై పాశ్చాత్య దేశాల ఆంక్షలతో, రష్యా ఇప్పుడు ఇంధన అమ్మకాలు, దిగుమతులు, పెట్టుబడుల కోసం చైనాపై ఆధారపడుతోంది. ఈ మార్పు భవిష్యత్తులో భారత్–చైనా వివాదంలో రష్యా ఎక్కడ నిలబడుతుందో అని దిల్లీని భయపెడుతోంది.

చైనా తన ఎగుమతులపై ఆధారపడిన దేశాలపై



ఒత్తిడి తీసుకురావడానికి దాని పారిశ్రామిక శక్తిని ఉపయోగిస్తోంది, భారత్ ఆ ప్రభావాన్ని అనుభవిస్తోంది. చైనా తన దిగుమతులపై ఏప్రిల్ నుంచి ఆంక్షలు విధించింది, కంపెనీలు అనుమతులు పొందాలని సూచించింది.చైనా ఆంక్షలతో ఉత్పత్తి మందగించవచ్చని భారత ఆటోమొబైల్ ఇండస్ట్రీ హెచ్చరించింది. దీనికి ప్రతిస్పందనగా, చైనాతో చర్చలు జరుపుతున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. చైనా తన వాణిజ్యాన్ని పెంచుకోవాలనుకున్నప్పటికీ, భారతదేశంతో తన సరిహద్దు వివాదాలపై వెనక్కి తగ్గడంలేదు. భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్‌ను "దక్షిణ టిబెట్" అని పిలుస్తూ చైనా తన వాదనను పెంచుతోంది.


కాగా, అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో పూర్తి భాగమని దిల్లీ నొక్కి చెబుతోంది, ఇక్కడి ప్రజలు స్వేచ్ఛగా ఎన్నికల్లో ఓటు వేస్తారని అంటోంది.

ఈ నేపథ్యంలో "చైనా, భారత్ సార్వభౌమాధికార భావనను వదులుకోకపోతే, వారు ఎప్పటికీ పోరాడుతూనే ఉంటారు" అని షాంఘైలోని ఫుడాన్ విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ షెన్ డింగ్లీ బీబీసీకి చెప్పారు.

అరుణాచల్ ప్రదేశ్‌పై వారు ఒక ఒప్పందానికి రాగలిగితే, రెండు దేశాలు శాశ్వత శాంతిని పొందుతాయని షెన్ అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతానికి, తమ ప్రాదేశిక వివాదాన్ని సమీప భవిష్యత్తులో పరిష్కరించలేమని దిల్లీ, బీజింగ్ రెండింటికి తెలుసు. బదులుగా, ప్రపంచంలోని శక్తిమంతమైన ఇతర దేశాలపై ఆధారపడకుండా ఆచరణాత్మకమైన పని సంబంధాన్ని నిర్మించుకోవడానికి, సంఘర్షణను నివారించడానికి రెండు దేశాలు ప్రయత్నిస్తున్నాయి.

★★★★



# అంతర్నేత్రం





## సర్వం నీలోనే ఉన్నాయి ..!

గౌతముడు పతంజలి మహర్షి తరువాత వచ్చిన వాడే కానీ, అప్పటికి ఇంకా ఎన్నో విధానాలు ఉన్నాయి. ఆయన ఒక విద్యాశాల నుండి మరొక విద్యాశాలకు వెళుతూ ఎనిమిది రకాల సమాధి స్థితులను అభ్యసించాడు. ఆయనకు ఇవన్నీ ఎంతో అందమైన అనుభూతులుగా ఉన్నాయి. కానీ, అవి ఆయనకు ముక్తిని కలిగించలేదు. ఇలాంటి పరిస్థితిలో ఆయన ఒక 'సమానా'గా నడవడం మొదలు పెట్టాడు. ఇది ఎలాంటి సాధన అంటే వీళ్ళు ఎవరిని భోజనం కోసం కూడా అడగకుండా నడుస్తూ ఉంటారు. వాళ్లు ఆహారాన్ని వెతుక్కుంటూ వెళ్ళరు, ఎందుకంటే వాళ్ళు మనుగడ యొక్క ప్రాథమిక అంశాన్ని గెలవాలనుకుంటారు. సర్వం తనలోనే ఉన్నాయన్న జ్ఞానం కలిగినప్పుడు, వెతికేందుకు ఎక్కడికీ వెళ్లాల్సిన పనిలేదు అని తెలియగానే ఆయనకు తరువాతి అడుగు, ఆ తరువాతి అడుగు తీసుకోవడానికి ఉన్నపళంగా శక్తి వచ్చింది. ఆయన నదిని దాటి ప్రస్తుతం ఎంతో ప్రసిద్ధమైన బోధి చెట్టు కింద కూర్చున్నాడు. ఆ రోజు పౌర్ణమి. ఆయన అక్కడ ఎంతో దృఢనిశ్చయంతో కూర్చున్నాడు "అయితే నేను నా అస్తిత్వం యొక్క మూలాలను ఇప్పుడు

తెలుసుకోవాలి, లేదంటే ఇక్కడే కూర్చుని, ఉన్న పళంగానే మరణిస్తాను. అంతే, నాకు అది తెలిసేంతవరకు కళ్ళు తెరవను!" అని.

ఒకసారి ఆయన ఈ దృఢనిశ్చయం చేసిన తరువాత, మీలో ఉన్నది మీకు తెలియడానికి ఒక క్షణం చాలు. జ్ఞానోదయం కోసం మీరు ప్రత్యేకించి ఏదీ చేయవలసిన పని లేదని ఆయన గుర్తించినప్పుడు ఆయనకు పూర్తి ఆత్మజ్ఞానం కలిగింది. నిండు చంద్రుడు మెరిసిపోతున్నాడు. ఆయన ఎన్నో ఏళ్లుగా సరిగ్గా భోజనం చేయలేదు. ఆయన నాలుగు సంవత్సరాలుగా 'సమాన' గా ఉన్నాడు. ఆయన వద్దకు అయిదుగురు శిష్యులు చేరారు. వీళ్ళు ఇన్నాళ్ళూ ఏమనుకున్నారంటే, "ఈయన అసలైన వాడు. ఎందుకంటే ఆయన భోజనం చేయడు, కఠినంగా ఉంటాడు" అని. ఇప్పుడు ఆయనని ఏదో పారవశ్య

> సర్వం తనలోనే ఉన్నాయన్న జ్ఞానం కలిగినప్పుడు, వెతికేందుకు ఎక్కడికీ వెళ్లాల్సిన పనిలేదు అని తెలియగానే

స్థితిలోనూ, ఆయన ముఖంలో ఏదో వెలుగునూ వాళ్ళు చూశారు. కళ్ళు తెరచి వారికి ఆయన ఏదో బోధన అందిస్తారు అనుకున్నారు. ఆయన కళ్ళు తెరిచి వాళ్ల వంక చూస్తూ చిరునవ్వుతో "ఏదైనా వంట చేయండి. మన అందరం తిందాం" అన్నాడు. దానితో వాళ్ళు పూర్తిగా నిరాశ చెందారు. "ఈయన పతనమై పోయాడు" అనుకున్నారు వాళ్లు. నాలుగేళ్లపాటు వాళ్ళ ఆయనతో నడిచారు, ఆయనకు చిత్రహింస తప్ప మరేదీ లేదు. కానీ ఆయనకు ఆత్మజ్ఞానం కలిగినప్పుడు వారు ఆయనను వదిలేశారు. ఎందుకంటే వాళ్ళు ఏదో కఠినమైన విషయాన్ని వినాలి అనుకున్నారు. కానీ ఆయన "వంట చేయండి! మనం తిందాం. మనం మన సమయాన్ని వృధా చేసుకుంటున్నాం" అన్నాడు.

కామెడి సీరియల్

# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి



అలేఖ్య

'ఓరేయ్ తాతారావ్ మనకు ఈ గెటప్పులు సరిగ్గా  సరిపోయాయిరా. నిజంగా మనల్ని కూడా సన్యాసులు  అనుకుంటారు" వర్లు గారుతన ఆహార్యంచూసుకుంటూ అన్నారు

" ఈ వయసులో మనం సన్యాసులం కాక సంసారులమా? "నిజం మాట్లాడాడు తాతారావు

"నిజమే అనుకో, కాని సరసానికి వయసుతో సంబంధం ఏముంది, అది మనసుకు సంబంధించింది"అంటూ  తాతారావు మాటలను  సరిచేసారు  వర్లు గారు.

"మనసు, మట్టిగడ్డ, పెళ్లైన దగ్గరనుంచి ఆ మనసును బయటకు రానివ్వకుండా మీ చెల్లాయి తన నోటితో దానికి పెద్ద తాళం వేసింది" నిట్టూరుస్తూ అన్నాడు  తాతరావు

వర్లు గారు  నువ్వుతూ "నువ్వు మరీ  చెపుతావు, ఏభార్యకు భర్త మీద ప్రేమ వుండదు

# కామెడి సీరియల్

**జరిగిన కథ**

ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉండి ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . వర్లుగారి స్నేహితుడు తాతారావు వంటపని ఇంటిపని చేస్తూ భార్య చాటు భర్తగా గడుపుతుంటాడు . కాలనీ చుట్టూ అపార్ట్మెంట్లు రావటం తో నీటి ఎద్దడి రావటంతో మినిష్టేర్ని కలవల్నుకుంటారు వర్లు గారు . మునిసిపల్ కమిషనర్ ణి కలిసిన ఫలితం ఉండదు .హెడ్ కానిస్టేబులు రంగనాథం శంకరం దగ్గరకు చిన్న చిన్న కేసులు తీసుకువస్తుంటాడు .తాతారావు కొడుకు పద్మనాభం అందరిని పార్టీకి పిలుస్తాడు.పార్టీలో రియల్ ఎస్టేట్ కింగ్ హరీష్ ని అందరికి పరిచయం చేస్తా డు పద్మనాభం . కొంత మంది రౌడీలు తమ ఇల్లు ఆక్రమించారని శంకరాన్ని సంప్రదిస్తాడు ఆ ఉరి పోస్టు మాస్టర్ .ఉమ శంకరం కలిసి వాళ్ళ ఆట కట్టిస్తారు .కోబ్రా పేరుతో కోసి నది పరివాహక ప్రాంతంలో కట్టిన ఇళ్ళను కులగాడతారు మాహనగర్ మునిసిపాలిటి వాళ్ళు .పేదవాళ్ళు శంకరం దగ్గరకోస్తారు కేసు వాదించమని . సి .ఎం స్వామిజి గురించి ఆరా తీస్తాడు .స్వామిజి సిటిలో పెద్ద సభకు ప్లాన్ చేస్తాడు .

**ఇక చదవండి**

చెప్పు “

“ప్రేమలేదని నేనెప్పుడు అన్నాను. , ప్రేమ లేకే టన్నులు టన్నులు వుంది. అది ఎక్కువయ్యే నేను చస్తున్నా.. అసలు మా పెళ్లైన కొత్తల్లో జరిగిన విషయం వింటే.. మా ఆవిడకు నా మీద ఎంత ప్రేమ వుందో నీకు తెలుస్తుంది’

“నువ్వు చెప్పందే ఎలా తెలుస్తుందిరా..! “నేను ఉద్యోగం లో చేరిన కొత్తల్లో ఓ పదిహేను రోజులు సిక్ అయాను నీకు గుర్తుందా.. “

‘ఆ అవును గుర్తుంది.. టైఫాయిడో ఏదో వచ్చిందని చెప్పినట్టున్నావు..”

“టైఫాయిడా ..నా బొందా ..ఏ మాయ రోగం లేదు ..”

“ మరి ఎందుకు రాలేదు ?”

“ కొత్త కాపురం అని చెప్పి మా మావగారు ఓ పది రకాల స్వీట్లు ,హాట్లు పట్టుకొచ్చాదు ..”

“ మంచిదే కదరా ..ఇంటిల్లిపాది ఓ నాలుగు రోజులు పండగ చేసుకునే పని “

“అందరికి పెడితే అలాగే జరిగేది ..కాని మా ఆవిడ మా నాన్న మీకోసమే తెచ్చాడు మీరే తినాలి అని పట్టుబట్టింది .కొత్త పెళ్లి కూతురు కదాఅని ..ఆవిడా మాట తీసేయ్యలేక,అన్ని నేనే తిన్నా ..అంతే ఓ నాలుగు రోజులు వదిలిపెట్టకుండా జడిచ్చి కొట్టాయి ..”

# గిలిగింతలు పెట్టె హాస్య వల్లరి కడుపుబ్బా నవ్వించే కామెడి సీరియల్

" ఏమిటవి .."
" 3మితవి అని చిన్నగా అంటావు ఏమిట్రా ,విరోచనాలు ఆ దెబ్బకి ఓ నాలుగు రోజులు మంచం మీద నుండి లేగిస్తే ఒట్టు "

ఆ మాటలకు వర్లు గారు పది పది నవ్వటం మొదలు పెట్టారు

" ఏమిటో అంతగా నవ్వుతున్నారు మాకు కూడా చెపితే నవ్వుతాము కదా .." అప్పుడే వచ్చిన శంకరం మాట కలిపాడు

" ఏముంది అబ్బాయి మినన్నకు ఎప్పుడు నేను లోకువె కదా ...."

" అవును నాన్నా ..ఎందుకు అంకుల్ని ఎప్పుడు అలా ఏడిపిస్తుంటారు ..."

" ఎడిపిస్తున్నానా ..ఎరా నిన్ను ఏడిపిస్తున్నానా ...."వర్లు గారు గట్టిగా అడిగారు

" అంత గట్టిగ అడిగితే పాపం అంకల్ ఏమి చెపుతారు ....అసలే భయస్తులు .."

"భయస్తుడా ...ఎవరు ...వీడా ....ఎరా నీకు భయమేస్తుండా...అసలు వీడు కాలేజిలో ఏమి చేసేవాడో చెపితే .."

"ఒరేయ్ ఇప్పుడవన్నీ ఎందుకు ...ఇంతకి మా డ్రస్సులు ఎలా ఉన్నాయ్ అబ్బాయి "

" ఎందుకురా మాట మారుస్తావ్ ..నన్ను చెప్పని .." వర్లుగారు ఎదో చెప్ప బోయారు

"ఏమిటి అంతా కబుర్లు చెప్పుకుంటున్నారు అవతల టైం అవుతోంది .." ఈలోపు ఉమా కుడా అక్కడికి వచ్చింది "

" మేము రెడీ అమ్మా .."

"అచ్చం స్వామిజిల్లానే ఉన్నారు మామయ్యా .."

" వీడు వేషం వేస్తే ఎవ్వడు గుర్తుపట్టాడు తల్లి ..." ఉడికిస్తూ అన్నాడు తాతారావు

" సరే సరే ..బయలుదేరండి .." అంటూ అందరు పోలీస్ జీపు ఎక్కారు

" ఇప్పుడు మనం ఎక్కడికి వెళుతున్నాం ..."అనుమానంగా అడిగాడు శంకరం

" గచ్చి బౌలి స్టేడియం దగ్గరకు .."

ఆకదికేందుకు .."

" అక్కదేనండి యాగాలు జరిగేది .."

"ఒకే..."అంటూ తల ఆడించాడు శంకరం

★★★★

ఉమా ఎక్కినా జీపు నేరుగా వచ్చి యాగాలు జరుగుతున్న గచ్చి బౌలి స్టేడియం ముందు ఆగింది

అందరు కిందగి దిగారు .శంకరం అక్కడే ఆగిపోతు వాళ్ళను వెళ్ళమన్నట్టు సైగ చేసాడు .

ఉమ వర్లు గారిని , తాతారావుని వెంట బెట్టుకుని స్టేడియం లోపలి వెళ్ళబోయింది .
అక్కడ ఉన్న ఎస్ ఐ " మేడం మీరు లోపలి వెళ్ళకూడదు .అంటూ వాళ్ళ వంక ఎగ దిగా చూడ సాగాడు

" నాకు తెలుసు ..కాకపోతే ఈ స్వామీజీ లు దారి తప్పి పోతే ..ఇక్కడ దిగబెట్టమని ఎస్ పి గారే పురమాయించారు .."

ఎస్ పి మాట వినగానే ,ఎస్ ఐ కొద్దిగా వెనుకంజ వేసాడు " ఒకే మాదం వాళ్ళను మాత్రం లోపలకు పంపుతాను అన్నాడు ..ఎవరి ఏమిటి అని అడగకుండానే

" ధాంక్ యు బిడ్డా .."అంటూ వర్లు గారు ఏమి తెలియనట్టు ఎస్ ఐ ణి దీవించి ..లోపలి అడుగు పెట్టారు ..వర్లు గారిని అనుసరించాడు తాతారావు

★★★

# కామెడి సీరియల్

" అంతా సక్రమంగా సాగుతుందా .."
స్వామిజి తన అంతరంగిక శిష్యుడు శరత్ వంక చూస్తూ అడుగాడు

" అంతా ఒకే స్వామీ ..యాగాలు మొదలయ్యాయి ..."

" యాగాలు పూర్తయ్యాక స్వామిజి ప్రసాదాలిస్తారు అని నా దగ్గరకు తీసుకురండి ..మిగతాది నేను చూసుకుంటా .అన్నట్టు హోమం లో నేను వెయ్యమన్న పౌడర్ నెయ్యి లో కలిపారా ."

" ఎవ్వరికి తెలియకుండా కలిపాం స్వామీ ...ఇంతకి ఏమి పౌడర్ స్వామీ ...అది "

' అది ఒక కెమికల్ ...దాన్ని నేతితో కాని నూనె తో కలిపి మంటల్లో వేస్తే ..సువాసన భరితమైన పొగ వేస్తుంది .."

" ఓహ్ సుగంధ భరితమా..."

" నీ మొఖం ...నీకు తెలిసింది అంతే ..బయటవాల్లకు సుగంధ భరితం ...లోపల వాళ్లకు సమ్మోహన వాయువు .."

" అంటే ..అర్ధం కానట్టు ..మొఖం పెట్టాడు .. శరత్

ఆ పొగ పీల్చిన వాళ్ళు మనం చెప్పినట్టు వింటారు ..ఒక రకంగా వాళ్ళు మనకు బానిసలుగా మారతారు

"అంటే డ్రగ్స్ లా నా స్వామి..'

అవును డ్రగ్స్ తీసుకుంటే మనకు లోబడతారు , కాని ఈ గాలి పిలిస్తే చాలు వాళ్ళ మెదళ్ళు మొద్దుబారి మనకు లోబడతారు

"మరి యాగం చేయించే మన శిష్యులు ..."

" వాళ్ళు ఎప్పుడో మన వశం అయ్యారుగా ..ఇంకా కొత్తగా అయ్యేది ఏముంది ..అందుకే మనం ఏమి చెపితే అది చేస్తున్నారు వాళ్ళు .

" ఒకే స్వామీ ..."

" వాళ్ళు మత్తులో ఉన్నప్పుడే నువ్వు నా దగ్గరకు తీసుకురా ..."

" తప్పకుండా ..ప్రసాదం ఇవ్వటానికేగా ..'

" అవును ...."

" ఆ ప్రసాదం ఎదో నాకు ఇవ్వవచ్చు కదా ...."

" ఏమి శరత్ నీకు ఎక్కువ రోజులు బతకాలని లేదా .." కాస్త కోపం తో అన్నారు స్వామిజి

" వద్దులే స్వామీ .." అంటూ అక్కడ నుంచి కదిలాడు శరత్

★★★

స్టేడియం లోపల చాలా హోమ గుండాలు ఉన్నాయి .దాదాపు ఓ వెయ్యి దాక ఉంటాయి .ప్రతి హోమ గుండం దగ్గార ఇద్దరు స్వామిజి ఇష్యులు ఉన్నారు .ఎదురుగా సిటీ లోని కోటీశ్వరులు అనబడే వాళ్ళు భార్యలతో సహా వచ్చి అక్కడ ఇద్దరిద్దరు ఎదురుగా కూర్చున్నారు

స్వామిజి శిష్యులు మంత్రాలు చదువుతుంటే , హోమం లో నెయ్యి వేస్తున్నారు దమపతులు .హోమం లోనుంచి చిన్నగా పొగలు రావటం మొదలు పెట్టాయి .

(ఇంకా ఉంది )

# కవితలు

## " ఎనిమిదో వింత "

ఈ శ్రీనివాస రెడ్డి

ప్రతి రాత్రి నాకు నేనే వేరుపడి
నాతో నేనే యుద్ధం చేస్తుంటా
ఆయుధం నాదే గాయం నాదే

మనసు పోరాటం లో విరోధినై నిలబడి
ఒక్కసారన్నా గెలవాలని తపించిపోతుంటా

నన్ను నేను ఓడించుకున్న ప్రతి సారి
నాకు నేనే విస్మయంగా అనిపిస్తాను
ప్రపంచాన్ని గెలిచినా యోధుడిలా కనిపిస్తా

ప్రతి రేయి నా నుండి నేనే విడివడి
నాతో నేనే ఆటలాడుతుంటా
కల్పనలు నావే కన్నీళ్లు నావే

మనసు మైదానం లో కలలతో కలబడి
ఒక్కటన్నా నిజం కావాలని అవస్తపడుతుంటా

నన్ను నేను మేల్కొల్పిన ప్రతిసారి
నాకు నేనే అద్భుతంగా అనిపిస్తా
ప్రపంచం లో లేని అందంగా కనిపిస్తా

ప్రతి నిశిధి లో నా నుండి నేనే బైటపడి
నన్ను నేనే ప్రేమిస్తుంటా
మోహం నాదే విరహం నాదే

మనసు మందిరం లో దైవం లా నిలబడి
ఒకాసారన్న పూజలందు కోవాలని
ఆరాటపడుతుంటా

నన్ను నేను ఇష్టపడిన ప్రతిసారి
నాకు నేనే అబ్బురంగా అనిపిస్తా
ప్రపంచం లో ఎనిమిదో వింతగా కనిపిస్తా




జి.రంగబాబు
9440190669

"ఏమండీ..రేపు మనింటికి ఓ క్రొత్త పనిమనిషి వస్తోంది..."అంది సుమతి భర్త శ్రీకాంత్ తో. "ఔనా..ఎక్కడ దొరికిందేమిటి?"

"అదేమన్నా పారేసుకున్న వస్తువా? రోడ్డు మీద దొరకడానికి..! మా అమ్మకు చెబితే ఆవిడే ఏర్పాటు చేసింది..దానిది మావూరే. పేరు అపరంజి. దాని అయ్య సింహాద్రి. ఈ ఊర్లోనే ఆటో డ్రయివర్. దాని తల్లి కూడా సర్వెంటే. ఇంటిల్లిపాదీ కష్టపడితే గానీ వాళ్లకి గడవదు. పైగా కూతురు అపరంజికి సంబంధం కూడా కుదిరిందట. దాని పెళ్లి ఉన్నంతలో బాగా చేద్దామని డబ్బు కూడా కూడబెడుతున్నారట. ఇప్పుడు డబ్బు వాళ్ళకి చాలా అవసరం. అందుకని పెళ్లి నిశ్చయము అయిన కూతురని కూడా చూడకుండా మా అమ్మ చెప్పిందని మనింట్లో పనికి పెట్టడానికి ఒప్పుకున్నాడు.."

" పోనీలే ..నీకు కాస్త విశ్రాంతి దొరుకుతుంది. అసలే ఈ మధ్య నీకు ఒంట్లో బాగుండటం లేదు.సరైన సమయంలో సర్వెంట్ మెయిడ్ ని ఎరేంజ్ చేయడం నాకూ చాలా సంతోషంగా ఉంది.నా తరపున అత్తయ్యకు థాంక్స్ చెప్పు..!"

భార్యంటే వల్లమాలిన ప్రేమ శ్రీకాంత్ కి.పనిమనిషి మానేసిన దగ్గరనుండీ భార్య పడుతున్న అవస్థ చూడలేక పోతున్నాడు. కొత్త సర్వెంట్ దొరకడంతో వూపిరి పీల్చుకున్నాడు.

మర్నాడు అపరంజి సుమతి ఇంట్లో పనిమనిషి గా చేరింది . ఆ పిల్లను చూసి ఆశ్చర్యపోయింది సుమతి. అపరంజి పేరుకు తగ్గట్టు బంగారు బొమ్మ లాగే ఉంది.ఎర్రటి

రంగు..విశాలమైన కళ్ళు.. కొటేరు లాంటి ముక్కు.. దొండపండు రంగు పెదాలు.. ముత్యాల్లాంటి పలువరస.. మిస మిస లాడే పరువాలతో.. యవ్వన శోభతో మెరిసిపోతోంది.సుమారు ఇరవై ఏళ్ళుంటాయేమో.. పంజాబీ డ్రెస్ లో స్టైల్ గా వుంది. చదువుకున్న దానిలాగే ఉంది. నడకలో వొయ్యారం వొలకబోస్తోంది.

" రావే..రా!ఎప్పుడో నీ చిన్నప్పుడు చూశాను. ఇప్పుడు చాలా అందంగా తయారయ్యావు. స్టైల్ గా కూడా వున్నావు.ఎంతవరకూ చదువుకున్నావేంటి..?" " టెన్త్ క్లాసు అమ్మగారూ..! ఆ తరవాత మా అయ్య చదువు ఆపేయమన్నాడు.మా మావ సత్యం తో పెళ్లి కూడా ఖాయందమ్మగారూ..!ఇంకా ముహూర్తా లు పెట్టలేదు.." అంది. పెళ్లి మాట వచ్చినప్పుడు సహజంగా పడుచుపిల్లలకు ఉండవలసిన సిగ్గు ఆమెలో కనబడలేదు.

"అయితే ఈ పని చెయ్యడం నీ మావకిష్టమేనా..?" " మధ్యలో ఆడిట్టం ఏంటమ్మగారూ..? నా ఇష్టం.. మా అయ్య ఇష్టం..!,," అంది ఆరిందాలా." మరి నీ పెళ్లి ఖాయం అయిపోయింది కాబట్టి సగం పెళ్లి అయిపోయినట్లే..మరి నీ మావ ఇష్ట ప్రకారం నడుచుకోవాలి కదే..! " " నేనంటే ఆడికి ప్రాణం అమ్మగారూ..! నేనేం చేసినా ఆడు కాదనడు. పైగా మా నాన్నే స్వయంగా మీ దగ్గరకు వెళ్ళమన్నాడు.– పని కోసం. పెళ్లై అత్తవారింటికి వెళ్ళేదాకా అయ్య మాటే ఇనాలి కదమ్మగారూ.." అంది లాజిక్ మాట్లాడుతూ. " గడుసుదానివే..!" అంటూ నవ్వింది సుమతి."నువ్వెంత అందంగా ఉన్నావో నీ పని కూడా అంత అందంగానూ , నీట్ గానూ ఉండాలి తెలిసిందా..? మీ అయ్యగారికి నీట్ నెస్ అంటే ప్రాణం."" " అలాగే అమ్మగారూ..! మీరే చూస్తారుగా నా పనితనం.." అంటూ రంగం లోకి దూకింది అపరంజి.

సాయంత్రం ఆఫీసు నుండి వచ్చిన శ్రీకాంత్ అపరంజి ని చూసి మరింత ఆశ్చర్య పోయాడు. పనిమనుషుల్లో కూడా ఇంత అందగత్తెలుంటారా.. అని అనుకున్నాడు. సుమతి..! అంత అందగత్తె కాకపోయినా గొప్ప సుగుణవతి. శ్రీకాంత్ కు భార్య సుమతి అంటే ప్రాణం. ఆమె అడిగిందే తడవు క్షణాల్లో అమరుస్తాడు ఏదైనా సరే. సుమతికీ భర్త అంటే అమిత మైన ప్రేమ. అతను అడక్కుండానే అన్నీ సమకూర్చుతుంది. అతని అన్ని పనులు తానే స్వయంగా చూసుకుంటుంది. కాకుంటే సుమతికి ఆరోగ్యం సరిగా వుండదు. మోకాలి నొప్పులు ..అప్పుడప్పుడు కళ్ళు తిరుగుతూ ఉంటాయి బి పి వలన. ఎక్కువగా పని చేస్తే త్వరగా అలసిపోతుంది. అందుకని ఆమెను జాగ్రత్తగా చూసుకుంటూ ఉంటాడు.

శ్రీకాంత్ ఒక ప్రయివేటు

కంపెనీలో మేనేజరు. మంచి జీతం. అంతకు మించి గొప్ప అందగాడు. మగవారికి సైతం అసూయ కలిగించే రూపం అతడిది. ఉంగరాల జుట్టు , తీరైన కనుబొమలు , విశాలమైన నుదురు,అందమైన మీసకట్టు, నిత్యం పెదాలపై చిరునవ్వు అతని సొంతం. ఆరడుగుల ఆజానుబాహుడు. నీట్ గా డ్రెస్ చేసుకుని టై కట్టుకుని హుందాగా వుంటాడెప్పుడూ..! అతణ్ణి చూసినవారెవరయినా క్షణాల్లో అతని పట్ల ఇష్టానికి గురౌతారు. ఎందరో అందమైన అమ్మాయిలను కాదని , మనసుకు నచ్చిన , వినయ శీలి అయిన సుమతిని వివాహం చేసుకున్నాడు. ఇద్దరిదీ అన్యోన్య మైన దాంపత్యం.

అపరంజి పనిలో చేరిన దగ్గరనుండీ సుమతి కీ ఆరోగ్యం కుదుటపడి చురుకుగా వుండగలుగుతోంది.

ఒకరోజు సుమతి శ్రీకాంత్ కి కాఫీ ఇచ్చి రమ్మని అపరంజి ని పంపింది.అడుగుల చప్పుడికి తలెత్తి చూశాడు శ్రీకాంత్. కాఫీ కప్పుతో నవ్వుతూ నిలబడి ఉంది అపరంజి.లంగా ఓణీ లో చక్కగా తయారై బుట్ట బొమ్మలా ఉంది. అపరంజిని పరిశీలనగా కొన్ని క్షణాల సేపు అలాగే కన్నార్పకుండా చూశాడు శ్రీకాంత్. అందమైన గుండ్రటి మొహం , ట్రాన్స్పరెంట్ ఓణీ లోనుండి వెండి కొండల్లా కనిపిస్తున్న వక్ష ద్వయం ,జాకెట్ కీ లంగాకీ మధ్య నున్న ఎర్రటి ఖాళీ ప్రదేశం, సన్నటి నడుము,పిరుదుల వరకూ వేలాడుతున్న జడగంటల జడ , పదారణాల పడుచు దనంతో మిస మిస లాడుతూ పాలరాతి శిల్పం లా ఉంది.ఆమె అందానికి ముగ్ధుడై కొద్ది సేపు అలా ఉండిపోయాడు. ఆయనలా చూస్తుంటే ఆమెకు గర్వంగా ఉంది.

" అయ్యగారూ.. కాఫీ..!" అని పిలిచింది. అతడు తేరుకుని " ఆ_ _ _! అక్కడ పెట్టు ..! " ,అని అక్కడి టేబుల్ చూపించాడు. వయ్యారంగా నడుచుకుంటూ వెళ్లి కాఫీని డ్రెస్సింగ్ టేబుల్ పై ఉంచి అంతే వయ్యారంగా వెనక్కు తిరిగింది. శ్రీకాంత్ వైపు ఒక వాలు చూపు విసిరి కొంటెగా నవ్వి జడను సత్యభామ లా వెనక్కు వేసుకుని నడుస్తూ వెళ్లిపోయింది. అంత నిర్భయంగా తనవైపు వాలు చూపు విసిరిన ఆమెను చూసి ఆశ్చర్యపోయాడు.

కొద్ది రోజులు గడిచాయి. సుమతికి మళ్లీ నీరసంగా ఉండటంతో అన్ని పనులూ అపరంజి చేస్తోంది., శ్రీకాంత్ పనులతో సహా. స్నానానికి నీళ్లు పెట్టడం , టవల్ అందించడం.. అలా అందించేటపుడు కళ్ళలోకి కళ్ళు పెట్టి చూడటం , భోజనం వడ్డించేటపుడు కావాలని చేతులు తగిలించడం ఇవన్నీ శ్రీకాంత్ దృష్టి ని దాటిపోలేదు.అదంతా ఆమె వయసు ప్రభావం అని అనుకుని వూరుకునేవాడు.

ఇంతలో సుమతి చెల్లెలు సృజన నిశ్చితార్థం అని ఫోన్ వచ్చింది.సుమతికి . భర్త ను వదిలి వెళ్లడం ఇష్టంలేదు.కానీ తప్పదు. స్వయంగా తోడ బుట్టినది. శ్రీకాంత్ కూడా " వెళ్ళిరా..! నాకేం పరవాలేదు, నాలుగు రోజులేగా.." అన్నాడు.

"అయితే సరే..మీరు దేనికీ ఇబ్బంది పడకుండా అన్ని పనులూ అపరంజి ని చెయ్యమని చెప్పాను. ఏది కావాలన్నా ఆమెనే అడగండి , అన్నీ తనే అమర్చి పెడుతుంది.." అంది సుమతి.

" సరే..సరే..అలాగే చేస్తాలే.నువ్వెళ్ళు.. చేరగానే ఫోన్ చెయ్యి.." అంటూ భార్యను ట్రైన్ ఎక్కించి అటునుండి అటే ఆఫీసుకు వెళ్ళిపోయాడు. ఆఫీస్ అయ్యాక కాసేపు ఫ్రెండ్స్ తో బాతాఖానీ కొట్టి ఇంటికి వచ్చేసరికి ఇల్లంతా నీట్ గా సర్ది ఉంది. స్నానం చేసి రాగానే వేడి వేడి కాఫీ అందించింది అపరంజి. పేపరు చూస్తూ కాఫీ త్రాగుతుంటే వంటింట్లో నుండి కుక్కర్ పెట్టిన శబ్దం వినిపించింది. అలాగే కూర వండుతున్న వాసన కూడా వచ్చింది. వంట చేస్తోందని అర్థం అయింది శ్రీకాంత్ కి. ఓ అరగంట అయ్యాక " భోజనం వడ్డించమంటారా అయ్యగారూ..? " అని అడిగింది.తలెత్తి చూస్తే అపరంజి .శ్రద్ధగా మేకప్ వేసుకుని వచ్చినట్లుంది. పసిడి అంచు పైట లోనుండి ఆమె ఎద సంపద కనువిందు చేస్తోంది.ఆమె పెదాలు తేనెలూరుతున్నట్లు తడిగా వున్నాయి. రోజూ కన్నా మరింత సెక్సీగా తయారైంది. భోజనం వడ్డించినంతసేపూ చేతులు తగిలిస్తూనే ఉంది. రైస్ వడ్డించేటపుడు ఆమె వక్షం అతని భుజానికి తగిలిస్తూ ఆమె పరువాలు అతనికి కనబడేలా వంగి వంగి మరీ వడ్డించింది. శ్రీకాంత్ భోజనం అయిపోయిన వెంటనే బెడ్ రూమ్ లోకి పోయి టి వి ఆన్ చేశాడు. అపరంజి కూడా భోజనం చేసేసి వంటిల్లు సర్దేసి బెడ్ రూమ్ లోకి వచ్చింది. "సరే..నువ్వెళ్ళు.. రేపు ఉదయం వస్తావుగా..? " అన్నాడు.

" లేదయ్యగారూ.. అమ్మగారు వచ్చే వరకూ నన్నిక్కడే పడుకోమన్నారు.. మీకు తోడుగా.." అంది..' మీకు తోడుగా ' అన్న పదాన్ని ఒత్తి పలుకుతూ, కొంటెగా నవ్వుతూ.

"అదేంటి ..? మరి మీ ఇంట్లో చూడరా..? "

" లేదు..చూడరు. అమ్మగారు మాట్లాడారు...!" ,అంది ధైర్యంగా, ధీమాగా. ",సరే.. నీ ఇష్టం..! " అనేశాడు శ్రీకాంత్. ఆమె వెళ్లి పావుగంటలో వచ్చింది, చేతిలో వేడి పాల గ్లాసుతో.

" రోజూ మీరు నిద్రపోయే ముందు పాలు తాగుతారని అమ్మగారు చెప్పారు. అందుకే తీసికొచ్చాను.. త్రాగండి.!" అంది పాలగ్లాసు అందిస్తూ. ఆ పాల గ్లాసు అందుకుని గడ గడ త్రాగేసి ఖాళీ గ్లాసు ఆమె చేతికిస్తూ " అమ్మగారు లేని

లోటు భలే తీరుస్తున్నావే..!" అన్నాడు." మరే.. అమ్మగారు మిమ్మల్ని కంటికి రెప్పలా చూసుకోమన్నారు." అంది గోముగా. ఆమె కంఠంలో ని మార్పుకు వింతగా చూశాడు శ్రీకాంత్. ఆమె కళ్ళు మత్తుగా కనిపించాయి. వెంటనే తలతిప్పి టీవీ వైపు దృష్టి నిలిపాడు
.ఆమె గ్లాసు తీసుకుని బయటకు వెళ్లి పది నిముషాల్లో మళ్ళీ బెడ్ రూములో కి ప్రవేశించింది. కంగారుగా చూశాడు శ్రీకాంత్. అపరంజి ఇక రాదులే అని భావించి హాలీవుడ్ రొమాంటిక్ మూవీ పెట్టుకుని చూస్తున్నాడు. అపరంజి చూడనే చూసింది. ఏదో ముద్దులు పెట్టుకుంటున్న సీన్ వస్తోంది.పెదాలతో పెదాలు కలిపేసుకుంటూ క్రిందా మీదా పడుతున్నారు ఆడా , మగా. " ఇంగ్లీషు సినిమాలా వుందే.. నాకు ఇలాంటి సినిమాలంటే భలే ఇష్టం..! "అంది.
" నీకు అర్థం అవుతాయా..?" ఆశ్చర్యం గా అడిగాడు శ్రీకాంత్. " డైలాగులు అర్థం కాకపోయినా స్టోరీ తెలిసిపోతుంది.."
"అయినా ఇది నువ్వు చూడకూడని సినిమా." అన్నాడు. " ఏం..? ఎందుకని..?" ప్రశ్నించింది అపరంజి ఏం తెలియనట్టు.
" నీలాంటి చిన్న వయసు వాళ్ళు , పెళ్లి కాని అమ్మాయిలు చూడవలసిన సినిమా కాదు. ఇది..ఇది రొమాంటిక్ మూవీ.." అన్నాడు. సెక్సు సినిమా అని చెప్పలేక. " అయినా నాకిష్టమే.. ఇలాంటి సినిమాలు అమ్మా , నాన్నా నిద్రపోయాక టివి పెట్టుకుని చూస్తుంటాను.." అంది. వింతగా చూశాడు ఆమె వైపు. ఆమె నవ్వుతోంది. "సరే..చూడు.." అన్నాడు ఇంకేం అనలేక.
అక్కడ క్రింద కూర్చుని చూడటానికి అవకాశం లేదు. అందుకని మంచం మీదే ఓ చివరగా కూర్చుని టీవీ చూస్తోంది.మరో చివర శ్రీకాంత్ కూర్చుని ఉన్నాడు.సినిమా నిండా ముద్దులే. మధ్య మధ్యలో ఇంకా ఓవరైపోయి ఒకరి నొకరు హత్తుకుని దుస్తులన్నీ విప్పేసుకుని క్రిందా మీదా పడుతున్నారు. అపరంజి శ్రీకాంత్ దగ్గరికి జరిగింది నెమ్మదిగా.అదేం గమనించే స్థితిలో లేని శ్రీకాంత్ సినిమాలో లీనమై చూస్తున్నాడు. ఆమె వయసు వేడి ఆమెను నిలవనీయడం లేదు.ఆ హాట్ సీన్ల ప్రభావం వలన ఆమె ఒళ్ళు వేడెక్కి సెగలు రేపుతోంది.
హఠాత్తుగా ఆమె శ్రీకాంత్ పెదవులందుకుని తన పెదాలతో కలిపేసింది. సినిమాలో చూపినట్లే అతడి తలను తన ఎద పైకి అదుముకుంది. తన వక్షానికి అతడి ముఖాన్ని హత్తుకుంటోంది.
ఆమె గుండెల మధ్య చిక్కుకున్న శ్రీకాంత్ వూపిరాడక ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు. ఆమె నుండి వేరవడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు. సినిమాలోని హాట్ సీన్లు చూసి వేడెక్కిపోయిన ఆమె

అతణ్ణి పట్టిన పట్టు వదల్లేదు. అతణ్ణి గాఢంగా వాటేసుకుని మంచంపై కి త్రోసి ముద్దుల వర్షం కురిపించింది. అతణ్ణి మరింతగా అల్లుకుపోయి కలవరిస్తోంది. " బాబుగారూ..! మీరంటే నాకిష్టం..! మీ అందం ,మీ  మంచితనం నన్ను పిచ్చిదాన్ని చేసింది.నన్ను మీదాన్నిగా చేసుకోండి.ప్లీజ్.. నా కోరిక కాదనకండి.." అంటూ అతడి చేతుల్ని తన ఎదపై ఉంచుకుని నొక్కేసుకుంటోంది.ఆమె చేష్టలకు విస్తుపోయిన శ్రీకాంత్ బలవంతంగా ఆమె బాహు బంధం నుండి విడివడి ఆమెను దూరంగా నెట్టేశాడు. అయినా ఆమెలోని వేడి చల్లారలేదు. ,

" అయ్యగారూ..! ఒక్కసారి.. నా కోరిక తీర్చండి.. మీకు పుణ్యం వుంటుంది.." అంది అర్థింపుగా

. "నీకేమైనా పిచ్చా..? నువ్వు పెళ్లి కావలసిన దానవు. పైగా నేను నీ యజమాని ని.నువ్వు నాకు సర్వెంట్ వి.ఏమిటి నీ ధైర్యం..?" ,అయినా ఆమె తన మొండి పట్టు విడిచిపెట్టలేదు.

" మీరు నాక్కావాలి బాబుగారూ..! ఒక్కసారి.. మీలాంటి అందగాడి పొందు నాక్కావాలి.మీ కౌగిట్లో కరిగిపోవాలి. మీతో నాకా అనుభవం కావాలి." అంది మళ్లీ. " నువ్వేం మాట్లాడుతున్నావో నీకు తెలుసా..? నువ్విలా కోరుకోవడం తప్పు..! నా కంటే అండగాడే నీకు భర్తగా దొరుకుతాడేమో ఎవరికి తెలుసు..? " అన్నాడు. " లేదు బాబు గారూ..! దానికి అవకాశం లేనా..నాకా అదృష్టం లేదు.." అంది బాధగా. " ఏం.?ఎందుకు లేదు..?" అడిగాడు శ్రీకాంత్ .

" ,నా పెళ్లి నా మావతో కుదిరిపోయింది బాబుగారూ..! వాడు అస్సలు బాగోడు. నల్లగా తుమ్మ మొద్దులా ఉంటాడు.నాకు నచ్చడు. నా అందానికి తగినోడు కాదు.నాకూ మీలాంటి అండగాడిని చేసుకోవాలని కోరిక.కానీ నాకా అదృష్టం లేకుండా చేశారు మా వాళ్ళు.అందుకే మిమ్మల్ని కోరుకుంటున్నాను. మీ అందం నన్ను పిచ్చివాణ్ణి చేసింది. అందుకే ఈ అవకాశాన్ని జారవిడుచుకోకూడదని అనుకుంటున్నాను.."

" అదిగో..మళ్లీ అదే మాట..నీ ఆలోచనే తప్పు. ఒక్కటడుగుతాను చెప్పు.. నీ మావకు నువ్వంటే ఇష్టమేనా..?"

,అలా ఎందుకడిగాడో తెలీక – " నేనంటే ఆడికి పిచ్చి ప్రేమ బాబూ.!" అంది.

" చూశావా.. నువ్వెంత పొరపాటు చేస్తున్నావో..? నువ్వు అందగత్తెవే.. సౌందర్య రాశివే..! కానీ నీ మావ అందంగా లేనంత మాత్రాన ఎవరో తెలియని ఒక అందగాడిపై మనసు పారేసుకుని అపరిచితునికి నీ శరీరాన్ని , శీలాన్ని అర్పించడం మంచి పనేనా..? నీకంటూ ఒక నీతి , కట్టుబాటు లేవా..? అందంగా ఉంటే చాలా..? నీకు మనిషి తోనూ , మనసు తోనూ పని లేదా..? నీ

మావ కు నువ్వంటే ఇష్టం. అలాంటిది అతణ్ణి మోసం చెయ్యడం తప్పు కాదూ..?" " ఎలా అవుతుంది బాబుగారూ..? నాకూ ఓ మనసుంది. ఇష్టాఇష్టాలు ఉన్నాయి. పెళ్లి గాని అయిపోతే నా కోరిక తీరే దారి మూసుకుపోతుంది. ఇప్పుడు అవకాశం వచ్చింది. నా ఇష్టం , నా కోరికా ఇప్పుడు తీర్చుకోకపోతే మరి జీవితంలో తీర్చుకోలేను. అందుకే మిమ్మల్ని కోరుకుంటున్నాను.. తప్పా..? "

" ముమ్మాటికీ తప్పే..! నువ్వెలా అందగాడు భర్తగా రావాలని కోరుకుంటున్నావో , నీ మావ కూడా తను చేసుకోబోయే అమ్మాయి గుణవతి , శీలవతి అయి ఉండాలని కోరుకోడా..? " అన్నాడు. ఆమె ఏం మాట్లాడలేదు.

కొద్ది క్షణాల తరవాత ఆఖరి అస్త్రంగా " నాలాంటి అందగత్తె పొందు దొరుకుతుంటే మీరెందుకు కాదంటున్నారో అర్థం కావడం లేదు" అంది కొంచెం అసహనంగా.

" నువ్వింకా చిన్న పిల్లవనే అనుకుంటున్నాను.. కానీ పెద్ద మాటలే మాట్లాడుతున్నావు. సరే.చెబుతాను విను. నువ్వనుకుంటున్నట్లు అందం శాశ్వతం కాదు. ఇంకా అందంగా వున్న వారికి మనసు అందంగా ఉండకపోవచ్చు నీలాగా..! అంత అందం లేకపోయినా మంచి వ్యక్తిత్వం తో ఎంతో ఉన్నతంగా నూ వుండొచ్చు మీ అమ్మగారి లాగా.! ఆమె మనసు చాలా మంచిది. లేకుంటే నీలాంటి వగలమారి వయ్యారి ని నా దగ్గర వదిలి వెళ్తుందా..?

నామీద ఆమెకి ఎంతో నమ్మకం. అలాగే నిన్ను కూడా నమ్మింది కనుకనే నాకు తోడుగా ఉంచింది నిన్ను.. అలాగే నీ మావ కూడా నిన్ను నమ్మాడు. అందుకే ఏం అనలేదు. రేపు పిల్లలు పుడితే నీ అందమూ తరిగిపోతుంది. అప్పుడు అతను నిన్ను వదిలేస్తే ఏం చేస్తావు..? వివాహబంధం అంటే అదే.ఒకరిపై మరొకరికి ఉన్న నమ్మకమే. నిన్ను ఇష్టపడిన వాడిని పెళ్లి చేసుకుంటే నీ జీవితం ఎంతో బాగుంటుంది. నిన్ను నువ్వు పవిత్రంగా అతనికి అర్పించుకో.

ఇప్పుడు ఇక్కడ జరిగింది మర్చిపో.సుమతి లాంటి యజమానురాలు దొరకడం నీ అదృష్టం. నీ పెళ్లి ఖర్చులూ అవీ తను చూసుకుంటుంది.నిన్ను మనసారా ఇష్టపడిన నీ మావ దగ్గరకు పవిత్రంగా, నిర్మలమైన మనస్సుతో వెళ్లు. నీకు నా ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయి. సరేనా..?" అంటూ దగ్గరగా వెళ్లి ఆమె తల నిమిరాడు. అపరంజి కళ్ళు వర్షించడం మొదలుపెట్టాయి.

. " నన్ను క్షమించండి బాబుగారూ.." అంటూ అతని కాళ్లపై పడింది .

కవితలు

## ఆమె మాటలు ఇచ్చంత్రాలు

### తాటి హరీష్

ఏమైందనో
ఎందుకనో తెల్వదు మరి
ఆ మన్సుకు ఏ పాడు గ్రహణం పట్టిందో!
ఉన్నట్టుండి ఆమె మాటల్లో
ఒటుకులు కార్చుతూ
ఇచ్చంత్రాలు పూస్తున్నయ్

బత్కు నెరువంత
ఆలోచన సూపుక్కాడా
అందరాని లోకనా రవ్వంత
మనశ్శాంతినిమ్మని మొరవెట్టుకుంటూ
జిగురుపుల్లైన
కనిపెట్టలేని ఉసురు జాడవ్వాలని

కన్నీటి ముడుపు గట్టింది
పొరపాటునెప్పుడైనా గాని
గుండెల్లో నీ ఊహలు ఉమ్మగిల్లవద్దని
హుకుం జారి చేసింది

పాకురు పట్టిన గోలాన్ని
కష్కేతో గిరి తీసినట్టు
పీడకలవై నన్ను బాధించవద్దంటూ
కలుసున్న కొద్ది కాలం
పోగేసుకున్నట్టి జ్ఞాపకాలను మట్టిజేసి
నాల్గు పిడికిల్లను నాపై పారబోసింది

అది జూసి నన్ను
తన ఒళ్ళో పడుకోబెట్టుకున్న
న్యాలతల్లి సిగ్గుపడింది

నాపై కప్పిన తెల్లని వస్త్రం కూడా
నన్ను సూసి చీధరించుకుంది

సిటికెడు ప్రేమకు నోచుకోక
నా మీద పెట్టిన దీపం కొండెక్కింది.
అటు ఇటు పరుగెట్టే
గాలికూడా నన్ను సూసి కసురుకుంటుంటే

ఒక్కసారి ఏమై ఉంటుందని ఆలోచించా...
అప్పటికే బొందలో పూడ్చిన శవాన్ని మరీ
నేను!...

ఖాయిసుతో ప్రేమించిన
తన గుండెల్లో సగభాగాన్ని పొందలేక
వద్దని ఛీ కొట్టించుకొన్నా బీద ప్రేమికున్ని

భూమ్మీదున్నప్పుడే ఏ కొసన
పూర్తిగా తనకు నచ్చని నేను
పోయాకా మాత్రం ఎలా నచ్చుతానని
ఎట్లా ఈ ఊహ రాజేసుకుందో
అర్థం కాక సోచాయిస్తున్నా!..



# కుక్క తోక

కృపాకర్ పోతుల

“ఏరా ఫణీ నాలుగురోజులైంది ఫోన్ చేసి. ఎక్కడ చచ్చేవ్?” అరిచాడు రఘురాం విసుగ్గా.

“అనుకోకుండా హైద్రాబాద్ వెళ్ళాల్సొచ్చిందిరా. ఉదయమే వచ్చాను. ఫోన్ చేద్దామనుకుంటున్నాను ఇంతలో నువ్వే చేసావు.” వినయంగా సంజాయిషీ ఇచ్చుకున్నాడు ఫణి, లేకపోతే రఘురాం ఎలాంటి తిట్లు తిడతాడో అనుభవపూర్వకంగా తెలిసున్నవాడు గనుక.

స్నేహితుడి వివరణ విన్న రఘురాం కాస్తంత శాంతించి, “హైదరాబాద్ వెళ్ళేవా? రసికుడ్ని కలిసేవా? ఎలా ఉన్నాడు వాడు?” ప్రశ్నించేడు ఆతృతగా.

వెంటనే సమాధానం చెప్పలేదు ఫణి. కొన్ని క్షణాల మౌనం తర్వాత, “ఎలా ఉన్నాడంటే...     ఎప్పటిలా లేడు. గత ఐదారు నెలలుగా చాలా సమస్యల్లో చిక్కుక్కున్నాడట. వివరాలు సాయంత్రం వాకింగ్ లో కలిసినప్పుడు చెప్తాను. ఇప్పుడు కొంచెం బిజీగా ఉన్నాను” అంటూ ఫోన్ కట్ చేసాడు.

మూగబోయిన ఫోన్ను విసుగ్గా పక్కన పడేసి, ఎదురుగా ఉన్న న్యూస్ పేపర్ చేతిలోకి తీసుకున్నాడు రఘురాం.

★★★★★

రఘురాం, ఫణీంద్ర, శశికాంత్, ముగ్గురూ ఒకటోక్లాసు నుండి డిగ్రీ వరకూ కలిసి చదువుకున్నారు. చదువుకోవడం మాత్రమే కాదు; ముగ్గురూ బెస్ట్ ఫ్రెండ్స్ కూడా. కలిసి దొంగచాటుగా సిగరెట్లు కాల్చడం, ఇంట్లో నొక్కేసిన డబ్బుల్తో సెకండ్షో సినిమాలు

చూడడం, పరీక్షలు పీకలమీదికి తోసుకు వచ్చినప్పుడు చచ్చినట్టు కంబైండ్ స్టడీస్ చెయ్యడం, పరీక్షల్లో కాపీలు కొట్టడం... అన్నీ కలిసే చేసేవారు.

ముగ్గురిలోనూ శశికాంత్ పేరుకి తగ్గట్టే అందగాడూ, అంతకు మించి, రసికుడూనూ. హైస్కూల్ రోజుల్లోనే అమ్మాయిల దగ్గర్నుండి ప్రేమలేఖలు అందుకున్న వీరుడు. మగస్నేహితులకంటే ఆడస్నేహితులే ఎక్కువగా ఉండేవారు శశికాంత్ కి. తను చదువుతున్న కాలేజీలో కంటే వుమన్స్ కాలేజీ చుట్టుపక్కలే ఎక్కువ కనబడేవాడు. గర్ల్ ఫ్రెండ్స్ తో కలిసి 'జగదాంబ'లో ఇంగ్లీషు సినిమాలు చూసే శశికాంత్ అంటే హీరో వర్షిప్ కుర్రాళ్ళకి ఆరోజుల్లో.

అందుకే, అందరికీ మారుపేర్లు పెట్టి ఏడిపించే రఘురాం శశికాంత్ కి "రసికశిఖామణి" అని నామకరణం చేస్తే అది అందరి నోళ్ళలోనూ నానినాని, చివరికి 'రసికుడి'గా రూపాంతరంచెంది, కొన్నాళ్ళకి తల్లిదండ్రులు తప్ప శశికాంత్ ని, 'శశికాంత్' అని గాని, 'శశీ' అని గాని పిలిచేవారెవరూ లేనంత జిడ్డుగా అంటుకుపోయింది.

పూర్వజన్మ పుణ్యఫలమో ఏమోగాని, 'జన్మలో వీడు పాసవడు'... అని అందరూ అనుకున్న రసికుడు మూడేళ్ళలోనే డిగ్రీ పూర్తి చేసి, వాళ్ళ నాన్న పలుకుబడి పుణ్యాన పెద్ద మల్టీనేషనల్ ఫార్మాకంపెనీలో సేల్స్ ఎక్జిక్యూటివ్ గా చేరిపోయాడు. స్వతహాగా మంచిమాటకారి, స్నేహశీలీ కావడంతో 'బిజినెస్ టార్గెట్స్' నల్లేరుమీద నడకలా సాధించి, కంపెనీ సేల్స్ ఇబ్బడిముబ్బడిగా పెంచి పారేసేడేమో, ఇరవైఏళ్ళు గడిచేసరికి "సదరన్ ఇండియా సేల్స్ హెడ్'గా పదోన్నతి సాధించి, ఉన్నతమైన స్థానానికి చేరుకున్నాడు.

ఇక రఘురామూ, ఫణీ ఇద్దరూ మార్చిలో ఒకసారి 'డింకీ' కొట్టి, సెప్టెంబర్లో ఎలాగోలా డిగ్రీ అయ్యిందనిపించారు. తరవాత చిన్నచిన్న ఉద్యోగాలేవో వెలగబెట్టినా, ఇంకో రెండేళ్ళకుగాని, బేంకు ఉద్యోగాల్లో కుదురుకోలేకపోయారు. తరవాత ఇంకో పదిహేనేళ్ళకు ఆఫీసర్లుగా ప్రమోషన్లు సాధించినా, రసికుడి హోదాకు దరిదాపుల్లోకి కూడా చేరుకోలేకపోయారు.

అయినా ఇప్పటికీ వారి స్నేహం కాలేజీరోజుల్లోలాగానే కొనసాగుతోందంటే దానికి కారణం మాత్రం రసికుడే. స్నేహితులు ముగ్గురూ సంవత్సరంలో కనీసం రెండుమూడుసార్లైనా ఎక్కడో ఒక దగ్గర కలుసుకోవడం, గడిచిన రోజులూ, అప్పటి జ్ఞాపకాలూ నెమరువేసుకొని ఆనందించడం, 'రీచార్జ్' కావడం... ఇవన్నీ క్రమం తప్పకుండా

జరగుతున్నాయంటే ఆ క్రెడిట్ రసికుడిదే.

★★★★★

రసికుడి జీవితం తెరిచిన పుస్తకం. ఏపనైనా భయం, భీతీ లేకుండా చేయడం, అలా చేస్తున్నందుకు చాలాగొప్పగా ఫీలవడం అతనికి పుట్టుకతో వచ్చిన లక్షణం. "మై లైఫ్... మై విల్... టు హెల్ విత్ ద వరల్డ్" ఇదీ రసికుడి పాలసీ.

జరిగినంతకాలం గర్ల్ ఫ్రెండ్సుతో ఖుషీచేసి, నలభైఏళ్ళొచ్చాక పెళ్ళిచేసుకున్నాడుగాని, పెళ్ళయ్యాక కూడా తన పద్ధతులు మార్చుకోలేదు. ఎఫెయిర్స్ పెట్టుకోవడం మానలేదు. ఇక సేల్స్ జాబ్లో ఉండడంతో 'ఒన్ నైట్ స్టేండ్స్'కు (ఒకరాత్రి వ్యవహారాలు) అంతుండేది కాదు. కలిసినప్పుడు తన 'కాంక్వెస్ట్స్' గురించి కథలు కథలుగా, వర్ణించి చెప్పేవాడు స్నేహితులిద్దరికీ.

"నువ్వు బాగుపడవొరేయ్. ఈ వెధవ్వేషాలు ఇప్పటికైనా మానకపోతే ఏదో ఒకరోజు ఎయిడ్స్ వచ్చి చచ్చిపోతావు వెధవా" అని రఘురాం గట్టిగా తిట్టేవాడు రసికుడి వీరగాధలు విని. వాటిని కొంచెమైన లక్ష్యపెట్టేవాడు కాదు రసికుడు; తేలికగా నవ్వేసేవాడు.


ఇవేవీ చాలనట్టు పెళ్ళైన పదేళ్ళకు మైసూరులో ఒక లేడీ డాక్టరు, నలభై ఎనిమిదేళ్ళ వృద్ధకన్య, ఆవిడతో సీరియస్ ఎఫెయిర్ మొదలుబెట్టి, కొన్నాళ్ళు గడిచాక దాన్ని 'పర్మనెంటు' గావించేడు. ఆవిషయం ఫోన్ చేసి మరీ తెలియజేసేడు ఫ్రెండ్సిద్దరికీ... 'నోబెల్ ప్రైజో' 'ఆస్కార్ ఎవార్డో' సాధించినంత గర్వంగా.

"వయసొచ్చేస్తోంది కదురా మనకి, అందుకే 'చిలక్కొట్లు' మానేద్దామనుకుంటున్నాను. ఐ షల్, ఒన్స్ ఎండ్ ఫర్ ఆల్ సెటిల్ డౌన్ విత్ దీజ్ టూ గర్ల్స్" అని ముక్తాయించాడు గర్వంగా.

'గర్ల్సట గర్ల్స్... సిగ్గులేదు వెధవకి! యాభైఏళ్ళు దాటాక, ఇప్పుడు సెటిల్ అవుతాడట లైఫ్లో." విసుక్కున్నాడు రఘురాం ఆ మాటలు విని.

★★★★★

కార్ పార్క్ చేస్తున్న ఫణిని చూసి ఆలోచనల్లోనుంచి బయటపడ్డాడు రఘురాం,. కూర్చున్న దగ్గరనుండి లేచి, రెండడుగులు స్నేహితునివేపు వేసాడు. "ఎలా ఉన్నాడు



వాడు? అసలేం జరిగింది?" ప్రశ్నించాడు ఆతృతగా.

తాపీగా కార్ దిగి, డోర్స్ లాక్చేసి, పక్కనే ఉన్న టీ షాప్ దగ్గరకు దారితీసాడు ఫణి. ఎప్పటిలా రెండు షుగర్లెస్ టీలు ఆర్డర్ చేసి, అవి వచ్చాక, తీరికగా రెండుగుక్కలు తాగి, అప్పుడు చెప్పడం మొదలుబెట్టాడు.

'రసికుడు వాడి ఇంట్లో ఉండట్లేదు'... అంటూ మొదటి బాంబు పేల్చాడు. రఘురాంలో స్ట్రాంగ్ రియాక్షన్ కనబడకపోవడంతో 'ఓల్డేజ్ హోం కాదుగాని, అలాంటిదానిలోనే ఒకదాంట్లో ఉంటున్నాడు'... అని రెండోబాంబు పేల్చాడు. అప్పటికీ స్నేహితునిలో ఊహించిన లెవెల్లో స్పందన రాకపోవడంతో, 'వాడింట్లో ప్రస్తుతం వాడి భార్యలిద్దరూ 'కలిసి' ఉంటున్నారు.' అని మూడోబాంబు పేల్చాడు 'కలిసి' అన్న పదాన్ని వొత్తి పలుకుతూ. ఫణి మాటలు విన్న రఘురాం అదిరిపడ్డాడు. అది చూసి, తృప్తిగా తలపంకించి, మిగతా కథ వివరంగా చెప్పడం మొదలుబెట్టేడు ఫణి.

'పదేళ్లపాటూ రసికుడి 'రెండిళ్ళ ఏర్పాటు' ఎలాంటి ఒడిదుడుకులూ లేకుండా హాయిగా సాగిందట. తరవాత, ఏంజరిగిందో, ఎలా జరిగిందోగాని, వాడి భార్యలిద్దరికీ ఒకట్రెండు రోజుల వ్యవధిలోనే... ఒకరి గురించి మరొకరికి తెలిసిపోయిందట. విషయం తెలుసుకున్న వాళ్ళిద్దరూ ఎలాంటి గొడవా చెయ్యకుండా, వీడినేమీ ప్రశ్నించకుండా, రహస్యంగా కలుసుకొని అన్ని విషయాలూ వివరంగా మాట్లాడుకున్నారట.'

"దాంతో వాడి కొంపకి అగ్గి అంటుకుపోయిందన్న మాట." అన్నాడు రఘురాం అసంకల్పితంగా.

'పూర్తిగా విను. కలిసి మాట్లాడుకున్నవాళ్ళు అక్కడితో ఆగలేదట. ఒక డిటెక్టివ్ ఏజెన్సీని కన్సల్ట్ చేసి, వాళ్ళతో వీడి జీవితచరిత్ర మొత్తం కూపీలాగించేట." నెమ్మదిగా చెప్పి, సిగరెట్టొకటి ముట్టించి, రెండు దమ్ములు లాగి, చెప్పడం కొనసాగించేదు ఫణి.

"వీడి వేషాల గురించిన సమాచారం మరింత వివరంగా తెలుసుకొని, 'ఇంత చదువుకొని, ఇంత మంచి పొజిషన్లో ఉంటూ, ఇలాంటి 'కేరక్టర్లెస్ క్రూక్' చేతిలో ఇంతకాలం, ఇలా ఎలా మోసపోయాం' అని బాధపడ్డారట. ఒకర్నొకరు కావలించుకొని కన్నీరు పెట్టుకున్నారట!"

"తరవాత?" ప్రశ్నించాడు రఘురాం ఆదుర్దాగా.

'ఏముంటుందా తరవాత! వీడ్ని నిలదీసేరట. ఇద్దరు భార్యలూ కలిసి, డిటెక్టివ్ ఏజెన్సీ వాళ్ళిచ్చిన ఇన్వెస్టిగేషన్ రిపోర్ట్ చేత్తో పట్టుకొని మరీ కన్ఫ్రాంట్ చెయ్యడంతో వీడికి కథలు చెప్పడానికి కుదరలేదట!!" అంటూ కాస్త సీరియస్ గానూ, కాస్త వ్యంగ్యంగానూ చెప్పి, డ్రమెటిక్ గా చిన్న

పాజ్ ఇచ్చాడు ఫణి.
తరవాత మిగిలిన టీ రెండుగుక్కల్లో పూర్తిచేసి, అసహనంగా చూస్తున్న రఘురాం వేపు తమాషాగా చూస్తూ...

"అదిరా రఘురామా అసలు విషయం. ఆవిధంగా నడిరోడ్డుమీదకు గెంటివేయబడ్డ మన 'దక్షిణనాయకుడు' కాందిశీకుడిలా ఎక్కడో తలదాచుకుంటుంటే, వాడి భార్యలిద్దరూ వాడి డబ్బుల్తో, వాడు కొన్న విల్లాలో, పిల్లలతో కలిసి జీవిస్తున్నారట. అన్నట్టు చెప్పడం మరచిపోయాను రెండో ఆవిడ మైసూర్లో క్లినిక్ మూసేసి, హైదరాబాదుకి షిఫ్ట్ అయిపోయిందట; అక్కడ ప్రేక్టీస్ కూడా మొదలు పెట్టిందట. మొదటావిడ... తెలుసు కదా, యూనివర్సిటీలో ఇంగ్లీషు ప్రొఫెసర్... తన ఉద్యోగం తను చేసుకుంటోందట హాయిగా!!' అని కాస్త వ్యంగ్యంగానే చెప్పి

"జోక్స్ ఎపార్ట్, వాడ్నలా చూస్తుంటే చాలా బాధేసిందిరా పాపం. ఎంత పాడైపోయాడనుకున్నావ్!! మాసిపోయిన గెడ్డం, మాసిన బట్టలూ, లోతుకు పోయిన కళ్ళూ--- వాడ్నెప్పుడూ అలా చూడలేదురా" అని ముగించాడు ఫణి.

"ఏదో ఒకరోజు వాడిలాంటి పరిస్థితి ఎదుర్కోక తప్పదన్న భయం పీకుతూనే ఉండేదిగాని, మరీ ఇలా... ఇద్దరు పెళ్ళాలూ, పిల్లలూ ఏకమై వీడ్ని బయటకు గెంటేస్తారని మాత్రం ఊహించలేదురా ఎప్పుడూ!! ప్చ్... ఏంచేస్తాం. అంతా వాడి స్వయంకృతం!!" అని విచారం వెలిబుచ్చేడు రఘురాం. కొన్ని క్షణాలు మౌనంగా తరవాత...

"ఒక పని చేద్దాంరా ఫణీ. వీలుచూసుకొని ఒకసారి హైదరాబాద్ వెళ్ళొద్దాం. వాడి భార్యలిద్దరితోనూ మాట్లాడి, ఏమైనా సర్దుబాటు చెయ్యగలమేమో ప్రయత్నిద్దాం. ఫ్రెండ్స్ గా అది మన కనీస బాధ్యత కూడా. ఏమంటావ్?" అడిగాడు రఘురాం.
సరేనన్నాడు ఫణి.

★★★★★

బ్రాంచి ఇన్స్పెక్షన్లూ, 'ఏన్యువల్ క్లోజింగూ' ఇలా ఒకదాని తరవాత ఒకటి, ఊపిరి సలపని పనులతో రెండునెలల తరవాతగాని సెలవు దొరకలేదు వాళ్ళకు. దానికి తోడు, రసికుడితో మాట్లాడడం కూడా కుదరకపోవడంతో అక్కడ స్నేహితుడి పరిస్థితి ఎలాఉందోనన్న ఆందోళనకు గురౌతూనే ఉన్నారు ఇద్దరూ.

సెలవు దొరికిన మరుక్షణం ఆగమేఘాలమీద ఎగిరిపోయారు హైదరాబాదుకి. ఎయిర్పోర్టులో దిగి, అక్కడనుండి తిన్నగా రసికుడు ఉంటున్న హోంకి పరుగుతీసేరు. గేటు దగ్గర సెక్యూరిటీ గార్డుని పట్టుకొని, అర్జంటుగా శశికాంత్ గారిని పిలవమని హడావుడి చేసేరు.

"శశికాంత్ సారిక్కడ ఉండట్లేదు సారూ. నెలరోజులైంది ఇక్కడ్నుండి వెళ్ళిపోయి" సమాధానం ఇచ్చాడు సెక్యూరిటీ గార్డ్ వారిని ఎగాదిగా చూస్తూ.

"వెళ్ళిపోయాడా? అంటే?" ప్రశ్నించారు ఆందోళనగా.

"అంటే సారూ... ఇక్కడే ఉండీ మేడంగారొకావిడ... యాభై ఏళ్ళుంటాయా అమ్మకి... ఆవిడతో 'సహజీవనవో' ఏదో అంటారు కదా... అలాటి ఏర్పాటు చేసుకోని, ఇక్కడ్నుంచి బయటికెల్లిపోయేరిద్దరూ." చెప్పాడు చిన్నగా నవ్వుతూ. షాక్ తో బిగుసుకుపోయారు మిత్రులిద్దరూ ఆ మాటలు విని.


"ఎక్కడకు షిఫ్టయ్యాడో తెలుసా? ఎడ్రస్ ఉందా?" నీరసంగా అడిగాడు ముందుగా తేరుకున్న ఫణి.

"రూల్స్ ప్రకారం ఎడ్రసు ఇచ్చేరుగాని, ఎవరికీ చెప్పొద్దని గట్టిగా చెప్పేరు సారూ" సమాధానం ఇచ్చేడు గార్డు. మరోసారి మళ్ళీ శిలాప్రతిమలైపోయారు ఇద్దరూ.

"ఇంత జరిగినా బుద్ధి రాలేదు చూడరా వెధవకి' గర్జించేడు ఈసారి ముందుగా తేరుకున్న రఘురాం. "అమ్మమ్మల వయసువాళ్ళు కూడా వీడి 'ఛార్మ్'కి బలైపోతున్నారంటే ఏమనుకోవాల చెప్పు? అయినా వీడికే ఎలా పడతార్రా ఇంతమంది ఆడాళ్ళు!! మనకి ఏనాడూ, ఏ వయసులోనూ, ఒక్కరు కూడా పడిచావలేదు!!!" కోపంతోనో, కడుపుమంటతోనోగాని, గట్టిగా అంకెలేస్తున్న స్నేహితునివేపు నిర్వికారంగా చూసి, 'ఊబర్ కేబ్' బుక్ చేసే పనిలో పడ్డాడు ఫణి యమసీరియస్ గా.


★★★★★★★★★

# నవ్వండి ప్లీజ్!






నాగిశట్టి కార్టూన్లు








# గురివింద

వీరేశ్వర రావు మూల

ఇన్ స్పెక్టర్ రంజిత్ ఏమి తోచక ,సరైన కేస్ లేక యూట్యూబ్ లో
వీడియోలు చూస్తూన్నాడు.

సరిగ్గా అదే సమయం లో

రవి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నుండి ఫోన్ వచ్చింది.

"మా హాస్టల్ లో ఒక అమ్మాయి ఆత్మహత్య చేసుకుంది"
ఆందోళన గా పలికింది డైరెక్టర్ కంఠం
"ఎప్పుడు ? "
" ఈ రోజు ఉదయం పనిమనిషి చూసింది "
" నేను వస్తున్నా " అని ఇద్దరి కానిస్టేబుల్స్ తో బయలుదేరాడు.వెడుతూ దారి లో క్లూస్ టీం కి
కబురు పెట్టాడు.

★★★★★★★

నీలిమ తెలివైన పిల్ల ఎందుకు అకస్మాత్తుగా ఆత్మహత్య చేసుకుందో అర్థం కాలేదు హాస్టల్ లో ఉండే అమ్మాయిలకు. నీలిమ గది లో సూసైడ్ నోట్ దొరకలేదు. బాడీ ని పోస్ట్ మార్టం కి పంపి డైరక్టర్ ని కలిసాడు రంజిత్.

" ఇలా జరగడం నాకు ఆశ్చర్యం గా మరియు బాధ గా ఉంది. మీరు సాధ్యమైనంత త్వరగా మీడియా కి తెలియకుండా పరిశోధన సాగించండి. మీడియా కి తెలిస్తే మా రెప్యుటేషన్ దెబ్బ తింటుంది. "

అంది ఇన్స్టిట్యూట్ డైరక్టర్ రాగిణి

"తప్పకుండా "

"ముందు నీలిమ స్నేహితులతో మాట్లాడతాను "

★★★★★

రంజిత్ స్టేషన్ లో ఉంటే ఒక ముసలాయన వచ్చాడు.

" నేను నీలిమ తండ్రిని. "

" ఆ చెప్పండి "

" నా కూతురు ఆత్మహత్య చేసుకోలేదు.ఇది హత్య !ఎవరో తెలివి గా ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించారు.నా కంప్లైంట్ ఆ ఇన్స్టిట్యూట్ మీద .తీసుకోండి "

"రాసి ఇవ్వండి. Investigation చేస్తాం"

" నా కూతురు పిరికిది కాదు. ఎంతో భవిష్యత్తు ఉన్న నా కూతురు ..

" ఆ తర్వాత కన్నీళ్ళు రావడం తో మాట్లాడ లేక పోయాడు.

" బాధ పడకండి. తప్పకుండా దీనికి కారణమైన వాళ్ళని పట్టుకుంటాం "

★★★★★★★

రంజిత్ నీలిమ క్లాస్ మేట్ నిహాల్ ని కలిసాడు. నిహాల్ రూమ్ లో ఫారిన్ పోర్న్ పత్రిక ,ఒక టీ కప్పు చూసాడు

"నీలిమ తెలుసా ? "

" ఆ మా క్లాసే "

"ఎందుకొచ్చారో చెప్పండి. అవతల నేను రిలీజ్ ఫిల్మ్ కి వెళ్ళాలి "

"నీలిమ ఆత్మహత్య మీద చాలా మంది కి అనుమానాలు ఉన్నాయి "

"లవ్ ఫెయిల్యూర్ ఏమో "

" సరే,డైరెక్ట్ గా విషయానికి వస్తాను "

" రెండేళ్ళ క్రితం సమత చనిపోవడానికి కారణం నువ్వని కాలేజ్ లో అనుకుంటున్నారు.ఆమె వీడియో వెబ్ లో అప్లోడ్ చేసావని అంటున్నారు."

" నాన్సెన్స్ "

"అప్పుడు మీ నాన్న గారి రాజకీయ పలుకుబడి ఉపయోగించి తప్పించుకున్నావు "

"చాలా తెలుసుకున్నారు "

"ఇంకా తెలవాలి ,మాకు తెలియకుండా ఈ ఊరు విడిచి వెళ్ళ వద్దు "

" సరే " అన్నాడు నిహాల్ వాచ్ చూసుకుంటూ

★★★★★★

రంజిత్ నీలిమ రాసిన పరీక్షల మార్క్స లిస్టులు పరిశీలించాడు. అన్ని సబ్జక్ట్ ల మార్కులు బాగానే

వచ్చాయి కానీ ఒక్క అనాటమీ సబ్జెక్ట్ లో తప్ప ! ఆ విషయమే డైరక్టర్ తో చర్చించాడు.
“బహుశా ఆ అమ్మాయికి ఇంట్రెస్ట్ లేదేమో. “
“ బ్రిలియంట్ స్టూడెంట్ అంటున్నారు.ఈ సబ్జెక్ట్ ని ఎందుకు neglect చేస్తుంది ? “
రంజిత్ సందేహానికి రాగిణి జవాబివ్వలేదు.
రంజిత్ అడిగాడు.
అనాటమి ప్రొఫెసర్ ఎవరని.
“మహేంద్ర “ చెప్పింది డైరక్టర్
మహేంద్ర ని కలిస్తే నీలిమ కేసులో పురోగతి ఉండొచ్చు అనుకున్నాడు రంజిత్

★★★★★★★★★

మహేంద్ర ఇంటికి వెళ్ళాడు రంజిత్.
“రండి “ ఆహ్వానించాడు మహేంద్ర
రంజిత్ కూర్చుంటూ గది లోపల పరిశీలించాడు.
గోడ మీద వడ్డాది పాపయ్య,రవివర్మ,ఎం. ఎఫ్ హుస్సేన్,వాన్ గోగ్ మొదలైన చిత్రకారుల బొమ్మలున్నాయి.
“మీకు చిత్ర కళ అంటే ఇష్టమా ? “
“ చిన్నప్పుడు ఆర్టిస్ట్ అవుదామనుకున్నా ! కాని మా నాన్న గారి కోరిక వల్ల మెడికల్ ఫీల్డ్ కి వచ్చాను “
“ ఏదైనా ప్రజా సేవ చేసే రంగాలు కదా ! “ నవ్వుతూ అన్నాడు రంజిత్
“ ఏం తీసుకుంటారు ? టీ కాఫీ “
“ గ్రీన్ టీ “
“ షూర్, ఆరోగ్యానికి మంచిది “.
రంజిత్ టీ తాగుతూ సంభాషణ కొనసాగించాడు.
“గోడ మీద చాలా ఖరీదైన పెయింటింగ్స్ ఉన్నాయి”
“అవును ,original paintings America నుండి తెప్పిస్తాను. “
“మీ కళాభిరుచి కి అభినందనలు “
తరువాత సంభాషణ నీలిమ వైపు మళ్ళించాడు రంజిత్ .
“నీలిమ ఆత్మ హత్య మిస్టరీ గా ఉంది “
“ బ్రిలియంట్ స్టూడెంట్ ఎందుకలా చేసిందో ? “
“ ఒక ప్రశ్న అడుగుతాను”
“ నీలిమ కి అన్ని సబ్జెక్టుల మార్కులు బాగా వచ్చి అనాటమి లో ఎందుకు తగ్గాయి ? “
“ అదా మొదటి సంవత్సరం ఈ స్టూడెంట్స్ బాగా చదువుతారు. తరువాత స్మార్ట్ ఫోన్లు,చాటింగ్ లు మొదలు “
“అవునవును, ఈ కాలం స్టూడెంట్స్ కి diversions ఎక్కువ “ అంటూ కొత్త లాప్ టాప్ లా ఉందీ అని రంజిత్ కంప్యూటర్ స్క్రీన్ చూసాడు.
ఒక చోట చూసి రంజిత్ ఆశ్చర్య పోయి ,భావాలన్నీ బయటపడనీకుండా
“ నేను నీలిమ కేసు ప్రత్యేకంగా డీల్ చేస్తున్నా ,మీ సహకారం కావాలి “
“ షూర్ “

★★★★★★

రంజిత్ సైబర్ నిపుణుడు రవీంద్ర ని కలిసాడు.
“మహేంద్ర లాప్ టాప్ మీద టార్ (TOR) బ్రౌజర్ చూసాను. ఏమిటది ? “
“అదా ,అసాంఘిక

కార్యకలాపాలు,ఐపి ఎడ్రస్ తెలియకూడదు అనుకునే వాళ్ళు, వాళ్ళు చూసే వెబ్ సైట్లు ఎవరికీ తెలియకూడదు అనుకునే వాళ్ళు వాడతారు "
"మరి మహేంద్ర ఎందుకు వాడుతున్నాడు ? "
అనుమానం వచ్చింది రంజిత్ కి
మహేంద్ర కార్య కలాపాల పై ఒక కన్ను వేసి ఉంచాలి.

★★★★★★★

"నేను మహేంద్ర గారి ఇంట్లో రెండేళ్ళ నుండి పనిచేస్తున్నా " చెప్పింది పనిమనిషి .
" మీ అయ్య గారికి పెళ్ళయ్యిందా ? " అడిగాడు రంజిత్
" పెళ్ళైన ఏడాది కే పెళ్ళాం వదిలేసింది "
"ఎందుకు ? "
" అనుమానం జబ్బు. ఆయన పెట్టే హింస తట్టుకోలేక వెళ్ళి పోయింది "
మహేంద్ర ప్రవర్తన మీద ఒక అంచనాకి వచ్చాడు రంజిత్ !
తర్వాత రంజిత్ నిహాల్,మహేంద్రల ఇంటర్నెట్ కార్యకలాపాల మీద నిఘా ఉంచాడు.
నిహాల్ ఇంటర్నెట్ వాడుతున్నట్టు లాగ్ ఫైల్స్ కనబడడం లేదు.
మహేంద్ర కాల్ రిజిస్టర్ చెక్ చేయించాడు. అందులో ఒక నెంబర్ అనుమానం గా తోచింది

★★★★★★★★

గోవా పోలీస్ స్టేషన్ నుండి ఫోన్ వచ్చింది.
"మీరు చెప్పిన నెంబర్ గోవా లో డ్రగ్స్ డీల్ చేసే కరీం ది అతని గురించి మేము వెతుకుతున్నాము "
అంటే మహేంద్ర కి డ్రగ్స్ వస్తున్నాయా ? అంటే కాలేజి లో ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నారా ?
వ్యవహారం చాప కింద నీరులా నడుస్తోందా ?

★★★★★★★★

రంజిత్ జీప్ లో వెడుతుంటే ఒక యాక్సిడెంట్ చూసాడు. దగ్గరికి వెళ్లి చూసాడు. ఒక ఆడ మనిషి మరణించింది. ఆ మనిషి మహేంద్ర ఇంట్లో పని చేసే పని మనిషి !

★★★★★★

అంతంత ఖరీదైన పెయింటింగ్ లు కొంటున్నాడు మహేంద్ర. డబ్బులు ఎక్కడ నుండి వస్తున్నాయి ?
ఆలోచనలతో బుర్ర వేడెక్కిపోతోంది. మెడికల్ ఇన్స్టిట్యూట్ కి వెడుతూ టీ షాప్ దగ్గర ఆగాడు.
కాళ్ళ దగ్గర తెల్లని పౌడర్ పాకెట్ కనబడింది.
తీసి చూశాడు. అది మార్ఫిన్ !
" ఇంతకు ముందు ఎవరు వచ్చారు ? "
" ఆ కాలేజీలో చదివే శంకర్ బాబు "
కాలేజీ కి యూనిఫాం లేకుండా వెళ్ళి,మెడిసిన్ చదివే శంకర్ ని అదుపులోకి తీసుకున్నాడు రంజిత్

★★★★★★★★

డ్రగ్ విషయం అనుమానం తో మహేంద్ర ని

అదుపులోకి తీసుకోవచ్చు.
నీలిమ విషయం ఏలా
ఋజువు చెయ్యాలి ?

★★★★★★★★

"గోవా లో కరీం అరెస్టయ్యాడు. అతని మొబైల్ లో కొన్ని వీడియోలు దొరికాయి "
గోవా ఇన్ స్పెక్టర్ రంజిత్ కి వీడియోలు పంపాడు. అందులో ఒక వీడియో లో నీలిమ ఉంది. ఆశ్చర్య పోయాడు రంజిత్

★★★★★★★★

నీలిమ తండ్రి తన కూతురు కి న్యాయం చేయాలని ధర్నా ప్రారంభించాడు. మీడియా మసాలా కలిపి ఇన్స్టిట్యూట్ పై ఆరోపణలు చేసింది. ఆడపిల్లలకు రక్షణ లేదని. రంజిత్ మీద డిపార్ట్మెంట్ ఒత్తిడి పెరిగింది

★★★★★★★

నాలుగు రోజుల తర్వాత మహేంద్ర అరెస్టయ్యాడు.
"ఏమిటి ఆధారాలు "
అడిగాడు మహేంద్ర
"చెప్తా, కథ చాలా ఉంది "
" నీలిమ కు అనాటమీ సబ్జక్ట్ లో మార్కులు తక్కువ వచ్చినప్పుడు అనుమానం వచ్చింది. తరువాత నీ లాప్ టాప్ లో TOR బ్రౌజర్ చూడగానే అనుమానం మరింత బలపడింది. తరువాత నీకు కరీం తో సంబంధాలు,డ్రగ్స్ కాలేజి లోకి రావడం తెలిసాయి. శంకర్ కీ పోలీస్ దెబ్బ రుచి చూపిస్తే నీ పేరు చెప్పాడు.

నీలిమ కి తక్కువ మార్కులు వేసి నీ కోరిక తీరిస్తే ఫైనల్ ఎగ్జామ్ లో మార్కులు తగ్గ కుండా చేస్తానన్నావు. నీలిమ ని అనుభవించి రహస్యం గా వీడియో లో బంధించి,బ్లాక్ మెయిల్ చెయ్యడం మొదలు పెట్టావు.
కరీం కి పంపిన వీడియో లో నీ ముఖం కనబడకుండా ,ఒక్క నీలిమ ముఖం కనబడేలా జాగ్రత్త తీసుకున్నావు. కాని ఆ వీడియో లో నువ్వు గోడకు తగిలించిన వాన్ గోగ్ పెయింటింగ్ స్పష్టం గా ఉంది.
ఆ పెయింటింగ్ ఈ ఏడాది కొన్నది ఇండియా లో ఒకరే అని అమెరికా ఏజెన్సీ నీ ఇంటి చిరునామా,బిల్లు వాట్సాప్ పంపింది.కాబట్టి నీ ఇంట్లోనే ఆ వీడియో తయారయ్యిందని తేలి పోయింది.

తన వీడియో డిలీట్ చేయమని నిన్ను బ్రతిమాలినా వినలేదు. ఆడియో క్లిప్ దొరికింది. సూసైడ్ నోట్ రాసి ఫ్రెండ్ కి పంపింది. ఆ వాట్సాప్ నిన్ననే నా దగ్గరికి వచ్చింది "
"విద్య నేర్ప వలిసిన గురువు లే గురువింద లా మారడం విచారకరం "
మహేంద్ర తలవంచుకుని పోలీస్ జీప్ ఎక్కాడు

★★★★★★

# ఆంజనేయులు -అమెరికా రిటర్న్

ధారావాహిక

## ఎపిసోడ్ –6 తోఫా కా తుఫాన్

తానాలు , తందనాలు, రాజకీయాలు ఇకమీదట ఇవన్నీ అనవవసరం అని అంజనేయలు ఓ నిర్ణయానికి వచ్చేసాడు. ఎంతైనా చేతులు కాలాకే కదా విషయం అర్ధమయ్యేది.
ఇక నుంచైనా ఏదన్నా వ్యాపారం చేసి కోట్లు గడించిన తరువాత రాజాకీయాల సంగతి ఆలోచించచ్చు అని తాత్కాలికంగా వాయిదా వేసాడు. ఉన్నదంతా ఊడ్చుకు పోయిన తరువాత కాని వివరం తెలిసి రాలా,
ఏం వ్యాపారం చేద్దామా అని ఆలోచించగా, చించగా. 'ఫుడ్ బిజినెస్సు నష్టం లేని వ్యాపారం' అని అర్ధమయ్యింది. ఇంకెముంది తమ ఊళ్లోనే మంచి రెస్టారెంటు ప్రారంభించాలని నిర్ణయెంచుకున్నాడు .

అప్పటికే ఊళ్ళో చాలా రెస్టారెంట్లు వుండగా ఇప్పుడు ఇంకో రెస్టారెంటు పెడితే సాగుతుందా అని సందేహం వెలిబుచ్చారు కోతి మూక సహచరులు.

రేట్లు తగ్గించి రుచికరంగా వంటకాలు వండి వడ్డీస్తే జనం ఎగబడతారు అన్నాడు ఓ కోతి మూక సహచరుడు.
అవునవును, మొన్నా మధ్య రూపాయి నోతు తెచ్చిన వాళ్ళకు బిర్యాని ఫ్రీ ఒక రెస్టారెంటు

వాళ్ళు ప్రచారం చేస్తే, జనం ఎగబడ్డారు...

అవునవును జనం దెబ్బకు ఆ రెస్టారెంటు వాడు, ఫ్రీగా బిర్యానీలు అందించలేక చేతులు ఎత్తేశాడు :.ఇంకో కోతి ఉవాచ

ఇలా తలా ఒకడు తమ అనుభవంలోని విషయాలు చెప్పుకుపోతున్నారు

'ఇవాళ రేటు తగ్గించి అమ్మితే, నాణ్యత లేని భోజనం పెడతున్నారని ఒక్కరు కూడా మన మొహం చూడరు. జనం మనకన్నా పది రెట్లు తెలివిగలవాళ్ళు. అందుకనే రేట్లు ఎక్కువ పెడదాం..''అంటు వాళ్ళ మాటలకు అడ్డు పడ్డాడు ఆంజనేయులు .

"అంతంత రేట్లు పెడితే ఎవరొస్తారు, ఇదే మన్నా అమెరికా అనుకుంటున్నావా డాలరు పెట్టి బజ్జీ అదే బర్గర్ కొనుక్క తినటానికి "''కోతి మూక మొత్తం ముక్త కంఠంతో అరిచింది.

''రేట్లు ఎక్కువ పెడితే జనం రారని నాకు తెలియదా ? దానికి ఒక ప్లాన్ వేశా మీరే చూస్తారుగా జనం ఎలా వస్తారో. " అంటూ తన ప్లాన్ చెప్పాడు.

★★★

ఆంజనేయులు రెస్టారెంటు ప్రారంభించిన రోజు నుంచే జనం తండోపతండాలుగా రాసా గారు.

చుట్ట పక్కల రెస్టారెంట్లకు కష్టమర్లు రాక బోసి పోయాయి.కష్టమర్లందరూ ఆంజనేయులి రెస్టారెంటుకు ఎందుకు వెళుతున్నారని ఆరా తీయగా, వాళ్లకు ఆశ్చర్య కరమైన విషయం తెలిసింది.

ఆంజనేయులు రెప్పారెంట్లు లోపల పెద్ద కైలాసం సెట్టు వేయించాడు. ఆసెట్లో మానస సరోవరం, కైలాస పర్వతం, దానిమీద శివపార్వతులు చూడ ముచ్చులటగా వుంటాయి. వాటిని చూడటానికి వాటి ముందు ఫోటోలుదిగటానికి జనం ఎగబడుతున్నారు. వాటికోసం వచ్చిన వాళ్ళు ఏదో ఒకటి ఆర్డర్ ఇచ్చి తినటం వల్ల రెస్టారెంటు కూడా బాగా సాగటం మొదలు పెట్టింది.

తన తెలివి తేటలకు తానే మురిసి పోయాడు ఆంజనేయులు.

"బిజినెస్ ఇలాగే సాగితే, ఏడాదిలో రెస్టారెంతు బ్రాంచీలు నాలుగైదు మొదలు పెట్టాలని , నాలుగైదేళ్ళలో ప్రతి నగరం లో ఒక రెస్టారెంటు పెట్టి ఆంజనే యులు చైన్ ఆఫ్ రెస్టారెంట్స్ ఓనర్ గా మారి పోవాలని ' కలలుకన సాగాడు.

కాని తానొకటి తలిస్తే దేవుడు మరొకటి తలచాడని ,ఒకరోజు అన్ని టి వి ఛానళ్ళలో " నాన్ వెళ్లే రెస్టారెంటులో కైలాస పర్వత మేమిటండీ,"సాక్షాట్టు శివపార్వతుల ఎదురుగా కూర్చుని మాంసాహారం తినటం మాహా పాపం."

' మహాశివుడి ముందే.. జంతువుల ప్రాణాలు తియ్యటం మహా పాపం .. శివశివ" అంటూ ఓ ముగ్గురు స్వామీజీలతో పెద్ద ఎత్తున చర్చా కార్యక్రమం నడుస్తోంది.

మధ్య మధ్యలో ఆంజనేయులి రెస్టారెంటలోని కైలాస పర్వతం సెటని చూపిస్తున్నారు.

"ఫైనల్గా చెప్పండి మీరేమంటారు" అంటూ యాంకర్ స్వామిజీలను అడిగాడు

"చెప్పడానికి ఏముందండి... ఇంత చేసిన ఆ రెస్టారెంటును వెంటనే ముసేయాలి లేక పోతే మేమే అందరం కలసి ఆ రెస్టారెంటు మీద దాడి చేస్తాం" అంటు బెదిరించ సాగారు.

టివిలో చర్చా కార్యక్రమం చూసిన ఆంజనేయులు కాస్త భయపడి తన కోతి ముకను సమావేశ పరిచాడు ఏమి చెయ్యాలి ఇప్పుడు అని

"స్వామీజీలు , సన్నాసులు.. వాళ్ళేమి చేస్తారన్నా , అయినా మేము లేమా .. "అంటు భరోసా ఇచ్చింది కొండ ముచ్చు

"అవునవును ఇదంతా ఆ ఎం ఎల్ ఏ పనే వెనకనుండి చేయిస్తున్నాడు మనమెందుకు భయపడాలి... అసలు శివుడు నాన్ వెజ్ ప్రియుడు.. "లాజిక్కు తీసింది మరో కోతి

(ఇంకా ఉంది
)

క్రైం సీరియల్




సీరియల్

# రక్షకుడు



డా.సి.ఎస్.జి .కృష్ణమాచార్యులు

.

రాత్రి పది గంటల వేళ, ఇందిర మాధవ్ ని వెదుక్కుంటూ బయలుదేరింది. అతను నీహారిక యింటి ప్రక్కనున్న గేటెడ్ కమ్యూనిటీ 'గోల్డెన్ రాక్' లో బి బ్లాక్ లో 402 లో వుంటాడని చెప్పారు. ఆమె ఆ 'గోల్డెన్ రాక్' గేట్ వద్ద వాచమన్ కి పెళ్ళి వారి తాలూకా అని చెప్పి లోనికి ప్రవేశించింది. పండు వెన్నెల కాంతుల్లో ఆ ప్రదేశం దేదీప్యమానంగా వెలిగిపోతోంది. ఆమెకు కుడి వైపున వున్న చిన్న పార్కులాంటి ప్రదేశంలో చెక్క బల్ల మీద కూర్చుని మాధవ్, వెన్నెల నాస్వాదిస్తూ కనిపించాడు.

ఆతను ఇందిర రాకను గమనించలేదు. ఆ వెన్నెల్లో అతడిని చూస్తూ ఆమె మోహ పరవశురాలై కొద్ది సేపు అలాగే వుండిపోయింది. ఆ తర్వాత మనసుని నిగ్రహించుకుని, అతని దగ్గరకు వెళ్ళింది. ఇందిరను చూసి అతను ఆశ్చర్యంతో

" ఇంత రాత్రి_ _ _ ఇలా రా, కూర్చో" అన్నాడు.

" నిన్ను చూడాలనిపించి వచ్చాను. నాకు బాధగా వుంది. నాకు గాకుండా పోతున్నావని ఒక వైపు, ప్రేమ రాహిత్యంలో మనుగడ సాగించ బోతున్నావని మరో వైపు.. దీనికి వేరే మార్గమే లేదా, అని నా మనసు రోదిస్తోంది."

"ప్రేమ రాహిత్యం అని అనుకోనక్కరలేదు. నీహారిక తల్లితండ్రులిద్దరూ ప్రేమ స్వరూపులే. పైకి కనబడే ఆమె కాఠిన్యం ఒక ముసుగే. ఆమె ఎంత మృదుస్వభావియో నాకన్నా మీకెక్కువ తెలుసు. ఆమెది పసిపిల్లల తత్వమని మైత్రేయి అంటుంది."

"అదీ నిజమే! కానీ తనకు అక్షయ్ స్వభావం తెలిసేదెలా? నీమంచి తనం గుర్తించేదెప్పుడు? మీ కథ సుఖాంతమవుతుందా?"

"కాలానికి మాత్రమే తెలుసు. జరిగేదంతా మంచికేనని నమ్ముతూ బ్రతికేయడమే మన కర్తవ్యం."

"ఏ కారణగానైనా నీవు నీహారిక విడిపోతే, నాకు అవకాశం వుంటుందని నా ఆశ. అలాగని మీరు విడిపోవాలని నేను కోరుకోలేను."

"ఇందిరా! నువ్వు కూడా పసిపిల్లలా ఆలోచిస్తున్నావు. నువ్వు వివాహం చేసుకునేవాడు, నాలాంటి ఛిద్ర హృదయుడు కాకూడదు. నువ్వు అందం, ప్రతిభ వున్నవుద్యోగినివి. నీకు తప్పకుండా పరిపూర్ణ అనురాగ హృదయుడు

**జరిగిన కథ:**
నీహారిక , మాధవ్ ను తన స్నేహితురాళ్ళకు పరిచయం చేస్తుంది .మాధవ్ తన గురువు గారి మాట కాదనలేక నిహారిక మెడలో తాళి కడతాడు . కాని నీహారికకకు ఆ పెళ్లి ఇష్టం ఉండదు,ఆక్షయ్ ని ప్రేమిస్తుంది .నీహారిక ఆస్తికి మాధవ్ రక్షుడిగా నియమిస్తాడు అతని మాస్టారు .నిహారిక తాను ప్రేమించిన ఆక్షయ్ స్వార్ధపరుడని తెలిసి అతన్ని వదిలేస్తుంది . నిహారిక మాధవ్ ణి పెళ్లి చేసుకోటానికి ఒప్పుకుంటుంది.

**ఇక చదవండి**

దొరుకుతాడు."
"నీ మాటే నిజం కానీ. అయితే, తొలి ప్రేమ బలం నీకు తెలుసా? ఒక కష్టమొచ్చినా, ఒక విజయమొచ్చినా నీ రూపమే నా మదిలో కదలాడుతుంది. నాకు నీ దగ్గర కొద్దిసేపైనా వుండాలనిపిస్తుంది. అది పడకగదిలో కాదు. బాహాటంగా, ఇలాంటి ప్రదేశంలో, ఒక్క క్షణం నీ ఒడిలో తల బెట్టుకుని, నువ్వు నా ముంగురులు సరి చేస్తూంటే, విశ్రాంతి పొందాలనిపిస్తుంది. నువ్వు నాకున్నావని నాకే కాదు, ప్రపంచానికి చెప్పాలనిపిస్తుంది."
"మనం ప్రేమను స్వచ్ఛంగా వుంచినా సమాజం రాళ్ళు వేస్తుంది. మన జీవిత భాగస్వాములు గందరగోళంలో పడతారు."
"రాధా కృష్ణుల ప్రేమ కిచ్చిన గౌరవం మన ప్రేమకి ఇవ్వచ్చు గదా."
నిన్నునేను ప్రేమించలేదు, ఇందిరా. నువ్వంటే నాకు అభిమానం మాత్రమే అని చెప్పాలనుకుని, ఒక్కక్షణం మౌనంగా వున్నాడు మాధవ్. ఆ తర్వాత, ప్రయోజనంలేని ప్రకటన చేసి ఆమె మనసు నొప్పించడమెందుకని, ఇలా అన్నాడు.
"వాళ్ళది అమలిన శృంగారమని అంటారు. మళ్ళీ జయదేవుని అష్టపదులు పాడుతూ వారి చుంబన, రతి సౌందర్యాలను కీర్తిస్తారు. ఈ సమాజానికి నిలకడ లేదు. మన జాగ్రత్తలో మనముంటే మంచిది."
" ఈ వెన్నెల, ఈ శీతల మంద వాయువులు, ఈ నిశ్శబ్దం. ఈ చిన్న తోటలోని పూల సౌరభాలు... నీ ఒళ్ళో పడుకుని.. ఎన్ని నాళ్ళకీ బ్రతుకు పండెనో.. ఎంత హాయి ఈ రేయి నిండెనో అని సంతోషించాలని వుంది."
" మనసుదేముంది? గుర్రంలా ఎటైనా పరిగెడుతుంది. ఏడు గుర్రాలను అదుపు చేసి ముందుకు సాగే సూర్యుడిని, మనం అనుసరిద్దాం. మనసుని బుద్ధితో నియంత్రించక తప్పదు."
"ఎంత నిర్దయ. నీ ఒడిలో పడుకుంటేనే, దోషమా? తండ్రి ఒడిలో బిడ్డ, అన్న ఒడిలో సోదరి పడుకోకూడదా?"
"నువ్వు మళ్ళీ మొదటికి వచ్చావు. స్త్రీలలో ఎందుకో భావోద్వేగాలు ఎక్కువ. ఒక్క క్షణం పరిపక్వత, మరు క్షణం అమాయకత్వం, మరొక్క క్షణం శిశుత్వం... ఇలా ఎన్నిరకాలుగా నైనా మీరుండగలరు. అందుకే మగువ మనసొక ప్రహేళిక."
"అన్నీ తెలుసు నీకు. కానీ ప్రేమ, దయా అనే భావాల లోతులు తెలియవు. ఇప్పుడిక్కడ ఎవ్వరూ లేరు. నన్ను నీ ఒడిలో పడుకోనీ."
అంటూ ఆమె అతని అనుమతి కోసం యెదురుచూడకుండా, అతని ఒడిలో పడుకుంది. అప్రయత్నంగా అతని చేయి ఆమె శిరస్సుని తాకి, ఆమె ముంగురులను సవరించింది. ఇందిర మనసు ఆనందార్ణవమైంది. అనుకోవడం ఆలశ్యం. అనుకున్నది అయిపోయే దాకా, విశ్రమించరు ఆడవాళ్ళు. ఆ స్వభావమే మనకు సావిత్రిలో కనిపిస్తుంది. యముడిని ముప్పు తిప్పలు పెట్టి భర్త ప్రాణాన్నిసాధించుకుంది. ఇది ప్రతి మగవాడు గుర్తిస్తే మంచిది. రేపు నా విచిత్ర దాంపత్యంలో, నేను జ్ఞాపకముంచుకోవల్సిన జీవన సూత్రమది అని అనుకున్నాడు మాధవ్.

@@@@

రాత్రి పదకొండు గంటలు కాగానే పెద్దవాళ్ళు వచ్చి యువతీ యువకులని పడుకోమని హెచ్చరించారు. దాంతో ఇల్లు మెల్లగా సద్దు మణిగింది. నీహారిక నిద్రపోయే ప్రయత్నం చేసింది. కానీ

# క్రైం సీరియల్

ఆమెకు నిద్ర
రాలేదు. ఆమె మనసులో ఏదో తెలియని అశాంతి. ఏదో తప్పు జరుగుతోందన్న భయం. గప్ చిప్ గా రిజిస్ట్రార్ ఆఫీసులో పెళ్ళి జరిపించమని కోరితే, నాన్న సరే అని ఇప్పుడు ఇంత హడావుడి చేస్తున్నాడు. రేపు మంగళ స్నానాలు, గౌరీ పూజ, జీలకర్రా, బెల్లం, మంగళ సూత్రాలు... అలా అన్ని తంతులు వుంటాయని తెలిసింది. ఇది పెద్ద మోసం. నాన్నను నిలదీయాలి. ఆమె తండ్రి గదిలోకి వెళ్ళింది.

నిద్ర పట్టక అటూ ఇటూ దొర్లుతున్న తండ్రి దగ్గర కూర్చుని ఆయన భుజం మీద చెయ్యి వేసింది. ఆయన మెల్లగా లేచి కూర్చుని, ఆప్యాయంగా అడిగాడు.

" ఏమ్మా! భయంగా వుందా?"

"అవును నాన్నా! ఏదో చిన్నగా జరిపిస్తావనుకుంటే, ఇంత హంగామా చేస్తున్నావేమి నాన్నా?" నీహారిక గొంతులో విసుగు ధ్వనించింది.

"అవునమ్మా! అనుకున్న దానికన్న కాస్త ఎక్కువ హడావుడే అవుతోంది. మీ అత్త, బాబాయిల వైఖరి చూసావు గదమ్మా. మన లాయరు గారు కూడా, ఎందుకైనా మంచిది మన శాస్త్రప్రకారం జరిపించండి, అప్పుడెవ్వరూ వంక పెట్టలేరని చెప్పారు. నాకు కూడా మంత్రబలం వుంటే మంచిదనిపించింది. మనకోసం మాధవ్ నా తోడబుట్టిన వాళ్ళతో యుద్ధం చేయబోతున్నాడు. నీచేత గౌరి పూజ, చేయిస్తే మంచిదనిపించింది. శివుడు గరళం మ్రింగినా అతనికేమీ కాలేదంటే, గౌరమ్మ మహిమే కారణం."

తండ్రి చెప్పిన మాటలు సహేతుకంగా అనిపించి, నీహారిక మౌనం వహించింది.

ఒక నిమిషం ఆగి ఆమె తనకు కలిగిన ఒక అనుమానాన్ని తండ్రికి చెప్పింది.

" మంత్రాలకు శక్తి వుందంటే, మూడు ముళ్ళ బంధం శాశ్వతమైపోదా? అపుడెలా?"

"శ్రద్ధలేని చోట మంత్రాలు పని చేయవు.అందుకే పెళ్ళైన మూడో రోజే విడాకులు తీసుకునే వారున్నారు. నువ్వు కూడా శ్రద్ధగా వినకు. ఫోటోల్లో మాత్రం. నువ్వు నవ్వు ముఖంతో కనబడాలి లేకుంటే భవిష్యత్తులో, నీది బలవంతం పెళ్ళని నీ మేనత్త రచ్చ చేసి, మాధవ్ ని అల్లరి పెడుతుంది. నువ్వు ఆమె పక్షం వహించేట్లయితే, ఈ పెళ్ళి కూడా అనవసరం. నిన్ను రోడ్డు మీద నిలబెట్టినా నీకు అభ్యంతరం లేదంటే చెప్పు".

"ఎందుకు నాన్నా! అలా కఠినంగా మాట్లాడుతారు. నాకు తెలుసు. నామేలు కోసమే, మీరు మాధవ్ తో నాకీ పెళ్ళి జరిపిస్తున్నారని."

"అమ్మా! ఇంకో మాట. మాధవ్ ఒక బలిపశువులా ఈ పెళ్ళికి ఒప్పుకున్నాడు. మొదటి భార్య చనిపోతుందని జాతకంలో వుంటే, ఆ దోషం పోవడానికి ఒక మేకకో, ఒక చెట్టుకో ఇచ్చి పెళ్ళి చేస్తారు. అలాంటిదే ఇది. అందువల్ల అతనిని గౌరవించి మాట్లాడు. నలుగురిలో అతడిని నగుబాటు చేయకు,"

"అలాగే! నువ్వుకోరినట్లు అతడిని గౌరవించి మాట్లాడుతాను. సరేనా! ఇంక వెళ్ళి పడుకుంటాను. గుడ్ నైట్!"

నీహారిక తేలిక పడిన మనసుతో, తన గదిలోకి వెళ్ళింది. ఈ సారి ఆమె పడుకోగానే మంచి నిద్ర పట్టేసింది. ఇంతవరకు, ఈ కాలం ఆడపిల్లల్లా, నీహారిక చివరి నిమిషంలో నాకీ పెళ్ళి వద్దంటుందన్నభయం వెంకట రమణను వేధించింది. నీహారిక రాకతో, ఆ భయం తగ్గింది, అలాగే, మాధవ్ గౌరవానికి తగ్గట్లు నీహారిక ప్రవర్తించదన్న దిగులు కూడా పటాపంచలైంది. నీహారికను భద్ర పంజరంలోకి పంపేస్తే, తనకేమైనా పరవాలేదని ఆయన భావించాడు. మనసు నెమ్మది పొందడంతో, ఆయనకు నిద్ర ముంచుకొచ్చింది.

తొలి సంధ్యా కాంతుల్లో మెరిసిపోతూ ఏప్రియల్ నెల 22 వ తారీఖు అరుదెంచింది. ఏప్రియల్ అంటేనే ఒక పులకింత. గ్రీకు దేవత ఆఫ్రొడైట్ (అఫ్రోస్) పేరు మీద ఏప్రియల్ ప్రసిద్ధి కెక్కింది. రోమనుల వీనస్ గా
గుర్తింపు పొందిన ఆమె , గ్రీకు పురాణాలలో ప్రేమ, అందం మరియు సంతానోత్పత్తి యొక్క దేవత.

తెలుగు నేల, ఈ నెల 9 వ తారీకున, ఉగాది పండుగ తో వసంతకాలమారంభమైంది. వాతావరణం మరీ చల్లగానూ, మరీ వేడిగానూ ఉండని ఈ కాలంలో. ఆకులు మళ్లీ చిగురిస్తాయి. మొక్కలు పెరగడం ప్రారంభిస్తాయి. రంగురంగుల పువ్వులు వికసించి ప్రకృతి శోభను మరింత పెంచుతాయి. ఈ రోజు ప్రపంచ ధరిత్రి దినోత్సవం. వసంత కాలంలో, ప్రేమకు చిహ్నమైన నెలలో, పర్యావరణ పరిరక్షణ పట్ల సమాజాన్ని జాగృత పరిచే రోజున, మాధవ్-నీహారికల వివాహం జరగడమొక విశేషం.

ఉదయం ఏడు గంటల ప్రాంతంలో అందరూ కళ్యాణ మంటపానికి

చేరుకున్నారు. పది గంటలకు పెళ్ళి కూతురిని చేయడం, పదకొండు గంటలకు గౌరీ పూజకు తీసుకుని వెళ్ళడం ఆడపెళ్ళి వారి బాధ్యత గా బ్రహ్మ గారు నిర్దేశించారు. మగ పెళ్ళి వారికి అబ్బాయిని పది గంటలకు పెళ్ళికొడుకుని చేసి, పదకొండు గంటలకు కల్యాణ వేదికపైకి తీసుకు రమ్మని ఆదేశించారు.

పెళ్ళి కూతురు వైపు వారు కోలాహలంగా మాట్లాడుకుంటూ వుత్సాహంగా తయారవుతున్నారు. అందుకు భిన్నంగా వరుని వైపు అంతటా స్తబ్దత నెలకొంది. మాధవ్ తన తల్లి తరపు బంధువులను ఆహ్వానించాడు. వారిలో రెండు కుటుంబాల వారు వచ్చారు. వారు వయసులో పెద్దవారు కావడంతో హడావుడిలేదు. అయితే ఆ పరిస్థితిని మార్చేస్తూ, మైత్రేయి తన కుటుంబంతో, స్నేహితుల కుటుంబాలతో వచ్చింది. మాధవ్ ని తనకు దేవుడిచ్చిన తమ్మునిగా అందరికీ పరిచయం చేసింది. అంతే. పెళ్ళి హడావుడి వూపందుకొంది.

ఇంతలో ఇందిర తన కుటుంబంతో వచ్చింది. ఇందిర తల్లి మాధవ్ ని పలకరిస్తూ " నా అల్లుడు కావల్సిన వాడివి, కొడుకు వయ్యావు. కల్యాణ మస్తు" అని ఆశీర్వదించింది.

మాధవ్ నివ్వెరపోయాడు. ఇందిర తల్లిదండ్రుల్లా అందరూ పిల్లలకు అండగా వుంటే, ఆత్మహత్యలు తగ్గిపోతాయి అని అనుకున్నాడు. నవ్వులు చిందిస్తూ, అత్యుత్సాహం చూపిస్తున్న, ఇందిర ముఖంలోని విషాద ఛాయలు మైత్రేయి గమనించింది.ఆమెను ఒక ప్రక్కకు తీసుకుని వెళ్ళి," ఏమిటి?" అని అడిగింది.

"తట్టుకోలేక పోతున్నా! ఇక్కడ మాధవ్ కి నువ్వూ నేనే, పాపం బంధువులెవ్వరూ లేరు. దేవుడు మంచి వాళ్ళకే పరీక్షలు పెడతాడు."

"అంతేనా? ఇంకా"

"ఇంకా, నా బాధ, నా ప్రేమ. నా స్నేహం, ఎన్నటికీ అన్యాయం చేయను. ప్రామిస్." ఇందిర కంటిమూలల్లో నీటి బిందువులు. మైత్రేయి వికలమైన మనసుతో ఇందిరను కౌగలించుకుంది."నీ లాంటి స్నేహితురాలు దొరకడం నీహా అదృష్టం." అని ఓదార్పుగా అంది.

బరువెక్కిన గుండెతో ఇందిర, రెండు నిమిషాల పాటు, మైత్రేయి చేతుల్లో తన ముఖాన్ని వుంచి, ఆ తర్వాత చిరునవ్వుతో" నేను ఓకే" అంది.

ఇద్దరూ కలిసి మాధవ్ దగ్గరకు వచ్చారు. అక్కడ మాధవ్ దగ్గర పీహెచ్.డీ చేస్తున్న విద్యార్థులు, అతని చుట్టూ కూర్చుని సరదాగా మాట్లాడుతున్నారు.

మిగిలిన వారందరూ టిఫిన్ చేస్తూ కబుర్లాడుకుంటున్నారు. పెండ్లి కొడుకుని చేసేందుకు ఇంకా సమయముండడం వల్ల మైత్రేయి, ఇందిర వారి కుటుంబాలతో నీహారికను పలకరించడానికి వెళ్ళారు. కల్యాణి అక్కడే వుంది. కజిన్స్, స్నేహితులతో కబుర్లు చెబుతున్న నీహారిక వారిని చూసి పరుగున వచ్చి హగ్ చేసుకుని అందరినీ పరిచయం చేసుకుంది. నీహారికలో పొంగి పొరలుతున్న వుత్సాహాన్ని చూసి, మైత్రేయి, ఇందిర చాలా సంతోషించారు. కల్యాణి వారితో, నేను వుదయమే వచ్చాను. నీహా బాగానే వుంది. ఏ సమాస్యా వుండదు.

మీరు మాధవ్ సంగతి చూసుకోండి. పాపమతను ఒంటరి వాడు" అని అంది. కల్యాణి ఇచ్చిన ప్రోత్సాహంతో వారు ధైర్యంగా, మాధవ్ దగ్గరకు తిరిగి వెళ్ళారు. వారిని చూసి ఒక పెద్దామె " రండమ్మా! హారతి కీ అన్నీ రెడీ చేయండి. తలకి నూనె అంటి, హారతివ్వండి. మంగళ హారతి వచ్చిన వాళ్ళు కాస్త గొంతు విప్పి పాడండి. పెద్దవాళ్ళు వచ్చి అక్షింతలు వేయండి. వాడు స్నానం చేసి వచ్చాక, పెండ్లి కొడుకుగా అలంకారం చేయండి" అంది.


అక్కడున్న స్త్రీలు ఆవిడ ఆదేశాలు పాటించడంలో నిమగ్నమయ్యారు. హాలులో ఒక పాతిక మంది కబుర్లు చెప్పుకుంటున్నారు ఒక ప్రక్కగా కూర్చున్న, కొద్ది మంది పేపర్లు చదువుతున్నారు. కొందరు ఫోన్లో వీడియోలు చూస్తున్నారు. ఒక పెద్దాయన అందరికీ వినబడేలా కాస్త బిగ్గరగా వుపన్యాసమిస్తున్నాడు. అటూ ఇటూ వెళ్ళే వాళ్ళు ఒక్క నిమిషం ఆగి , ఆయన చెప్పేది విని, నవ్వుకుంటూ వెళ్ళిపోతున్నారు. ఆయన వివాహ కార్యక్రమాల మీద వ్యంగాస్త్రాలు వేస్తున్నాడు.

"ఈ మధ్య ఒక పెళ్ళికి వెళ్ళాను. యాభై పైగా కార్లకు పార్కింగ్ వుంది. బయట రోడ్డు మీద ఒక యాభై పైగా కార్లు పెట్టి, ట్రాఫిక్ జాం చేసారు. అంటే, లోపల దీవించే వాళ్ళ కన్నా బయట తిట్టే వారే ఎక్కువ.

ప్రవేశించినప్పుడు గులాబీ పువ్వు, కర్పూర కడ్డీ యి చ్చారు. అవి ఎక్కడపెట్టుకోవాలో, ఎక్కడ

పడెయ్యాలో తెలియదు. ఇంతలో తెలిసిన వారి పలకరింపులు. చెవులు పగిలే వాయిద్యాల శబ్దాల్లో వినబడక. విన్నట్లు నటన. ఒక మూకీ చిత్రం చూసిన అనుభూతి. వెయ్యిమంది కి పైగా అతిధులు. వి.ఐ.పీ సోఫాలు ఒక ఇరవై వాటి వెనక తెల్లటి ముసుగులేసుకున్న కుర్చీలొక అయిదు వందలదాకా వున్నాయి. అయినా కూర్చునే వారు తక్కువ. ఒకరినొకరు తోసుకుంటూ ముందుకు వెనక్కు, తిరిగే వారే యెక్కువ. ఆ కాడికి, తిరగడానికి అడ్డంగా, అడ్డ దిడ్డంగా కుర్చీలెందుకో?
బయట లానులో సంగీతం. పచ్చిక తివాచీ పైన ప్లేటు పట్టుకు తిరిగే భోజనాలు. మరొక పెద్ద హాలులో, కూర్చుని తినే ఏర్పాటు. ఆకాశంలో లెక్కలేని నక్షత్రాల్లా ఆహార పదార్థాలు. తినాలన్న ఆశ ఎక్కువ. తినేది తక్కువ. వెరసి తినలేక పోయానన్న దుగ్ధ. ఆ నిరుత్సాహంతో, మొదలైన నిందా స్తోత్రం. పెట్టి తిట్టించుకోవడమంటే ఇదే. బాగా బలిసి వున్నారు, అందుకే ఈ దండగ తిండి యేర్పాట్లు. ఇన్ని పదార్థాలు మానవ మాత్రుడు తినగలడా? నిర్మల సీతారామన్ చూస్తే, పెళ్ళి భోజనంలో పది కన్నా ఎక్కువ పదార్థాలుంటే, 50 శాతం జియస్టి అని ప్రకటిస్తుంది.
వేదిక మీద యేం జరుగుతుందో తెలియదు. మానవహారంలా జనం. ఫోటో గ్రాఫర్ తిప్పలు. డ్రోన్ల విహారం. అవేం తీస్తున్నాయో తెలియదు. అంతా అయోమయం.
ఒకో సారి పెళ్ళి ఎంత ఘనంగా చేస్తారో, అంత వేగంగా అది పెటాకులవుతుంది. దాంతో యువతకి పెళ్ళి మీద విశ్వాసం పోతోంది. మన రమణ చూడండి. ఆత్మీయులను మాత్రమే పిలిచి పెళ్ళి చేస్తున్నాడు. ఇదీ సంబరమంటే."
అంతలో పెళ్ళి కొడుకు వేదిక మీదకు వచ్చాడు. వివాహ కార్యక్రమం మొదలైంది. ఒక అరగంట తర్వాత గౌరీ పూజ ముగించుకున్న నీహారికను, కోలాహలంగా బుట్టలో పెట్టి తీసుకుని వచ్చారు. వేద మంత్రాల మధుర శబ్దాలు, బంధువుల హడావుడి, సమవయస్కుల హాస్యోక్తులు, విభిన్నమంగళ వాయిద్యాల ఘోష, వీడియోగ్రాఫరు విన్నపాల మధ్య, జరుగుతున్నది కలా, నిజమా అన్న ఒక అయోమయంలో మాధవ్, నీహారిక, పరస్పర సహకారంతో, వివాహ ప్రక్రియలోని కీలక ఘట్టాలను కన్నుల పండువగా ముగించారు. ముందు వరుసలో, తన మిత్రులతో కూర్చుని, వెంకట రమణ వివాహాన్ని ఆద్యంతం చూసి, జీవిత సాఫల్యం చెందిన వాడిలా ఆనంద భాష్పాలు రాల్చాడు.

వివాహాల రిజిస్ట్రార్ మంటపానికి వచ్చి వివాహ నమోదు వ్యవహారం పూర్తి చేసాడు. ఆధ్యాత్మిక, సాంఘిక, శాసన, పరంగా నీహారిక, మాధవ్ భార్యా భర్తలయ్యారు. బంధుమిత్రులు అక్షతలు వేసి, ఆశీర్వదించి విందు భోజనం చేసి వెళ్ళిపోయారు.
అన్ని వయస్కులవారికి సరిపడేలా పరిమిత పదార్థాలతో భోజనాలు వడ్డించారు. ఆరోగ్యానికి ఆరోగ్యము, రుచి కి రుచీవున్న విందు భోజనమని అందరూ ప్రశంసలు కురిపించారు. మధ్యాహ్నం రెండు గంటలయ్యేటప్పటికి అందరూ వెళ్ళిపోయారు.
మిగిలిన వారు వెంకట రమణ ఆత్మీయ బంధువులే.
వారు అతని చుట్టూ కూర్చుని, "వివాహం బాగా జరిపించావు. మన అరుంధతి వుంటే ఎంతో కళగా వుండేది. ఏ లోకంలో వుందో, ఎంతో సంతోషిస్తూ,వధూవరులను ఆశీర్వదించి వుంటుంది. నువ్వు కోలుకుని, ఆరోగ్యంగా వుండు. ఏడాది తిరిగేటప్పటికి నీహారిక నీకు బహుమతిగా ఒక బుజ్జి పాపాయిని యిస్తుంది " అని మనోల్లాసకరంగా నాలుగు మంచి మాటలు చెప్పారు.
రమణి, శేషగిరి చొరవ తీసుకుని , బ్రాహ్మణుడితో మాట్లాడి, ఆ రోజు రాత్రి పది గంటలకు శోభనం జరిపిద్దామని, వెంకట రమణ మీద, ఒత్తిడి తెచ్చారు.
" మేము హనీమూన్ కి వెళ్ళి, అక్కడే జరుపు కుంటాము. ఇప్పుడు ఇంత అలసటలో అవసరమా" అని మాధవ్ అభ్యంతరం చెప్పాడు. నీహారికకు ఏం చెప్పాలో తెలియ లేదు. ఆమె, ఎప్పుడైనా యేముంది, లోపల జరిగేది యేమీ లేనప్పుడు అని అనుకుంది.
(ఇంకా ఉంది )




బాబా  హిందీలోగానీ, ఇంగ్లిష్‌లోగాని ప్రసంగించేవారు.ఆయన  మాట్లాడుతున్నప్పుడు శిష్యులందరూ కళ్ళు మూసుకుని ఉండాలనే నిబంధన ఉండేది. వివాదాస్పద విషయాలపై తన అభిప్రాయాలతో ఎంతో ప్రసిద్ధి పొందారు.ఆయన  అభిప్రాయాలు చాలా వివాదాస్పదంగా ఉండేవి. వాటిని నిషేధించాలని భారత పార్లమెంటులో అనేకసార్లు చర్చలు జరిగాయి. విభిన్నవర్గాల ప్రజలను ఆకర్షించేందుకు ఆయన  అనేక భిన్నమైన సబ్జెక్టులను ఎంచుకునేవారు. ఈయన కోసం వచ్చేవారు మిశ్రమనేపథ్యాలు కలిగి ఉండేవారు. ఆయన ప్రసంగాలు వినడానికి అన్ని వయసులవారు, అన్ని మతాలవారు గుమిగూడేవారు. ఆయనతో పరిచయం ఉన్నవారెవరైనా ఆయన శిష్యుడిగానో, ప్రత్యర్థిగానో ఉండేవారే కానీ ఉదాసీనంగా ఉండేవారు కాదు. త్వరలోనే బాబా  పట్ల ఆకర్షితులైన విదేశీ పర్యటకులు రావడం మొదలైంది. ుబాబాను ఎవరు కలవాలనే విషయంపై ఆయన కార్యదర్శి లక్ష్మి జాగ్రత్తగా ఉండేవారు. ముందుగా వారందరరినీ ‘ మెడిటేషన్’ లో పాల్గొనమని కోరేవారు. తరువాత వారు బాబాను  కలిసేవారు. సిటీ లో తన ఆశ్రమానికి సంబంధించిన కార్యక్రమాలపై నిఘా పెరిగిందని బాబాకు అనుమానం రావటం తో , తన ఆశ్రమాన్ని గోవాకు మార్చాలని నిర్ణయించాడు .

**జరిగిన కథ:**
సుఖ్ భొగ బాబా అసలు పేరు చంద్ర చంద్ర మోహన్ . చిన్న తనం లోనే తల్లి తండ్రులను కొల్పొవటం తో , అనాధ ఆశ్రమం లో పెరుగుతాడు . చిన్నతనం నుండే ధ్యానం యోగా వంటివి నేర్చుకుని తనదైనా దారిలో బతకటం నేర్చుకున్నాడు . బాబా తన కూతుళ్ళను కిడ్నాప్ చేసాడని ప్రొ గంగాధర్ ప్రెస్ మీట్ పెడతాడు.పోలీసులు బాబా ఆశ్రమాన్ని తనిఖి చేస్తారు . ప్రొఫెసర్ కూతుళ్ళు తమంతట తామే వచ్చామని చెప్పటం తో చేసేది ఏమి లేక వేనుతిరుగుతారు .బాబా భక్తులకు ప్రసాదం లో మత్తు మంది కలిపి ఇచ్చి వాళ్ళను తన బానిసలుగా చేసుకుంటాడు .

**ఇక చదవండి**

గోవా చేరుకన్నాక, బాబా ఎవరినీ కలవకుండా ఏకాంతంగా ఉండటం మొదలుపెట్టారు. తొలినాళ్ళలో ఆయన ఆశ్రమ తోటలో ప్రజలను కలుసుకునేవారు. తరువాత ఆయనను కలవడం ప్రజలకు సాధ్యం కాకుండా పోయింది. ఆయన తన చుట్టూ బలమైన నమ్మకమైన వారు మాత్రమే ఉండాలని కోరుకునేవారు. తన ఆశ్రమానికి కేవలం ఉత్సుకతతో మాత్రమే వస్తున్నారని గ్రహించిన సందర్భంలో ఆయన చాలా మంది భారతీయులను విస్మరించడం మొదలుపెట్టారు.క్రమేణా విదేశి భక్తుల సంఖ్య పెరుగుతూ ఉండటం తో ఆశ్రమ ప్రవేశ రుసుము కూడా పెంచారు. ఇదే కాకుండా తన భారతీయ అనుచరులను తగ్గించేందుకు ఆయన ఆంగ్ల ప్రసంగాలు ఇవ్వడం మొదలుపెట్టారు. గోవా లో బాబా ఆశ్రమం కారణంగా పర్యటకం పెరిగింది. ప్రపంచపటంలో గోవా గుర్తింపు పొందడానికిఆశ్రమం కూడా కీలక పాత్ర పోషించింది. గోవా ప్రభుత్వం ఆర్థిక స్థిరత్వం తీసుకురావడంతోపాటు నగరానికి అనేక రంగులు కూడా అద్దింది.

ఆశ్రమంలో అనేక థెరపీలు ఇవ్వడం మొదలైంది. దీంతో డబ్బు ప్రవాహంలా వచ్చి పడేది. ఈ థెరపీలన్నింటిలోనూ సెక్స్ థెరపీ చాలా ముఖ్యమైనది. ఇందులో ఎలాంటి పక్షపాతం లేకుండా లైంగికతను ఆమోదించేవారు. లైంగిక విషయాలలో నైతికతకు, కట్టుబాట్లకు ఇక్కడ చోటులేదు. ఎటువంటి ఈర్ష్య, బంధమనే భావన లేకుండా మనం పనిచేయాలని దేవుడు కోరుకున్నాడు. ఈ చికిత్సలలో పాల్గొనేందుకు భారతీయులను అనుమతించేవారు కాదు. ఇలా ఎందుకు చేసేవారో ఎవరికీ అర్థమయ్యేది కాదు. దీనిపై ఆయనకు అనేక ప్రశ్నలు ఎదురయ్యేవి. విదేశీయుల జీవన విధానం, ఆలోచనాధోరణి

భారతీయులకంటే పూర్తి భిన్నమైనదని, వారికి ఇలాంటి చికిత్సలు అవసరమని, కానీ భారతీయులకు నిశ్శబ్ద ధ్యానం సరిపోతుందని బాబా చెప్పేవారు . ఆశ్రమంలో లైంగిక భాగస్వాములను మార్చుకోవడాన్ని ప్రోత్సహించేవారు.

బాబా బోధించే "సంభోగ్ సే సమాధి"క్రియను బూతు పని గా భావించేవారు. ఇది వారి మనోభావాలను గాయపరిచింది. ఎందుకంటే సెక్స్ గురించి బహిరంగంగా మాట్లాడటం మన వ్యవస్థలో నేరం . ఈ ప్రక్రియ బోధించటం వల్ల ఆయన సెక్స్ కోరికలను అణిచివేయాలనుకునే అనేక మంది సాధువులకు శత్రువు అయ్యారు. ఆయన తన అభిప్రాయాలను బహిరంగంగా వ్యక్తం చేయడం లైంగిక భాగస్వాములను మార్చుకోవడానికి ప్రోత్సాహకంగా మారుతోందని భావించేవారు. ఆశ్రమంలో మహిళల్లో లైంగిక స్వేచ్ఛను ప్రోత్సహిస్తున్నారనే నిందలు కూడా ఆయనపై వచ్చాయి. ఆశ్రమంలో సన్యాసినులు బహిరంగ లైంగిక జీవితం గడపడం మొదలుపెట్టినప్పటి నుంచి అంటువ్యాధులు ప్రబలడం ఎక్కువైంది.జనాలకు ఏది కావాలో ఆయనకు బాగా తెలుసు. ఎటువంటి జనాలు తన దగ్గరకు వస్తారో కూడా తెలుసు.అక్కడో వైద్య కేంద్రం కూడా ఏర్పాటైంది. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన డాక్టర్లు, నర్సులు అందులో ఉండేవారు. ఆశ్రమంలోని ఫుల్ టైమ్ వర్కర్లకు, ఆశ్రమవాసులకు అక్కడ ఉచితంగా వైద్యం అందించేవారు.

స్వల్పకాలంలోనే బాబా ఆశ్రమం లక్ష చదరపు మీటర్లకు పెరిగింది, దేశం లోనే పెద్ద అస్రమంగా మారింది . ఆధ్యాత్మికత లో పడి ఆయన కోసం వచ్చే వారి లో చాలా మంది ఉన్నత తరగతుల వారు ఉంటారు. వారికి జీవితం లో అన్నీ అమరి ఉంటాయి. ఇక మిగిలింది ఆధ్యాత్మికత, మోక్షం, కైవల్యం."ఈ మోక్షం అనేది మానవ ప్రయత్నం తో సాధ్యం కాదు", అని బాబా చెబుతారు. ఎందుకంటే ఆ స్థితి లో "నేను" అనేది ఉండకూడదు. మనిషి ప్రయత్నం చేస్తున్నపుడు "నేను" తప్పకుండా ఉంటుంది. అలానే కైవల్యం అనేది కొన్ని రోజుల్లోనో , సంవత్సరాలలోనో సాధించేది కాదు. ఎందుకంటే, అలా సాధించే దానిలో "అహం" అన్నది తప్పకుండా ఉంటుంది. పాత వాసనలు ఉంటాయి.

ఇవన్నీ చెప్పి తన అభిమానులను నిరాశ పరచదలుచుకోనట్లు కనపడుతుంది. ప్రయత్నం చేయాల్సిందే నంట. ఎందుకంటే ఈ జన్మ లో కాకపోయినా మరో జన్మ లో అయినా ఆ స్థితి నిన్ను వరించినపుడు, నీ వ్యక్తిత్వ వ్యవస్థ అందుకు సిద్ధం గా ఉంటుందట. మతం యొక్క కఠినతలకు తలొగ్గి మీ మనస్సును జైలులో బంధించడం కంటే, మీతో మరియు మరొక వ్యక్తితో మీరు ఏమి కోరుకుంటున్నారో దాని గురించి నిజాయితీగా ఉండటం మంచిదిఅని

మనదేశంలో, వందల సంఖ్యలో పెద్ద బాబాలు, వేల సంఖ్యలో చిన్న సన్నకారు బాబాలు, స్వాములు ఉన్నారు. మరి అందరూ తేలు కుట్టిన దొంగ లాగా గమ్మున ఊరుకున్నా ఎందుకు? డేరాబాబా ను ఖండించలేదు ఎందుకు? స్వాములు బాబాలు ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్ ఎందుకయ్యారు? ప్రజలే నిజాలు గ్రహిస్తూ అప్రమత్తంగా ఉండాల్సిన సమయం వచ్చింది. నిజానికి బాబా కావడం గొంగళి పురుగు సీతాకోకచిలుక అయినట్లు,ఎన్నో కష్టనష్టాలకు వోర్చి బాబులు స్వాములు అవుతున్నారు. విఐపిలను ఆకర్షిస్తున్నారు. స్వామీజీ బాబాజీలు కావడం అంత తేలికైన పని కాదని తెలుస్తోంది. దానికి ఎంతో సాధన అవసరం. మోసం దగా హత్యలు దోపిడీలు ఇలాంటివన్నీ అవలీలగా చేయగల నేర్పరితనం ఉండాలి. అది కళే, కానీ దగుల్బాజీ కళ. చిత్తశుద్ధి లేని రాజకీయ నాయకుల వలే వీరిది కూడా,తరతరాల జనాన్ని సమూలంగా నాశనం చేసేకళ.హంతకుడు, గూండా అయిఉంది కూడా బయటి ప్రపంచానికి ఒక దేవదూత గా ఆధ్యాత్మిక గురువుగా కనబడడం ఎంత కష్టం.

సంత్ రాంపాల్, రామ్ రహీం గుర్మీత్ సింగ్ ధీరేంద్ర బ్రహ్మచారి, చంద్ర స్వామి, కంచి శంకరాచార్య, లాంటి వారంతా అరెస్టయ్యారు. కొందరికి బాగానే శిక్షలు పడ్డాయి. సంత్ రాంపాల్ రామ్, రహీమ్,గుర్మీత్ సింగ్ లకు ఉరి శిక్ష విధించడం కోర్టు తీర్పు తప్పని ఒక పార్లమెంటు సభ్యుడు సెలవిచ్చాడు. రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి, మతవిశ్వాసాల దృష్టితో చూసే వారికి కోర్టు తీర్పులు నచ్చక పోవడంలో ఆశ్చర్యం లేదు. అందుకే బాబాలు స్వాములను మాత్రమే జైలుకి పంపడం కాదు, వారికి సహకరించిన వారికి, వారికి మద్దతుగా నిలబడిన వారిని కూడా శిక్షించాలి. నేరస్తులు తప్పించుకోకుండా జాగ్రత్తపడాలి. ఇటీవలికాలంలో కోర్టులు బాబాలకు,కునుకు పట్టడీయడం లేదు. మంచి మంచిపరిణామమే. అయినా ఇంకా తీవ్రతరం చేయాల్సి ఉంది.

సమాజం ఇలా నేర వ్యవస్థ గా,ఎలా ఎలా వ్యవస్థగా మారుతుందో, 1950లోనే ప్రపంచాన్ని కదిలించిన గొప్ప చలన చిత్రాలు వచ్చాయి. ఉదాహరణకు రాజ్ కపూర్ "ఆవారా" "మోరియాపుకో"" "ఫ్రాన్సిస్ కొప్పలా" "గాడ్ ఫాదర్" లాంటివి కొన్ని.అకారా పరిషత్ సెప్టెంబరు 2017 న దొంగ బాబాల లిస్ట్ విడుదల చేసింది. అందులో మొదటి పేరు గుర్మీత్ డేరా బాబా. రెండో పేరు రాధే మాది,గ్రుహహింస, బెదిరింపులు అక్రమాస్తులు,కూడబెట్ట టం,లాంటివిఆమెపై ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల మరో చెడు కారణంతో ఆమె వార్తలకెక్కింది. ఒక పోలీస్ స్టేషన్ ఉద్యోగులంతా ఆమెను సగర్వంగా పోలీస్ స్టేషన్ కు ఆహ్వానించి. అక్కడ డ్యూటీలో ఉన్న డిఎస్పి ఆమెను తన కుర్చీలో కూర్చోపెట్టి, పక్కన చేతులు కట్టుకు నిలుచున్నాడు. అతను ఆమెకు భక్తుడైతే, తన ఇంటికి తీసుకెళ్లి కాళ్లు కడిగి సేవలు చేసుకోవాల్సింది. శాంతి భద్రతలను కాపాడాల్సిన ఒక ఉన్నతాధికారి శాంతి భద్రతలకు భంగం కలిగించే ఒక మహిళను తన సీట్లో కూర్చో పెట్టటమంటే రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించడం అన్నమాట. ఇక లిస్టులో ఉన్న మూడో పేరు ఆశారాం బాబు. ఆయన జైలు ఊచలు లెక్క పెడుతున్నాడు. 4వ పేరు ఆచారం బాబు తనయుడే, ఆయన పేరు నారాయణ సాయి తండ్రి అంతటివాడే లైంగిక వేధింపులకు జైలు పాలై బెయిలుపై ఇంటికొచ్చాడు. ఇక 5వ పేరు రాంపాల్. అనేక సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించాడు సరైన సాక్ష్యాలు దొరకలేదని ఇటీవల విడుదలయ్యాడు. అయితే ఇంకా అతనిపై దేశ ద్రోహం కేసు హింసను ప్రేరేపించిన కేసు ఉన్నాయి. 6 నిర్మల్ బాబా, 7 ఓం బాబా, 8 సచిన్ దత్తా, 9 ఇచ్చాచారి భీమ్నంద్ 10 మల్కా సింగ్ 11 ఆచార్య కృష్ ముని, 12 స్వామి అసీమానంద, 13 బృహస్పతి గిరి, 14 ఓం నమశ్శివాయ బాబా, వీరంతా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందిన దొంగ బాబాలు స్వాములు. ఇంకా ఇందులో చేరాల్సిన స్వాములు గురువులు చాలా మందే ఉన్నారు. ఏ కారణం వల్లనో రాసలీలల నిత్యానంద పేరు లిస్టులో కి రాలేదు. వీరంతా దేశంలో వేరు వేరు ప్రాంతాల్లో ఉన్నా, చేస్తున్న పనులు మాత్రం ఒక్కటే. వేలకోట్లు అర్జించటం, భూకబ్జాలు మహిళలను లైంగికంగా లొంగదీసుకోవడం, అడ్డొచ్చిన వారిని హత్య చేయించడం, బడా రాజకీయ నాయకుల్ని ఉన్నతాధికారులు తమ వైపు తిప్పుకోవడం, వారికి సహాయ పడటం, అవసరమైనప్పుడు వారి సహాయం తీసుకోవడం.

## సీరియల్

సీరియల్



# యూనివర్సిటీ

పాంచజన్య

“ సార్ ..స్టీఫెన్ రాజా గారు మీకోసం వచ్చారు …”పి ఏ వినయంగా చెప్పాడు

“ స్టీఫెన్ రాజా నా ..వాడేవడయ్యా ..ఎప్పుడు ఆ పేరు వినలేదే …”జయరాం పి ఏ వంక చూస్తూ అన్నాడు

జయరాం ప్రతి పక్ష నేత విజయభాస్కర్ కు కుడి భుజం ..ఆయన ఎంత చెపితే అంత . రానున్న రోజుల్లో విజయభాస్కర్ తప్పకుండా గెలుస్తాడని ఇప్పటికే జనం అనుకుంటున్నారు . జనమే కాదు విజయ భాస్కర్ కోసం జయరాం చేయించిన సొంత సర్వే లో కూడా అదే నిజమయ్యింది . దానితో రోజు ఎవరో ఒకళ్ళు జయరాం ను కలుస్తూనే ఉన్నారు , పార్టీలోకి వస్తామని

“ అదేనండి .యునివర్సిటీ ప్రొఫసర్ .మీ చుట్టూ నాలుగు రోజులనుంచి తిరుగుతున్నాడు ..”

“ యా గుర్తుకొచ్చింది …అయినా అతనికి మనతో పనేముంది ..కొంపదీసి ఎం ఎల్ ఏ టిక్కట్టు కావాలంటాడ ఏమిటి ..”

“ లేదు సార అతనికి అంత సీన్ లేదు …”

“ మరి ..”

“ యునివర్సిటి వి సి పోస్టుకి అనుకుంటా…’

# సీరియల్

" వి సి పోస్టా ?..అలు లేదు చులు లేదు అల్లుడి పేరు సోమ లింగం అన్నారట వెనకటికి ....యలక్షన్లు జరగాలి మనం గెలవాలి ....ఎదో ఒకటి చెప్పి పంపు ..."

" చెప్పను సార ..కాని స్వాతి ముత్యం లో కమల హాసన్ లా పట్టు విడవకుండా తిరుగుతున్నాడు .."

" సరే రమ్మను ..అదేదో నేనే చెపుతాను.." ఆనాడు జయరాం కాస్త చిరాగ్గా

పి ఏ బయటకి వెళ్లి స్టీఫెన్ రాజాని వెంట బెట్టుకు వచ్చాడు

స్టీఫన్ రాజా రావటం రావటం తోనే జయరాం కాళ్ళ మీద పడి పోయాడు

"అయ్యో మాస్టారు లేవండి మీఎరు చదువుకున్నవాళ్ళు..." అంటూ కంగారు పడ్డాడు జయరాం

" మీరు పెద్దవాళ్ళు ..మీకు నమస్కారం చెయ్యటం లో తప్పులేదు .." అంటూ నసిగాడు రాజా

" నమస్కారం చెయ్యండి కాని ఇలా కింద ఆపాది పొరలు దండాలు పెట్టొద్దు ..చూసే వాళ్ళకు బాగుండదు ..ఎవరన్నా పత్రికల వాళ్ళు చూస్తే ..వార్తలు వండి వడ్డిస్తారు .ఇంతకి ఏ పని మీద వచ్చారు ."

"అదే సార్ ...వి సి ..పోస్టు .."

"ఇంకా ప్రభుత్వం రాలేదుగా ...నలుగు నెలలు ఓపిక పట్టండి ..ఇప్పుడున్న వి సి మీద చాల గొడవలు జరుగుతున్నట్టు ఉన్నాయి .."

" అవును సార్ .తన ఇష్టం వచ్చి నట్టు చేస్తున్నాడు ..."

"ఇంకెంత కాలం ఉంది అతని సర్వీసు ..."

" ఉంటుందండి మరో రెండేళ్ళు .."

" మరి మీరు రెండేళ్ళు ఆగాలి కదా .."

"మీరు తలుచుకుంటే అదెంత సార్ ..."

" అదేమిటి అతను దిగి పోతే కదా మీరు ఆ సీట్లో కూర్చునేది ..."

" అవుననుకోండి ..."

" మరి .."

"" మీరు ఉ అంటే ..నేను అతన్ని దించే పనిలో ఉంటా...."

" అది అంత తేలికా ..."

" ఈ రోజుల్లో ఏముంది సార్ ...కుర్రాళ్ళకి నాలుగు డబ్బులు పడేస్తే ధర్నాలు చేస్తారు అదే పనిగా దానితో విసిగి పోయి అతనే రాజీ నామా చేస్తాడు "

' మీరు మాకన్నా పెద్ద రాజకీయ నాయకుల్లా ఉన్నారే .."

" ఎదో అంత మీ అభిమానం .."

" సారే ..మీరు ఆ పని మీద ఉండండి ..ప్రభుత్వంఏర్పడే వరకు రాకండి మళ్ళీ

.."అలాగే సార్ .."ఎదో భరోసా దొరికినట్టు ఆనందంగా అక్కడనుంచి వెనుతిరిగాడు రాజా

★★★

" అన్నా ...డబ్బులు కావాలి .."రాజేంద్ర స్టీఫెన్ రాజా కి ఎదురుపడి అడిగాడు

"ఏమి ఇరగ దీసావని ఎప్పుడు డబ్బులు డబ్బులు అంటావు .."

"మొన్న కుర్రాళ్ళను పెట్టి గొడవ చేయించా కదా సార్ , పేపర్లో కుడా వచ్చింది .."

" ఆహా అది నీ ప్రతాపమేనని అందరు అనుకుంటున్నారు ..తూ " అంటూ ఊసాడు స్టీఫెన్ రాజా

" అమరి ఎవరి ప్రతాపం సార్ .." కోపం తో ఉగి పోయాడు రాజేంద్ర

" నీకు తెలియదా ... అంతా ఆ వామ పక్ష విద్యార్థులే చేసింది ...పోలీసులు రాగానే నువ్వు వెనెక్కి తిరిగి చూడకుండా పారిపోయింది నాకు తెలియదా .."

స్టీఫెన్ రాజా మాటలకు గొంతులో తడి ఆరిపోయింది రాజేంద్రకి ..

" అదికాదు అన్నా పోలీసులను చూడగానే భయం వేసింది .."

" అంత భయపడే వాడికి నికేందుకురా రాజకీయాలు ...బుద్ధిగా చదువుకో.." అంటూ కోప్పడ్డాడు

" రాజేంద్రకి ఏమి మాట్లాడాల్లో అర్థం కాలా ..మనసులో మాత్రం ఎదో ఒకటి చేసి తన యునివర్సిటీ లో తను అంటే ఏమిటో నిరూపించుకోవాలని ఆ క్షణాన నిర్ణయించు కున్నాడు

(ఇంకా ఉంది )



## మలయాళ నటి నేఘా ఎస్...

కేరళ విద్యావ్యవస్థలో అభ్యుదయం వెల్లివిరుస్తుంటుంది. జెండర్ వివక్ష లేని సమాజం కోసం బాల్యం నుంచే పాఠాలు బోధిస్తుం టుంది. ఒకప్పుడు పాఠ్యపుస్తకాలలో కుటుంబ ముఖచిత్రంలో అమ్మతోపాటు నాన్న కూడా ఇంటి పనులు చేయడాన్ని ప్రచురిం చింది. తాజాగా ఇప్పుడు ఓ ట్రాన్స్ జెండర్ జీవితగాధను పాఠ్యాంశంగా తీసుకుంది. ఎనిమిదవ తరగతి ఆర్ట్స్ టెక్స్ట్ బుక్ లో ట్రాన్స్ ఆర్టిస్ట్ నేఘా ఎస్. విజయగాధను చేర్చింది.

ఎస్సీఈఆర్టీ (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) కొత్త కరికులమ్లో నాటకరంగం, శిల్ప కళ, సంగీతం, సినిమా, నాట్యరంగాలను చేర్చింది. ఆయా రంగాల్లో ప్రముఖుల గురించిన పాఠాలను పాఠ్యపుస్తకాలలో ప్రచురించింది. ఈ క్రమంలో సినీ నటి నేఘా ఎస్ గురించిన పాఠానికి చోటు కల్పించింది ఎస్సీ ఈ అర్ట. మలయాళ నటి నేఘా ఎస్... 2022లో నటిం చిన 'అంతరం' సినిమాకు గాను కేరళ రాష్ట్ర ప్రభుత్వం నుంచి బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డు అందుకున్నారు. ఒక ట్రాన్స్ ఉమనక్కు ఇలాంటి గౌరవం దక్కడం ఇదే తొలిసారి. పాఠ్యపుస్తకంలో తన జీవిత పాఠం గురించి తెలుసుకున్న నేఘా ఎస్ భావోద్వేగాలకు లోనయ్యారు. 'టెక్స్ట్ బుక్ పాఠాన్ని చూడగానే నాకు కన్నీళ్లు వచ్చాయి. సమాజం ఇన్నేళ్ల వరకు నన్ను నా పేరుతో గుర్తించనే లేదు. అలాంటిది 8వ తరగతి పాఠ్యపుస్తకంలోని ఓ పాఠంలో నా పేరు ఉండడం నన్ను కదిలించింది' అన్నారామె. సమాజం వేరుగా చూసిన వారిని సమాజంలో భాగంగా చూపించడానికి ఆ రాష్ట్ర విద్యావ్యవస్థ చేసిన ప్రయత్నం గొప్పది. ఆమె సొంతూరు తమిళనాడులోని తిరువా రూర్ జిల్లా తీయన్నపురం, కేరళలో నటిగా పుర స్కారం అందుకునే వరకు తన సొంత రాష్ట్రం

కూడా తనను గుర్తించలేదని, పుర స్కారం సందర్భంగా మీడియా కవరేజ్ తర్వాత తనను తన రాష్ట్రం స్వాగ తించిందని, అయినప్ప టికీ తమిళరాష్ట్ర ప్రభుత్వం నుంచి మాత్రం తనకు. గుర్తింపు రాలేదన్నారామె. విద్యార్థుల్లో జెండర్ అవేర్నెస్ కోసం ఆమె అనేక ప్రభుత్వ స్కూళ్లలో క్లాసులు తీసుకు న్నారు. ట్రాన్స్ జెండర్ పట్ల సమాజంలో నెలకొని ఉన్న తక్కువ భావనను తొలగించడానికి ఈ పాఠం ఒక మంచి ప్రయత్నం. అయితే ప్రపంచంలో కరడుగట్టి ఉన్న అంతరం తొలగిపోవడానికి ఇది సరిపోదు. అంతరించిపోయే వరకు ఇంకా చాలా చేయాలంటూ 'నా జీవిత పాఠం చదివిన విద్యార్థులు తమను తాము శక్తిమంతంగా తీర్చిదిద్దుకోగలగాలి' అని ఆశా భావం వ్యక్తం చేశారామె





# ఓడిన గెలుపు

**వాడపల్లి పూర్ణ కామేశ్వరి**

"తల్లిలేని ఆడపిల్లను మీరు ఒంటరిగా ఎలా పెంచుతారు. దాన్ని విడిచి వుండలేనంటున్నారే కానీ, ఏదీ కానీ వయసులో దాని ఆలనా పాలనా చూసుకుందుకు మేముండగా ఇలా పెరగ వలసిన అవసరమేమొచ్చింది. దాన్ని నాతో తీసుకెళతాను. బిడ్డను పోగొట్టుకున్నాను. దాని ప్రతిరూపాన్ని పెంచుతూ సమధానపడనివ్వండి" కళ్ళొత్తుకుంటూ అల్లుడితో అంది దుర్గ తల్లి.

అత్తగారి మాటల్లో నిజమున్నా, తన పంచప్రాణాలైన హిమను వదిలి వుండలేని నిస్సహాయతతో ముందు కాదన్నా, నా స్వార్థంకోసం దాని సంరక్షణను నిర్లక్ష్యం చేయకూడదని తనకుతానే నచ్చ చెప్పుకున్నాడు. ధైర్యం కూడకట్టుకుని హిమను అమ్మమ్మతో పంపాడు. అప్పటి నుంచి అమ్మమ్మ సంరక్షణలో పెరిగింది హిమ. అమ్మా నాన్నల ప్రేమకు దూరమైన హిమ అమ్మమ్మా మేనమామల ప్రేమ పుష్కలంగానే పొందింది. పల్లెటూరైనా, జిల్లా పరిషద్ విద్యాలయంలో పదవ తరగతి వరకూ చదివించారు.

"అమ్మమ్మా, నేనింకా చదువుకుంటాను అమ్మమ్మా. డిగ్రీ చదివి నా కాళ్ళమీద నేను నిలబడాలి. నాకు ఇప్పుడే పెళ్లి వద్దు" గారంగా అంది హిమ.

"అవునే, కానీ నీకు పెళ్లి చేసి పంపిస్తే కానీ మీ మావయ్యకి పెళ్లి చేయలేము. ఎదిగిన నిన్ను ఇంట్లో పెట్టుకుని పిల్లని అడిగితే ఎవ్వరూ ఇవ్వమంటున్నారు. వాడికా వయసు మీరి పోతోంది. వాడి పెళ్ళి కోసమని కాదమ్మా, నిన్ను ఒక అయ్య చేతిలో పెట్టగానే నా

**జరిగిన కథ:**
హరిత బ్రిగేడియర్ జనరల్ మనస్విని దగ్గర పి ఏ గా పనిచేస్తూ ఉంటుంది.హిమ మనస్విని ఇంట్లో అన్ని పనులు చుసుకోటానికి హిమ చేరుతుంది .మనస్విని తల్లి డా అమృత మరణిస్తుంది . పలకరించటానికి హరిత వెళుతుంది .

**ఇక చదవండి**

బాధ్యత తీరిపోతుందా? రేపు పురుళ్ళూ పుణ్యాలూ చూడద్దుటే. నా ఒంట్లో ఓపికుండగా ఆ పనులన్నీ చేసేస్తే నేను నిమ్మళంగా కన్ను మూయచ్చు" తన పరిస్థితి చెప్పుకుంది అమ్మమ్మ. కన్నపిల్లలను చేతులారా పెంచుకోలేక పోయిన దుర్ దురదృష్టానికి బాధ పడుతూ ఉండేది. తల్లిలేని బిడ్డకు అన్నీ చెయ్యాలనే ఆరాటం. వయసు మీద పడుతుండగా, చేయగలనో లేదో అన్న ఆందోళన. ఈ రెంటి మధ్యా నలుగుతూ అప్పుడప్పుడూ పెళ్ళి ఊసెత్తుతూ ఉండడం అమ్మమ్మకు అలవాటైపోయింది. పెళ్ళి పెళ్ళి అని ఆవిడ అనడమే కానీ, అంతలోనే హిమ ఇంటరు కూడా పుర్తెయ్యింది. హిమ తోడ పుట్టిన వారెవ్వరూ ఒక్క చోట పెరగలేదు. మానసిక ఎదుగుదల లోపంతో తల్లి పోయిన కొద్ది నెలలకే చెల్లెలిని హోమ్ లో చేర్పించారు. తమ్ముడు తండ్రి వద్దనే ఉండిపోయాడు. పొదరిల్లులా వున్న రామయ్య కాపురం చెల్లాచెదురైపోయింది. ఒక గూటి పక్షులన్నీ వేర్వేరు గూళ్ళకు చేరాయి. హిమ జీవితమైనా చల్లగా ఉండాలన్నదే అమ్మమ్మ ఆశ. రామయ్య కూడా అత్తగారి మాటకు అభ్యంతరం చెప్పలేకపోయాడు. చెట్టంత కూతురు పోయినా, ఆమె పిల్లలకోసం తాపత్రయపడుతూ మనవరాలికి పెళ్ళి చేసి పురుడు పోయాలనే ఆమె మంచి మనసుకు మనసులోనే నమస్కరించుకున్నాడు.

"విజయ తోటి కోడలు సీతను నువ్వు ఎరుగుదువు కదరా. ఆ సీత ఆడపడుచు సుశీలమ్మ. ఆమె కొడుకు ఉన్నాడుట. మంచి పెళ్ళి కొడుకు. మొన్నామధ్య సీత ఇంట్లో పెళ్ళికి వెళ్ళినప్పుడు, సుశీలమ్మను నేనూ చూసానులే. చాలా మంచి మనిషని ఆమె మాటతీరు చూస్తేనే అనిపించింది. వాళ్ళ అబ్బాయికి ఈ మధ్య

సంబంధాలు వస్తున్నాయని చెప్పిందిట. నిన్ననే సీత కబురంపింది. హిమకి తగిన ఈడూ జోడూ అని" కొడుకుతో అంది హిమ అమ్మమ్మ.

"నువ్వు చెప్పిన వాళ్ళెవరో నాకు తెలియదు కానీ, హిమ ఇంకా చిన్న పిల్ల. డిగ్రీ చదువుతానంటోంది. దాని పెళ్లికి ఇప్పుడే తొందరేంటమ్మా? డిగ్రీ అయ్యాకా చేద్దాములే. బావా మన నిర్ణయానికే వదిలేసారని, చదివించకుండా పెళ్లి చెయ్యడం సమంజసమా?" అయిష్టంగా అన్నాడు హిమ మేనమామ ప్రసాదు.

"అది కాదు రా. నా ఒంట్లో ఓపికుండగానే దానికి ఒకటో రెండో పురుళ్ళు పోసాననుకో, నా కూతురి దగ్గరకు పోయినప్పుడు నీ కూతురుకి అన్నీ చేసానులే అని చెప్పుకోవచ్చు"

"హిమకు పెళ్ళి చేసేసే ఉద్దేశ్యం వుంటే మటుకు ఈ సంబంధం చూస్తే బాగానే ఉంటుందని విజయ మరీ మరీ చెపుతోంది. నా చిన్న నాటి స్నేహితురాలూ, మన విషయాల గురించి అన్నీ తెలిసిన మనిషీను. అంచేత విజయ చెప్పిందంటే, మనకి తప్పక అనుకూలమైనదే అవుతుందనిపిస్తోంది. అదీ కాక విజయ పనిచేస్తున్న ఆఫీసులో చేస్తున్న గౌరి భర్త కూడా ఆ అబ్బాయి చేస్తున్న కంపెనీలో చేస్తాడుట, ఆ రకంగా ఆఫీసు వైపు నుంచి కూడా కుర్రాడి గురించి మంచి అభిప్రాయమే వచ్చింది" అన్ని వేళలా అదృష్టం తలుపు తట్టదు. తట్టినపుడే దాన్ని ఆహ్వానించాలంటారు" అనునయంగా చెప్పంది.

"చాలా మంచి సంబంధమైతే తప్ప తొందర పడవద్దమ్మా. హిమ చిన్న పిల్ల. నా పెళ్ళి కోసం దాని పెళ్లి విషయంలో తొందర పడడం న్యాయం కాదు. కానీ ఇన్ని రకాలుగా ఆలోచించి నువ్వు చెపుతున్నావు కనుక నాకూ సబబే అనిపిస్తోంది" అన్నాడు ప్రసాదు.

"నీ పెళ్ళితో దానిది ముడి పెట్టడం లేదురా. దాని చదువు సాగుతూనే వుందిగా. మనం మాత్రం సంబంధాలే చూడకుండా చేతులు కట్టుకుని కూర్చోడం సరైన పని కాదుగా. ఇప్పుడు మననే వెతుక్కుంటూ సంబంధం వస్తే అలక్ష్యం చేయడమూ మంచిది కాదు. ఏదో పదో తరగతి నుంచీ అంటే మరీ చిన్నది అనుకున్నాము. ఇప్పుడు ఇంటరు పూర్తై, డిగ్రీ కూడా మొదలు పెట్టింది. ఇక ఆగడం అనవసరం. వాళ్ళ నాన్నా, ఒంటరి వాడు. పాపం ఏమీ చేసుకోలేడు. ఏదో కాలక్షేపం చేసుకుంటున్నాడు. మన అమ్మాయి అదృష్టం చేసుకోలేదు కానీ, రామయ్య మంచి మనసున్న మనిషి. దీని పెళ్ళి నా చేతుల మీద కానిచ్చేస్తే, పైనున్న నా కూతురికి ఆత్మశాంతి కలుగుతుంది. అల్లుడికీ నా వంతు సాయం చేసిన దాన్ని అవుతాను" కళ్లొత్తుకుంటూ అంది.

కొడుకు. "సరే

అమ్మా, నువ్వు చెప్పిందీ సమంజసంగానే వుంది. అలాగే కానివ్వు"
అనునయంగా అన్నాడు
"కుర్రాడు టీ.వీ.సీ. మోటార్సులో సూపెర్వైజరుగా పని చేస్తున్నాడు. పేరు గోవర్ధన్. ఎలాంటి అలవాట్లూ లేవు. అర-ఫాంట్లు వేసుకున్న నాటి నుంచీ మా కళ్ళ ముందు పెరిగిన కుర్రాడు. ఇంట్లో ఆఖరి వాడు. కాస్త గారంగానే పెరిగాడు. మా ఆడపడచుకి ఇద్దరు అబ్బాయిలూ ఇద్దరు అమ్మాయిలూ. అన్నయ్యా, ఇద్దరు అక్కలకూ ముద్దుల తమ్ముడు. పెద్దగా ఆలోచించడానికి ఏమీ లేదంటే నమ్మండి ఒదినా"
హిమ అమ్మమ్మ తృప్తి కోసం విజయ తోటికోడలు సీత స్వయంగా వచ్చి చెప్పింది.
"మా మేనల్లుడని కాదు కానీ, నాకే ఇంకో కూతురుంటే, ఈ సంబంధం మీ వరకూ వచ్చేదే కాదంటే నమ్మండి. అందాకా ఇదిగో ఈ ఫోటో చూసుకోండి. మీరు సరే అంటే రేపే పెళ్ళి చూపుల ఏర్పాటు చేస్తాను"
మరోసారి నొక్కివక్కాణించి చెప్పింది.
అంత వరకూ పెళ్ళి ఇప్పుడే వద్దంటున్న హిమ ఆ ఆరడుగుల అందగాడి ఫోటో చూసేసరికి మనసు పారేసుకుంది.
"కక్కొచ్చినా కళ్యాణం వచ్చినా ఆగదన్నట్టు, అంతలోనే పెళ్లిచూపుల ఏర్పాట్లు కూడా జరిగి పోయాయి.
వాళ్ళిద్దరూ ఔననుకుంటే ఇక ముహూర్తాలు పెట్టుకోవడమే తరవాయి"
ఆనందపడిపోతూ అంది సీత.
తనకెంతో ఇష్టమైన ఆకుపచ్చరంగు చీర కట్టుకుంది హిమ. ఫోటోలో కంటే మరింత హుందాగా హీరోలా వున్న గోవర్ధన్ కి తొలి చూపులోనే మనసు అర్పించేసింది.
ఆమెను ఆపాద మస్తకమూ పరవశంతో చూస్తున్న అతడి చూపులతోనే అతడి మనసనూ చదివేసింది హిమ. హిమ గుండెల్లో కోటివీణలొక్కసారి ఝుమ్మంటూ మ్రోగాయి. రెండు మనసులూ పెనవేసుకుపోయి జీవితాంతం ఒకరికొకరు తోడై ఉంటామంటూ సరిగమల సరాగాలు పాడాయి. హిమ తనువంతా గిలిగింతలతో పులకించి పోయింది.
"పిల్లలిద్దరికీ ఒకరికొకరు నచ్చినందువల్ల వెంటనే ముహూర్తాలు పెట్టేసుకుందాము"
ఆనందంగా అంది సుశీలమ్మ.
ఎవరెస్టు శిఖరం ఎక్కి విజయాన్ని ఘోషిస్తూ జండా పాతినంత సంబరంగా ఉంది హిమ అమ్మమ్మకి.
మేరు పర్వతంలా శోభిస్తున్న గోవర్ధనుని తలపుల్లో నిత్యం మునిగి తేలిపోతోంది హిమ. గోవర్ధనునిలో ఒదిగి కరిగిపోతున్న హిమబిందువు తన

ఉనికినే మరచిపోయింది!!!
మాఘ మాసంలోనే మంచి ముహూర్తం నిర్ణయించారు పెద్దలు. కళ్యాణ ముహూర్తం అతి చేరువలో ఉన్నందున నిశ్చితార్థం ఆ రోజే చేసేసుకున్నారు. రామయ్య కళ్ళు ఆనంద భాష్పాలతో నిండి పోయాయి. తన చేయి పట్టుకుని బుడిబుడి అడుగులు వేసిన చిట్టితల్లి మరొకరి చేయి పట్టుకు వెళ్ళిపోయే రోజు వచ్చేసింది. సాక్షాత్తూ శ్రీమహా విష్ణువుగా అల్లుడు గోవర్ధనుడి కాళ్ళు కడిగి నెత్తిన జల్లుకునే ఘడియల కోసం ఆరాట పడ్డాడు రామయ్య. తన ఇంటి దీపం మరో ఇంట్లో వెలుగులు పంచేందుకు వెళుతోందని మురిసిపోయాడు. ఒక కంట ఆనంద పన్నీరు కారగా, ఇకపై తన కంటి వెలుగుని తరచూ చూడలేనన్న దిగులుతో మరో కన్ను కన్నీరు కార్చింది.
నాన్నను చూస్తున్న హిమకు గుండెల్లో ఏదో దుఃఖం పెల్లుబికింది. ఇక ఈ ఊరు, నా తండ్రి నుండి దూరంగా, నా ఇల్లూ, నా వాళ్లూ అనే కొత్త లోకంలోకి కొత్త ఇంటి పేరుతో మెట్టినింటికి వెళ్ళిపోతాను. ఈ నా ఊరికి నేను ఇప్పుడు పరాయినైపోతాను. ఆడపిల్లగా పుట్టిన ఆడ పిల్లలందరికి ఇంది తప్పని దుఃఖం.

(ఇంకా ఉంది )



# నైతిక పోలీసింగ్

ల్ మీడియా ప్రపంచంలో తమదైన ముద్ర వేసుకుని, లక్షలాది మంది అభిమానులను సంపాదించుకున్న కాంచన్ కుమారి అలియాస్ కమల్ కౌర్ బాబీ దారుణ హత్య పంజాబ్‌ను కుదిపేసింది.

ఈ ఘటన కేవలం ఒక వ్యక్తిగత నేరం కాదని, సమాజంలో నైతికత పేరిట చోటు చేసుకుంటున్న ప్రమాదకర ధోరణులకు అద్దం పడుతుందని నిస్సందేహంగా చెప్పొచ్చు. తన బోల్డ్ కంటెంట్‌తో సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టించిన కాంచన్ (30) హత్యకు గురికావడం, దీనికి 'అసభ్య కంటెంట్' కారణమని కిల్లర్ స్వయంగా వీడియో విడుదల చేయడం, ఆపై నిహాంగ్లుగా భావిస్తున్న ఇద్దరి అరెస్టు, ప్రధాన నిందితుడు అమృత్ పాల్ సింగ్ మెహ్రాన్ పరారీలో ఉండటం పలు ప్రశ్నలను, తీవ్ర ఆందోళనలను లేవనెత్తుతున్నాయి.

బటిండాలోని ఆదేశ్ మెడికల్ యూనివర్సిటీ సమీపంలో ఒక కారులో కాంచన్ కుమారి మృతదేహం లభ్యం కావడంతో ఈ భయంకరమైన కేసు వెలుగులోకి వచ్చింది. అనతికాలంలోనే, అమృత్ పాల్ సింగ్ గ్యాంగ్‌కు చెందిన అమృత్ పాల్ సింగ్ మెహ్రాన్ ఈ హత్యకు తానే బాధ్యుడినని ప్రకటించాడు. అంతేకాదు, కాంచన్ సోషల్ మీడియాలో "అసభ్య కంటెంట్" పోస్ట్ చేయడం వల్లే ఈ శిక్ష విధించామని పేర్కొంటూ ఒక సంచలనాత్మక వీడియోను విడుదల చేశాడు. ఈ వీడియో దావానలంలా సోషల్ మీడియాలో వ్యాపించడంతో, స్వీయ-ప్రకటిత నైతిక సంరక్షకుల (self-proclaimed moral guardians) పట్ల, వారి హింసాత్మక చర్యల పట్ల తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. పంజాబ్ పోలీసులు ఈ కేసును త్వరితగతిన ఛేదించి, జస్‌ప్రీత్ సింగ్, నిమ్రత్ జిత్ సింగ్‌లను అరెస్టు చేశారు. అయితే, ఈ దారుణానికి కీలక సూత్రధారి అయిన అమృత్ పాల్ సింగ్ మెహ్రాన్ మాత్రం ఇంకా పరారీలో ఉండటం పోలీసులకు పెద్ద సవాలుగా మారింది.

:సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (SSP) అమ్‌నీత్ కొండల్ వెల్లడించిన వివరాల ప్రకారం, కాంచన్ కుమారిని ,గొంతు నులిమి అత్యంత దారుణంగా హత్య చేశారు. ఈ అమానుష చర్యకు 'అనధికారిక మోరల్ పోలీసింగ్' ప్రధాన కారణమని ఎస్ఎస్‌పి స్పష్టం చేశారు. అరెస్టయిన నిందితులు కూడా కాంచన్ తమ "కమ్యూనిటీ మనోభావాలను దెబ్బతీసే అనైతిక కంటెంట్‌ను అప్‌లోడ్ చేసిందని" ప్రాథమిక విచారణలో అంగీకరించారు. ఇక్కడే అసలు సమస్య మొదలవుతుంది ,ఎవరి నైతిక ప్రమాణాలు? ఒక వ్యక్తి యొక్క "నైతికత"

# నాలుగో కోతి

ఇంకొకరికి "అనైతికం" కావచ్చు. ఈ ప్రమాణాలను బట్టి ఒకరి ప్రాణాన్ని తీసే హక్కు ఎవరికిచ్చారు?

ఈ రకమైన నైతిక పోలీసింగ్ ఎక్కడికి దారితీస్తుంది?

కాంచన్ కుమారి హత్య సమాజంలో తీవ్రమైన నైతిక సంక్షోభాన్ని, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే ప్రమాదకర ధోరణిని సూచిస్తుంది. ఇది సమాజానికి అనేక విధాలుగా హానికరం:

వ్యక్తి స్వేచ్ఛకు మరణశాసనం: ప్రతి వ్యక్తికీ భావప్రకటన స్వేచ్ఛ ఉంటుంది. చట్టబద్ధమైన పరిమితులకు లోబడి తమ అభిప్రాయాలను, కళను, కంటెంట్‌ను వ్యక్తం చేసే హక్కు వారికి ఉంది. నైతిక పోలీసింగ్ పేరిట వ్యక్తుల స్వేచ్ఛను హరించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం, ఆధునిక సమాజానికి శాపంగా మారుతుంది.

అరాచకత్వానికి అగ్గిపుల్ల: ఒక వ్యక్తి లేదా సమూహం తమ సొంత 'నైతిక ప్రమాణాల' ఆధారంగా ఇతరులను శిక్షించడం ప్రారంభించినప్పుడు, సమాజంలో అరాచకత్వం ప్రబలుతుంది చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునే ఈ ధోరణి న్యాయ వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా సన్నగింపజేస్తుంది.

హింసకు పచ్చజెండా: నైతిక పోలీసింగ్ తరచుగా హింసకు దారితీస్తుంది. 'అసభ్యత' అనేది వ్యక్తుల దృక్కోణంపై ఆధారపడి ఉంటుంది. దీనిని శిక్షార్హమైన నేరంగా పరిగణించి, హింసకు పాల్పడటం అత్యంత ప్రమాదకరం. ఇది 'మిడిల్ ఏజెస్' నాటి ఆలోచనలకు అద్దం పడుతుంది.

స్త్రీల భద్రతకు పెను సవాలు: సోషల్ మీడియాలో ముఖ్యంగా మహిళలు తరచుగా ట్రోలింగ్, వేధింపులు, బెదిరింపులకు గురవుతున్నారు. నైతిక పోలీసింగ్ పేరుతో జరిగే దాడులు, బెదిరింపులు మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసి, వారిని భయపెట్టే వాతావరణాన్ని సృష్టిస్తాయి. ఇది సమాజంలో స్త్రీల భాగస్వామ్యాన్ని, వారి స్వేచ్ఛను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఆధునిక సమాజంలో స్త్రీలు తమ కాళ్ళ మీద తాము నిలబడితే, వారిని గౌరవించాల్సింది పోయి, ఇలాంటి దారుణాలకు ఒడిగట్టడం సమాజ పతనానికి సంకేతం.

భిన్నత్వానికి విఘాతం: సమాజంలో భిన్నమైన అభిప్రాయాలు, జీవనశైలులు సహజం. ఒక నిర్దిష్ట సమూహం తమ 'నైతిక విలువలను' ఇతరులపై బలవంతంగా రుద్దడానికి ప్రయత్నించినప్పుడు, అది భిన్నత్వానికి విఘాతం కలిగిస్తుంది.

విచారణకు ముందే శిక్ష: చట్టబద్ధమైన ప్రక్రియలు, విచారణలు లేకుండా ఒక వ్యక్తిని దోషిగా నిర్ధయించి, శిక్షించడం న్యాయసూత్రాలకు విరుద్ధం. కాంచన్ విషయంలో జరిగింది సరిగ్గా ఇదే.

కాంచన్ కుమారి హత్య ఒక విషాదకర ఘటన మాత్రమే కాదు, నైతిక పోలీసింగ్ పేరుతో జరిగే దాడుల పట్ల



సమాజం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించే ఒక స్పష్టమైన, భయంకరమైన సంకేతం. అభిప్రాయ భేదాలు ఉన్నప్పుడు వాటిని చర్చల ద్వారా, చట్టబద్ధమైన మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలి తప్ప, హింసకు పాల్పడకూడదు. ఈ రకమైన ధోరణులను అణచివేయడానికి చట్ట అమలు సంస్థలు కఠిన చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా, సమాజంలో స్వేచ్ఛ, గౌరవం, చట్ట పాలన విలువలను పెంపొందించడానికి ప్రతీ పౌరుడు కృషి చేయాలి. సోషల్ మీడియా వేదికలు కూడా ద్వేషపూరిత ప్రసంగాలు, హింసను ప్రేరేపించే కంటెంట్‌ను నియంత్రించడంలో మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. లేనిపక్షంలో, ఈ రకమైన ఘటనలు పునరావృతమై సమాజంలో అరాచకత్వం ప్రబలే ప్రమాదం ఉంది.

నెట్టింటి రామాయణం



# మిడిల్ క్లాస్ గొర్రెలు !



ఈ. సాయి అలేఖ్య

మన మిడిల్ క్లాస్ మనుషుల్ని చూస్తుంటే ఒకోసారి విచిత్రంగా అనిపిస్తుంది .

ఎక్కడ లేని ఆచారాలు , పూజలు పునస్కారాలు మనకే . పేదవాడికి ఎటు అవి పట్టవు , డబ్బున్నవాడికి వాటి అవసరం ఉండదు ... ఎటొచ్చి మనకే అవన్నీ

ఉదాహరణకి ..శవాన్ని ముట్టుకుంటే స్నానం చేస్తాం కానీ, కోడి – మేక – గొర్రె లను చంపి తింటుంటాం. ఎంత మూర్ఖులం కాకపోతే ....దీపాన్ని వెలిగించి చనిపోయిన వారిని గుర్తుకు తెచ్చుకుంటాం, కానీ అవే దీపాలను ఆర్పి పుట్టిన రోజులు జరుపుకుంటాం.

మన ఆచారాలు ఎలాంటివి అంటే.......ప్రాణం పోయిన శవం ముందు వెళ్తుంటుంది – ఊరు జనం అంత వెనుక వస్తుంటారు. అలాగే పెళ్ళికొడుకు – పెళ్ళికూతురు ఊరేగింపులో వెనుక వస్తుంటారు కానీ ఊరు జనం అంతా ముందు వెళ్తుంటారు.

మంచి పని చేసేవాడు ఊరు ఊరు వెళ్తాడు కానీ చెడ్డ పని చేసేవాడు ఎక్కడికి వెళ్ళడు .......... సారాయి (వైన్ షాప్) అమ్మేవాడు ఒక దగ్గరే ఉంటాడు కానీ అదే పాలు అమ్మేవాడు ఊరు ఊరు – వీధి వీధి – ఇంటి ఇంటికి వెళ్తాడు. మనం ఎంత తెలివైన వాళ్ళం అంటే

# నెట్టింటి రామాయణం

....పాలవాడుని మాటి మాటికి అడుగుతుంటాం – నీళ్ళు కలిపావా అనీ, కానీ మందులో మాటి మాటికి నీళ్ళు కలిపి త్రాగుతుంటాం.

గ్రంథాలయంలో భగవద్గీత ఖురాన్ పక్క పక్కనే ఉంటాయి కానీ ఎప్పుడూ అవి తగువులు ఆడుకోవు.... కానీ ఆ రెండు చదివేవాళ్ళు మాత్రం తగువులు ఆడుతూ కొట్టుకుంటూ ఉంటారు.
దేవాలయం – మసీదు అనేవి ఎలాంటి స్థలాలు అంటే పేదవాడు బయట అడుక్కుంటాడు – ధనవంతుడు లోపల అడుక్కుంటాడు.

విచిత్రం ఏమిటంటే ...... గోడకు తగిలించిన మేకు జీవితాంతం ఫొటోని మోస్తుంది కానీ మనం మాత్రం ఆ ఫొటోని పొగుడుతుంటాం అసలు మేకుని పట్టించుకోం.

ఎవరైనా నువ్వు " పశువు " లా ఉన్నావు అంటే చాలు కోపగించుకుంటాం కానీ నువ్వు " సింహంరా (పులిరా) " అంటే చాలు లోలోనే ఎగిరి గంతులు వేసి ఆనందిస్తాం.!

కులం పోవాలని చెప్పేది మనమే.కులం చూసి ఓటు వేసేది మనమే..
అవినీతి పోవాలనేది మనమే. అవకాశం. వస్తే అవినీతిని సమర్థించేది మనమే..
ఇంటికో భగత్ పుట్టాలని చెప్పేది మనమే..మన ఇంట్లో మాత్రం బిల్ గేట్స్ పుట్టాలని కోరుకునేది మనమే..మార్పు రావాలని చెప్పేది మనమే.. అబ్బే పబ్లిక్ మారరండీ అంటూ నిరాశ నూరిపోసేది మనమే..

ఇదేమి జీవితం అని రోజు తిట్టుకుంటూ ఉంటాముఅదే జీవితాన్ని గానిగేద్దులా లాగిస్తూ ఉంటాము .

ప్రభుత్వాన్ని తిట్టుకుంటూ ఉంటాము అదే ప్రభుత్వానికి ప్రభుత్వానికి పన్నులు కట్టే మిడిల్ క్లాస్ గోర్రేలం ........ అందుకే.. మనం జస్ట్ వెర్రి గొర్రెలం .

( ఎవరినైనా నొప్పిస్తే క్షమించండి ..నేను మిడిల్ క్లాసే )

★★★★






# అలంపూర్ జోగులంబ

అలంపూర్ తెలంగాణ రాష్ట్రంలో తుంగభద్ర నది ఒడ్డున ఉన్న ఒక ఉరు . అలంపూర్ శ్రీశైలం పశ్చిమ ద్వారం గా పరిగణించబడుతుంది. ఇక్కడ కొన్ని పురాతన ఆలయం యొక్క అవశేషాలు బాదామి చాళుకల నిర్మాణాన్ని సూచిస్తాయి. ఈ ప్రాంతాన్ని అనేక దక్షిణ భారత రాజవంశాలు పాలించాయి. జోగులంబ ఆలయంలోని ప్రధాన దేవతలు జోగులంబ మరియు బాలబ్రహ్మేశ్వర. దేశంలోని 18 శక్తి పీఠాలలో జోగులంబ దేవిని 5 వ శక్తి పీఠంగా పరిగణిస్తారు. ఇక్కడ జోగులంబ దేవత శవాలపై తేలు, కప్ప మరియు తలపై బల్లితో కూర్చుని కనిపిస్తుంది. ఆమె నాలుకతో బయట విస్తరించి ఉన్న నగ్న అవతార్‌లో కనిపిస్తుంది, యోగాలో సిద్ధిని ఇచ్చే ఉగ్ర దేవత యొక్క అవతార్, అందుకే జోగులంబ అని పిలుస్తారు. ఈ పదం తెలుగులో యోగుల అమ్మ కు రూపం, అంటే యోగుల తల్లి.

. తుంగభద్ర మరియు కృష్ణ ఆలంపూర్ సమీపంలో సంగమంలో కనిపిస్తా, అందుకే దీనిని దక్షిణ కైలాసం అని కూడా పిలుస్తారు. నేటి అలంపూర్‌లో వేలాది సంవత్సరాలుగా బ్రహ్మ గొప్ప తపస్సు చేశాడని కూడా చెబుతారు, తన కోసం సృష్టి శక్తులను ప్రసాదించిన శివుడిని సంతోషపెట్టాడు. అందువల్ల, ఈ దేవతను బ్రహ్మేశ్వర అని కూడా పిలుస్తారు మరియు దేవత యోగిని లేదా జోగులంబ అని పిలుస్తారు, ఇది తల్లి పార్వతికి పర్యాయపదంగా ఉంది. మనకి కంచిలోనే ఉన్న బల్లి గురించి మాత్రమే తెలుసు. కానీ నిజానికి ఆలంపూర్

జోగులాంబ యొక్క జుట్టులో కూడా ఒక బల్లి ఉంటుంది. అలాగే ఒక తేలు, గబ్బిలం, కపాలం ఉంటాయి. ఈవిడే నగ్నంగా ఒక శవం మీద కూర్చుని శవ సాధన చేస్తున్న 85 సంవత్సరాల వయో వృద్ధురాలుగా మహా మాంత్రికురాలిగా కనబడుతుంది. నిజానికి ఈమె మనకి కపాలమోక్షం ఇచ్చే ఆది పరాశక్తి మాత యొక్క అంతిమ రూపం అన్నమాట. ఈ లెక్కన చూస్తే కపాలము ప్రేత శరీరము చేతపట్టుకొని ఆదిపరాశక్తి రూపం లో బ్రహ్మరంధ్ర దేవత అయితే దీని లోపల ఉండే బ్రహ్మాండ చక్ర కృష్ణ బిలమునకు అధిదేవతగా జోగులాంబ దేవి మాతగా ఉంటుంది. నిజానికి ఈమె జోగులాంబ కాదు. యోగులాంబ. కాలక్రమేణా యోగులాంబ కాస్త జోగులాంబ అయినదని గ్రహించండి.



విచిత్రమేమిటంటే కంచి క్షేత్రములో రెండు బల్లులు ఉంటే ఈమె జుట్టులో ఒక బల్లి ఉంటుంది. నిజానికి ఈ అమ్మవారిని గృహ చండీమాతగా పిలవడం జరుగుతుంది. పైగా ఈవిడ ఆగ్నేయ దిశలో ఉండి ఎల్లప్పుడు వేడి ఆవిర్లుతో తన శక్తితో చాలా ఉగ్రస్వరూపంగా కోర పళ్ళతో ఉంటుంది. ఆదిలో అమ్మవారి పన్ను పడిన చోట ఈమె ఉన్నదని గ్రహించండి. ఇక ఈమె రూపం విషయానికి వస్తే ఈ విశ్వ సృష్టి అంతరించే సమయములో బల్లులు యొక్క సంయోగము వలన ఏర్పడిన బల్లి గుడ్డు వలన ఈ విశ్వ సృష్టి జరుగుతుంది అని మనము తెలుసుకున్నాము కదా. కంచి లో ఈ రెండు బల్లులు బతికే ఉండటానికి ఆధారమైన శక్తి మన జోగులాంబ ఇస్తోంది

అన్నమాట. ఎందుకంటే ఈమెకున్న దహనశక్తి వలన అత్యంతిక ప్రళయంలో నీరు ఆవిరిగా మారి పోవడం వలన బల్లి, తేలు, గబ్బిలం అనే మూడు జీవులు బ్రతికి పోతున్నాయి. బ్రహ్మకపాలం కూడా ప్రాణశక్తితో మిగిలిపోతోంది. బల్లి కాస్త విష్ణు రూపం అన్నమాట. ఎందుకంటే బల్లి తాకటం అనేది మనం విష్ణుకంచిలోనే చూస్తాము. అలాగే తేలు అనేది శివ రూపము అన్నమాట. ఎందుకంటే ఈయన కంఠమునందు విషమును ఉంచుకున్నాడు కదా. తేలులో విషం ఉంటుందని లోకవిదితమే కదా.గబ్బిలం అనేది రక్తం త్రాగే క్షీరదమని లోకవిదితమే కదా. మరి అమ్మ వారు కూడా రక్త బీజధారియే కదా. గబ్బిలం అనేది అమ్మవారి రూపం అన్నమాట. ఇక కపాలం అనేది బ్రహ్మదేవుడికి సంకేతము కదా. వీరభద్రుడు యొక్క కోపాగ్ని వలన తన పంచ ముఖాలలో ఒక ముఖము ఖండించడము అది కాస్తా బ్రహ్మకపాలంగా మారి ఆయన చేతికి అంటుకోవడం లోకవిదితమే కదా. అంటే బల్లి, తేలు, గబ్బిలం, కపాలం అనేవి విష్ణువు శివశక్తి బ్రహ్మ స్వరూపం అని తెలుస్తోంది కదా. అంటే జోగులాంబ అమ్మవారి ఈ నాలుగు శక్తి స్వరూప దేవతలను తన జటాధారి యందు ఈ జీవ రూపాలలో ఉంచి పునఃసృష్టికి కారకము అవుతుందని తెలుస్తోంది కదా. ఈ జీవులు కాస్త అర్ధ భాగాలుగా విభజన చెంది పునఃసృష్టిస్తున్నాయి.ఈ విశ్వమునందు సృష్టి స్థితి లయము లాస్యము చేస్తున్నామని అన్నమాట. కారణం వీరికి ఉన్న బలహీనతలను దాటలేక పోవడమే అని గ్రహించండి. ఈ జీవులకు ఈ బలహీనత లేకపోతే జోగులాంబ చేతులలో వీటికి కపాలమోక్షం కలిగేది. కారణం ఈవిడ మాత్రమే శరీరములో జీవ కళను అనగా ప్రాణశక్తిని తగ్గించగలదు. తన దహన శక్తితో ప్రాణశక్తి కాస్త నెమ్మది నెమ్మదిగా ఆవిరైపోతుంది అన్నమాట. కాకపోతే ఈ దహన శక్తికి ఈ జీవుల రూపంలో ఉన్న దైవ శక్తి స్వరూపాలు తట్టుకోలేక రక్షించమని అమ్మవారిని వేడుకొనేసరికి వీరికి ఉపశమనం కోసము విష్ణుమూర్తికి మేడి ఆకులు, శివుడికి బిల్వపత్రాలు, అమ్మవారికి సువాసన పువ్వులు, బ్రహ్మదేవుడికి నాదముతో ఉపశమనము ఇచ్చి వారిని తిరిగి పునర్జీవనం చేసి విశ్వ సృష్టిలో తిరిగి సృష్టి, స్థితి, లయ, లాస్యము ప్రక్రియలు చేసుకోమని అనుజ్ఞ ఇవ్వడం జరుగుతోంది. మేము ఎలాగైతే కామ గుణానికి, భయపడడానికి బలహీనపడితే ఈ త్రిమూర్తులు కాస్త సృష్టి యొక్క త్రికార్యాల బలహీనతకి గురి అయ్యారు. దానితో వీరందరు కూడా మా కథ లాగానే కంచికి చేరుకుని దేవికంచి, శివకంచి, విష్ణు కంచి ఏర్పరుచుకున్నారు.



కథ

# గడసరి కోడలు

బొండ్లపాటి వారి ఇంటికి ఒక పారంపర్యం ఉంది.ఉన్నతమై ఆచారం ఉంది. ముఖ్యంగా కలకాలమూ పాటిస్తూన్న కుటుంబ ధర్మం ఉంది.అదేమంటే–ఎంతమంది ఆడా మగా ఉన్నా,పిల్లాజెల్లా దోగాడుతూ ఉన్నా ఒకే ఇంటిలో సర్దుకుపోవడం. ఉమ్మడి కుటుంబంలో ఒదిగిపోయి ఒకరికొకరు ఆసరాగా ఉంటూ కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ సహజీవనానికి నిలువెత్తు ప్రతీకగా మనుగడ సాగించడం. ఊళ్ళో వాళ్ళూ ఇరుగు పొరుగు వాళ్ళూ అనాదినుండీ బొండ్లపాటివారి ఇంటిని కుటుంబ వ్యవస్థ తీరుతెన్నులకు ప్రతిబింబంగాసత్సాంప్రదాయాలకు కాణాచిగా చెప్పుకుంటారు.మరైతే––కాలంతో పాటు గోదావరి నదీ ప్రవాహంలోని నీళ్ళు చాలా వరకు పొంగి పొరలి అవతలి దరికి తరలి పోయాయన్నది వాస్తవమే కదా!ఆ తీరున గోదావరి గట్టున తెలుగు వారి కుటుంబ జీవితాల పనుపున సహితం మార్పులు చేర్పులు చోటు చేసుకుంటూనే ఉన్నాయి కదా! నిదానంగా ఆ రీతిన అవలోకించి చూస్తే,బొండ్లపాటివారి యిల్లు మాత్రం ఉధృత కాల ప్రవాహ మలుపులకు మార్పుల కుదుపులకు లోనుకాకుండా ఉంటుందే మిటి––మంచికో చెడుకో మార్పుని కాదనలేని జీవన సూత్రం,ప్రకృతి పరిణామంలో ఒక భాగమేగా!ఇటువంటి మార్పుకి మినహాయింపనేదే ఉండదుగా––.

ఇక విషయానికి వస్తే,ఆ ఇంట్లో వృద్ధ దంపతులు మాధవయ్య వర్ధనమ్మతో

సహా ముగ్గురు కొడుకులు
ముగ్గురు కోడళ్ళూను.
వాళ్ళతో బాటు అక్కడకి
అప్పుడప్పుడు కూతుళ్ళిద్దరూ
భర్తా పాపలతో చుట్టపు
చూపుగా వచ్చి కొన్నాళ్ళుండి
వెళ్ళి పోతుంటారు.
ఐతే,ఇక్కడ తప్పని సరిగా
ప్రస్తావించవలసిన విషయం
ఏమంటే--మాధవయ్య
దంపతులిద్దిరూ పండిన
అనుభ వంతో విప్పార్చిన
ముందు చూపుతో,ఇప్పటి
పరిస్థితుల అవగాహనతో
ముగ్గురు వియంకులవద్దా
ముగ్గురు వియ్యంకురాళ్ళ
వద్దా తాంబూలాలు
తీసుకుంటూ-ఆ
తాంబూలాలతో బాటు
ముత్యమంతటి మాట
కూడా కొసరుగా తీసుకు
న్నారు. అదేమంటే -వాళ్ల
కతుళ్ళు సహజంగా
యెదురయ్యే ఒడిదుడుగులకు
సర్దుకుపోతూ బొండ్లపాటి
వారింటనే ఉంటారని--ఎట్టి
సందర్భంలో నూ ఎటువంటి
ఒత్తిడికి లోనయినా-
కూతుళ్లకు వత్తాసుగా నిలచి
వేరే కుంపటి పెట్టుకోవడానికి
ఆలంబనగా నిలువ
కూడదని--ఎప్పుడైనా ఏదైనా
కారణాలతో అటువంటివి
యెదురైతే తమతో చర్చించి
పరిష్కరించుకోవాలని,తమకు
తాముగా తాడో పేడో
తేల్చుకోవడానికి
పూనుకోకూడదని.
వాళ్ళుకూడా బొండ్లపాటి
వారికి తాంబూలాలు ఇస్తూ
మాటిచ్చారు; తమబొందిలో
ప్రాణం ఉండగా అటువంటిది
జరగదని,ససేమిరా
జరగనివ్వబోమని. నిజం
చెప్పాలంటే వియ్యంకులూ
వియ్యంకురాండ్రూ
చిత్తశుద్ధితోనే మాటిచ్చారు.
ఎందుకంటే వాళ్ళకు
బొండ్లపాటి వారి కుటుంబ
నేపథ్యం గురించి బాగానే
తెలుసు కదా--తెలిసే కదా
వాళ్ళ అమ్మాయిల్ని ఆ ఇంటికి
పంపించడానికి సిద్ధపడ్డారు!

అకటా!కాలం
ఎల్లప్పుడూ ఒకేలా
ఉంటుందేమిటి?
ఉండాలనుకున్నా పరిస్థితుల
ఒత్తిడి ఉండనిస్తుందేమటి?కాల
తరంగానికి సహితం
ప్రాణపూర్ణమైన మార్పునీ
లోకరీతినీ ఒడిసి
పట్టుకోవాలన్న
నిశ్శబ్ద నిగూఢ వాంఛ
ఉండదేమిటి? ఆ
వరసన బొండ్లపాటి
వారి ఇంట్లో గుసగుసలు
సణుగుళ్లూ అల్లనల్లన
ఆరంభమయాయి.
క్రమక్రమంగా
ఎడముఖాలూ పెడ
ముఖాలూ చోటు
చేటుకోసాగాయి.
ముఖ్యంగా ఇటువంటి
కొత్తతరహా హోరుకీ
డేషింగ్ వాతావరణానికీ
నాంది పలుకుతున్నవారు
పెద్దకోడలు ప్రియంవదా-
రెండవ కోడులు
హరిప్రియాను.
కారణం,వాళ్లిద్దరి భర్తలూ
రెండు చేతులా సంపాదించే
స్థాయిగల కార్పొరేట్
సంస్థల్లో పని చేస్తున్నారు.
హోదాగల స్థానాలలో
కొత్తబ్రాండ్ కార్లలో
వెలుగొందుతున్నారు.
అలాంటప్పుడు
అత్తా మామలతో
ఒరసుకుంటూ,ఇరుకింట్లో
తొక్కిసలాటకి లోనవుతూ

స్వేచ్ఛా ప్రియత్వాన్ని
అణచుకుంటూ అలవిగాని
అత్తగారి హితోపదేశాలూ
అనునిత్యమూ వింటూ–
నిత్య గండంలా
దాపురిస్తూన్న మెట్టింటి
వారి గదమాయింపులతో
ఎందుకు సర్దుకు పోవాలి?
ఎన్నాళ్ళు సర్దుకుపోవాలి?
వయసులో ఉన్న తమబోటి
యవ్వన దంపతులకు
ప్రైవేసీ ఉండవద్దా!చెంగు
చెంగున మూడ్
పొర్లుకుంటూ వచ్చినప్పుడల్లా
అచ్చటా ముచ్చటా
తీర్చుకోవద్దా!కొసరి
కొసరి యవ్వన జీవితాన్ని
బెరుకు బెరుకుగా దాగుడు
మూతలాడుతూ ఎందుకు
అనుభవించాలి? ఇంకొక
అడుగు ముందుకెళ్లి
చెప్పాలంటే తమ కాళ్ళ
పైన తాము నిలబడ
గల స్తోమత సాధించు
కుంటున్నప్పుడు మరొకరి
పంచన చేరి ఇలా కుక్కిన
పేనులా ఎందుకు మనుగడ
సాగించాలి? ఇన్నాళ్ళూ
అణగిమణగి చేసిన ఊడిగం
చాలదూ!ఉమ్మడికుటుంబం
పేర అందరికీ ఖర్చు పెట్టా
తమను తాము అరగదీసుకు
న్నది చాలదూ!ఇక––
కడపటి కోడలు
సౌదామిని విషయానికి
వస్తే,అంతరంగాన
ఏముందో ఎలా జ్వలిస్తుందో
చెప్పడం కష్టం గాని,పైకి
మాత్రం వేరు పడటానికి
అంతటి ఉషారూ ఆసక్తీ
చూపించడం లేదు.ఉత్సాహం
యేమాత్రమూ కనబర్చడం
లేదు. దానికి ఒక కారణం
కాదు–పెక్కు కారణాలు
ఉన్నాయి సుమా!మొదటిది–
తాను కలవారింట పుట్టి
పెరగలేదు.ఉమ్మడి కుటుంబ
వ్యవస్థ విఛ్ఛిన్నానికి
తను కూడా కారణమని
తెలియనివ్వకూడదు.తెలిస్తే
ఇంట్లోవాళ్ళు, ముఖ్యంగా
అమ్మానాన్నలూ భరించ
రు.తనిలా చేసానని తెలిస్తే
చిన్నమ్మలూ పెద్దమ్మలూ
గగ్గోలు పడిపోతారు.
రెండవ కారణం–తన భర్తది
తపాలా శాఖలో మామూ
లు గుమాస్తా ఉద్యోగం.
అంతంత రాబడే––అంచేత
తను గొప్పలకు పోవడానికి
ప్రయత్నించడం స్వేఛ్ఛా
వాయువుల పేరిట
డాంభికాలు పలుకుంతూ
విడిగా ఉండాలనుకోవడం
పులిని చూసి నక్క వాతలు
వేసుకోవడమే అవుతుంది.
అంచేత తటపటా యిస్తూ–
తనలో తాను పరిపరి
విధాల అంతర్మధనానికి
లోనవుతూ అత్యాశపు
అలలను కాలి పాదాలకు
తాకనివ్వకుండా ఒదిగి
నిల్చుంది.ఆ మాటకు
వస్తే––స్వఛ్ఛమైన
ఆకాశంలో స్వేఛ్ఛగా
విహరించే పక్షుల్లా
హాయిహాయిగా
ఉండటానికి ఎవరు
మాత్రం ఇష్ట పడరని?మరి
పరిస్థితులు కూడా
అనుకూలించ వద్దూ!ఇక
పైకి చూస్తే,ముగ్గురు
తోడికోడళ్లూ అప్పుడప్పుడు
కబుర్లాడు తూ కలసి
వెళ్ళడం చూసి విషయం
పూర్తిగా తెలియని ఆ ఊరి
ఇరుగు పొరుగు మనసున
ముచ్చటపడుతుంటారు.
మరి కొందరేమో––
నిజంగానే మారు

మూలన అసూయ
పడ్తుంటారు కూడాను–
'ఎంతటి పొందిక–మరెంతటి
ఐక్యత'అనుకుంటూ–
–కాని నిజానికి వాళ్లు
ముగ్గురూ అలా పట్టు చీరలు
కట్టుకుని కబుర్లాడుకుంటూ
కలసి వెళ్లడం వెనుక ఒక
రాచకార్యమే దాగి ఉందన్నది
అక్కడి వాళ్ళకు తెలియదు.ఆ
ముగ్గురు కోడళ్ళూ అలా
పేరంటాలకూ పెండ్లి
మండపాలకూ కలసి వెళ్ళేది
కేవలం శుభ కార్యాలకు
హాజరు కావడానికి మాత్రమే
కాదు;అదను చూసి పదునుగా
తమ తమ భవిష్యద్దర్పణానికి
రంగుల కలలు పూసి బృత్తర
పథక రచన చేసుకోవడానికి–
–ఒన్ ఫైన మార్నింగ్ ఇంటి
నుంచి మూటా ముల్లే సర్దుకొని
స్వేఛ్ఛా విహంగాలలా రెక్కలు
విదిలిస్తూ యెగిరిపోవడానికి.
ఇక నాలుగు లోగిళ్ళ
మధ్యనే ఉంటూ ఇంటి
పెద్దల ముందు,అందునా
అత్తామామల ముం దు వేరుగా
పెట్టబోయే కుంపట్ల వ్యవహారం
గురించి మాట్లాడుకోవడం
కుదరదుగా!చాప క్రింది
నీరులా పోవలసిన
వ్యవహారం కార్య రూపం
దాల్చక ముందే రచ్చ
బండకు చేరడం యేమాత్రం
బాగుంటుందని–– ఈసారి
ముగ్గురూ మూడో వీధిలో
తెలిసిన వారి పిల్లకు
ఉయ్యాలు వేసే కార్యక్ర
మానికి ఉక్కుమ్మడిగా
హాజరయారు.జన సమ్మర్దం
అంతగా లేకపోవడం
గమనించి ముగ్గురూ
సంబర పడిపోయారు.
ఎందుకంటే–విడిపోయి
వేరుగా వెళ్లిపోవడానికి
తగు ప్రణాళిక
తీర్చడానికి బోలెడంత
తీరికా వెసులుబాటూ
దొరుకుతాయి కదా!

అది వాళ్ళ
నాల్గవ రహస్య
సమావేశం.చాలా సేపు
మాట్లాడుకున్నతరవాత
చివరిగా వాళ్లు ఒక
కొలిక్కి వచ్చినట్టున్నా
రు.అదేమంటే——
ఎక్కడెక్కడ అద్దె ఇండ్లు
దొరుకుతాయి,ఎక్కడ
ముగ్గురూ ప్రక్క ప్రక్కల
ఇరుగు పొరుగుగా
ఉండగలమన్నది
తేల్చుకున్నారు.కాని
వాళ్ళలో చిన్నది సౌదామిని
మాత్రం పెదివి విరిచింది.
నిస్సహాయత తెలియ
పరుస్తూ చెప్పింది–"నాకు
మీ లాగే పూర్ణ విశ్వాసం
ఉంది, మీ మరది కూడా
నామాట జవదాటకుండా–
నాకోసం గడప దాటి
ఎక్కడికైనా వచ్చేస్తాడని.ఆ
మాటకు వస్తే నాకు సహితం
ఆ అపర సూర్యకాంతంలా
తయారయిన అత్తగారి వద్ద
ఒరసుకుంటూ ఉండాలన్న
ఉబలాటమా యేమిటి!
కాని–" అని చప్పున
ఆగిపోయింది సౌదామిని.
"కానీ అరణా అంటూ
నాన్చడం యేమిటే!ఈ
వ్యవహారాన్ని ఒక కొలిక్కి
తేవడానికి మనం ఎంతగా
మథన పడ్డామని.
ఎంత పకడ్బందీగా
ప్లాను వేసుకుంటూ
వచ్చామని——చివరి
నిమిషానికి ఇలా వెనక్కి
తగ్గడం ఏమిటే సౌదా?"
వాళ్ళలో వయసులోనూ
అనుభవంలోనూ పెద్దదైన

ప్రియంవద కోపంగా చూస్తూ
అంది. అప్పుడు ఎటువంటి
అలజడికీ లోనుకా కుండా
నిదానంగా బదులిచ్చింది
సౌదామిని – "విషయం
అది కాదక్కా!మీరు
వెళ్ళబో యే వీధిలోకి
మేం కూడా రావడానికి
సిద్ధపడాలంటే చేతిలో మా
బావల్లా కార్పొరేట్ జీతం
ఉండొద్దూ?అది మరీ పోష్
ఏరియా కదూ!అంచేత
మీరు మొదట దారి
కట్టండి.ఆలోపల నేనేమి
చేస్తానంటే——గంతకు
తగ్గ బొంతలా దగ్గర్లో
ముఖ్యంగా మీ మరది పని
చేస్తూన్న సబ్ పోస్టాఫీసుకి
దగ్గరగా ఒక సింగల్
రూమో డబుల్ రూమో
వెతుక్కుంటాను,ఆతరవాత
"టాటా! బాయ్ బాయ్!"
అన్నమాటే!"ఇద్దరూ
మిలమిలా మెరిసే
కళ్ళతో చూసి ఒకేసారి
గొంతులు కలిపారు – "భళే
గడుసుదానివే!"అంటూ--

అలలు ఎటాక్
తరవాత ఎటాక్ చేస్తూ ఉంటే
విశాలమైన రామకృష్ణ
సముద్ర తీరం నిశ్శబ్దంగా
తరిగి కరిగి పోవడం లేదూ!
అలాంటప్పుడు కుటుంబ
పెద్దల మనసు మాత్రం పదే
పదే తగిలే సుత్తి దెబ్బలకు
తట్టుకోలేక అలా అలా
మెత్త బడటానికి ఎంత సేపు
పడ్తుందని--అదే తీరున
మాధవయ్య వర్ధనమ్మ పెద్ద
ప్రాణాలు కూడా ఓర్పు
కోల్పోయి కోడళ్లిద్దరూ
వెడలి పోవడానికి మౌన
సంకేతంతో అంగీకారం
తెలిపాయి.అలా అంగీకారం
తెలుపుతూ,తమలో
తాము సంసిద్ధులవుతూ
కడపటి కోడలి వేపు
చూపులు సారించి –
"ఇక నీ వంతెప్పుడు?మీ
ఆయన పోస్టాఫీసు
ప్రక్కనే బాడుగిల్లు వెతుకు
తున్నావా?" అని అడిగారు.
సౌదామిని మాటా పలుకూ
లేకుండా మూలకు ఒదిగి
మౌనం వహించింది.
భార్యాభర్తలిద్దరూ
అనూహ్యమైన అలజడికి
లోనయా రు. ఎంతైనా
ఆత్మాభిమానం గల
వారు కదా!--ఇక
పోతే కొడుకులిద్దరూ
తోకల్లా పెళ్ళాల
వెనుక మౌన మునుల్లా
సాగిపోతుంటే వాళ్ళు
మాత్రం ఏం చేయగలరు?
యత్నించినా ఎన్నాళ్ళు
ఆపగలరు,నలుగురు
ముందూ పరువు
పోగొట్టుకోవడం తప్ప?ఇక
వాస్తవానికి వస్తే యింట్లో
మనవడో మనవరాలో
తచ్చాడే భాగ్యం వాళ్ళకు
కలగలేదు.ఉంటే——
పిల్లల ద్వారా రాయబారం
నడిపే వారేమో!వాళ్ళ
వేర్పాటుకి అడ్డుకట్ట
వేయగలిగేవారేమో! ఇక
వేరుపడ్డ పర్యావసానంగా
బొండ్లపాటివారి ఇంటికీ
కోడళ్ళిద్దరికీ మధ్యా
పలకరింపులు తగ్గాయి.
తద్వారా రాకపోకలు
కూడా తగ్గాయి.మునుపు
అప్పుడప్పుడు వచ్చిపోయే
ఇద్దరు కొడుకులు కూడా
క్రమక్రమంగా రావడం
మానుకున్నారు; ఉద్యోగ
బాధ్యతలు పెరిగాయన్న
కారణం చెప్పి--ఇక
వాస్తవానికి వస్తే,ఎవరికి

వారే యమునాతీరే అని
ఊరకేనా అన్నారు పెద్దలు!
రోజులు అలా గడచి
పోతున్నప్పుడు ప్రియంవదా
హరిప్రియా అనుకోకుండా
ఒకనాటి వాళ్ళ మెట్టిల్లు
బొండ్లపాటి వారి వీధికి
అటుప్రక్కగా వెళ్ళాల్సి వచ్చింది.
కారులో వేగంగా సాగిపోతూ
న్నఇద్దరికీ అసంకల్పితంగా
వృద్ధ దంపతులిద్దరూ ఎలా
కాలం గడుపుతున్నారో
చూసి పోవాలనిపించింది.
ఎంత దూరాలకు పోయినా
ఇద్దరు వృద్ధ దంపతులూ
వాళ్ళకు అత్తామామలే కదా!
ఆ బంధుత్వం కాదంటే
మాత్రం చెరిగి పోతుందా
ఏమిటి!అంచేత ఇద్దరు తోడి
కోడళ్లూ కూడ బల్కుకుని
కారుని వెనక్కి మరల్చి తిన్నగా
బొండ్లపాటివారింటి ముందు
కారాపారు.కారు దిగకుండా
అలా అవలోకగా చూసారు.
ఎవరో స్త్రీ యింటి వాకిట
కల్లాపు చల్లి హంసరథం ముగ్గు
వేస్తూంది.ఎవరది చెప్మా–
అనుకుంటూ ఇద్దరూ కారు
దిగుతూ అటు వేపు నడిచారు.
చూసి అవాక్కయారు.ఆ
స్త్రీ ఇంకెవరో కాదు.తమ చిన్న
తోడికోడలే!అంటే యిన్నాళ్ళ
వరకూ అది వేరు కుంపటి
పెట్టలేదన్నమాట!ఇన్నాళ్ళూ
కుక్కిన పేనులా అత్తా
మామల అడుపాజ్ఞలకు
అణగి మణిగి ఉంటూ ఇక్కడే
పడుందన్నమాట!పాపం,ఎంతటి
దీనావస్థ సౌదామినిది. అలా
దివ్యధీమాగా ఫీలవుతూ వెళ్లి
పలకరించారు;మన్ననతో కాదు
అభిజ్ఞాతంతో––తోడి కోడళ్ళిద్దరినీ
చూసిన వెంటనే సౌదామిని
ముఖం వెలిగిపోయింది. చెంగున
లేచి వచ్చి ఇద్దరినీ వాటేసుకుంది.
వాళ్ళు కూడా ముఖాలను
చాటంత చేసుకుని అడిగారు——
“ఏమిటిది సౌదా!బాగా
సన్నబడినట్లున్నావే––“ఆమె నవ్వి
అంది– “నేనిప్పుడు ఉద్యోగం
చేస్తున్నాను. అంతేకాక——
ఎనిమిది నెల్ల క్రితం పురుడు
పోసుకున్నాను కదా——కాస్తంత
సన్నబడి ఉంటాను”ఇద్దరూ
విస్తుపోయినట్టు
చూసారు.“పురుడు
పోసుకున్నావా! మాకు
చెప్పనే లేదే!”ఇద్దరూ ఏక
కంఠంతో అడిగారు. “నేనెలా
చెప్పగలనక్కా!మీ ఇంటి విలాసం
కూడా తెలియదాయె——
అందునా పురుడు ఊళ్ళో
కదూ పోసుకున్నాను!”
అంటూ తోడి కోడళ్ళద్దరి
చేతుల్నీ అందుకుని
ఇంట్లోపలకు నడిపించింది
సౌదామిని.

అప్పుడు మరొక
ఆశ్చర్యం వాళ్ళను తాకింది
ఎండాకాలపు వేడి తీగలా–
అత్తా మామలిద్దరూ
చెరొక పాపనూ జోకొడ్తూ
కూర్చున్నారు.ప్రియంవద
ఉత్కంఠ ఆపుకోలేక
అడిగింది–అత్తామామలకు
నమస్కరించాలన్న ధ్యాస
కూడా మరచి–“ఇద్దరు
పిల్లలెవరూ!” సౌదామిని
నవ్వింది–“ఇంకెవరు?నా
పిల్లలే!కవలలు.పగలంతా
అత్తా మామలే పిల్లల
ఆలనా పాలనా చూసు
కుంటారు.లేక పోతే నేను
నెమ్మదిగా ఉద్యోగం
చేయగలనా?ఉద్యోగం
మాట అటుంచు–నేను
ఒక్కెతనూ ఇద్దరు పిల్లల్నీ
సాకగ లనా! మన
అత్తామామలే అన్నిటా తామై

ఉండి చూసుకుంటున్నారు. వాళ్ళ భరోసా గాని భద్రత గాని లేకపోతే నేను ఉద్యోగం లో చేరగలనా!అసలు నాకు పిల్లలను బోర్లా పడుకోబెట్టి యెలా లాఘవంగా నీళ్ళు పోయాలో కూడా తెలియదాయె——ఇప్పుడిప్పుడే అవన్నీ నేర్చుకుంటున్నానుకో"

ఇద్దరికీ నడినెత్తిన సమ్మెట పోటు తగిలినట్లయింది.నిజమే మరి--ఎంతటి పెద్ద జీత భత్యాలిచ్చి పని సహాయానికి కుదుర్చుకున్నా,వాళ్ళు ఆయాలైనా బేబీ సిట్టర్లు లైనా స్వంత తాతా బామ్మల్లా చూసుకోవగలరా!వట్టి పాలూ జావా పెట్టి పెంచి పెద్ద చేస్తే

సరిపోతుందా!

మమతానురాగాలు

పోసి కదూ మనవళ్ళనూ మనవరాండ్రనూ ప్రాణ ప్రదంగా పెంచి పెద్ద చేస్తారు! వయసులో చిన్నదైనా చిన్న తోడికోడలకు ఉన్నంత యింగితం

తమకు లేకుండా పోయింది కదా!

ఇప్పుడు హరి ప్రియా ప్రియం వదా కడుపుతో ఉన్నారు. నిండు చూలాలిద్దరూ– –ఇటీవల వాళ్ళు కూడా కార్పొరేట్ వ్యవస్థలలో చేరి ఉద్యోగాలు చేస్తూన్న వర్కింగ్ ఉమెన్.పుట్టింటికి వెళ్ళి పురుడు పోసుకున్నా ఆ తరవాత బిడ్డల ఆలనా పాలనా చూడటానికి అమ్మానాన్నలూ ఆడపడుచులూ ఇల్లు వడిచి తమతో ఎక్కువ రోజులు గడపలేరు కదా!

వాళ్ళిద్దరి సందిగ్ధావస్థనూ గమనిస్తూ సౌదామిని మనసున లోతుగా అనుకుంది;ఎంతగా వయసులో తనకంటే పెద్దవారయినా,ఎంతగా ఉన్నవారి కుటుంబానికి చెందిన వారయినా తను కాలమంతా వాళ్ళ చెప్పు చేతల్లో వాళ్ళ మాట వింటూ ఉండలేదు కదా!ఏదో ఒక దశన తనకు తానుగా ఉండటం అలవర్చుకోవాలి కదా!అలా ఉంటేనే కదా రేపు కుటుంబ బాధ్యతల్ని అత్తామామల్లా తన స్వాధీనంలోకి తీసుకోగలదు--

★★★

# హమ్మయ్య! గండం గడిచింది

## తెలికిచెర్ల విజయలక్ష్మి

సోఫాలో, పడుకొని టీవి చూస్తున్న మనవడి తలలోంచి తొంగిచూస్తున్న తెల్ల వెంట్రుకల్ని లోపలకి సర్దటానికి ప్రయత్నిస్తూ... ఈ ఆషాడం వస్తే వీడికి ముప్ఫై నిండుతాయి. ఎంతమంచి సంబంధం వచ్చినా... ఇరవై ఏడు నక్షత్రాలనూ, నూట యెనిమిది పాదాలతో లెక్కలు కట్టించి జాతకం కుదరడంలేదనే వంకతో కోడలు తప్పించేస్తోందనే బాధతో...

"నాకీ, వెంకటిగాడి పెళ్ళి చూసే ప్రాప్తం వుందో లేదో...?" అనుకుని దిగులు పడుతూ... డ్యూటీకి, బయలుదేరుతున్న కొడుకుని చూసి...

"ఆ రేపల్లె, సంబంధం ఎంతవరకూ వచ్చిందిరా?" అంటూ ప్రశ్నించింది రమణమ్మ.

"అమ్మా, ఆ పిల్లతో మనవాడి జాతకం సరిపోయింది. అయితే ఒక పెద్ద సమస్య వచ్చి పడింది..." అంటూ ఆగిన కొడుకుతో..

"వాడు, అరుంధతిని చూసిందాకా నాకు మనశ్శాంతి ఉండదురా!"

"అత్తయ్యా, అరుంధతి ఇందాకే వచ్చి వెళ్ళింది. అది, వయ్యారంగా ఇల్లు తుడుస్తుంటే... ఫార్వర్డ్ మెసేజ్ ల ఎత్తిపోతల పథకంలో బిజీగా ఉన్న మీ మనవడు, దొంగ చూపులు ' అరుంధతిని ' చూస్తూనే ఉన్నాడు లెండి" అంటూ ఎగతాళిగా మాట్లాడుతున్న కోడల్ని విసుగ్గా చూస్తూ...

"ముచ్చటైన, పెళ్ళాన్ని చూసుకోవాల్సిన వయసులో...పని మనుషుల్ని చూడవలసిన

ఖర్మ పట్టింది వాడికి. ముదిరిపెంగా భార్యతో కబుర్లు చెప్పుకోవలసిన వయసులో మొబైల్ చూసుకుంటూ కాలక్షేపం చేస్తున్నాడు" అంటూ కంట తడి పెడుతున్న అత్తగారిని చూస్తూ...

"నా కొడుకు, పెళ్ళి గురించి... నాకు లేని బాధ మీకెందుకో? ఉన్నవీ, లేనివీ వాడి పెళ్ళానికి చెప్పి, నా కొడుకుని నాకు దూరం చెయ్యాలనే మీ సంకల్పం నాకర్థం కాదనుకున్నారా?"

కోడలి, మాటలు వినిపించుకోనట్టే కొడుకుతో...

"వాడికి, లక్షణమైన పిల్లతో పాణిగ్రహణం చెయ్యరా! నా కోరిక, తీరిందంటే నేను హాయిగా కన్ను మూస్తాను!"

రమణమ్మ, మాటలు విన్న కోడలు...

"పెళ్ళైన, రోజునించీ ఈ కన్నుమూస్తాను అనే మాట వింటూనే ఉన్నాను. ఆ రోజెప్పుడు వస్తుందో ఏమో?" అని గొణుగుతుంటే...

"ఏంటీ, అసందర్భపు పేలాపనలు? నోరుమూసుకో" అంటూ భార్యను కసిరి తల్లితో...

"అమ్మా, ఆడపెళ్లివారు పైసా కట్నం ఇవ్వరుట. పెళ్లిమాత్రం, ఘనంగా రిసార్ట్ లో చేస్తారట. మనవాళ్ళు, ఇరవైఐదు మంది కన్నా ఎక్కువ రాకూడదని చెప్పారు. మనకి, చుట్టాలు వేలల్లో ఉన్నారు. కనీసం వందమందైనా లేకుండా పెళ్లేంటి? అత్తా కోడళ్ళు ఆలోచించుకుని చెప్పండి" అని కొడుకు అన్న వెంటనే... ఏడుపు లకించుకున్న కోడలిని చూస్తూ...

"శుభమా, అంటూ పెళ్ళిమాటలు మాట్లాడుతుంటే... ఎందుకా ఏడుపు కోడలా?" అంది రవణమ్మ.

"మనింట్లో, ఏ కథా కార్యమైనా వారం ముందే వచ్చి తిష్టవేసే... మీ, ఎనమండుగురు అప్ప చెల్లెళ్ళు ఈ పెళ్ళికస్సలు ఒప్పుకోరు. వాళ్ళు రాకుండా...మన వాడి పెళ్ళి ఎలా జరుగుతుందా? అని బాధ పడుతున్నాను" అంటూ సెటైర్ లు వేస్తున్న కోడలి మాటలు పట్టించుకోకుండా...

"ఎవరినీ, పిలవవలసిన పనిలేదు. మాకీ సంబంధం సమ్మతమే అని వాళ్ళకి చెప్పు!" అంటూ అదే ఆఖరు మాట అన్నట్టు రమణమ్మ తేల్చేసింది.

"నాకా, ఆడపిల్ల ఎలాగూ లేదు. అత్తగారి, లాంఛనం ఇస్తేనే... మాటలు ముందుకు వెళతాయని చెప్పండి" అంది కొడుకు పెళ్ళిలో పైసా ఆదాయం రావటం లేదనే బాధతో వెంకట్ తల్లి.

"కోడలా! నీకేం తక్కువని అలా బాధపడతావు. నీ మొగుడిది బోలెడంత జీతం. ఉన్నది ఒక్కడే కొడుకు, వాడిదీ మంచి జీతం.

వాళ్ళు లాంఛనాలు ఇస్తే ఎంత? ఇవ్వక పోతే ఎంత?” అంటున్న రవణమ్మతో...

“ఎక్కడో, దూరంగా రిసార్ట్ లో పెళ్ళిట. అందులో అన్నీ వాళ్ళ ఉద్యోగస్తులే సమకూరుస్తారట.

ఎక్కడ, బట్టలు పెట్టాలో... మర్యాదలెలా చెయ్యాలో అంతా పూచీ వాళ్ళదేనట. పెళ్లివారు, చేతులు ఊపుకుంటూ వెళ్ళటమే. ‘పెళ్ళి ఇలాగే చేస్తాము. ఇది, మా అమ్మాయి కోరిక’ అంటూ ఖరాఖండిగా చెప్పేడాపిల్ల తండ్రి” అంటూ దిగులుగా చెప్తున్న కొడుకుతో...

“ఏదో, ఒక పెళ్ళి కానియ్యండ్రా. పిల్ల చక్కని చుక్క, అభిమానంగా మాట్లాడింది” అంటూ తల్లి డెస్టినేషన్ వెడ్డింగ్ ని సమర్ధిస్తుంటే...

“అందమొక్కటే, ఉంటే సరికాదు కదా! ఏం పేరమ్మాయ్? అంటూ నేను అడిగితే...మీ మనవడి వైపు చూస్తూ పేరు చెప్పిందా పిల్ల. పెళ్ళి, చూపులనించే ఒళ్ళో పడేసుకోవాలని వాళ్ళమ్మ బోధపరిచినట్టుంది” అంటూ కోడలు చిరాకు పడుతుంటే...

“కోడలా, నీకు అనుకూలంగా నీ మొగుడిని ఎలా మార్చుకున్నావో...అలాగే నీ కోడల్ని నిదానంగా మార్చుకో” అంటూ రమణమ్మ సర్దిచెప్పేక... కొడుకు, పెళ్ళికి ఒప్పుకోక తప్పలేదు వెంకట్ తల్లికి.

★★★

ఊరికి, రెండువందల కిలోమీటర్ల దూరంలో... రిసార్ట్ కి చేరుకున్నారు మగపెళ్ళివారు. ఎదురు, సన్నాహంలో

చిరునవ్వుతో రిసార్ట్ ఉద్యోగులు స్వాగతం పలుకుతుంటే... ఆడపెళ్ళివారు, మర్యాదకోసమైనా ఒక్కరూ కనిపించక పోయేసరికి వెంకట్ తల్లికి, చాలా అవమానం జరుగుతున్నట్లుగా ఉంది.

పెళ్ళి, వాయిద్యాలు సౌండ్ బాక్స్ లనించి వినిపిస్తున్నాయి. పెళ్ళి, కార్యక్రమం జరుగుతోంది. అందులో ఏ రకంగానూ వెంకట్ తల్లితండ్రులకు పెళ్ళి సందడి కనిపించటంలేదు. రెండు కుటుంబాల కలయిక కనిపించక బామ్మ కాసేపు బాధ పడినా...’కానీ ఎలాగో ఒకలా వాడి పెళ్ళయితే చాలు ‘ అని సరిపెట్టుకుంది.

“జీలకర్ర, బెల్లం అందుకోండి. భజంత్రీలు సౌండ్ పెంచండి” అన్నాడు పంతులు.

జీలకర్ర, బెల్లం కోసం రిసార్ట్ స్టాఫ్ వెతుకుతున్నారు. పంతులు, తొందర పెడుతున్నాడు. నిమిషాలు గడిచిపోతున్నాయి, కనిపించటంలేదు.

అంతవరకూ స్టైల్ మైంటైన్ చేసిన ఆడ పెళ్ళివారు... ఒక్కసారిగా తిట్లు లంకించుకుంటూ...

“ఎక్కడ పెట్టేరు?” అంటూ ఒకళ్ళమీద ఒకళ్ళు అరుచుకుంటూ హడావిడి పడుతున్నారు.

“ముహూర్తం, సమీపిస్తోంది. ఈ ముహూర్తం దాటిందంటే మూఢాలే. మళ్లీ, ఆరునెలల దాకా ముహూర్తాలు లేవు” అంటూ పంతులు హడావిడి పెడుతున్నాడు.

పిల్ల, తండ్రికి ముచ్చెమటలు పోస్తున్నాయి. ముహూర్తం, దాటిందంటే ఖర్చు పెట్టిన డబ్బంతా... గంగలో పోసిన పన్నీరవుతుందనుకుని...

“బావమరిదీ, ఎవర్నైనా దుకాణంకి పరుగెత్తించరా!” అంటూ గట్టిగా అరిచేడు.

“ఈ, దరిదాపుల్లో దుకాణాలు లేవు బావా. వెళ్ళి వచ్చేసరికి గంట పడుతుంది” అంటూ తిరిగి జవాబొచ్చింది.

“అయ్యో, ఇప్పుడెలా?”

మండపం మీద అందరి మాటలు వింటూ.. తెరకి అవతలి పక్కన ఉన్న పెళ్ళికూతురు...

“నా వల్లే, ఇలా అయింది. నేనే, డెస్టినేషన్ పెళ్ళిచెయ్యమని కోరిక కోరేను. నన్ను క్షమించు వెంకట్” అంది.

ఆ మాటతో, వెంకటి మనసు కరిగి, తెరకిందనించి పెళ్ళికూతురు చెయ్యి పట్టుకుని...

“బాధపడకు డియర్, అందులో నీ తప్పేమీ లేదు. నువ్వు సరదా పడ్డావంతే!” అని ఓదారుస్తూ..’ ఇప్పుడు ఈ ముహూర్తం దాటిందంటే, నా పెళ్ళి వాయిదా పడుతుంది. అసలు, నాకు పెళ్ళి గీత ఉందా?’ అని బాధపడ్డాడు.

వీళ్లిద్దరి, అనురాగం చూస్తున్న బామ్మకు, తళుక్కున ఆలోచన మెరుపులా మెరిసి..కొంగు ముడి విప్పింది. అందులోని పొడి కాస్తా చేతిలో వేసుకుని, విఘ్నేశ్వరుడి వద్దనున్న బెల్లం ముక్క చేతిలోకి తీసుకుని కసాపిసా నలిపి..

“పంతులుగారు, ఇదిగో జీలకర్ర బెల్లం పెట్టించండి” అంది.

పంతులు అందుకుంటూ..

“ఎక్కడివమ్మా?” అన్నాడు.

“ఇప్పుడు ప్రశ్నలు వెయ్యద్దు. పని కానివ్వండి” అంది బామ్మ.

చివరకు, ముహూర్త సమయానికి జీలకర్ర బెల్లం తంతు ముగిసింది. గండం, గడిచినందుకు వెంకట్ ముఖం సంతోషంతో వెలిగిపోతోంది. అందరికీ, ఒకటే సందేహం..

“ఇంతకీ, జీలకర్ర బెల్లం ఎక్కడినుంచి తెచ్చేరు?” అని.

ఇహ, ఆఖరికి సందేహం ఇలా తీర్చింది బామ్మ..

“అరుగుదల, శక్తి తగ్గి పొట్ట బిర్రుగా ఉంటోందని... జీలకర్ర తీసుకుందామని

వంట గదికి వెళ్ళినప్పుడల్లా...

“ఇక్కడ, మీకేంపని అత్తగారు? గరిట, చుయ్ మనగానే పరిగెత్తుకు వస్తారు. పోయి మీగదిలో కూర్చోండి. వంట అవగానే పిలుస్తాను” అంటూ తరిమేది. పొట్టబాగులేదని చెప్పేననుకో రాసెడు తినడమెందుకు? అరిగించుకోవటానికి ఉపాయాలెందుకని? తిడుతుందని దొంగతనంగా కాస్త జీలకర్ర తీసుకుని, కోడలు ఎటైనా వెళ్ళినప్పుడు మెత్తగా దంచి, ఆవిడగారి కంట పడకుండా దాచుకోవడం అలవాటైపోయింది. పెళ్ళికి, వస్తూ కాస్తంత కొంగుకి ముడివేసుకుని వచ్చేను. అదే, ఇప్పుడు పనికొచ్చింది. వినాయకుడి, దగ్గర బెల్లం ఎలానూ వుండనే వుంది. తయ్యారైంది, జీలకర్ర బెల్లం. మొత్తానికి, మన వెంకటిగాడి పెళ్ళి నిరాటంకంగా జరిగింది” అంటూ నవ్వుతుంటే..

వెంకటితల్లి..

“అత్తగారు, తెల్లటి పంచెకొంగులకు ముడులు కట్టి తగల పెట్టేవారు. అదేంటో తెలుసుకుందామని ఎంత ప్రయత్నించినా, నాకు తెలియనియ్యకుండా మహా జాగ్రత్త పడ్డారు. పోనీలెండి, మీ దొంగతిండి వల్లే మీ మనవడి పెళ్ళి పూర్తయ్యింది” అంటూ కోడలు విసవిసలాడుతుంటే.. వెంకట్ మాత్రం బామ్మని ఆరాధనగా కళ్ళనిండా చూసుకున్నాడు.

(సమాప్తం)

# minus 2

# మైనస్ టు

కోటమర్తి రాధా హిమబిందు

ఖైరతాబాద్ దగ్గర రోడ్డు క్రాస్ చేసి బస్సు దగ్గరికి వచ్చారు పిల్లలంతా. టీచర్స్ మహాలక్ష్మి సంధ్యారాణి బస్సులో ఎక్కిన పిల్లల్ని లెక్కవేశారు. పిల్లలు ముప్పయిఎనిమిదిమంది ఉండటంతో ఇద్దరిలో ఒకేసారి వణుకు వచ్చింది.

"రామ్మూర్తి సార్.. నలభైమంది ఉండాల్సిన పిల్లలు ముప్పయి ఎనిమిది మందే ఉన్నారు మాకు భయంగా ఉంది" భయంగా చూస్తూ అంది మహాలక్ష్మి. సంధ్యారాణి కూడా భయంగా చెప్పేసరికి పిల్లల్నిలెక్క పెట్టాడు రామ్మూర్తి సారు. బస్సును స్టార్ట్ చేయొద్దని పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోమని డ్రైవరుతో చెప్పి ముగ్గురూ బస్సు దిగారు. ఆ జనాలమధ్య పిల్లలు కనపడలేదు. అయినా చాలాసేపు వాళ్ల ప్రయత్నం వాళ్లు చేసి మళ్ళీ బస్సు దగ్గరికి వచ్చారు. మహాలక్ష్మి సంధ్యారాణి టీచర్స్ ఏడుస్తుంటే రామ్మూర్తి సారు డ్రైవరు వాళ్లకు ధైర్యం చెప్పారు.

★★★★★ ★★★★★

మదర్ థెరిస్సా స్కూలువాళ్ళు సిక్స్త్ సెవెంత్ క్లాస్ పిల్లలకు ఎక్స్ కర్షన్ ఏర్పాటు చేశారు. ఉదయం తొమ్మిది గంటల సమయంలో స్కూలు ముందు నుండి పిల్లలతో బస్సు బయలుదేరింది. ప్రతీ సంవత్సరం అలా వెళ్లడం ఆ స్కూలు వాళ్లకు అలవాటే. ఇప్పుడు ట్యాంక్ బండ్ బిర్లామందిర్ బిర్లా ప్లానిటోరియం పిల్లలకు చూపించాలి అని అనుకున్నారు. అంతా చాలా జాగ్రత్తగా శ్రద్ధ తీసుకున్నా పిల్లల మిస్సింగ్ అర్థం కాకుండా అయింది. లేడీ టీచర్స్ కు అప్పటిదాకా ధైర్యం చెప్పిన రామ్మూర్తి సారుకు డ్రైవరుకు కూడా పైకి

కనిపించకున్నా లోపల భయం పట్టుకుంది.

★★★★★

"మనం ఎటు వచ్చాంరా.. అర్థం కావటం లేదు" అటూ ఇటూ చూస్తూ అన్నాడు సూర్య

"భయపడకు అన్నా.. టీచర్స్ ఎలాగో అలాగా మనల్ని కనుక్కుంటారు. ఇక్కడ మన బస్సు ఉండాలి కదా"

"అది ఇక్కడ కాదులే.. మనం అక్కడే ఆగితే బాగుండేది. సారు మేడమ్ లు చూసేవాళ్లు"

"నిజమే అన్నా..మనం ఏదో తెలిసినట్లు చాలా దూరం నడుచుకుంటూ వచ్చాం ఇక్కడ కాసేపు కూర్చుందామా?" లావుగా ఉండే గణేష్ నడవలేక రొప్పుతూ అన్నాడు.

"కూర్చుంటేఎట్లారా.. ఎవరినన్నా అడుగుదాం"

"మనం తప్పిపోయినట్లు చెప్పొద్దు.. మన స్కూల్ అడ్రస్ చెప్పి ఏ బస్సు ఎక్కాలో అడుగుదాం..అది బెస్ట్".. నేను చాలా తెలివిగలవాడిని అన్న లెవెల్లో చెప్పాడు గణేష్. ఎదురుగా వస్తున్న అతన్ని ఆపి అడిగాడు సూర్య.

"అక్కడ బస్ స్టాప్ లో ఉండండి" అంటూ ఏ నెంబర్ బస్సు ఎక్కాలో చెప్పి ముందుకు వెళ్ళిపోయాడు అతను. బస్ స్టాప్ వైపు కాళ్ళీడ్చుకుంటూ నడిచారు ఇద్దరూ.

★★★★★

"ఎంతసేపు ఇలా భయపడుతూ కూర్చుంటాం టీచర్..హెచ్.ఎం మేడమ్ కు చెప్పి పోలీస్ స్టేషన్ కి వెళ్లి కంప్లైంట్ ఇద్దాం"

"వద్దు సార్.. ఇప్పుడే మేడమ్ కు చెప్పొద్దు.. ముందు పోలీస్ స్టేషన్ కి వెళ్దాం" వణికిపోతూ అంది మహాలక్ష్మి.

"మేడమ్ కు తెలియకుండా మన పెత్తనంగా ఏదో చేస్తే తర్వాత మనకు చాలా పనిష్మెంట్ ఉంటుంది"

"సార్.. ఇంకాసేపు వెతుకుదాం అప్పుడే విషయం మేడమ్ దాకా పోలీస్ స్టేషన్ దాకా వద్దు" అంది సంధ్యారాణి.

"మీరేం మాట్లాడుతున్నారండి? ఇద్దరు పిల్లలు తప్పిపోయారు.. బాధ్యత మనది. ఇలా ఆలస్యం చేస్తే వాళ్ళు ఎక్కడికి వెళ్తారో ఏమో? ఇప్పటికే చాలా ఆలస్యం చేసాం.. మనం వెళ్లి పోలీస్ కంప్లైంట్ ఇద్దాం" పెద్దరికంగా అన్నాడు రామ్మూర్తి. డ్రైవరు కూడా అదే బాగుంటుంది అనడంతో ఇంకేం మాట్లాడలేకపోయారు మహాలక్ష్మి సంధ్యారాణి. బస్సులో పిల్లలు అయోమయంగా చూస్తూ టీచర్స్ ని అడగలేక అడిగితే ఏమంటారో అన్న భయంతో బితుకుబితుకుమంటూ చూస్తుండి పోయారు. హెచ్.ఎం కు చెప్పకుండానే పోలీస్ స్టేషన్ కి వెళ్ళారు. విషయం విన్న ఎస్సై అంతెత్తున ఎగిరిపడ్డాడు.

"పిల్లల్ని చూసుకోలేనప్పుడు మీకు ఎక్స్కర్షన్స్ ఎందుకయ్యా.. ముగ్గురు టీచర్స్ ఉన్నారు. ఆ మాత్రం పిల్లల్ని చూసుకోలేకపోయారా? మీకు అంత ఈజీగా వుందా? బయట పరిస్థితులు ఎలా ఉన్నాయి? కిడ్నాపులు బెదిరింపులు డబ్బు అడగటం మాత్రమే కాదు. ఈమధ్య ఇద్దరు పిల్లల్నిఎత్తుకుపోయి కాళ్ళు చేతులు విరగ్గొట్టి అడుక్కోటానికి ఉపయోగించుకున్నారు. ఇలా ఎన్నని చెప్పాలి మీకు? పోలీసులు మీకు తప్పక సహకరిస్తారు. కానీ మీరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలిగా? పిల్లల్ని కన్న తల్లిదండ్రులు ఈ విషయం విని తట్టుకోగలరా?" ఎర్రటి కళ్ళతో కోపంగా చూస్తున్న ఎస్సై కి సమాధానంగా ఏమీ చెప్పలేక తలలు దించుకున్నారు ముగ్గురూ.

★★★★★

బస్సులు వస్తున్నాయి.. ఆగుతున్నాయి.. వెళ్తున్నాయి ఎప్పుడూ కార్లలో తిరిగే సూర్య గణేష్ కు అంతగా అర్థంకాకున్నాతాము ఎక్కాల్సిన నెంబర్ బస్సు రాకపోవడంతో ఇద్దరికీ చాలా విసుగొచ్చింది. ఏ బస్సు వచ్చినా వాళ్ళిద్దరూ పరిగెత్తుకుంటూ రావటం చూడటం వెనక్కు వెళ్లిపోయి స్టాప్ లో నిలబడటం వాళ్ళకు శక్తికి మించిన పనైంది.

"నాబర్త్ డేకు మా నాన్నను సెల్ ఫోన్ కొనివ్వమని అడిగాను. మా అమ్మ అడ్డుపడింది. లేకుంటే ఈరోజు నా చేతిలో సెల్ఫోన్ ఉండేది.. ఇంటికి ఫోన్ చేసేవాడిని" దర్పంగా అన్నాడు గణేష్.

"స్కూల్లో సెల్ ఫోను తెచ్చుకునే పద్ధతి లేదుకదరా.. అయినా చిన్నప్పటినుంచే సెల్ ఫోన్లు అవసరమా?"

"ఇలాంటప్పుడు మనకు అవసరమే కదా.. అసలు మనం ఎలా మిస్ అయ్యాం. అంతా గ్రూప్ గా కలిసేవున్నాం"

"మనం గ్రూపు నుండి కాస్తా పక్కకు వచ్చినట్లుంది. మన టీచర్స్ మన ఫ్రెండ్స్ ఎంత కంగారు పడుతున్నారో?"

"వాళ్ల గురించి మనకెందుకు? ఇప్పుడు మనం ఏం చేద్దాం మీ అమ్మా నాన్నగారి ఫోన్ నెంబర్ నీకు గుర్తుందా?"

"నాన్నగారి పాతనెంబర్ గుర్తుంది..ఈ మధ్య ఫోన్ నంబర్ మారింది. అమ్మ ఫోన్ నంబర్ గుర్తులేదు" అన్నాడు సూర్య

"నాకు కూడా అమ్మా నాన్న ఫోన్ నంబర్స్ తెలియవు తెలుసుకుని వుంటే బాగుండేది.. ఎవరినన్నా అడిగి ఫోన్ చేయించేవాళ్ళం" తెలివిగా అన్నాడు గణేష్. ఎప్పటినుండో వీళ్లను గమనిస్తున్న ఒక వ్యక్తి దగ్గరికి వచ్చాడు.

"మీరు ఎటు వెళ్ళాలి బాబూ" విషయం అంతా పూస గుచ్చినట్లు చెప్పారు ఇద్దరూ

"నేను మీ వాళ్ళను కలుపుతా నాతో వస్తారా?" ఒకరినొకరు చూసుకున్నారు సూర్య గణేష్.

"మీరు భయపడకండి.. నాకూ మీలాంటి పిల్లలున్నారు. మిమ్మల్ని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్తాను. వాళ్లే మిమ్మల్ని ఇల్లు చేరుస్తారు. మీరు తప్పిపోయి చాలాసేపైంది కదా.. ఈలోగా మీ టీచర్స్ పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చే ఉంటారు. ఎంతసేపు ఇక్కడుంటారు? నాతో రండి" గణేష్ చేయి పట్టుకున్నాడు అతను. ఇద్దరూ అతని వెంట నడిచారు. వీళ్లను చూసి ఆటో ఆగింది. ఆటో నంబర్ చూసాడు సూర్య. అతను ఆటో ఎక్కగానే గణేష్ ఎక్కాడు.

"ఎన్నిసార్లు ఫోన్ చేయాలిరా రాజూ నీకు? అదిగో అక్కడ పోలీసు వున్నాడు..స్పీడుగా పోనీ" ఆటో అతన్ని గద్దించి అడుగుతున్న అతన్ని చూసి ఆటో ఎక్కబోయే సూర్య గణేష్ చేయి పట్టుకుని గట్టిగా బయటకు లాగాడు.. నిలదొక్కుకోలేక క్రిందపడ్డాడు గణేష్.

"పోనీయ్.. పోనీయ్" అంటూ పెద్దగా అరిచాడు అతను. ఆటో ముందుకు దూసుకెళ్లిపోయింది. ఇది గమనించిన కొంతమంది అక్కడ గుమికూడారు. సూర్య గణేష్ ను లేపి గుండెల్లోకి చేర్చుకున్నాడు. సూర్య చుట్టూ చేతులు వేసాడు గణేష్. కొద్ది దూరంలో వున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ వాళ్ల వైపు వచ్చాడు.

"ఖచ్చితంగా మనల్ని కిడ్నాప్ చేసేవాళ్ళు కదా" అమాయకంగా చూస్తూ అడిగాడు గణేష్

"అనుమానమా నీకు? హండ్రెడ్ పర్సెంట్ అదే జరిగేది" అంటూ గణేష్ భుజాల చుట్టూ చెయ్యి బిగించాడు సూర్య. దగ్గరికి వచ్చిన కానిస్టేబుల్ కి తమ విషయం చెప్పి ఆటో నంబర్ చెప్పాడు సూర్య. అతను వాకీటాకీలో మాట్లాడాడు.

★★★★★

"హలో సార్" ఉద్వేగంగా అన్నాడు రామ్మూర్తి

"మీ పిల్లలు క్షేమంగా ఉన్నారు. మీరు వచ్చి తీసుకెళ్లండి" ఆ మాట విన్న ముగ్గురితో పాటు డ్రైవరుకు కూడా ఆనందం వుప్పొంగింది. కన్నీళ్ళపర్యంతం అవుతూ బస్సును పోలీస్ స్టేషన్ వైపు పోనిచ్చారు.

"సార్.. పిల్లలు దొరికారు కదా.. మేడమ్ తో ఈ విషయం చెప్పొద్దు..ప్లీజ్" బ్రతిమాలుతున్న ధోరణిలో అంది మహాలక్ష్మి.

"అయ్యో..అదేంటి మేడమ్.. చెప్పటమే కరెక్ట్.. మనం రహస్యంగా ఉంచినా పిల్లలు చెప్పరా? మేడమ్ గారు పేరెంట్స్ ను పిలిచి స్కూల్ లో మీటింగ్ పెట్టి మరీ చెప్తారు. అలా చెప్పాలి కూడా.. అయినా భయం ఎందుకు మేడమ్? ఇదో ఎడ్వంచర్" గల గల నవ్వాడు రామ్మూర్తి.. మహాలక్ష్మి సంధ్యారాణి ముఖాలలో కూడా నవ్వు మెరిసింది.

★★★★★ సమాప్తం
★★★★★

# ఫేక్ నంబర్




ఓట్ర ప్రకాష్ రావు

ఎదురుగా వస్తున్న ఆటోను చూసి నిలపమన్నట్టుగా చేతితో సైగ చేసింది ప్రియా. ఆటో నిలపడానికి ముందు ఆటో నెంబర్ పరీక్షగా చూసుకొని గుర్తుంచుకొంది.

"రామ్ నగర్ ..ఎంతివ్వాలి ...."

" మేడం. మీటర్ ఛార్జ్ ఇవ్వండి . "

ప్రియా ఆటో ఎక్కగానే " మేడం. మహిళల రక్షణ నంబర్ అక్కడ వ్రాసివున్నాను నా ఆటో నంబర్ తెలుపుతూ ఒక ఎస్ ఏం ఎస్ పంపండి "అన్నాడు ఆటో డ్రైవర్ . ప్రియా తన సెల్ ఫోన్ ద్వారా ఆటో నెంబర్ టైపు చేసి 9969777888 నెంబరుతో పాటు తన తల్లి ఫోన్ నంబరు టైపు చేసి ఇద్దరికీ ఒకేసారి ఎస్ ఏం ఎస్ ద్వారా మెసేజ్ పెట్టింది .

తల్లికి ఫోన్ చేసింది ప్రియా.

అదే క్షణంలో ఆటో డ్రైవర్ ఒక కిరాతకుడికి ఎస్ ఏం ఎస్ పంపాడు . ఆటో బయలు దేరింది .

ప్రియా ఫోన్ చేసి "అమ్మా ప్రియాను మాట్లాడుతున్నాను ఇప్పుడే ఆటో ఎక్కాను "

" ఆటో ఎక్కడానికి ముందు నేను చెప్పిన పని చేసావా"

" మహిళల రక్షణ కోసం అంటూ నీవు పంపిన 9969777888 నంబరుకు పంపాను .ఆటోలో కూడా అదే నంబరు వ్రాసివున్నారు. నీకూ ,ఆనంబరుకు ఒకేసారి మెస్సేజ్ పంపితే పంపితే ,నీవు మాత్రం ఒకే అంటూ సమాధానం ఇచ్చావు .అక్కడినుండి వెంటనే సమాధానం వస్తున్నదన్నారు ఎందుకో రాలేదు "

"సమాధానం రాలేదా ...ఎక్కడో పొరపాటు జరిగింది. ఇంటికి వచ్చేంతవరకు ఏదో

ఒకటి మాట్లాడుతుండు. ఆటో అతని సెల్ నెంబర్ తీసుకొని ఉంటె బాగుండేది"

"దిశా సంఘటన ఆడపిల్లల్లో ఎంతవరకు భయం కలిగిందో కానీ నేటి తల్లుల్లో విపరీతమైన భయం కలిగింది" మెల్లగా అంటూ నవ్వింది

" నీవు నీ స్నేహితురాలిని ఆసుపత్రిలో చూడటానికి వెళ్ళావు . ఆలస్యంగా ఎందుకు బయలుదేరావు . ఇప్పుడు ఎనిమిది గంటలు కావస్తుంది. "

" మరీ అంత భయం లేదమ్మా "అంది ప్రియా

" మీ స్నేహితురాలి ఆరోగ్యం ఎలా ఉంది"

స్నేహితురాలి ఆరోగ్య పరిస్థితి వివరంగా చెబుతున్న సమయాన ఆటో నిలబడింది

" డ్రైవర్ చాలా సేపు చూస్తున్నాం ఆటో నిలబడడం లేదు"

" సారీ సార్, లోపల మేడం ఉన్నారు ఆమె అంగీకరిస్తే నాకేమి అభ్యంతరం లేదు " అన్నాడు కన్నుకొడుతూ

" సిస్టర్ మేమిద్దరం ఉన్నాము "

"సారీ బ్రదర్, మీరు వేరే ఆటోలో రండి " అంటూ "అమ్మా ఎవరో ఇద్దరు ఆటో ఎక్కుతానంటే వద్దన్నాను " అంది

"ప్రియా ఎట్టి పరిస్థితిలోనూ ఎక్కించవద్దమ్మా"

" నేను వద్దన్నాను. వాళ్ళు ఆటో అతనితో బ్రతిమాలుతున్నారు "

" ముందు ఆటో వెళ్ళమని చెప్పమ్మా." అసహనంగా చెప్పింది తల్లి

ఒకడు ఆటో ముందుకు వెళ్లి ఆటో నెంబరు పైన అతికించిన నెంబర్ పేపర్ చించి కింద పడవేసి డ్రైవర్ కు కుడిప్రక్కన వచ్చి బతిమాలాడసాగాడు.

"సార్ మీరు ఏమి అడగాలన్నా ఎడమవైపు రండి " కోపం నటిస్తూ అన్నాడు డ్రైవర్.

" అలాగే సార్ " అంటూ ఆటో వెనుక వెళ్లి అక్కడ నెంబర్ పైనున్న పేపర్ తీసి కిందపడవేసి వచ్చాడు

అప్పుడు అనుకోని సంఘటన జరిగింది

" ఒరేయ్ మన పని పూర్తి చేసాను. వెంటనే బయలుదేరుఇక ఎవరికీ అనుమానం రాదు " అంటూ ఇద్దరూ మెరుపువేగంలా ప్రియా ప్రక్క కూర్చొంటుంటే "ఆమ్మా కిరాతకులు నన్ను ...."

"అరేయ్ దాని చేతిలో సెల్ ఫోన్ ...ఎవరితోనో మాట్లాడుతుంది " అన్నాడు

ఒకడు ప్రియాను గట్టిగా పట్టుకొని మరొకచేతితో నోరు మూసాడు

ఇంకొకడు ప్రియా చేతిలోని సెల్ ఫోన్

టీసుకొని ఆఫ్ చేసి రోడ్డు ప్రక్కగా విసిరివేసాడు

"రేయ్ నీవు ఎక్కడా నిలపకుండా వేళ్ళు. కొంచం దూరం వెళ్ళాక తాగడానికి మందు, తినడానికి తిండి ఒకేసారి తీసుకొనివెల్దాము." అంటూ చేతిలో ఉన్న మత్తుమందు ప్రియా ముక్కుముందుంచాడు. ప్రియా స్పృహ తప్పింది.

★★★ ★★★

" ఏమిటీ కిడ్నాప్ కేసా వివరంగా చెప్పండి" క్రైమ్ బ్రాంచ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణ ఫోనులో అడిగాడు.

"మా అమ్మాయి ప్రియా కిడ్నప్ అయింది వెంటనే కాపాడండి" అంటూ తనకు తెలిసిందంతా వివరించింది.

మాట్లాడుతూనే ఆమె చెప్పిన ఆటో నంబర్ ఒక పేపరులో వ్రాసి ప్రక్కనున్న క్రైమ్ పోలీసు సమద్ చేతికిచ్చాడు .

" ఆటో నెంబర్ చెప్పారుగా మీ అమ్మాయిని ఎలాగైనా కాపాడుతాం దైర్యంగా వుండండి. '9969777888' ని రాష్ట్ర మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేశారని వైరల్ అయింది అసలు పోలీసులదే కాదు అని, అది ఫేక్ నంబర్ . ఆవిషయమై మేము ఎన్నో ప్రకటనలు ఇచ్చినా ఎవరో ఒకరు మోసపోతున్నారు. నేను మరలా మాట్లాడుతాను " అంటూ ఫోన్ కట్ చేసాడు

" కంప్యూటర్ లో చూసి ఆ నెంబర్ వివరాలున్న ఆటో డ్రైవర్ కు ఫోన్ చేసాను .ఒక వారం రోజులుగా ఆటో తీయలేదంట .జ్వరంతో ఇంటిలోనే పడుకున్నట్లు చెప్పాడు.ఆటో ఇంటిముందే ఉన్నట్లు చెప్పాడు "

"ఆ ఆటోనంబర్ ఒక ఫేక్ నంబర్ .... ఆ అమ్మాయిని ఎలాగైనా... ఎలాగైనా కాపాడాలి .మరో దిశ సంఘటన జరగకూడదు. ఆ ఆసుపత్రి వారు సి సి టీ వి కెమెరా అమర్చి ఉంటారు. సమద్ మనం వెంటనే ఆ ఆసుపత్రికి వెళ్ళాలి . " అంటూ నారాయణ మెరుపు వేగంతో బయటకు వెళ్లి బైక్ స్టార్ట్ చేయగానే సమద్ వెనుక కూర్చొన్నాడు .

★★★ ★★★

హాస్పిటల్ నందు రికార్డు అయిన వీడియో పరిశీలించసాగాడు నారాయణ .

" వాళ్లమ్మ చెప్పిన దుస్తులు వేసుకొన్న అమ్మాయి ...ఆ అమ్మాయే ప్రియా " అన్నాడు నారాయణ

"అదిగో ఆటో వచ్చి నిలబడుతుంది చూస్తుంటే .....ఆపరేటర్ అలాగే నిలిపి జూమ్ చెయ్యి " అన్నాడు సమద్

ఆపరేటర్ జూమ్ చేసాడు .ఆటో మీద ఫేక్ నంబర్ చూసాడు.

" ఇక్కడ కెమెరా ఉంటుందని ఆటోడ్రైవర్ ముఖం కనిపించకుండా ప్రవర్తించాడు "

" ప్రియా ఒక్కతే ఎక్కింది ఇక్కడి నుండి రెండు మూడు నిముషాలలో ఏదో జరిగింది .....ఆపరేటర్ తరువాత సీసీటీవీ ఎక్కడ ఉంటుంది ," అడిగాడు నారాయణ

"మరో రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న హోటల్ వారు ఉంచారు " అన్నాడు ఆపరేటర్

" సమద్ మనం వెంటనే అక్కడకు వెళ్ళాలి , ప్రియా ఎక్కడానికి ముందు మూడు నిమిషాలు, తరువాత మూడునిమిషాల వీడియో రికార్డు చేసి నా పెన్ డ్రైవ్ లో లోడ్ చెయ్యండి .. క్విక్ "అన్నాడు నారాయణ

పెన్ డ్రైవ్ తీసుకొని బైక్ లో వేగంగా వెళ్లారు.

హోటల్ కంప్యూటర్ ఆపరేటర్ చేతిలో పెన్ డ్రైవ్ పెడుతూ" ఆ హాస్పిటల్ దగ్గర బయలు దేరిన ఆటోల నంబర్లు ఈ హోటల్ ముందు వెళ్ళిందాని చూడండి . వేరే కొత్త నంబరు ఆటో ఉన్నదంటే ఆ బాస్టర్డ్స్ ఎక్కిన ఆటో అయిఉంటుంది " కోపంగా అన్నాడు నారాయణ.

" హాస్పిటలనుండి ఇక్కడకు వచ్చిన ఆటోలలో ఒక్కటి మాత్రం అక్కడినుండి రాలేదు. దాని స్థానంలో వేరొక ఆటో వచ్చింది "అంటూ హోల్డ్ చేసి చూపించాడు ఆపరేటర్ .

" సార్ బాగా గమనించి చూస్తే ఆటో నెంబర్ మీద చివరన చిన్న పేపర్ ముక్క ఉంది చూడు . స్పష్టంగా కనపడకపోయినా ఆటోలోపల ప్రియా.. " అన్నాడు సమద్

" ఆటో నెంబర్ తెలిసిపోయింది. కేసు కొంతవరకు పరిష్కరించినట్లే ....ప్రియకు ఎటువంటి హాని కలగకుండా ....." అంటూ వెంటనే కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి ఆటో నెంబర్ చెబుతూ ఏం చెయ్యాలో వివరించి చెప్పాడు .

★★★★

కంట్రోల్ రూమ్ వారు చెబుతున్న దిశలలో బైక్ ను వేగంగావెళ్తోంది.

' మరో దిశ సంఘటన జరగకూడదన్న ఆవేశం, ఆందోళన నారాయణనందు చూసాను ఎక్కువ వేగంతో వెళ్తున్నాడు....ఈ పరిస్థితుల్లో నేనైనా అంతే ' నారాయణ వెనుక కూర్చున్న సమద్ అనుకొన్నాడు . కొంచం దూరంలోనే బైక్ నిలిపి మెల్లగా నడుచుకొంటూ వెళ్ళాడు .ఆ బంగాళా ముందు ఆటో నిలబడిఉండటం చూసి దగ్గరకు వెళ్లి నెంబర్ చూసాడు. స్పృహ తప్పి పడివున్న ప్రియను ముగ్గురూ ఎత్తుకొని కష్టపడి భవనం దగ్గరకు తీసుకెళ్తున్నారు . ఎన్కౌంటర్ చేద్దామన్న ఆవేశాన్ని బలవంతంగా నిగ్రహించుకొని ముగ్గురి కాళ్లకు గురి చూసి కాల్చాడు క్రైమ్ బ్రాంచ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణ.
(అయిపొయింది )





# హ్యాండ్ బ్యాగ్ ఖరీదు 86 కోట్ల రూపాయలు

ఫ్యాషన్ ప్రపంచంలో అత్యంత ఫేమస్ యాక్సెసరీగా పరిగణించే బర్కిన్ బ్యాగ్, జులై 10న జరిగిన వేలంలో 8.6 మిలియన్ యూరోలు అంటే 85.8 కోట్ల రూపాయలకు అమ్ముడైంది.దీంతో, ఇప్పటివరకు వేలంలో అత్యంత ఖరీదుకు అమ్ముడైన బ్యాగ్‌గా ఇది నిలిచింది.ఈ నలుపు రంగు బ్యాగ్‌ను 1985లో గాయని జేన్ బర్కిన్ కోసం తయారు చేశారు.ఒకసారి విమాన ప్రయాణంలో గాయని జేన్ బర్కిన్, ఫ్రెంచ్ లగ్జరీ ఫ్యాషన్ బ్రాండ్ 'ఆర్మెస్' చీఫ్ పక్కన కూర్చున్నారు. ఆ సమయంలో ఆమె బ్యాగ్‌లోని సామగ్రి కింద పడిపోయింది.అప్పుడు ఆమె, మీ కంపెనీ పెద్ద బ్యాగులను ఎందుకు తయారు చేయదని ఆర్మెస్ చీఫ్‌ను అడిగారు. వెంటనే ఆయన అదే విమానంలో ఒక కొత్త బ్యాగ్ డిజైన్‌ను తయారు చేశారు.ఈ డిజైన్‌తో రూపొందించిన ప్రోటోటైప్ బ్యాగ్‌ను జులై 10న పారిస్‌లో జరిగిన వేలంలో జపాన్‌కు చెందిన ఒక సేకరణ కర్త (ప్రైవేట్ కలెక్టర్) సొంతం చేసుకున్నారు.పారిస్‌లోని సోద్‌బీజ్ యాక్షన్ హౌజ్ దీన్ని వేలం వేసింది.గత రికార్డు ధర 4.39 లక్షల యూరోల కంటే చాలా ఎక్కువ ధరకు అమ్ముడైన ఈ బ్యాగ్ కొత్త రికార్డు సృష్టించింది. ఆంగ్లో-ఫ్రెంచ్ గాయని, నటి జేన్ బర్కిన్ కోసం తయారు చేసిన ఈ బ్యాగ్‌ను అర్మెస్ ఆ తర్వాత వాణిజ్య ఉత్పత్తిగా మార్చారు.అప్పటినుంచి దీనిని ఫ్యాషన్ ప్రపంచంలో 'స్టేటస్ సింబల్'గా పరిగణిస్తారు.కొన్ని బర్కిన్ బ్యాగుల ధర, లక్షల డాలర్ల వరకు ఉంటుంది. వీటిని పొందడానికి ఒక పెద్ద వెయిటింగ్ లిస్ట్ ఉంటుంది.ఈ బ్యాగులను వాడే వారిలో కేట్ మాస్, విక్టోరియా బెక్‌హమ్, జెన్నిఫర్ లోపెజ్ వంటి ఇంటర్నేషనల్ సెలెబ్రిటీలు ఉన్నారు.వేలంలో అమ్ముడైన ప్రొటోటైప్ బ్యాగ్ ఫ్రంట్ ఫ్లాప్ మీద బర్కిన్ పేరు చెక్కి ఉంటుంది.జేన్ బర్కిన్ 76 ఏళ్ల వయస్సులో 2023లో చనిపోయారు.




ప్రపంచ ఆర్థిక రాజధాని న్యూయార్క్ సిటీలో పార్కింగ్ అంటే నరకంతో సమానం అంటారు... అక్కడ రోడ్డు శుభ్రం చేసేటప్పుడు స్ట్రీట్ స్వీపింగ్ టైమ్ లో కార్లను తప్పనిసరిగా జరపాలి.., లేదంటే భారీగా జరిమానాలు వేస్తారు. ఈ సమస్యను సొమ్ము చేసుకుంటూ ఒక యువతి అదిరిపోయే బిజినెస్ మొదలుపెట్టింది. అదే 'కార్ సిట్టింగ్' బిజినెస్! ఏంటా బిజినెస్? ఆమెకి ఈ ఆలోచన ఎలా వచ్చింది? అంటే ఈ కథంతా సిడ్నీ ఛార్లెట్ అనే అమ్మాయితో మొదలైంది.. చార్లెట్‌ని ఇటీవల ఉద్యోగం నుంచి తొలగించడంతో ఉద్యోగ వేట సాగిస్తోంది. అసలే ఖరీదైన నగరం.. ఖర్చులెక్కువ.. ఉద్యోగం లేకపోతే కష్టమే.. దీంతో తనకు ఇష్టం లేకపోయినా తన కారును న్యూయార్క్ సిటీకి తెచ్చుకుంది. అప్పుడే ఆమెకు ఒక విషయం తెలిసింది. స్ట్రీట్ స్వీపింగ్ టైమ్‌లో జరిమానా నుంచి తప్పించుకోవడానికి చాలా మంది తమ కార్లలోనే కూర్చుండిపోతారట.. లేదా తమ ఫ్రెండ్స్ లేదా ఎవరో ఒకరిని కారులో కూర్చొబెడతారని గమనించింది.. కానీ.. స్ట్రీట్ స్వీపింగ్ గంటల తరబడి జరుగుతుంది. ఆ సమయంలో వాళ్ల పనులన్నీ మానుకుని తమ కారును పోలీసువాళ్లు ఎత్తుకెళ్లకుండా కాపలాగా కూర్చోవడం అంటే పెద్ద తలనొప్పి. దీంతో చాలా మంది విసిగిపోయేవారు.... అదే ఆమెకు ఓ బిజినెస్ ఐడియా తెచ్చిపెట్టింది. 'నేనెందుకు వాళ్ల కోసం కార్లలో కూర్చోకూడదు?' అని ఆలోచించి, వెంటనే తన 'కార్ సిట్టింగ్' బిజినెస్‌ను సోషల్ మీడియాలో ప్రచారం చేయడం మొదలుపెట్టింది.

# నమ్మకాలు- నిజాలు



## యోగాను సైన్సు ఎందుకు అంగీకరించదు?

కొన్నేళ్ళ క్రితం వరకూ శారీరక శ్రమకు చాలా విలువ ఉండేది. పొలాలకు వెళ్ళడం, మోట కొట్టడం, నాగలి దున్నడం, పశువులు మేపడం వంటి ఏ పని తీసుకున్నా అది శారీరక శ్రమతో కూడుకున్నదే! గృహిణులు ఇంటి పనులే కాకుండా వ్యవసాయపు పనులు కూడా చేసేవారు. వడ్లు దంచడం, పిండి విసరడం వంటివన్నీ శారీరక శ్రమలే! అవన్నీ జీవన శైలిలో అంతర్భాగంగా ఉండేవి. ప్రత్యేకంగా వ్యాయామం చేయడం ఉండేది కాదు. పరిశ్రమలు పెరిగి, యంత్రాలు వచ్చి శారీరక శ్రమం స్థానంలో బుద్ధిబలానికి విలువ పెరుగుతున్నకొద్దీ వ్యాయామం అవసరమైంది. ఆటలు అవసరమయ్యాయి. అందుకే అన్ని రకాల వ్యాయామాల్ని, జిమ్నాస్టిక్స్ ని, ఆటల్ని, క్రీడల్ని సైన్సు ఆమోదించింది. ముక్కు మూసుకుని చేసే ధ్యానాన్ని, యోగాను, సమాధిని సైన్సు అంగీకరించలేదు.

ఆటలతో, క్రీడలతో శారీరక శ్రమ లభిస్తుంది. శారీరక శ్రమతో జీవన క్రియలన్నీ ప్రారంభమవుతాయి. ప్రారంభమైనవి వేగాన్నందుకుంటాయి. దాంతో శరీర గ్రంథులూ, మెదడూ అవసరమైన రసాయనాల్ని విడుదల చేస్తాయి. ఫలితంగా శరీరంలో కణస్థాయి నుంచి అన్ని వ్యవస్థలలో చురుకుదనం పెరిగి మనిషి ఆరోగ్యవంతుడవుతాడు. ఆనందాన్ని అనుభవిస్తాడు. వేగంగా నడవడాన్ని, ఈత కొట్టడాన్ని, సైకిల్ తొక్కడాన్ని, కర్రసామును, జిమ్ లోని అనేక వ్యయామాల్ని జీవశాస్త్రం – వైద్య శాస్త్రం ఒప్పుకుంది. ప్రోత్సహించింది కూడా. మరీ చిన్నపిల్లలయితే ఆటపాటలతో పాటు ఆనందంగా విద్యనేర్చుకునే వసతి ఉండాలని విశ్వకవి రవీంద్రనాథ్ టాగూర్ తన శాంతినికేతన్ లో ఆ

ఏర్పాట్లు చేశారు. ఆటలకూ, క్రీడలకూ దేవుడితోనూ, మతాలతోనూ సంబంధం లేదు. కానీ, హిందూ మతానికి సంబంధించి కొందరు యోగాను, ధ్యానాన్ని, సమాధిని పరమాత్మలో లీనమయ్యేందుకు మార్గంగా ఎంచుకున్నారు. ఆరోగ్యానికి, ఆధ్యాత్మిక చింతనకు లంకె పెట్టారు. అందువల్ల వీటిని సైన్సు గుర్తించదు. మతధర్మాల్లాగా ఇవీ విశ్వాసాలుగా ఉండిపోతాయి. ముందుగా ఆ తేడాను గమనిస్తే వాటి వాటి స్థానాలేమిటో బోధపడుతుంది.

యోగాను ప్రతిపాదించిన పతంజలి "యోగః చిత్తవృత్తి నిరోధకః" అని అన్నాడు. అంటే యోగ ఆలోచనల్ని స్థంభింపజేస్తుందని అర్థం! అంతే కాదు. యోగ మోక్షానికి మార్గమనే చెప్పాడు పతంజలి – అంతేకాని, ఆరోగ్యసాధనకోసం ఇది పనికొస్తుందని చెప్పలేదు. ఇటీవలి కాలంలో ఆధునిక యోగా గురువులు వారి వారి ఆలోచనల్ని జోడించి, జనాన్ని మభ్యపెడుతూ వ్యాపారం చేసుకుంటున్నారు. ఈ ఆధునిక వ్యాపార గురువులు యోగ కాన్సర్ నీ, ఎయిడ్స్ నీ కూడా తగ్గిస్తుందని ప్రచారం చేసుకుంటున్నారు. పతంజలి – యోగాను ప్రతిపాదించిన కాలానికి కాన్సర్, ఎయిడ్స్ వంటి వ్యాధులు గుర్తించబడలేదు. యోగ ఈ వ్యాధుల్ని తగ్గిస్తుందంటే మరి నిరూపణ ఏదీ? వారి దగ్గర నిరూపణ ఏదీ లేదని కూడా మనకు తెలుసు. అయినా కూడా వారు పెట్టే 'చెవిలో పువ్వుని' భక్తితో పెట్టించుకుని, వారి పిట్టకథలు వింటూ ఉండాలని వారి కోరిక! యోగాతో సర్వరోగాలూ మటుమాయం అయ్యే మాటైతే...నిత్యం యోగాను పాటించిన రామకృష్ణ పరమహంస, రమణ మహర్షులను కాన్సర్ ఎందుకు కబళించింది? నేటి కాలంలో యోగా గురువుగా ప్రసిద్ధుడైన రాందేవ్ బాబా మోకాళ్ళ ఆపరేషన్ కోసం విదేశాలకు ఎందుకు వెళ్ళినట్టూ? మనకు మనం ఆలోచించుకోవలసిన విషయాలు.

'యోగ' – అంటే వ్యాయామం అనే అర్థం కూడా ఉంది కదా? మరి దాన్ని తీసుకుంటే తప్పేమిటి? అనేవారు కొందరుంటారు. దేహదారుఢ్యానికి ఉపయోగపడే పరేడ్ సైనికులకు, ఎన్.సి.సి. కాడెట్ లకు ఉంటుంది. స్కూలు పిల్లలకు డ్రిల్ పీరియడ్ ఉంటుంది. యోగ ఇలాంటి శారీరక వ్యాయామాల కిందికి రాదు. వైద్య రంగంలో 'ఫిజియోథెరపీ' ట్రీట్ మెంట్ ఉంది. ఏ రోగికి ఎలాంటి వ్యాయామం అవసరమో, అది ఎంత కాలం చేయాల్సి ఉంటుందో వైద్య నిపుణులు నిర్ణయిస్తారు. జిమ్స్ లో కూడా ట్రైనర్లు ఉంటారు. మీ ధ్యేయమేమిటో తెలుసుకుని, మీకు ఎలాంటి వ్యాయామం అవసరమో వారు అలాంటివి నిర్ధారిస్తారు. చెప్పుకోవాల్సింది ఏమంటే వ్యాయామానికి ఒక ధ్యేయం ఉంటుంది. ఏం కావాలనుకుంటున్నాం–ఏం సాధించాలనుకుంటున్నాం అనేదానిమీద ఎక్సర్ సైజ్ ప్రోగ్రాంలుంటాయి. వైవిధ్యభరితంగా ఇన్ని ఆటలు, క్రీడలు, వ్యాయామాలు ఉండగా యోగా ఎందుకు? దాని వల్ల ఒనగూరే ప్రయోజనమేముంది? అనేది సీరియస్ గా ఆలోచిస్తే

విషయం అర్థమవుతుంది. చదువుల్లో కూడా అంతే కదా? మనం ఏం కావాలనుకుంటున్నామో, దాన్ని బట్టే కోర్సులుంటాయి.
డాక్టర్ అశోక్ రాజ్ గోపాల్ మోకాలి చిప్ప మార్పిడి చేసే ప్రత్యేక నిపుణుడు – నీ రిప్లేస్ మెంట్ సర్జన్. ఆయన చెప్పిన విషయాల్ని 'ద డెయిలీ టెలిగ్రాఫ్' ప్రకటించింది. న్యూఢిల్లీకి చెందిన డీన్ నెల్సన్ కూడా కొన్ని వివరాలు అందించాడు. ఈ భారతీయ వైద్య నిపుణులు ఇచ్చిన వివరాలను, వివరణలను బట్టి మనం తెలుసుకోగలిగేది ఏమంటే – చాలా మంది యోగా గురువులు మోకాలి చిప్ప మార్పిడికోసం సర్జరీ చేయించుకున్నవారే! ఇంకా చాలామంది ఇప్పటికీ సర్జరీ లైన్లో నిలబడుతున్నవారే. 'థండర్ బోల్ట్' అనే వజ్రాసనం వేసేవారికి  ఈ మోకాలి చిప్ప ఆపరేషన్ లు తప్పని సరి అవుతున్నాయి. ఇంతకూ వజ్రాసనం ఎలా వేస్తారు? అంటే మోకాళ్ళు రెండూ వెనక్కి మడిచి, మడిమెల మీద కూర్చుంటారు. దాని వల్ల మోకాళ్ళ ఒత్తిడికి గుర్రై నాడులూ, జాయింట్స్ దెబ్బతింటాయి. ఫలితంగానే యోగా గురువులు, వారి శిష్యులూ కలసికట్టుగా సర్జరీలు చేయించుకోవాల్సి వస్తోంది. ఈ విషయం మీద ఇంటర్ నెట్ లో చాలా సమాచారం ఉంది. కావల్సిన వాళ్ళు వెతుక్కోవచ్చు. మరో ముఖ్యవిషయమేమంటే ఈ యోగా గురువులు ఎవరికీ మానవ శరీర నిర్మాణానికి సంబంధించిన అవగాహన ఏమాత్రం ఉండదు. ఇష్టం వచ్చినట్టుగా కాళ్ళూ, చేతులూ, మెడ, భుజాలు వంచి విచిత్రమైన భంగిమలలో జనాన్ని ఆకర్షిస్తుంటారు. యోగా వల్ల కీళ్ళ నొప్పులు వస్తాయని, ముందే నొప్పులు ఉన్నవారికి అవి అధికమౌతాయనీ ఆర్థోపెడిక్ డాక్టర్లు వివరణ ఇస్తున్నారు. వెన్నెముకను విల్లులా వెనకకు వంచడం వల్ల అనేక అనర్థాలున్నాయని పరిశోధకులు చెబుతున్నారు. మనిషి వెన్నెముక ముందుకు వంగడానికి అనువుగా నిర్మాణమై ఉంది. మరి అందుకు విరుద్ధంగా వెనకకు వంచడమంటే రిస్కు తీసుకోవడమే కదా? నడుముకు పై భాగాన ఉన్న అవయవాలన్నీ వెన్నెముక ఆధారంగా నిలబడి ఉన్నాయి. అసలు మనిషి నిటారుగా నిలబడాలంటేనే – వెన్నెముక బలంగా ఉండాలి. శరీరాన్ని నిలబెట్టాలి. మనిషి బరువంతా కాళ్ళమీద, నడుము మీద, వెన్నెముక మీద ఉంటుంది. ఆవు, గేదె, పులి, పిల్లి వంటి జంతువుల్లాగా కాదు. ఆ జంతువు వెన్నెముక భూమికి సమాంతరంగా ఉంటుంది. బరువంతా నాలుగు కాళ్ళమీద ఉంటుంది. మనిషికి ఆ వసతి లేదు. మనిషి వెననెముక భూమికి నిటారుగా ఉంటుంది. మనిషనే జెండాను ఎగరేస్తున్నట్టు మనిషి వెన్నెముక జెండా కర్రలాగా, భూమికి తొంభయి డిగ్రీల కోణంలో నిలబడి ఉంటుంది. అంటే భూమ్యాకర్షణ శక్తిని ఎదుర్కొంటూ వెన్నెముక మనిషిని

నిలబెడుతుంది. అలాంటి ముఖ్యమైన భాగాన్ని ఇష్టం వచ్చినట్టు వంచడం అనేది తెలివైన పని కాదు. బాల్యం నుండే ఆసనాలు అభ్యాసం చేసేవారి విషయం వేరు. మధ్యవయస్సులో, వృద్ధాప్యంలో ప్రారంభించేవారు సమస్యలు ఎదుర్కోక తప్పదు. ప్రతివాడూ మల్లయోధుడో, సర్కస్ కళాకారుడో కానవసరం లేదు. ప్రతి జీవికి కొన్ని సౌలభ్యాలుంటాయి. కొన్ని అవరోధాలుంటాయి. వాటిని గమనించుకుంటూ జీవించడం మంచిది.
ప్రాణాయామంలో గట్టిగా శ్వాసపీల్చి, వదిలేయాల్సిన గాలిని, అంటే కార్బన్ డై ఆక్సైడ్ ను వదిలివేయకుండా ఎక్కువ సేపు ఊపిరి తిత్తుల్లో బలవంతంగా ఆపడం జరుగుతుంది. అది మంచిది కాదని నిపుణులు చెపుతారు. ఎక్కువ ఆక్సీజన్ పీల్చుకుంటే ఆరోగ్యం చేకూరుతుంది. కానీ కార్బన్ డై ఆక్సైడ్ సత్వరం వదిలేయాల్సిన వాయువు. శరీరంలోని జీవన క్రియల్ని నిర్వర్తించడానికి మొత్తానికి మొత్తంగా శారీరక ధర్మాల్ని పర్యవేక్షించడానికి మెదుడుకు ఎక్కువ రక్తం అవసరమౌతుంది. శరీరానికి అందే ఆక్సీజన్ లో 20 శాతం మెదడే ఉపయోగించుకుంటుంది. యోగా చేసేప్పుడు మెదడుకు తగినంత ఆక్సీజన్ అందదు. అందుకే మెదడు స్తబ్దుగా అయిపోయి, భ్రమలు కలగడం ప్రారంభమౌతాయి. అలాగే సుష్టుగా భోజనం ముగించాక చూడండి ఒళ్ళంతా బరువుగా, బద్ధకంగా, స్తబ్దుగా ఉంటుంది. అలా ఎందుకూ అంటే – జీర్ణాశయం నిండిన ఆహారాన్ని జీర్ణం చేయడానికి ఎక్కువ మొత్తంలో రక్తం జీర్ణవ్యవస్థకు చేరుతుంది. ఫలితంగా మెదడుకు ఆక్సీజన్, రక్తప్రసరణా తాత్కాలికంగా తగ్గుతాయి. కాలో, చెయ్యో తిమ్మిరెక్కడం అలాంటిదిదే – రక్త ప్రసరణలో అంతరాయమే– యోగ, ధ్యానం చేయడం వల్ల, సమాధిలోకి పోవడం వల్ల జరుగుతున్నదీ అదే! ఆలోచనల్ని అరికట్టి, మెదడును మొద్దుబారించి, భ్రమల్లోకి, కల్పనల్లోకి పోవడమే!
'శ్వాస మీద ధ్యాస' అని చెపుతారు కొందరు. అంటే ఏమిటీ? కళ్ళుమూసుకుని, శ్వాసమీద ధ్యాస పెట్టి ఇష్టదైవాన్ని తలచుకోవడం. అట్లా అట్లా భ్రమల్ని ఊహల్ని పెంచి పోషించుకుని దైవదర్శనమయ్యిందని సంతృప్తిని పొందవచ్చు. ఈ ఐహిక బంధాల్లోంచి బయటపడి ఒక స్థాయికి ఎదిగి తపస్సు చేస్తే – ఆధ్యాత్మికశక్తిని సాధించగలమని సాధువులు చుపుతుంటారు. అసలు విషయమేమంటే మెదడుకు తగినంత ఆమ్లజని అందక, కలిగే భ్రమలే అవి! మనకు సాధువులు, మహర్షులు ఉన్నారు. ఇన్నివేల ఏళ్ళలో వీరిలో ఎవరైనా తపస్సు చేసి, వాస్తవంగా దేవుణ్ణి ప్రత్యక్షం చేసుకున్నారా? తమ దేవుణ్ణి పక్కవారికెవరికైనా చూపించి పరిచయం చేశారా? లేదే – మెదడును పనికిరాని పదార్థంగా మార్చుకోవడం గొప్పపని కాదు.దాన్ని నిరంతరం వాడుతూ కొత్త కొత్త అన్వేషణలు, ఆవిష్కరణలు చేయడమే మనిషి ధ్యేయం కావాలి. చురుకైన అవయవాన్ని మరింత చురుకుగా చేసుకోవడమే విజ్ఞుల పని!



# అణ్వాయుధాలు అవసరమా?

అమెరికా మొదటి అణు బాంబును ప్రయోగించిన 80 ఏళ్ల తర్వాత, ఇరాన్ అణు కార్యక్రమం పశ్చిమాసియాలో తీవ్ర ఘర్షణలకు కేంద్రంగా మారింది.జూన్‌లో తమ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్, అమెరికా దాడి చేసిన తరువాత, ఐక్యరాజ్య సమితి న్యూక్లియర్ వాచ్‌డాగ్ అయిన అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ)కి సహకరించకూడదని ఇరాన్ నిర్ణయించుకుంది. ఈమేరకు సంబంధిత చట్టంపై ఆ దేశ అధ్యక్షుడు జులై 2న సంతకం చేశారు.అణ్వాయుధాలు తయారుచేయకుండా ఇరాన్‌ను నివారించేందుకు ఈ దాడులు అవసరమేనని ఇజ్రాయెల్, అమెరికా పేర్కొన్నాయి.ఈ దాడుల వల్ల ఎంత నష్టం కలిగిందో ఇంకా స్పష్టంగా తెలియదు. ఈ ప్రాంతంతో పాటు 55 ఏళ్ల క్రితం అమల్లోకి వచ్చిన ఐక్యరాజ్యసమితి అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంపైనా వీటి ప్రభావం ఎలా ఉంటుందో కూడా ఇంకా స్పష్టంగా తెలియరాలేదు.తొమ్మిది దేశాలు అణ్వాయుధాలను కలిగి ఉన్నాయనేది తెలిసిన విషయమే. వాటికి అణ్వాయుధాలు ఎలా వచ్చాయి, ఇప్పుడు ఇతర దేశాలు కూడా అణ్వాయుధాలను పొందాలని చూస్తున్నాయా?

# కరెంట అఫైర్స్

అమెరికా, రష్యా, యునైటెడ్ కింగ్‌డమ్, చైనా, ఫ్రాన్స్, భారత్, పాకిస్తాన్, ఇజ్రాయెల్, ఉత్తర కొరియా అణ్వాయుధాలను కలిగి ఉన్నట్లు ప్రపంచదేశాలకు తెలుసు. అయితే, ఈ దేశాలన్నింటిలో ఇజ్రాయెల్ ఒక్కటే ఎన్నడూ ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించలేదు.రెండో ప్రపంచ యుద్ధ సమయంలో మన్‌హట్టన్ ప్రాజెక్టులో భాగంగా రహస్యంగా ఆయుధాలను అభివృద్ధి చేసిన అమెరికా మొట్టమొదటి అణు శక్తి దేశంగా



అవతరించింది. జపాన్‌లోని హిరోషిమా, నాగసాకిలపై 1945లో అమెరికా అణు బాంబులను ప్రయోగించింది. ఈ విధ్వంసంలో 2 లక్షల మందికి పైగా మరణించారని అంచనా. ఒక యుద్ధంలో అణ్వాయుధాలను ఉపయోగించింది ఆ ఒక్కసారే.

రెండో ప్రపంచ యుద్ధం ముగిసి రెండేళ్ళయినా కాకముందే, ఒక ప్రచ్ఛన్న యుద్ధం ప్రారంభమైంది. ఇది అమెరికా, సోవియట్ యూనియన్‌తో పాటు వాటి మిత్రదేశాల మధ్య 40 ఏళ్లకు పైగా కొనసాగింది. ఈ ప్రపంచాధిపత్య పోటీ కొన్నిసార్లు అణు సంఘర్షణ ప్రమాదాన్ని పెంచింది.రెండో ప్రపంచ యుద్ధ సమయంలోనే సోవియట్లు అణు బాంబు తయారీ ప్రయత్నాలను ప్రారంభించారు. 1949లో వాటిని విజయవంతంగా పరీక్షించటం ద్వారా అణ్వాయుధాలపై అమెరికా గుత్తాధిపత్యానికి ముగింపు పలికారు. ఆ తర్వాత మరింత విధ్వంసకరమైన అణ్వాయుధాలను అభివృద్ధి చేయడానికి రెండు వైపుల నుంచి ప్రయత్నాలు జరిగాయి.ఆ తర్వాతి 15 ఏళ్లలో మరో మూడు దేశాలు అణ్వస్త్ర శక్తులుగా

మారాయి.రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అణ్వాయుధ అభివృద్ధికి అమెరికాతో కలిసి పనిచేసిన యూకే1952లో మూడో అణ్వస్త్ర దేశంగా నిలిచింది.1960లో ఫ్రాన్స్, 1964లో చైనా అణ్వాయుధ దేశాలుగా మారాయి. అంతర్జాతీయ ఆంక్షల నుంచి ఉపశమనం పొందేందుకు 2015లో ఆరు ప్రపంచ శక్తులతో ఇరాన్ ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇందులో అది తన అణు కార్యకలాపాలపై ఆంక్షలను అంగీకరించటంతో పాటు ఐఏఈఏ తనిఖీదారుల పర్యవేక్షణను కూడా అనుమతించింది.కానీ అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ 2018లో తన మొదటి పదవీకాలంలో ఈ ఒప్పందం నుంచి బయటకొచ్చారు. ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకుండా నిరోధించడానికి ఈ ఒప్పందం వల్ల ఒరిగిందేమీ లేదని పేర్కొంటూ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇరాన్‌పై ఆంక్షలను తిరిగి విధించారు.



దీంతో ఇరాన్, యురేనియం శుద్ధిపై ఐఏఈఏ విధించిన ఆంక్షలను, పదే పదే ఉల్లంఘించడం ద్వారా ప్రతీకార చర్యలకు పాల్పడింది.ఈ 20 ఏళ్లలో మొదటిసారిగా ఇరాన్ దాని అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక బాధ్యతలను ఉల్లంఘించిందని 2025 జూన్ 12న ఐఏఈఏ 35–దేశాల గవర్నర్ల బోర్డు ప్రకటించింది.ఆ మరుసటి రోజే ఇరాన్ అణు, సైనిక లక్ష్యాలపై ఇజ్రాయెల్ వరుస దాడులను ప్రారంభించింది. ఆ తర్వాత వారి సన్నిహిత మిత్రదేశమైన అమెరికా కూడా ఇజ్రాయెల్‌తో చేరింది. ఇరాన్‌లోని భూగర్భ ఫోర్డోతో సహా మూడు అణు కేంద్రాలపై అమెరికా దాడులు చేసింది. ఇజ్రాయెల్ తమ వద్ద అణ్వాయుధాలు ఉన్నట్లుగా అధికారికంగా ఎప్పుడూ ధ్రువీకరించలేదు.

కానీ ఇజ్రాయెల్ వద్ద గణనీయమైన ఆయుధాలు ఉన్నట్లుగా వ్యాప్తిలో ఉంది. ఇజ్రాయెల్ గతంలో అనుకున్న దానికంటే చాలా విశాలమైన, అధునాతనమైన అణ్వాయుధ కార్యక్రమాన్ని కలిగి ఉందని పేర్కొంటూ ఇజ్రాయెల్ అణు సాంకేతిక నిపుణుడు మోర్దెకాయ్ వనునూ 1986 అక్టోబర్‌లో బ్రిటిష్ వార్తాపత్రిక సండే టైమ్స్‌కు ఆ వివరాలను అందించారు. ఇలా చేసినందుకు ఆయనను ఇజ్రాయెల్‌లో 18 ఏళ్ళ పాటు నిర్బంధించి, 2004లో విడుదల చేశారు.స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎస్ఐపీఆర్ఐ) ప్రకారం, ఇజ్రాయెల్ తన ఆయుధ సామగ్రిని ఆధునీకరిస్తోంది.అణు సామర్థ్యం గల జెరిచో బాలిస్టిక్ మిస్సైల్స్ కుటుంబానికి చెందిన ప్రొపల్షన్ సిస్టమ్‌ను ఇజ్రాయెల్ 2024లో పరీక్షించింది. అదే దిమోనాలోని దాని ప్లుటోనియం ఉత్పత్తి కేంద్ర స్థాయిని పెంచుతున్నట్లు కనిపిస్తోందని ఎస్ఐపీఆర్ఐ తెలిపింది.తన ప్రాంతీయ ప్రత్యర్థులు అణ్వాయుధ సామర్థ్యాలను సంపాదించకుండా నిరోధించడానికి ఇజ్రాయెల్ సైనికపరంగా వ్యవహరిస్తుంది. ఇరాన్‌పై దాడులతో పాటు, 1981లో ఇరాక్‌లోని ఒక అణు రియాక్టర్‌పైనా, 2007లో సిరియాలోని ఒక అనుమానిత అణు కేంద్రంపైనా ఇజ్రాయెల్ బాంబు దాడులు చేసింది.

బ్రెజిల్, స్వీడన్, స్విట్జర్లాండ్ వంటి ఇతర దేశాలు అణ్వాయుధాల అభివృద్ధిపై పనిచేయడం మొదలుపెట్టినప్పటికీ, ఆ తరువాత స్వచ్ఛందంగానో, లేదా బయటి నుంచి వచ్చిన ఒత్తిడి కారణంగానో తమ కార్యక్రమాలను వదులుకున్నాయి.విజయవంతంగా అణ్వాయుధాలను తయారుచేసి, ఆపై వాటిని నిరాయుధీకరించి, తన అణు కార్యక్రమాన్ని ధ్వంసం చేసిన ఏకైక దేశం దక్షిణాఫ్రికా. వర్ణవివక్ష పాలన ముగియటం, ప్రాంతీయ సంఘర్షణలు తగ్గుముఖం పట్టడం, ప్రపంచ రాజకీయ గతిశీలతలో మార్పు వంటి అంశాలు దక్షణాఫ్రికా ఈ నిర్ణయాన్ని తీసుకోవడానికి కారణమయ్యాయి. 991లో సోవియట్ యూనియన్ పతనం తర్వాత, కొత్తగా స్వతంత్రులుగా మారిన యుక్రెయిన్, బెలారస్, కజకిస్తాన్ దేశాలు అణ్వాయుధాలను వారసత్వంగా పొందాయి. కానీ వాటిని వదులుకున్నాయి. ఒక దేశం వద్ద కచ్చితంగా ఎన్ని అణ్వాయుధాలు ఉన్నాయో తెలుసుకోవడం చాలా కష్టం. ఎందుకంటే ఏ ప్రభుత్వమైనా తమ వద్ద ఉన్న ఆయుధాల గురించి పెద్దగా బయటకు చెప్పదు.కానీ ఎస్ఐపీఆర్‌పీ ప్రకారం, 2025 జనవరి నాటికి ప్రపంచ అణ్వాయుధ దేశాల వద్ద మొత్తం 12,241 వార్‌హెడ్‌లు ఉన్నాయని అంచనా.ప్రపంచ నిల్వలో 90% రష్యా, అమెరికాల్లోనే ఉన్నాయి. ఇప్పటివరకు కొత్తవాటిని తయారు చేయడం కంటే పాత ఆయుధాలను నిర్వీర్యం చేయడమే ఎక్కువగా జరిగేది. కానీ, రానున్న కాలంలో ఈ ధోరణి మారే అవకాశం ఉందని ఎస్ఐపీఆర్‌పీ పేర్కొంది.1994 బుడాపెస్ట్ మెమోరాండమ్ ప్రకారం అమెరికా, యూకే, రష్యా ఇచ్చిన భద్రతా హామీలకు ప్రతిగా యుక్రెయిన్ తన ఆయుధాలను వదులుకుంది.

# వెళ్లేప్పుడు దూరంగా, వచ్చేప్పుడు దగ్గరగా ఎందుకనిపిస్తుంది?

ఎక్కడికైనా వెళ్లినప్పుడు భారంగా చాలా దూరం వెళ్లినట్లు.. వచ్చేటప్పుడు 'త్వరగా వచ్చేశామే' అనే అనుభూతి ఏదో సందర్భంలో మీ అందరికీ కలిగే ఉంటుంది. దీనినే 'రిటర్న్ ట్రిప్ ఎఫెక్ట్' అంటారు.ఒక ప్రయాణాన్ని మన మెదడు, మనసు ఎలా స్వీకరిస్తున్నాయనే దాని ఆధారంగా ఈ భావన ఏర్పడుతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే, ఈ భావన కొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు స్పష్టంగా అనిపిస్తుంది. కానీ, రోజూ ప్రయాణాలు చేసే ఆఫీసు వంటి తెలిసిన చోట్లకు చేసే ప్రయాణాల్లో ఈ భావన ఉన్నా.. మనం పెద్దగా పట్టించుకోం. ఇలా ఒకే దూరం ఉన్న ప్రయాణంలో, వెళ్తున్నప్పుడు ఎక్కువ సమయం పట్టినట్లు, వచ్చేటప్పుడు తక్కువ సమయం పట్టినట్లు అనిపించడం మన ఊహల్లో కలిగే అనుభూతి కాదు, మెదడులో జరిగే చర్యల ఫలితం అని న్యూరాలజిస్టులు చెబుతున్నారు. వెళ్తున్నప్పుడు మన బ్రెయిన్ కొత్త విషయాలను ప్రాసెస్ చేస్తూ, కొత్త జ్ఞాపకాలను తయారు చేసుకుంటుంది. కానీ, అవన్నీ అప్పటికే చూసినవి కావడంతో తిరుగు ప్రయాణంలో బ్రెయిన్‌పై లోడు తగ్గుతుంది. దీంతో, మన ప్రయాణం వేగంగా ముగిసినట్లు అనిపిస్తుంది. దాంతో తిరుగు ప్రయాణాలు మనకు కొంత హాయిగా అనిపిస్తుంటాయి. కచోటుకి వెళ్లేటప్పుడు ఆ ప్రదేశంపై ఆసక్తి, అంచనాలు ఎక్కువగా ఉంటాయి. తిరుగు ప్రయాణంలో ఇవేవీ ఉండవు.ఆ సమయంలో సంతోషానికి కారణమయ్యే డోపమైన్ లెవెల్స్ మెదడులో పెరుగుతాయి. అందుకే ఆ ప్రయాణం చిన్నదిగా, ఏదైనా షార్ట్ కట్‌లో వచ్చేశామా అన్నట్లు అనిపిస్తుంది.

రిటర్న్ ట్రిప్ ఎఫెక్ట్'కు సంబంధించి నెదర్లాండ్స్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఎన్.వాన్ డీ వెన్, ఎస్.రిజ్స్విక్, బి.రాయ్ 2011లో ఒక కాగ్నిటివ్ స్టడీ (ఒక విషయాన్ని చూసి గుర్తుపెట్టుకోవడం) చేశారు.వారి పరిశోధనలో భాగంగా, బస్సు, సైకిళ్లు, నడక ద్వారా కొందరితో ప్రయాణాలు చేయించారు. వారంతా దాదాపు అన్ని సందర్భాల్లోనూ తిరుగు ప్రయాణానికి తక్కువ సమయం పట్టినట్లు అనుభూతి పొందినట్లు గుర్తించారు. వెళ్తున్నప్పుడు కొత్త రహదారులు, ట్రాఫిక్, పరిసరాలను మెదడు గ్రహిస్తూ కాగ్నిటివ్

లోడ్‌ను ఎక్కువగా అనుభవిస్తుందని, వాటిని గుర్తుపెట్టుకోవడం వలన.. అంటే, ఆ పరిసరాలతో ఏర్పడిన పరిచయం వల్ల తిరిగి వస్తున్నప్పుడు కాగ్నిటివ్ లోడ్ తగ్గుతుందని డాక్టర్ అప్పాజీ రాయి చెప్పారు.అయితే, రిటర్న్ ట్రిప్ ఎఫెక్ట్‌కు కేవలం సైకాలజీ, న్యూరాలజీ కోణమే కాదు, భౌతికపరమైన కోణం కూడా ఉండవచ్చునని 2023లో ఒక కొత్త సిద్ధాంతం తెరమీదకు వచ్చింది. కోజిరో్క అనే శాస్త్రవేత్త 'ది సర్చ్ ఫర్ ఏ ఫిజికల్ యాస్పెక్ట్ ఇన్ ది రిటర్న్ ట్రిప్ ఎఫెక్ట్' అనే పరిశోధనలో.. మన శరీరం బయలుదేరిన ప్రదేశంతో ఎలక్ట్రోమాగ్నెటిక్ కనెక్షన్ ఏర్పరుచుకుంటుందని పేర్కొన్నారు.అలాంటప్పుడు, ఆ ప్రదేశాన్ని వదిలి వెళ్లే సమయంలో అలవాటు మారడం వల్ల దూరం ఎక్కువగా అనిపించవచ్చు, తిరిగి వస్తే శరీరం మళ్లీ అదే పరిసరాలకు చక్కగా ఒదిగిపోవడం వల్ల దూరం తక్కువగా అనిపించవచ్చు. ఇది కేవలం ప్రయాణ అనుభూతి మాత్రమే కాదు, మన మెదడు చేసే విశ్లేషణ, సమయాన్ని గ్రహించే విధానం, మానసిక స్థితి, న్యూరోకెమికల్స్.. అన్నీ కలిసి ఈ రిటర్న్ ట్రిప్ ఎఫెక్ట్‌ను కలిగిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ”మనం ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్లడమో, కొత్త విషయాన్ని తెలుసుకుంటున్నప్పుడో మెదడులో డోపమైన్ అనే రసాయనం విడుదలవుతుంది. ఒక పనిని త్వరగా పూర్తి చేసినప్పుడు, విజయం సాధించినప్పుడు డోపమైన్ స్థాయిలు పెరుగుతాయి. ఈ సందర్భాల్లో చేసే ప్రయాణాల్లో సమయం తక్కువ పట్టినట్లు అనిపిస్తుంది.

మనం రోజూ ఆఫీస్‌కు వెళ్లేటప్పుడు సాధారణంగా కొంత టెన్షన్ ఉంటుంది. అంటే.. 'నేను సమయానికి చేరుకుంటానా? ఏదైనా ట్రాఫిక్ అవాంతరం ఏర్పడుతుందా? ఇవాళేంటి.. ఇంత ట్రాఫిక్ ఉంది? ఇలా అనేక ఆలోచనలు ఉంటాయి. టర్న్ ట్రిప్ ఎఫెక్ట్ వలన కొందరు తమ ప్రయాణాలపై ఇష్టాన్ని పెంచుకుంటారు. కొందరు రిటర్న్ ట్రిప్ ఎఫెక్ట్‌పై ముందుగానే ఓ అంచనాకు.. అంటే, ఫలానా టైంకు చేరుకుంటాం అనే అభిప్రాయానికి వస్తారు. కానీ, అది జరగనప్పుడు ప్రయాణాలపై ఆసక్తిని కోల్పోతుంటారు. రిటర్న్ ట్రిప్ ఎఫెక్ట్ అనేది మన మెదడుపై జరిగే చర్యల ఫలితం మాత్రమే. నిజంగా ప్రయాణ దూరం తగ్గడం, పెరగడం ఉండదు. అంటే ప్రయాణ దూరం, సమయం అంతే పడుతుంది. కాకపోతే ఆ ప్రయాణాన్ని మెదడు తీసుకునే విధానం వలన.. తిరుగు ప్రయాణంలో తొందరగా వచ్చినట్లు అనిపిస్తుంది.★★★★

# యువత తెలుసుకో నిన్ను నువ్వు మలుచుకో



## మీ ఉనికిని మరొక్కసారి వెలికితీయండి ..

ఒక చంటి పాపను చూస్తే మనమందరము ఎంతగా ఆనందిస్తామో ఒక సారి గుర్తుకు తెచ్చుకుందాం! ఆ చంటి పాప ప్రత్యేకంగా ఏమీ చేయకుండానే మనందరినీ ఆనందపరుస్తుంది. ఈ అనుభూతి ఎటువంటి ప్రత్యేకమైన శ్రమలేకుండానే మనమందరము గమనించి ఉంటాము. మనము ఎదుటివారికి మాటలద్వారా కాకుండా మన ఉనికిద్వారానే మనయొక్క అనుభూతులను తెలియపరుస్తాము. కానీ మనము ఎదిగే కొద్దీ మనకు తెలియకుండానే ఈ విషయాలనుండి దూరంగా వెళ్ళిపోవడం జరుగుతుంది. మనయొక్క లెక్కలేనన్ని పాత అనుభూతులతో మనయొక్క మనుసు మొద్దుబారి పోవటంతో మన ఉనికి మనకు తెలియకుండానే క్షీణించి పోవడం జరుగుతుంది.

ఇలాంటి సందర్భంలో మన యొక్క పూర్వ ఉనికిని, ఆ చంటి పిల్లలయొక్క మనస్తత్వమైనటువంటి ఆనందాన్ని, సహజతను మనం ఎలా వెనక్కి తీసుకు రాగలం! సుదర్శన క్రియ లాంటి సులభమైన మరియు శక్తివంతమైన శ్వాస ప్రక్రియల ద్వారా ఇది సాధ్యపడుతుంది.ఈ ప్రక్రియలు మన శరీరంతోపాటు మరెన్నో స్థాయిలలో మనలో నిక్షిప్తమైఉన్న మనయొక్క ఉనికిని ఒత్తిడి మరియు పాత అనుభూతులనుండి బయటకు తీసుకు రాగల మార్గము. జీవితంలో మనమందరము విజయవంతంగా ఉండాలని కోరుకుంటాము.విలాసవంతమైన మరియు ఎంతో ధనవంతమైన జీవితమొక్కటే

విజయవంతమైన జీవితము కాదుకదా! శారీరకమైన సమస్యలు ఉంటె మనము ఎంతటి ధనవంతులైతే మాత్రం ఏం ప్రయోజనం! ఈ సందర్భంలో విలాసాలను మరియు ధనాన్ని ఏం చేసుకోగలం? చాలా సందర్భాలలో మన జీవితంలో సగ భాగం సమయాన్ని ధనాన్ని సంపాదించేందుకు ఉపయోగిస్తే, మిగతా సగ భాగం సమయాన్నిఅదే ధనాన్ని ఖర్చు పెట్టి మనము కోల్పోయిన ఆరోగ్యాన్ని తిరిగి పొందేదుకు అవస్థలు పడుతూ చూస్తూ ఉంటాము. దీన్ని మనము విజయమనుకుంటే అది పొరబాటు.

మనము ఏదైనా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నప్పుడు ఆ పరిస్థితిని ఇబ్బందిపడని విధంగా, ఎంతో ఓర్పుతో, సహనంతో,ఆనందంగా ఎలా అధిగామించగలం! అలాగే ఆ సందర్భాన్ని మనకు ఒక అవకాశంగా ఎలా మలచగలం! నిజమైన విజయమంటే ఇదే! ఆర్ట్ అఫ్ లివింగ్ ప్రక్రియలు ఇలాంటి మార్పులనే మనలో తీసుకురాగల ఒక పద్ధతి.

మనము మన జీవితంలో ఎంత తొందరగా యోగ, ప్రాణాయామం మరియు ధ్యానము మొదలైన ఉపాయాలను తీసుకురాగాలమో మనము అంతే తొందరగా విజయాలకు నాంది పలికినట్లు! ఈ కాలంలో మనకు ఎన్నో రకమైన పుస్తకాలు మరియు విజ్ఞానము సులభంగా అందుబాటులో ఉన్నాయి. అయితే వీటివల్ల మనయొక్క ఉనికి, అనుభూతులు, స్నేహశీలత మరియు అసలైన వ్యక్తిత్వం మొదలైనవి వెలికిరావు. ప్రాచీన కాలములనుండి వచ్చినటువంటి యోగ, ప్రాణాయామం మరియు ధ్యానము మొదలైన ఉపాయాలను ఆర్ట్ అఫ్ లివింగ్ ప్రక్రియల ద్వారా మన ఆత్మ, విచారణ శక్తి, సృజనాత్మకత, ఉత్తేజం, మేధస్సు పెంపొందించి మన వ్యక్త్వ వికాసానికి ఉపయోగపడే విధంగా తోడ్పతతాయి.

మనయొక్క శక్తి సామర్థ్యాలను పెంచి ఎల్లప్పుడూ చిరునవ్వుతో ఎలాంటి పరిస్థితులనైనా అధిగమించగల స్థాయికి మనల్ని తీసుకువస్తుంది. మన చుట్టూ ఉన్న వాళ్ళు కూడా మనల్ని మార్గదర్శకంగా తీసుకొనే విధంగా మనల్ని మారుస్తుంది.

★★★

# ఊడలమర్రి ఉపన్యాసాలు

## దెయ్యాల యోగా



విక్రమార్కుడు ఊడల మఱ్రి చేరుకునే సరికి
దెయ్యాలన్ని దుప్పట్లు పరుచుకుని నేల మీద. పడుకుని కనిపించాయి.

భేతాళుడు మరో రెండు సీనియర్ దెయ్యాలు చెట్టుకింద వున్న అరుగు మీద పడుకుని కని పించారు. ఎవ్వరిలో చలనం లేదు.

కొంపదీసి పొయ్యరా ఏమిటి అనుకుని. నా పిచ్చిగాని పోతేనె కదా దెయ్యలవ్వేది అని సరి పెట్టు కుని, అక్కడే పక్కన ఓ సమాధి మీద కూర్చున్నాడు విక్ర మార్కుడు

ఓ పదినిమిషాల తరువాత భేతాళుడు పైకి లేచి, విక్రమార్కుడి వంక చూస్తూ "రాజా... ఎప్పుడు వచ్చావు... ఎ వచ్చావుగే రా నువ్వు కూడా మాతో యోగా చేదువుకాని' అందూ పిలిచాడు. ?

మీదెయ్యాలు కూడా యోగా చేస్తాయా?.." అంటూ ఆశ్చర్యపోయాడు విక్ర మార్కుడు
"ఏమి విక) మార్కో అంత 6వహేళన, వీకే

నా యోగాలు, నాయామాలు. మానవసరం లేదా?? అంటూ చిరుకోపం ప్రదర్శించాడు. ఉంటేనే ఉద్దేశ్యం –అదికాదు. మా మానవు లంటి ఈ మధ్య అడ్డమైన చెత్త పిజ్జాలు, బిగ్గర అంటూ తిని పొట్టలు పెంచుతున్నారు. 6వితగే మార్గం కనపడక యోగాలు, వ్యాయామాల వెంట పడుతున్నారు. మీకెందుకు ఇవి అని "అంటా

అమనంచాడు.

"ఈ మధ్య మాదెయ్యాలు కూడా తడ్డమైన వంజసాలు తిని రాట్టెలు పెంచేస్థాయి అందుకనే రాజవారు ఈ ఏర్పాటు చేస్తారు. అంటూ శిలవిచ్చింది భేతాళుడి పక్కనే వున్న ఓసీనియర్ దెయ్యం

'అంతే కాదు రాజా యోగాతోపాటు ధ్యానం శ్వాస మీద ధాస.. వంటివనీ, నేర్పిస్తున్నాము ? అంటూ చెప్పుకొచ్చింది మరో సీనియర్ దెయ్యం "వారసులు: 'ఇప్పుడవన్నీ ఎందుకు.. కేంపదీసి మీరు ' మహాత్మాగాంధీత్తై పోదామని నిర్ణయించు మన్నారా ఏమిటి.. "అంటా కంటా అడిగాడు ఎమిటి.. అం

'గాంధీనా ఆయనెవరు" అంటూ అడిగాయి అక్కఉన్న దెయ్యాలు

"ఓరి పెద్దాయన వుండే వాడు లే ఎపుడూ శాంతి, శాంతి ఉంటూ తిరిగే వాడు"

"ఆయనకు నామిల్ పై ఇచ్చారా?.. ! అంటూ అడిగాడు భేతాళుడు

'ఈఇచ్చారు... ఎందుకు " అంటూ అడిగాడు ఏమో ఇచ్చారో.. ఇవ్వతరో

"ఆ ఏమి లేదు రాఖా, మాదెయ్యాలు చేత హిం'స మాన్పించి, శాంతి కాముకులుగా మారిస్తే నాకూ నోబుల్ సైకీ ఇస్తారుకదా. అందుకనా అంటూ అసలు విష యం చెప్పాడు భేతాళుడు. దానికి వికౖ మార్కుడు పెద్దగా నవ్వేస్తూ ధర్వుడిని నేతాకో, వివరకి మాట )ంకులా తయారవుతున్నవే.." అంటూ వెక్కిరించాడు "ఎవరా ట్రంకు.. ఏమా కథ " అంటూ గట్టించి అడిగాడ్డు

'ఉన్నాడు రీ ఓ పిచ్చి మారాజు, ఓ పెద్ద రాజ్యాన్ని ఏలుతున్నాడు. రోజుకో పిచ్చి పని చేస్తుంటాడు. అయనకి ఇప్పుడు నోబుల్ ప్రైజు కావాలట నీలాగా. "అంటు వివరించడు. విక్ర మార్కుడు.

"ఏం పిచ్చివాడైతే నోబుల్ బహుమతి ఇవ్వకూడదా? " అనుమానంగా అడిగాడు బేతాళుడు "అది మాములు పిచ్చికాదు భేతాళా, ప్రపంచంలో వున్న దేశాలన్ని తన కాళ్ళకింద చెప్పుల్లో వుండాలని ఆంక్షలు విధిస్తూ, రాంగని వాళ్ళ మీద యుద్ధం ప్రకటిస్తూ వినాశనం సృష్టిస్తు న్నాడు"

ఓ... " అలా అయితే ఎలా ఇస్తారు.. : ! ' ఆయనే యుద్ధాలు మొదలు పెడతాడు, ఆయనే యుద్ధాలు అపుతాడు. అందుకని నోబుల్ శాంతి బహుమతి ఇవ్వాలట"

"ఇది మరీ విడ్డూరం గా వుంది.. ఆ ట్రంకు సంగతి ఒక సారి చూడాల్సిందే' అన్నాడు కోపంగా భీతాతుడు


'ఇప్పుడే కదా శాంతి కపోతాలన్నవు, మళ్ళీ ట్రంపు సంగతి చూస్తానంటున్నావు . ఇంకెలా వస్తుంది. నీకు నోబుల్ ప్రైజ్ " అంటూ అడిగాడు ఆ మాటలకు సిగ్గుపడుతూ తల దించు కున్నాడు భేతాళుడు .

★★★

# మన "కథా"నాయికలు

## "యశోవతి "



విశ్వనాథ వారి నాయిక పాత్రలపై ప్రత్రేక శ్రద్ధ ఉంటుంది అనడానికి ఉదాహరణగా ఆయన సృష్టించిన యశోవతి నవలలోని యశోవతి పాత్ర యశోవతి కాశ్మీర రాజవంశ నవలల్లో మొదటి నవల. మైథిలీ దేశపు రాజకుమార్తెగా జన్మించిన యశోవతి, కాశ్మీర రాజవంశానికి కోడలుగా వెళ్తుంది. చిన్నప్పటినుంచీ కృష్ణభక్తి ఉన్న ఆమె ముద్దు మాటలకు ముచ్చటపడిన అప్పటి కాశ్మీరాధిపతి అయిన గోనందుడు తన కుమారుడు దామోదరునికిచ్చి ఆమెకు వివాహం చేస్తాడు. కాశ్మీర రాజవంశం జరాసంధునికి మిత్రులు. కంస వధతో కృష్ణవైరి పెంచుకున్న జరాసంధుడు అతనిపై ఎన్నో సార్లు దండెత్తుతాడు. అలా కాశ్మీర రాజవంశంలో కూడా యశోవతి వివాహానికి ముందే కృష్ణవైరి ఉంటుంది. జరాసంధుని పక్షాన కృష్ణునిపై దండయాత్ర చేసే సమయంలో గోనందుడు కృష్ణుని చేతిలో మరణిస్తాడు. దాంతో దామోదరునికి కృష్ణునిపై కోపం ఇంకా పెరిగిపోతూనే ఉంటుంది. గాంధార రాజకుమార్తె, తన మేనకోడలి స్వయంవరానికి కృష్ణుడు వస్తున్నాడని తెలుసుకుని, కృష్ణునితో స్వయంవర మండపం ముందు యుద్ధం చేసి అతని చేతిలో మరణిస్తాడు. ఇవన్నీ తాత్కాలిక సుఖ దుఖాలని తెలుసుకున్న యశోవతి తన కృష్ణభక్తిని మాత్రం మరువదు. ఇంతవరకూ యశోవతి ముగ్ధత్వాన్నీ, భక్తినీ, అప్పుడప్పుడూ కొద్దిగా వాదనాపటిమనూ చూపిన విశ్వనాథ ఈ తరువాత నుంచీ అసలైన యశోవతిని మనకు సాక్షాత్కరిస్తారు. అప్పటికి అడ్డాల్లో ఉన్న తన కొడుకు తప్ప రాజ్యానికి ఉత్తరాధిపతి లేకపోవడంతో రాజ బంధువుల్లో మంత్రుల్లో, సైన్యాధికారుల్లో, దుర్గాధిపతుల్లో ఆశ చెలరేగుతుంది. ఆడదానికి అధికారం ఇవ్వకూడదంటూ వారు


గొడవ మొదలుపెడతారు. రాజ్యాధికారంలో గోనంద వంశ నిర్మూలనం ఇష్టం లేని ఆమె తన తపః శక్తితో కృష్ణున్ని ప్రసన్నం చేసుకుంటుంది.



కృష్ణుడు వచ్చి రాజ్య ఉత్తరాధికారిని
నిర్ణయిస్తాడని తెలిసిన తరువాత,
ఆయన రావడానికి ముందూ ఆమె నెరిపిన
రాణితనం, తెలివితేటలు, శాసనా
పటిమ, రాజకీయం ఆమెలోని కొత్త కోణాన్ని
చూపిస్తుంది. కృష్ణుడు యశోవతి
కొడుకు రెండో గోనందుణ్ణి రాజును
చేసి, అతనికి వయసు వచ్చేవరకూ
సింహాసనాధికారిణిగా
యశోవతిని నియమిస్తాడు. నిజానికి
ఇది కల్హణుడు రాసిన కాశ్మీర రాజ
తరంగిణి కదా ఇందులో యశోవతి
పాత్రను తీర్చిదిద్దడంలో విశ్వనాథ
వారి గొప్పతనం ఎక్కడుంది అనొచ్చు. కానీ
ఆ కథల్లో యశోవతి కేవలం కృష్ణభక్తురాలిగా,
దామోదరుని భార్యగా, రెండో
గోనందుడి తరఫున సింహాసనాధికారిణిగా
మాత్రమే ఉంటుంది. కానీ విశ్వనాథ
ఆమెతోనే ఈ కథకు ముడిపెట్టారు. భక్తితో
కృష్ణుణ్ణి మెప్పించి రాజ్యం పొందిన యశోవతి
కథలో మధ్యలో ఉన్న ఖాళీని ఆయన పూరించారు. ఆమెను దర్శించారు. ఆమె తెలివితేటల్ని అంచనా వేసి కథను ఆమె చుట్టూ తిప్పారు. అలా ఈ నవల ద్వారా మొట్టమొదటిసారి విశ్వనాథ స్త్రీ ద్వేషి అన్న ముద్ర నాలోంచి కొట్టుకుపోయింది.


# కార్టూన్ పేజి

## నవ్వండి ప్లీజ్





శ్రీనివాస్ కార్టూన్లు





**నవ్వటం ఒక యోగం ,**


**నవ్వలేక పోవటం ఒక రోగం ,**

**తరువాత మీ ఇష్టం**








# గూగీ వా థియాంగో

“నోబెల్ రాకున్నా, నా రచనలు మనుషుల జీవితాలను ప్రభావితం చేస్తున్నందుకు నేను గర్వ పడుతుంటాను” అని ప్రముఖ కెన్యన్ రచయిత గూగీ వా థియాంగో అన్నారు.

గూగీ తెలుగు సాహిత్యాభిమానులకు సుపరిచితుడే. ఆయన రాసిన ‘డెవిల్ ఆన్ ద క్రాస్’ పుస్తకం తెలుగులో ‘మట్టికాళ్ల మహారాక్షసి’ అనే పేరుతో అచ్చయ్యింది. ఆ తర్వాత ‘మాటిగరి’, ‘బందీ’ పుస్తకాలు తెలుగులో వచ్చాయి.మరో పుస్తకం ‘డ్రీమ్స్ ఇన్ ఎ టైమ్ ఆఫ్ వార్’ ఇటీవలే ‘యుద్ధకాలపు స్వప్నాలు’ అనే పేరుతో తెలుగులో వచ్చింది. ఈ పుస్తకాన్ని ప్రస్తుతం నాగపూర్ జైలులో యావజ్జీవ ఖైదీగా ఉన్న ప్రొఫెసర్ జీవన్ సాయిబాబా తెలుగులోకి అనువదించారు.వలసవాద పాలన పట్ల, మూడో ప్రపంచ దేశాల్లో వలసవాద మనస్తత్వం పట్ల పదునైన విమర్శలు చేసేవాడిగా పేరున్న గూగీ ఈ ఇంటర్వ్యూలో మాతృభాషలలో విద్య, సాహిత్య సృజన ఆవశ్యకతను మరోసారి నొక్కి చెప్పారు.

తన రాజకీయ విశ్వాసాల కారణంగా గూగీ కెన్యాలో జైలు జీవితాన్ని ఎదుర్కొన్నారు. చాలా సంవత్సరాల పాటు పరాయి దేశాల్లో తలదాచుకున్నారు. ప్రస్తుతం ఆయన అమెరికాలో ప్రొఫెసర్‌గా ఉన్నారు.గూగీ జైలులో ఉన్న సమయంలో మరుగుదొడ్లో ఉండే

టిష్యూ పేపర్‌పై 'డెవిల్ ఆన్ ద క్రాస్' పుస్తకాన్ని రాశారు.

ు 1938లో కెన్యాలో పుట్టాను. కెన్యా 1895 నుంచి 1963 వరకు బ్రిటిష్ వలసగా ఉంది. ఇంగ్లాండ్‌కు చెందిన తెల్లవాళ్లు మా నేలను ఆక్రమించుకున్నారు. ఆఫ్రికన్ మూలనివాసులను వారు మూడో తరగతి పౌరులుగా దిగజార్చారు.1952లో కెన్యన్లు వారిపై తిరుగుబాటు చేశారు. ఆ తిరుగుబాటును 'మౌ మౌ' ఉద్యమం అని పిలుస్తారు. తిరుగుబాటుదారులు మాత్రం తమను తాము 'కెన్యా ల్యాండ్ అండ్ ఫ్రీడమ్ ఆర్మీ' అని చెప్పుకున్నారు. భూమి, స్వేచ్ఛ – ఇవే తమ లక్ష్యాలని వారు ప్రకటించుకున్నారు. రెండో ప్రపంచ యుద్ధానికి కాస్త ముందుగా పుట్టాను. బాల్యంలో నేను బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా సాగిన సాయుధ ఉద్యమాన్ని చూశాను.ఆ తర్వాత చాలా ఏళ్లకు.. యుగాండాలోని కంపాలాలో ఉన్న మకరెరె యూనివర్సిటీలో చదువు పూర్తయిన తర్వాత నా రచనా వ్యాసంగం మొదలైంది.

మొదటి మూడు నవలలు – ద రివర్ బిట్వీన్, వీప్ మై చైల్డ్, గ్రెయిన్ ఆఫ్ వీట్ – ఇంగ్లిష్‌లోనే రాశా.కొంత కాలానికి నేను పేర్ల గురించి, చరిత్ర గురించి పునరాలోచించడం మొదలుపెట్టాను. ఆఫ్రికన్లను బానిసలుగా మార్చుకొని అమెరికాలోని ప్లాంటేషన్లకు తీసుకెళ్లినపుడు వారి పేర్లను మార్చేసే వారు.ప్లాంటేషన్ యజమాని పేరునే అతని బానిసలకూ పెట్టారు. వారు ఒక ప్లాంటేషన్ నుంచి మరొక ప్లాంటేషన్‌కు మారిపోతే వారి పేర్లు కూడా మార్చేసేవారు. ఒక ఆఫ్రికన్‌కు బ్రౌన్ అనే పేరు పెట్టారంటే ఆ ప్లాంటేషన్ యజమాని పేరు బ్రౌన్ అని అర్థం.ఆ తర్వాత క్రైస్తవ మిషనరీలు ఆఫ్రికాకు వచ్చినపుడు బాప్టిజం ఇప్పించి మా వాళ్లను క్రిష్టియన్లుగా మార్చారు. ఈ ప్రక్రియలో భాగంగానే ఆఫ్రికన్లకు క్రైస్తవ పేర్లు పెట్టారు. ఈ పేర్లన్నీ ఇంగ్లిష్ పేర్లే. అందులో భాగంగానే నా పేరును 'జేమ్స్ గూగీ'గా మార్చారు. నాకిది అప్పటి ప్లాంటేషన్ బానిసత్వానికి కొనసాగింపే అనిపించింది.ఇది అర్థమైన తర్వాత నా పేరును వదిలించుకోవాలని నిశ్చయించుకున్నా. మా పేర్లకన్నా వాళ్ల పేర్లు ఎక్కువ దైవత్వాన్ని కలిగి ఉన్నాయనే భావన ఇందులో యిమిడి ఉంది. ఇది ఓ అహంకార ధోరణి.

**కొత్త సీరియల్**

క్రైం సీరియల్

# ఆమె ఎవరు?

## జరిగిన కధ:

మేఘమాల కళ్ళు తెరిచే టప్పటికి ,తను ఉన్న ప్రదేశం కొత్తగా అనిపిస్తుంది .తన గదిలోకి ఓ అపరిచిత స్త్రీ వచ్చి మేఘమాలా లండన్ లో ని తన సొంత ఇంట్లో ఉన్నదని చెపుతుంది .మేఘమాలకి ఏమి అర్ధం కాదు.విశాల్ కేంద్ర మంత్రి కి మాఫియా సంబంధాల ను పత్రికలో ప్రచురించాలని చూస్తాడు .ఎడిటర్ అడ్డుకోవటం తో నిరాశపడుతున్న విశాల్ ను స్మిత ఓదారుస్తుంది .హోం మినిస్టరుచిదమబరం కూతురు తప్పిపోతుంది .ఆమె ఆచూకి కోసం పోలీసులు ప్రయత్నం చేస్తుంటారు .ఆమెలాగే మేఘమాలా ఉండటం తో ఆశ్చర్యపోతారు .విశాల్ మేఘమాల విషయం కనుగొనాలని ప్రయత్నిస్తుంటాడు .మంత్రి పి ఏ ని చంపేస్తారు శత్రువులు .లండన్లో ఉన్న మేఘమాల హోం మినిస్టర్ కూతుర్ ఒక్కరేనా అని నిరుపించాతానికి బయలుదేరతాడు విశాల్

**ఇక చదవండి**



కొండగుంట వెంకటేష్.

రెండు రోజులు గడిచాయి. విశాల్ దగ్గరనుంచి కాల్ రాలేదు. ముందు కొంచం ఆందోళనపడింది మేఘమాల, తరువాత తనని తాను సమాధానపరుచుకుని రొటిన్ పనిలో మునిగిపోయింది. ఆ రోజు బెర్లీ టోని ఎక్కడికో వెళ్ళారు. ఎక్కడికి వెళుతున్నారో చెప్పలేదు. కాని హడావిడిగా వెళ్ళిపోయారు. వెళ్ళేముందు మేఘమాలకు జాగ్రర్తలు చెప్పి మరి వెళ్ళారు.

వాళ్ళు వెళ్ళిన తరువాత మరి బోర్ గా ఫీలయింది మేఘమాల. కొంచం సేపు పుస్తకాలు చదివింది. కొంచంసేపు టీవి చూసింది. అది ఒక యాక్షన్ సిరీస్. చాల ఇంట్రస్టింగ్ గా గ్రిప్పింగ్ గా ఉంది. గంటసేపు పూర్తిగా ఆ ఎపిసోడ్ లో మునిగిపోయింది. సిరీస్ అయిన తరువాత టీవి ఆఫ్ చేసి తండ్రి గదిలోకి వెళ్ళింది. అక్కడికి ఏ ఉద్దేశంతో వచ్చిందో ఆమెకు తెలియదు. అసంకల్పితంగా కాళ్ళు ఆ గది వైపు తీసుకువెళ్ళాయి.

హాలులో ఉన్న టేబుల్ డ్రాయర్స్ తెరిచి చూసింది. అందులో ఏవేవో కాగితాలు కార్డ్స్ ఉన్నాయి. ఇంతకుముందు ఆ డ్రాయర్ ను చాల సార్లు తెరిచింది. ఇప్పుడు ఉన్న వస్తువులు అప్పుడు కూడా ఉన్నాయి. కాని వాటి గురించి పట్టించుకోలేదు. కాని ఇప్పుడు ఏ ఆలోచనలో ఉందో తెలియదు కాని ఒక్కొక్కో కాగితం తీసి చూసింది. తరువాత పక్కన పడేసింది. వాటిలో ముఖ్యమైన విషయం ఏం లేదు. అలాగే విజిటింగ్ కార్డ్స్ కూడా. వాటిలో టీవి అమ్మేషాపు కార్డ్ , ఎలక్ట్రీటిక్ సామానులు అమ్మేషాపు పైపులు రిపేర్ వాడి కార్డ్ ఇలా చాల కార్డ్స్ ఉన్నాయి. చివరగా ఒక కార్డ్ తీసి చూసింది.

దాని మీద డాక్టర్ బహదూర్ సైక్రియాటిస్ట్ హిప్నోథెరపిస్ట్ "అని ఉంది.

ఆ అక్షరాలు చూడగానే ఆమె శరీరం ఒక్కసారిగా జలధరించింది. కార్డ్ పట్టుకున్న చెయ్యి సన్నగా వణికింది. ఒక్క క్షణం పాటు ట్రాన్స్ లో ఉండిపోయింది. తరువాత మెల్లగా తేరుకుని కార్డ్ తీసుకుని గదిలోంచి బయటకు వచ్చింది. తన గదిలో కూర్చుని విశాల్ కు కాల్ చేసింది.

ఫోన్ రింగ్ అవుతుంది కాని అతను రెస్పాండ్ కాలేదు. ఒకసారి కాదు నాలుగు సార్లు చేసింది. అయిన షరా మాములే. అటువైపు నుంచి రెస్పాన్స్ రాలేదు. సెల్ ఆఫ్ చేసి కార్డును పక్కకింద పెట్టింది. ప్రతి ఆదివారం మంచం శుభ్రం చేస్తుంది బెర్లీ. పక్క తీసి దులిపి తరువాత కొత్త బెడ్ షీట్ వేస్తుంది. ఆదివారం రావటానికి ఇంకా నాలుగు రోజులు ఉంది. అంతవరకు ఆ కార్డ్ అక్కడ ఉంటుంది. ఎవరికీ తెలిసే అవకాశం లేదు.

ఈ లోగా విశాల్ కు ఈ విషయం చెప్పాలి అనుకుని ఉద్వేకంతో కంపించిపోతుంది మేఘమాల.

XXXX

హెడ్జ్ అన్న బోర్డ్ చూసి తన కారాపాడు విశాల్. కారులాక్ చేసి లోపలికి వెళ్ళాడు.

"గుడ్ మార్నింగ్ మిస్టర్ విశాల్. ఏం కావాలి"అడిగాడు ఆ కంపెని మేనేజర్. అతనే విశాల్ కు కారు అద్దెకు ఇచ్చాడు.

"రెంట్ కట్టాలని వచ్చాను. ఇంకో పదిహేను రోజులవరకు కారు కావాలి"అన్నాడు.

తరువాత కారు రెంట్ పే చేశాడు. ఇద్దరు ఒక కొత్త అగ్రిమెంట్ రాసుకున్నారు. తరువాత కారులో కూర్చుని కారు స్టార్ట్ చెయ్యబోయాడు. అప్పుడే తన సెల్ ఫోన్ గుర్తుకువచ్చింది. సెల్ తీద్దామని జేబులో

తడుముకున్నాడు. సెల్ ఫోన్ కనిపించలేదు.

దాన్నిఇంట్లోనే మరిచిపోయాడు. చార్జ్ చెయ్యటానికి పెట్టాడు. బయలుదేరేటప్పుడు దాని గురించి పూర్తిగా మరిచిపోయాడు. చేసేది లేక ఇంటికి చేరుకున్నాడు.  సెల్ తీసి చూశాడు. పూర్తిగా చార్జ్ అయింది. తీసి చూశాడు. నాలుగు మేఘమాల మిస్ట్ కాల్స్ కనిపించాయి. వెంటనే ఆమెకు కాల్ చేశాడు.

“ఎక్కడికి వెళ్ళావు. రెస్పాన్స్ లేదు”అంది కంగారుగా మేఘమాల.

“చార్జ్ పెట్టి వెళ్ళిపోయాను. ఇప్పుడే ఇంటికి వచ్చాను. అది సరే ఎందుకు కాల్ చేశావు?

మేఘమాల ఆ కార్డ్ విషయం చెప్పింది.

ఒక సునామి అల తాకినట్టు ఫీలయ్యాడు విశాల్.

ఏదైన లీడ్ దొరుకుతుందా అని చాల రోజులనుంచి ప్రయత్నిస్తున్నాడు. ఇప్పుడు అనుకోకుండ దొరికింది.

“ఆ కార్డ్ అడ్రస్సు నాకు మెసెజ్ చెయ్యి. తరువాత ఆ కార్డ్ ను దొరికిన చోట పెట్టు. వాళ్ళకు అనుమానం రాకూడదు కదా”అన్నాడు.

అతని మాటలు ఆమెకు సబబుగానే తోచాయి.

వెంటనే కార్డ్ మీద ఉన్న అడ్రస్సు ఫోన్ నెంబర్ విశాల్ కు వాట్స్ అప్ చేసింది. తరువాత కార్డును గదిలో యధాప్రకారం డ్రాయర్ లో పెట్టేసింది.

ఇది జరిగిన పది నిమిషాల తరువాత బెర్లీ టోని వచ్చారు.

XXXX

న్యూఢిల్లీ ఇండియా.

“అమ్మాయి ఆచూకి ఏమైన తెలిసిందా”అడిగాడు హోంమంత్రి చిదంబరం.

డైరక్టర్ సిగ్గుగా “ఇంకా లేదు సార్. మా వాళ్ళు ప్రయత్నిస్తున్నారు. కాని ఇంతవరకు చిన్న క్లూ కూడా దొరకలేదు”అన్నాడు.

“అధికారం ఉంది. ఎంతో బలగం ఉంది. పెద్ద పెద్ద రక్షణసంస్థలు ఉన్నాయి. అయిన నా ఒక్కోగానొక్క కూతురు ఆచూకి మాత్రం తెలుసుకోలేకపోతున్నాం. తలుచుకుంటే నాకే తలకొట్టెసినట్టుగా ఉంది. ఈ అధికారం పదవి ఎందుకు? ఎవరిని ఉద్దరించటానికి?

“సారీ సార్. చెప్పటానికి నాకే సిగ్గుగా ఉంది. అయిన చెప్పక తప్పదు.”

“ఏ విషయం?

“మన మద్య ఒక దేశద్రోహి ఉన్నాడు సార్. అతను ఎవరో నాకు తెలియదు. కాని చాల పకడ్బందీగా పనిచేస్తున్నాడు. ఇక్కడ ఏం మాట్లాడిన అవతలవాళ్ళకు తెలిసిపోతోంది. అతని గురించి తెలుసుకోవాలని ఎంతో ప్రయత్నించాను. కాని వీలుకాలేదు. అతనికి సంబంధించిన చిన్న ఆదారం కూడా దొరకలేదు.

# క్రైం సీరియల్

"

"మైగాడ్ ఇంత తతంగం జరుగుతుందా. మీకు ఆ అనుమానం ఎందుకు వచ్చింది?

"హోం సెక్రటరి చెప్పాడు."

"ఏం చెప్పాడు.

"ఆయన చనిపోవటానికి ముందు నాకు కాల్ చేశాడు. తన మనిషి మేఘమాల గురించి సమాచారం ఇచ్చాడని ఆ విషయం చెప్పటానికి మిమ్మల్ని కలుసుకోబోతున్నానని అన్నాడు. నాకు హోంసెక్రటరికి ఆ సమాచారం ఇచ్చిన వ్యక్తికి తప్ప ఆ విషయం ఇంకేవరికి తెలియదు. కాని ఆ విషయం ఎలాగో శత్రువులకు తెలిసిపోయింది. అందుకే ఆ విషయం బయటకురాకుండ హోంసెక్రటరిని బాంబుతో చంపేశారు. అతని ఇన్ ఫార్మర్ ను లండన్ లో యాక్సిడెంటే చేసి చంపేశారు. ఇంత పెద్ద రహస్యం శత్రువులకు ఎలా తెలిసింది. పైగా ఇది మా డిపార్ట్ మెంట్ కు మాత్రమే తెలుసు. అయిన ఈ విషయం లీక్ అయింది. అందుకే మన మధ్య ఆ మోల్ ఉన్నాడని తెలుస్తోంది"

అంతే చిదంబరం మొహం పాలిపోయింది. విచిత్రమైన విషయం వింటున్నట్టు షాక్ తగిలినట్టు కొయ్యబారిపోయాడు.

"అంటేనా కూతురును వీళ్ళే కిడ్నాప్ చేశారా"తేరుకుని అడిగాడు.

"అయ్యే అవకాశం ఉంది. లేకపోతే హోంసెక్రటరిని చంపవలసిన అవసరం ఏముంది. "

"వాళ్ళు ఎవరై ఉంటారు.?

"అది మనం తెలుసుకోవాలి. ఒక విషయం మాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు. అమ్మాయి ఇంకా జీవించే ఉంది. ఆ విషయం హోంసెక్రటరికి తెలుసు. ఆ విషయం చెప్పేలోగా శత్రువులు అతన్ని చంపేశారు. అంటే అమ్మాయి ఎక్కడో ఒకచోట బతికే ఉంది. మనం ఈ దిశగా దర్యాప్తు చేస్తే ఫలితం కనిపించవచ్చు."

మంత్రి పేలవంగా నవ్వి."మీరే ఏదో చెయ్యండి. నా కూతురు క్షేమంగా ఉంటే చాలు. శత్రువులతో కాంటాక్ట్ అవ్వండి. వాళ్ళ డిమాండ్స్ ఏమిటో తెలుసుకోండి. అవి ఏమైన నేరవేరుస్తాను."

"అలాగే వెంటనే ప్రయత్నం మొదలుపెడతాను"అని లేచాడు డైరక్టర్.

డైరక్టర్ వెళ్ళిన తరువాత హోంమినిస్టర్ తన స్టడి రూమ్ లోకి వెళ్లి కూర్చున్నాడు. కూతురు ఫోటో తీసుకుని కళ్ళు ఆర్పకుండ చూశాడు. తరువాత సెల్ తీసి ఎవరికో కాల్ చేశాడు.

XXXX

## క్రైం సీరియల్

రాత్రి పదిగంటలు కావస్తోంది. లండన్ నగరం చలికి ముడుచుకుని పడుకుంది. దాదాపు అందరి ఇళ్ళలో లైట్లు ఆరిపోయాయి. మేఘమాల ఇంట్లో మాత్రం ఇంకా లైట్లు వెలుగుతున్నాయి. కాని చుట్టుపక్కల టోని కాని బెర్లీ కాని కనిపించలేదు. వాళ్ళు ఎక్కడకి వెళ్ళారో మేఘమాలకు తెలియదు. ఇంత పెద్ద ఇంట్లో ఒంటరిగా ఎప్పుడు ఈ ఇంట్లో ఉండలేదు. పైగా క్లాస్ట్రోఫోబియాతో సతమతమవుతుంది. అందుకే ఒంటరిగా గడపటానికి కలవరపడుతుంది. పగలు అయితే ఫర్వాలేదు. సర్దుకుపోతుంది. కాని రాత్రివేళ సాధ్యం కావటం లేదు.

గదిలోంచి బయటకు వచ్చి చుట్టు చూసింది. ఎక్కడఇద్దరు కనిపించలేదు. హాలు అంతా చీకటితో నిండుకుంది. కాని తండ్రి గదిలో మాత్రం ఇంకా లైట్లు వెలుగుతున్నాయి. ఆ గది తలుపు దగ్గరకు వెళ్ళి చూసింది. తలుపులు దగ్గరగా వేసి ఉన్నాయి. లోపల గదిలో లైట్స్ వెలుగుతున్నాయి.

గదిలో బెర్లీ టోని కూర్చుని మెల్లగా మాట్లాడుకుంటున్నారు. చాల మెల్లగా లోగొంతులో మాట్లాడుకుంటున్నారు. అయిన ఆ నిశబ్ధవాతావరణంలో వాళ్ళ మాటలు వినిపిస్తున్నాయి.

“అధినేత కాల్ చేశాడు కదా. ఏం చెప్పాడు”అడిగింది బెర్లీ.

“అమ్మాయిని ఇక్కడనుంచి ఇంకో చోటుకు తీసుకువెళ్ళాలని చెప్పాడు”అంది బెర్లీ.

“ఇంకో చోటుకా. ఎక్కడికి?

“తెలియదు. కాని త్వరలోనే అమ్మాయిని ఇక్కడ నుంచి తీసుకువెళ్ళాలని చెప్పాడు ఆయన. ఇంకో నాలుగురోజులలో ఎక్కడికి వెళ్ళాలో చెప్తానని అన్నాడు. అంతకుమించి ఏం చెప్పలేదు”అన్నాడు టోని.

ఆ మాటలు విన్న మేఘమాల గుండెలు వేగంగా కొట్టుకున్నాయి.

ఒక్క నిమిషం కూడా అక్కడ ఉండలేకపోయింది. వేగంగా తన గదిలోకి వచ్చింది. తలుపులు మూసి సెల్ తీసి విశాల్ కు కాల్ చేసింది.

“ఏమైంది. ఇంతరాత్రి వేళ కాల్ చేస్తున్నావు”ఆందోళనగా అడిగాడు విశాల్.

తాను విన్న విషయం చెప్పింది.

“ఎక్కడికి తీసుకువెళతారో ఇంకా తెలియదు. కాని నాలుగురోజులలో ఖచ్చితంగా ఆ పని జరిగితీరుతుంది. ఈ లోగా మనం ఏదైన చెయ్యాలి. లేకపోతే చాల ఇబ్బంది అవుతుంది”అంది మేఘమాల.

“కంగారుపడకు. వాళ్ళు ఆ పని చెయ్యకముందే నేను చేస్తాను. నిన్ను నేను అక్కడనుంచి

తీసుకువెళతాను. నాకు రెండు రోజులు టైం ఇవ్వు. ఈ లోగా నేను చెయ్యవలసిన పనులు ఉన్నాయి. అవి ఈ రోజు కాని రేపు కాని పూర్తికావచ్చు. తరువాత నిన్ను నాతోపాటు తీసుకువెళతాను"అన్నాడు విశాల్.

ఆ మాటలు ఆమెకు ఎంతో సంతోషం కలిగించాయి.

"ధ్యాంక్స్ విశాల్"అంది ఆనందంతో.

"నీ సమస్య పూర్తిగా పరిష్కారం అయిన తరువాత ధ్యాంక్స్ చెప్పు. అంతవరకు దాచుకో"అని నవ్వాడు అతను.

తను కూడా నవ్వింది.

తరువాత సెల్ ఆఫ్ చేసి యధాప్రకారం దాన్ని పక్క కింద దాచేసింది.

సరిగ్గా అదే సమయంలో బెర్లీ టోని వచ్చారు. బెర్లీ మేఘమాల గదిలోకి వచ్చి చూసింది. గాఢంగా నిద్రపోతుంది ఆమె. తేలికగా నిట్టుర్చి వెళ్ళిపోయింది బెర్లీ. నిజానికి మేఘమాల నిద్రపోవటం లేదు. నిద్రపోతున్నట్టుగా నటించింది.

మరునాడు మాములుగా నిద్రలేచింది మేఘమాల. ప్రతి రాత్రి ఎదురుకునే అనుభవం ముందు రాత్రి ఎదురుకుంది. కాని భయపడలేదు ఆమె. ఏమైన జరగని అనుకుని ధైర్యంగా పరిస్థితిని ఎదురుకుంది. మాములుగా ఆ రోజు సాయంత్రం ఆమె డ్యాన్స్ ప్రోగ్రాం ఉంది. ఇంకా ఎన్ని రోజులు ఈ టార్చర్ అనుభవించాలో. ఎప్పుడు తనకు విముక్తి కలుగుతుందో.

"అమ్మాయి మేఘమాల ఈ రోజు డ్యాన్స్ ప్రోగ్రాం క్యాన్సిల్ అయింది"అంది బెర్లీ.

నమ్మలేనట్టుగా చూసింది మేఘమాల.

"ఆడిటోరియంలో షార్ట్ సర్క్యూట్ అయింది. అందుకే ప్రోగ్రాం కృన్సిల్ చేశారు"అంది.

హమ్మయ్య అనుకుని లోపల సంతోషపడింది మేఘమాల. చాల రోజులనుంచి ఆ ఆడిటోరియంలో ఆమె ప్రోగ్రాం జరుగుతోంది. దాని వల్ల ఆమెకు లోకల్ గా డబ్బు పేరు బాగానే వచ్చింది. కాని ఎవరు ఆమెను గుర్తుపట్టలేదు. నిజంగా ఒక వేళ గుర్తుపట్టిఉంటే వచ్చి మాట్లాడేవారు. కాని అలా జరగలేదు. ఒక్క విశాల్ మాత్రమే అనుమానం వ్యక్తం చేశాడు.

దీన్ని బట్టి ఒక విషయం అర్ధమవుతోంది. తను కనిపించకుండ పోయిన విషయం పేపర్ లో కాని టీవిలో కాని  రాకుండ ఎవరో చేశారు.ఎవరై ఉంటారు. తనకు బ్రెయిన్ వాష్ చేసింది ఎవరు. ఈ ఫాల్స్ ఐడింటిని ఎందుకు ఏర్పాటు చేశారు. దాని

వల్ల వాళ్ళకు ఏం లాభం. ఇంత పెద్ద ప్లాన్ వేశారు అంటే ఆ ప్లాన్ గురించి అంతో ఇంతో తనకు తెలిసి ఉండాలి. అది భయటపడటం శత్రువులకు ఇష్టంలేదు. అందుకే ఇంత పెద్ద పథకం వేశారు. ఎవరై ఉంటారు.

మొదటిసారి మేఘమాల తన పరిస్థితి గురించి ఆలోచిస్తోంది. గతం గురించి ఆమె పట్టించుకోవటం లేదు. అది ఎలాగు తెలుస్తుంది. అయితే ముందు ఇక్కడనుంచి బయటపడాలి. తరువాత అన్ని విషయాలు తెలుసుకోవాలి. ఈ ప్రయత్నంలో విశాల్ ఆమెకు తోడుగా ఉంటాడు. అతనేవరో ఇంతకుముందు ఆమెకు తెలియదు. ఆమె ఎవరో అతనికి తెలియదు. అయిన మంచి మనస్సుతో సహాయం చేస్తున్నాడు. ఎంతో రిస్క్ తీసుకుంటున్నాడు. ఈ విషయం శత్రువులకు తెలిస్తే ఊరుకోరు. అతని ప్రాణం తియ్యటానికి కూడా వెనుకాడరు.

ఈ రకమైన ఆలోచనలతో సతమతమవుతుంటే అప్పుడే ఆమె సెల్ చిన్నగా చప్పుడు చేసింది. ఉలిక్కిపడి చుట్టు చూసింది. చుట్టుపక్కల బెర్లీ కాని టోని కాని కనిపించలేదు. బెర్లీ వంటగదిలో ఉంది. టోని కింద గ్యారెజ్ లో కారు శుభ్రం చేస్తున్నాడు."

"రెండు రోజులలో మనం ఇక్కడనుంచి బయటపడుతున్నాం"అన్నాడు విశాల్.

"ఎలా?ఉత్సాహంతో అడిగింది.

"ఈ రోజు తారీఖు పన్నెండు. పదిహేను రాత్రి నువ్వు రహస్యంగా ఇంట్లోంచి బయటకు రావాలి. కింద కారులో నీకోసం కాచుకుని ఉంటాను. ప్రస్తుతం అంతవరకు మాత్రమే చెప్పగలను. గుర్తుంచుకో రాత్రి పన్నెండుగంటలకు. ఉంటాను"అని వెంటనే లైన్ కట్ చేశాడు.

ఉద్వేకంతో కంపించిపోయింది మేఘమాల. చాల రోజులతరువాత విశాలమైన ప్రపంచంలోకి వెళుతోంది. ఆ ఊహే ఆమెకు ఎంతో మధురంగా తోచింది.

## చదవాల్సిన పుస్తకం




# కాలాతీత వ్యక్తులు

'గంగి గోవు పాలు గరిటడైనను చాలు' అన్నట్టు కేవలం ఒకే ఒక్క నవలతో తెలుగు సాహిత్యంలో ధృవతారగా నిలిచిన రచయిత్రి డాక్టర్ పి.శ్రీదేవి. ఆమె రాసిన కాలాతీత వ్యక్తులు నిజంగానే కాలానికి అతీతంగా పాఠకుల చేత చదివిస్తోంది. ఈనాటి తరం వారు కూడా ఈ రచనను ఎంతో ఇష్టంగా చదవడానికి కారణం ఆమె పాత్రలలోని లోతు. కథ ఆధారంగా రాసే రచనలు కొన్నేళ్ళకు పాతబడిపోవచ్చు. కానీ బలమైన పాత్రల ప్రవర్తన కథను నిర్దేశించినప్పుడు ఖచ్చితంగా ఆ రచన అజరామరంగా నిలిచిపోతుంది అనడానికి ఈ నవలే ప్రత్యక్ష నిదర్శనం.

ధైర్యం, మొండితనం, కొంత అసూయ, తెలివి, కొంచెం మంచితనం, ఆకర్షణాశక్తి కలిగిన పాత్ర ఇందిరది. అమాయకురాలు, ఇతరులపై ఆధారపడే మనస్తత్వం, మంచితనం, ఎన్నో కుటుంబ కష్టాలు ఉన్నాయి కళ్యాణికి. పిరికితనం ప్రధాన లక్షణంగా కలిగిన పాత్ర ప్రకాష్. మంచికి మంచి, పంచ్ కి పంచ్ లా ఉండేవాడు కృష్ణమూర్తి. ఈ నలుగురు మధ్య జరిగే కథే ఈ నవల ఇతివృత్తం.

కాలాతీత నవలలోని ప్రధాన నాయిక, నాయకులు అయిన ఇందిర, కృష్ణమూర్తి పాత్రలకు అమెరికన్ రచయిత్రి మార్గరెట్ మిచెల్ రచించిన ఆల్ టైం క్లాసిక్ 'గాన్ విత్ ద విండ్' నవలలోని 'స్కార్లెట్ ఒహెరా', 'రెట్ బట్లర్'ల పాత్రల నుండి ప్రేరణ ఉండచ్చు అని కొంతమంది విశ్లేషకులు అంటారు. మనం సరిగ్గా గమనిస్తే నిజమే అనిపించకమానదు.

స్కార్లెట్ లాగానే ఇందిర కూడా ధైర్యం, చలాకీతనం, మగవారిని ఆకర్షించే లక్షణం కలిగి ఉంటుంది. కృష్ణమూర్తి కూడా రెట్ బట్లర్ లాగానే తెలివి, ధైర్యం, సమర్థత కలిగి ఉంటాడు. ఒకవేళ ఆ పాత్రల ప్రేరణ ఇందిర, కృష్ణమూర్తిలకు ఉంటే గనుక రచయిత్రి చాలా నేర్పుతో ఈ పాత్రలను చెక్కారు అని చెప్పొచ్చు. ఎందుకంటే ఆ అమెరికన్ పాత్రల నేపధ్యానికీ, లోతుకు ఈ నవలలోని పాత్రలకూ చాలా తేడా ఉంటుంది.

విశాఖపట్నంలో ఒక మేడపైనున్న గదిలో అద్దెకుంటున్న ప్రకాశం వైద్య విద్యార్థి. కొన్నాళ్ళ క్రితం ఇందిర అనే వర్కింగ్ గర్ల్ తన తండ్రితో సహా క్రింది వాటాలో దిగింది. ఇందిర నాన్నగారు ఆనందరావుకు సుస్తీ చేస్తే ప్రకాశం ఆయనను కె.జి.హెచ్.లో అవసరమైన ప్రాథమిక చికిత్స చేయించాడు. అలా ప్రారంభమైన పరిచయంతో ఇందిర తండ్రి ఆరోగ్యం గురించి ఏదో అడగడానికని వచ్చి కబుర్లు పెట్టుకొని కదిలేది కాదు. రాత్రి గదికి తిరిగివచ్చిన ప్రకాశంతో పిచ్చాపాటీ మాట్లాడుతూ కూర్చుండిపోయేది. ఒక్కోసారి ఆమె రాకపోకలు చికాకు కలిగించేవి. ప్రకాశం స్నేహితుడు కృష్ణమూర్తికి చదువు తప్ప అన్నీ చేతనవగా బి.ఎ. పరీక్ష తప్పి చదువున్నాడు. ప్రకాశం కోసమని వచ్చిన కృష్ణమూర్తికి ఇందిర మెరుపుతీగలాగా కనిపించి పరిచయం చేసుకున్నాడు. పరిచయం అయినరోజునే ఇద్దరూ ప్రకాశం గదిలో ఎడతెరిపి లేకుండా కబుర్లు చెప్పుకున్నారు. కృష్ణమూర్తికి జల్సాలకు డబ్బు ఖర్చుపెట్టడం సరదా, అమ్మాయిల మీద మోజు. ఇద్దరికీ చాలా విషయాల్లో శృతి కలిసి ఇద్దరూ బాగా తిరిగేవారు.

ఇందిర స్నేహితురాలు కళ్యాణి ఇంటర్ చదువుతున్నప్పటి క్లాస్ మేట్. పరిచయమైన తర్వాత ప్రకాశానికి ఆమె మీద అభిమానం కలిగింది. కళ్యాణి ఎవరితోనైనా మృదువుగా, వినయంగా మాట్లాడుతుంది. ఆమెతో మాట్లాడుతుంటే అతనికేదో ఓదార్పు, ఊరట కలిగేవి. కల్యాణికి టైఫాయిడ్ సోకగా ప్రకాశం ఆమెను కె.జి.హెచ్.లో చేర్పించాడు. కంటికి రెప్పలా చూసుకున్నాడు. ఆ నెలరోజులూ తనంటే ప్రకాశం పడిన ఆదుర్దా, చూపిన శ్రద్ధా కళ్యాణి హృదయాన్ని కృతజ్ఞతతో నింపివేశాయి. వీరిద్దరూ దగ్గరవడం ఇందిర సహించ లేకపోయింది. సూటిపోటి మాటలతో సున్నితమైన కళ్యాణి మనస్సును గాయపరిచింది. కళ్యాణి తల్లి ప్రేమ ఎరుగదు. ప్రకాశం చిన్నప్పుడే తండ్రిని పోగొట్టుకున్నాడు. వారిద్దరూ పరస్పరం బాధాకరమైన తమ కుటుంబ నేపథ్యాలను చెప్పుకొనేవారు. ఇంతలో

కళ్యాణి తండ్రి చనిపోయాడు. ప్రకాశం దారి ఖర్చులకు డబ్బిచ్చి చదువైపోయేదాకా సహాయపడతానని మాటిస్తాడు. రైల్లో క్లాస్ మేట్ వసుంధర పరిచయమై ఇందిర తన గురించి చెడు ప్రచారం గురించి తెలియజేస్తుంది. కళ్యాణి బాధలకు స్పందించి వసుంధరకు తనింట్లో నీడ ఇచ్చి సోదరిలా చూసుకుంది.

చివరకు కృష్ణమూర్తి – ఇందిర, డాక్టర్ చక్రవర్తి – కళ్యాణి రెండు జంటలూ తిరుపతి కొండమీద దంపతులుగా మారతారు.

ఈ లోకంలో ఏ మనిషీ పరిపూర్ణులు కాదు. అందరివీ గ్రే పాత్రలే. పూర్తి నలుపు నిండిన పాత్ర కానీ, పూర్తి తెల్లని పాత్ర గానీ ఎవరూ ఉండరు. కాకపోతే మన ప్రవర్తన ఏ రంగు వైపు ఎక్కువ మొగ్గుతుంది అనే దాన్నిబట్టీ మంచివారా, చెడ్డవారా అనే నిర్ణయానికి ఎదుటివారు వస్తారు. పైగా ఏ మనిషీ జీవితాంతం, అన్ని సందర్భాల్లోనూ మంచివారిగానో, చెడ్డవారిగానో ఉండరు కూడా. ఏదో ఒక సందర్భంలో, ఎదుటివారి అంచనాను దాటి మన ప్రవర్తన ఎదగవచ్చు, దిగజారవచ్చు. అందుకే మెతుకును చూసి అన్నాన్ని అంచనా వేయడం అన్నిసార్లూ సరికాదు. నూటికి తొంభైమంది అలా మెతుకును ముట్టుకునే మోసపోతారు. మిగిలిన పదుగురే మనిషి లక్షణాన్ని సరిగ్గా అర్థం చేసుకోగలుగుతారు.


సాహిత్యంలో కూడా చాలామంది రచయితలు ఇలానే నలుపు, తెలుపుల పాత్రలను సృష్టిస్తుంటారు. కొందరు మాత్రమే నలుపులో ఉండే తెల్లటి ఛాయను, తెలుపులో ఉన్న నల్లటి నీడనూ కూడా పట్టి పాఠకులకు ఇవ్వగలరు. ఇలాంటి రచనలు ముఖ్యంగా మన తెలుగు సాహిత్యంలో అరుదు అనే చెప్పాలి. అందుకే సాధారణ రచనల్లో ప్రతినాయిక లక్షణాలు కలిగి ఉండే ఇందిర, ‘కాలాతీత వ్యక్తులు’ నవలలో నాయిక కాగలిగింది. తెలుగు సాహిత్యంలో బలమైన, విలక్షణమైన పాత్రగా నిలవగలిగింది.

★★★

## చూడాల్సిన సినిమా

ఆణిముత్యాలు

# 'వద్దంటే డబ్బు '






ఈదర శ్రీవిద్య


కథల్లోను , సినిమాల్లోను మాత్రమే వద్దు వద్దన్నా డబ్బు వచ్చేది . రియల్ లైఫులో అంబానీ ఆదానీలకు కూడా వద్దు వద్దంటే డబ్బు రాదు . నానావిధాలుగా ఇప్పటికీ తిప్పలు పడుతూనే ఉంటారు . మామూలు జనం మనమెంత వెంపర్లాడినా లక్ష్మీ కటాక్షం దొరకదులే అని చేతులెత్తేస్తారు .

1902 లో వచ్చిన Brewster's Millions అనే నవల ఆధారంగా 1954 లో తండ్రి యన్టీఆర్ నటించిన వద్దంటే డబ్బు కధాంశం తోనే 1985 ఫిబ్రవరిలో కొడుకు బాలకృష్ణ బాబాయ్ అబ్బాయ్ సినిమాలో నటించాడు . ఈ రెంటికీ తేడా ఏంటంటే పాత సినిమాలో యన్టీఆర్ , పేకేటి ఒకే వయసులో ఉన్న స్నేహితులు ; కొత్త దాంట్లో కొద్దిగా వయసు తేడాతో బాలకృష్ణ , సుత్తి వీరభద్రరావులు బాబాయ్ అబ్బాయిలు . పాత సినిమాలో షావుకారు జానకి , జమున , రాజనాల ప్రధాన పాత్రల్లో నటించారు .

# చూడాల్సిన సినిమా

కొత్త సినిమా స్క్రీన్ ప్లే , దర్శకత్వం జంధ్యాల వహించారు . ఆయనకు సెంటిమెంటయిన విశాఖపట్నం , చుట్టుపక్కల ప్రాంతాల్లో షూటింగ్ చేసారు . నలభై ఏళ్ల కిందే ఎవరికి వారే చాలా సినిమాలను సుందర విశాఖ ప్రాంతంలో షూటింగులు చేసారు . సినిమాలో జంధ్యాల మార్క్ ప్రస్ఫుటంగా కనిపిస్తుంది . సహజమే కదా ! ఆయన సినిమాలో ఆయన మార్కే్గా కనిపించేది .


మచ్చుకు కొన్ని . రుణదాతల సంఘం , వీరభద్రరావు నా తరాయ్ డైలాగ్ , పావలా శ్యామల అమ్మో నాకు సిగ్గేస్తుందే , సుత్తి వేలు తిక్క రేగినప్పుడల్లా గుద్దటానికో ఓ గుండ్రాయి గాడు , ఏడుపుల అమ్మాయి శ్రీలక్ష్మి , హీరోహీరోయిన్ల మధ్య హీరోయిన్ తమ్ముడు పాట రాయభారం , వగైరాలు . సీతారామ సంగ్రామం నాటకం .




శ్యామల , వైజాగ్ ప్రసాద్ . ఈ ఇద్దరు చాలా సినిమాల్లో నటించారు . మూడవ వారు అనితారెడ్డి . ఈ సినిమా తర్వాత ఏమయినా సినిమాల్లో నటించిందేమో తెలియదు . ఈమెను జంధ్యాల ఎందుకు ఎంపిక చేసుకున్నారో ప్రేక్షకులకు ఆమెను ఎటువైపు నుంచి చూసినా అర్థం కాదు . ఆమె ఓ సింగర్ . ఆమె కాకుండా మరి ఏ ఇతర పాపులర్ , గ్లామరస్ హీరోయిన్ అయినా బాగుండేదేమో !!

బాలకృష్ణ కామెడీ పాత్రలో బాగానే నటించాడు . వీరభద్రరావుకు ఈ పాత్ర కొట్టిన పిండే . ఇతర ముఖ్య పాత్రల్లో సుత్తి వేలు , కాకినాడ శ్యామల , నిర్మలమ్మ , రాళ్ళపల్లి , శ్రీలక్ష్మి , రాధాకుమారి , ప్రభృతులు నటించారు . కోట శ్రీనివాసరావు , రాజేంద్రప్రసాద్ చిన్న పాత్రల్లో నటించారు . అప్పటికి వారిద్దరు ఇంకా పెద్ద ఏక్టర్లు కాలేదు . డబ్బు ఖర్చు చేయటం అనే కండిషనుతో ఈ రెండు సినిమాలే కాదు , మరో బ్లాక్ బస్టర్ కూడా ఉంది .అది రజనీకాంత్ నటించిన అరుణాచలం సినిమా .

## చూడాల్సిన సినిమా




చక్రవర్తి సంగీత దర్శకత్వంలో పాటలు శ్రావ్యంగా , డిఫరెంటుగా ఉంటాయి . ఓ ప్రియా సరసమా విరహమా న్యాయమా పాటను అనితారెడ్డి పాడుకుంది . తెలుసా నీకు తెలుసా , నీ రూపు అంటూ సాగే డ్యూయెట్లు బాగుంటాయి . సొమ్ము పెంచకు బాబయా అనే పాట బాబాయ్ అబ్బాయిల మీద ఉంటుంది . సీతారామ సంగ్రామంలో లేడి లేడి అంటూ ఓ పాట ఉంటుంది . బాగుండదు . పాటల్ని బాలసుబ్రమణ్యం , జానకమ్మలు పాడారు .

ఈ సినిమాలో జగదంబ సెంటర్లో గజం ధర వెయ్యి రూపాయలు అని ఓ సన్నివేశంలో ఉంటుంది . 1984/85 లో అక్కడ గజం వెయ్యి రూపాయలు . ఇప్పుడు ఎంత ఉందో వైజాగ్ మిత్రులు చెప్పాలి . సరదాగా సాగే ఈ సినిమా యూట్యూబులో ఉంది .



# "ప్రపంచానికి ప్రళయం వచ్చేస్తోందా?"

అదేమిటో ప్రపంచానికి ప్రళయం వచ్చేస్తోంది, అంతా నాశనమై పోతుంది అనే పుకారును నమ్మినంత బలంగా మంచి జరుగుతుంది అంటే జనం నమ్మరు. ఈ వీక్నెసన్ను పట్టుకుని ఎప్పటికప్పుడు పుకార్లు వచ్చి ప్రజలను ఉన్మాదంలోకి నెడతాయి. 20వ శతాబ్దం అంతానికల్లా ప్రపంచం ముగిసిపోతుంది అని నోస్ట్రా చెప్పాడని ఆ మధ్య చెప్పారు. మాయన్ కాలండర్ 2012లో పూర్తయింది కాబట్టి అదే ప్రపంచానికి ఆఖరి సంవత్సరం అన్నారు. ఆ సబ్జక్టు మీద మూడేళ్ల ముందే 2009లో "2012" పేర ఓ సినిమా తీసేశారు. 2012 తర్వాత అంతా హంబగ్ అని తెలిసిపోతుందన్న భయంతో! ఇలాటి పుకార్లు, బెదరగొట్టే జోస్యాలు యీ మధ్య వచ్చినవి కావు. ఎప్పటి నుంచో వున్నాయని చెప్పడానికి కొన్ని ఉదాహరణలు యిస్తాను.

జులై 5న జపాన్లో సునామీ వస్తుందని రైయో తత్సుకీ (బాబా వంగా అని కూడా అంటారు) అనే కామిక్ వేసే మంగా ఆర్టిస్టు జోస్యం చెప్పిందని హోరెత్తించారు. ఈమె గతంలో చెప్పిన జోస్యాలు కరక్టయ్యాయని చె అడలగొడుతూ హాంగ్కాంగ్ కేంద్రంగా యీ పుకార్లు సోషల్ మీడియా ద్వారా ప్రపంచమంతా పాకాయి. ఒక లెక్క ప్రకారం దీనిపై 1400 వీడియోలు వస్తే వాటిని 10 కోట్ల మంది చూశారట. దాన్ని నమ్మి జపాన్ టూర్కు వెళదామనుకున్న వారు ప్రయాణాలు కాన్సిల్ చేసుకున్నారు. 11శాతం మంది టూరిస్టులు తగ్గారట తీరా చూస్తే ఏమీ కాలేదు. నిజమయ్యాయని చెప్పిన యీమె గత జోస్యాల మాటేమిటి? దాన్ని పరిశోధించిన వారుండరు.

నోస్ట్రాడమస్ విషయంలోనూ అంతే. సంఘటన జరిగాక యిది అతనెప్పుడో చెప్పాడు అంటూ కథనాలు వస్తాయి. వందేళ్ల క్రితం నాటి నోస్ట్రా పుస్తకం తీసి చూడండి. దానిలో రష్యా–ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయేల్–హమాస్ యుద్ధం వుంటాయేమో! అసలా జోస్యాలన్నీ కవితల్లా, ప్రతీకాత్మకంగా, జరిగి పోయిన తర్వాత ఎలాగైనా యింటర్ప్రెట్ చేసుకునేట్లా గందరగోళంగా వుంటాయి.

మన దగ్గర బ్రహ్మం గారి కాలజ్ఞానం వుంది. ఆయన చేసిన సంఘసంస్కరణను వంటపట్టించు కోలేదు కానీ కాలజ్ఞానం గురించే ఎక్కువగా మాట్లాడతారు. ఏం జరిగినా బ్రహ్మం గారు ఎప్పుడో చెప్పారంటారు. జరిగాక చెప్పడమే తప్ప, ముందుగా ఫలానా సంవత్సరంలో జరుగుతుంది అని యితమిత్థంగా వుండదు. వాటి ఆథెంసిటీ తెలియాలంటే మీరు రెండు, మూడు శతాబ్దాల నాటి కాలజ్ఞానం పుస్తకం తీసి చూడాలి. ఇప్పటి ఎడిషన్ చూస్తే అంతా మార్చేసి వుంటుంది. మూడవ ప్రపంచ యుద్ధం, జలవిద్యుత్, తెరబొమ్మలు పాలకులు.. అంటూ ఏమేమో చేర్చేస్తారు. ఆయన 1608–93 కాలం నాటి వాడు. విద్యుత్, ఫోన్లు, టీవీలు, ఫ్రిజ్లు, కార్లు ఏవీ వూహించలేని కాలం. అందుకే ఆయన కాలజ్ఞానంలో మానవుడు సాధించబోయే శాస్త్రప్రగతి గురించి ఏమీ చెప్పలేదు. ఆయన ఎంతసేపూ తనకు తెలిసిన దక్షిణాది ప్రాంతం గురించి మాత్రమే మాట్లాడారు. పంది కడుపున ఏనుగు పుడుతుంది, ఆవుకి మనిషి పుడతాడు, కోడి మాట్లాడుతుంది, 3 అడుగుల ఎత్తుండే వెంపలి చెట్టుకు నిచ్చెన వేసే ప్రమాణమున్న మనుషులు పుడతారు. (తరతరానికి మనుషుల ఎత్తు పెరుగుతోంది తప్ప తగ్గటం లేదు), కృష్ణానది మట్టం పెరిగి బెజవాడ కనకదుర్గమ్మ ముక్కెర తాకి, కొండ బద్దలై దుర్గమ్మ ఆయన ఊరైన కందిమల్లయ్య పల్లెకు వచ్చి తలదాచుకుంటుంది అన్నారు. వేధవలు, సన్నాసులు పాలకులవుతారని శాపనార్థాలు పెట్టారు. ఆయన పోయిన మూడు శతాబ్దాలలో వచ్చిన రాజుల్లో మంచివారూ, చెడ్డవారూ అందరూ వున్నారు. ఇన్ని చెప్పినాయన ఆయన పీఠానికి వచ్చే వారసుల్లో పేచీలు వస్తాయని చెప్పలేక పోయారు. 12వ పీఠాధిపతి ఎవరు కావాలి అనే విషయంపై వివాదం వచ్చింది.


1523లో జూన్లో లండన్లోని చాలామంది జోస్యులు ముక్తకంఠంతో ఒక విషయాన్ని చెప్పారు – 1524 ఫిబ్రవరి 1న లండన్లోని థేమ్స్ నది ఉవ్వెత్తున పొంగి నగరంలోని 10 వేల యిళ్లను ముంచేస్తుందని! జనాలకు భయం పట్టుకంది. 1524 జనవరి

# కబుర్లు ...ఉత్తినే

మొదటి వారం నుంచి కార్మికులు పనులు మానేసి లండన్కు దగ్గర్లో వున్న కెంట్, ఎసెక్స్ పట్టణాలకు తరలిపోయారు. రోజులు గడిచే కొద్దీ ధనికులూ కుటుంబాలతో సహా కదిలారు. నగర పునర్నిర్మాణానికి రెండు నెలలు పడుతుంది కాబట్టి ఆ రెండు నెలల పచారీ సామానులు వెంటపెట్టుకుని వెళ్లారు. బోల్టన్ అనే మతాధికారి ఏకంగా హారో-ఆన్-ద-హిల్ అనే చోట ఒక కోట కట్టించేసి, రెండు నెలల దాకా సరిపడే సరుకులు దాచి పెట్టి, తన మిత్రులకు మాత్రం ఆశ్రయం కల్పించాడు.ఫిబ్రవరి 1 వచ్చింది. తన గురించి జరుగుతున్న దుష్ప్రచారం తెలియని థేమ్స్ నది మామూలుగానే ప్రవహించింది. పొద్దెక్కేకొద్దీ విజృంభిస్తుందని ఎదురు చూసిన జనం రాత్రికి కూడా ఏమీ కాకపోయేటప్పటికి తాము మోసపోయామని గ్రహించారు. వరదల గురించి తప్పుడు జోస్యం చెప్పిన జ్యోతిష్కులందరినీ అదే నదిలో ముంచేయాలనే ఉబలాట పడ్డారు. అయితే వాళ్లంతా కూడబలుక్కుని తమ జోస్యం కరెక్టే నని, అయితే లెక్కల్లో పొరపాటు వచ్చి, శతాబ్దం ముందుగానే వస్తుందని చెప్పామని బుకాయించారు. 1624 ఫిబ్రవరి 1న తప్పకుండా నది పొంగుతుందని, కావాలంటే చూసుకోవచ్చనీ, యీసారికి మాత్రం లెక్కలో తప్పు కాయమని ప్రాధేయపడ్డారు. 1624లో కూడా పొంగలేదు. కానీ అది తెలుసుకోవడానికి 1524 వాళ్లెవరూ బతికి లేరు.

1736లో లండన్ నివాసి విస్టన్ అనే అతను ప్రపంచపు ఆఖరి దశ ప్రారంభమౌతోందని, అక్టోబరు 13 న లండన్ నాశనమే తొలిమెట్టని చెప్పాడు. అవేళ లండన్ వాసులందరూ నగరాన్ని ఖాళీ చేసి, చుట్టూ వున్న పొలాలలో గుడారాలు వేసుకుని లండన్ వినాశనాన్ని చూడబోయారు. ఏమీ కాలేదు. 1761లో ఫిబ్రవరి 8న ఒకటి, మార్చి 8న మరొకటి భూకంపాలు వచ్చి, లండన్లో కొన్ని యిళ్లు ధ్వంసమయ్యాయి. దాంతో ఏప్రిల్ 5న రాబోయే భూకంపమే ఆఖరిదని, ఆ తర్వాత కంపించడానికి లండనే వుండదని బెల్ అనే సైనికుడికి గట్టిగా తోచింది. తన నమ్మకాన్ని ప్రచారం చేస్తూ అతను వీధుల్లో తిరిగాడు. చాలామంది దాన్ని నమ్మి, లండన్ శివార్లకు వెళ్లి తలదాచుకున్నారు.

అక్కడ యిళ్లున్న వాళ్లు అద్దెలు పెంచేశారు. కొందరు నదిలో వుంటే క్షేమం అనుకుని పడవలు అద్దెకు తీసుకుని, రాత్రి అక్కడే గడిపారు. ఏప్రిల్ 5న ఏమీ జరగలేదు. ఎందుకైనా మంచిదని కొందరు 3 రోజుల వ్యవధి యిచ్చి, ఏప్రిల్ 8 దాటాకనే మళ్లీ లండన్లో అడుగుపెట్టారు. తమని వెర్రివాళ్లను చేసి ఆడించాడనే కోపంతో ఆ సైనికుణ్ని పట్టుకెళ్లి పిచ్చాసుపత్రిలో పడేశారు. 1806లో బ్రిటన్ లోని లీడ్స్లో ఓ కోడిపెట్ట పెట్టిన గుడ్లపై 'క్రైస్ట్ యీజ్ కమింగ్' అని కనబడసాగింది. క్రైస్తు వస్తున్నాడంటే యింకేముంది, ప్రళయమే అనుకుని అందరూ అడిలి చచ్చారు. ఒకతను వెళ్లి రహస్యం కనిపెట్టాడు. ఒక తుంటరి ఒక రకమైన సిరాతో గుడ్లపై రాసి, పెట్ట శరీరంలోకి బలవంతంగా చొప్పించేవాడు. దాంతో గుడ్డుపై ఆ అక్షరాలు కనబడేవి. ఇది బయటకు రాగానే జనాలు హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు. ఇలా జనాలను వెర్రివాళ్లను చేసి ఆడించడం ఎప్పణ్నుంచో సాగుతోంది. ఇవన్నీ తెలిసి కూడా, పాత జనాలను చూసి నవ్వుకుంటూ కూడా, యిప్పటి జనాలు కొత్తగా చెప్పే ప్రళయ జోస్యాలను నమ్ముతూ, ఉన్మాదులవుతున్నారు. విచక్షణ కోల్పోతున్నారు. ఇంత విపులంగా చెప్పినా, అబ్బే యివేమీ నమ్మం అంటూనే



# భీష్ముడు చెప్పిన కథలు



**ఆచార్య ఇరపని మాధవి**

## దీర్ఘదర్శి మొదలైన చేపల కథ

నీటి జంతువులు ఎక్కువగా ఉండే ఒక ఏటి మడుగులో దీర్ఘదర్శి, ప్రాప్తకాలజ్ఞుడు, దీర్ఘ సూత్రుడు అనే చేపలుండేవి. ఈ మూడు ఎంతో స్నేహంగా మెలిగేవి. ఎండాకాలం రాగానే దీర్ఘదర్శి మిగతా రెండు చేపలను పిలిచి "మనం ఉండే చెరువు ఎండిపోతూ ఉన్నది. నీళ్లు ఇంకిపోతే మరో చోటికి వెళ్లలేం. ఇలాంటి సమయంలోనే ఎప్పుడూ నీరు నిండుగా ప్రవహించే చెరువులోకి చేరుకోవటం మంచిది" అనగానే ప్రాప్తకాలజ్ఞుడు " ఏది సంభవిస్తుందో దాని తీరును తెలుసుకోవాలి. ఏ మాత్రం ఏమరకుండా అప్పటికప్పుడు దానికి తగినట్లుగా ఎంతో ఉపాయంగా ఆ పనిని సాధించుకోవాలి " అని అన్నాడు. దీర్ఘదర్శి, ప్రాప్తకాలజ్ఞుల మాటలు ఆలకించి దీర్ఘసూత్రుడు "ఇలా తొందరపడటానికి ఈ చెరువు ఎండిపోయిందా ఏంటి? సముద్రంలాగా ఉంది. పనికిమాలిన అతి ఆలోచనలను కట్టిపెట్టండి. అవసరాన్నిబట్టి అపుడు చూచుకొందాం" అన్నాడు.

ఇంకా ఈ చెరువులోనే ఉండటం మంచిది కాదనుకున్న దీర్ఘదర్శి నీటిజాలు వెంట నిర్భయంగా వెళ్లి పెద్ద చెరువును సంతోషంగా చేరింది. మిగిలిన రెండు చేపలు ముందటి చెరువులోనే ఉన్నాయి. కొంతకాలానికి వాటికి భయం కలిగించే విధంగా చెరువులోకి పారే నీళ్లు ఆగిపోయి తగ్గుముఖం పట్టాయి. మండుటెండలు ముదిరాయి. చెరువులో నీళ్లు ఇంకిపోసాగాయి. అంతలో చేపలు పట్టే జాలరులు చెరువు చుట్టూ ఉత్సాహంగా చేరి చేపలు పట్టే బుట్టలతో, అడ్డ వలలతో, విడి చేతులతో ఎంతో నేర్పుగా జ చేపలను పట్టుకొన్నారు.


ఎంతో సంతోషిస్తూ తాళ్లను కూర్చుతున్నారు. అంతలో ప్రాప్తకాలజ్ఞుడు మనసులో చాలాసేపు ఆలోచించుకొని చేపలు కూర్చిన తాళ్ళల్లో చక్కగా కూర్చిన చేపలాగా ఒక తాడును కరచి పట్టుకుంది. గుచ్చిన చేపలాగా, సొమ్మసిల్లిన దానిలాగా ఉండగా ఆ చేపలగుత్తి పట్టుకొన్న జాలరి చేపలు పట్టడం ఆపి మంచి నీళ్లల్లో బురద పోయేటట్లు జాడించేటప్పుడు తాడును వదలిపెట్టి ఆపద నుండి తప్పించుకుంది. ప్రమాదాన్ని దాటి తత్తరపడుతూ అక్కడే మరోచేప ఉన్నచోటికి పోయింది. జాలర్లు చుట్టుముట్టగా దీర్ఘసూత్రుడు ఎటూ పోయే వీలులేక ఉపాయం తట్టక ఒక జాలరి చేతిలో చిక్కింది. అప్పుడు భయంతో శరీరం స్వాధీనంలో లేదు. గుండె పట్టు తప్పింది.

దూరదృష్టితో పనిని ముందుగానే తెలిసికోవాలి. అలా ముందుగా పనిని చక్కదిద్దుకోలేని మూర్ఖుడు దీర్ఘసూత్రుడనే చేపలాగా ఇబ్బందులు పడతాడు. అప్పటికి తట్టినట్లు ఉపాయంతో ధైర్యంగా పనిచేసుకొనేవాడు ప్రాప్తకాలజ్ఞుడిలాగా ఎపుడూ సందేహంతో కూడిన బతుకు బతుకుతాడు. రాబోయే పనిని ముందుగా ఊహించుకొని సమర్థంగా ఆ పనిని యుక్తిగా చేసుకొనే నీతిమంతుడు దీర్ఘదర్శి అనే చేపలాగా సుఖంగా ఉంటాడు. ★ ★

## పలితరోమశులనే ఎలుక పిల్లుల కథ

“ఎంతోమంది శత్రువులచే చిక్కి బలం కోల్పోయిన రాజు ఆ ఆపద నుండి ఎలా గట్టెక్కుతాడు” అని ప్రశ్నించిన ధర్మరాజుకు భీష్ముడు చెప్పిన కథ ఇది.

ఒక అడవిలో మర్రిచెట్టు క్రింద ఉన్న కలుగులో పలితుడనే ఎలుక ఉండేది. ఆ చెట్టుపైన రోమశుడనే పిల్లి ఉండేది. ఈ చెట్టుకు దగ్గరలోనే ఒక వేటగాడు రోజూ సాయంకాలం జంతువులకు ఉచ్చులు పన్నేవాడు. ఆ ఉచ్చులో చిక్కుకొన్న వాటిని తెల్లవారగానే వచ్చి తీసికొని వెళుతుండేవాడు. ఒకరోజు పిల్లి తిండి కోసం వచ్చి ఆ ఉరుల్లో చిక్కుకుంది. దీన్ని పొంచి చూచిన ఎలుక నిర్భయంగా తన ఆహారం కొరకు తిరుగాడసాగింది. అంతలో చంద్రకుడనే గుడ్లగూబ, హలికుడనే ముంగిసా ఎలుకకు కనిపించాయి. వాటి బారినుండి తప్పించుకొనిపోయే వీలులేదని గ్రహించుకుంది, భయపడింది, ధైర్యం



కూడదీసికొంది. ఏం
చేయాలో ఊహించుకుంది.
మెల్లగా పిల్లిని సమీపిస్తూ
ఎలుక " ఓ రోమశా! నేను నా
నేర్పుతో నీ ఉచ్చులను కొరికి
నిన్ను విముక్తుడిని చేస్తాను.
నేను ఇలా చేయాలనుకోవటం
నీ అదృష్టంగా భావించు.
మనసులోని శత్రుత్వాన్ని
మానుకో, స్నేహభావాన్ని
అలవరచుకో. ముంగిస,
గుడ్లగూబ కంటబడ్డ దగ్గర
నుంచి నా శరీరం అంతా
వణకుతుంది. నాతో నీవు
జట్టు కడితే నీ ఒళ్లో ఉండి
భయం పోగొట్టుకుంటాను"
అని అంది.

అది విన్న పిల్లి ఎలుకతో"
నీవు ఆపదలో ఉన్న వారిని
ఆదుకునే స్వభావం కల
పుణ్యాత్ముడివి. నీకు మేలు
చేస్తాను, దేవుడి సాక్షిగా నిన్ను
పాడాలనుకుంటున్నాను.
భయపడకుండా నా దగ్గరకు
రా. ముంగిస, గుడ్లగూబ
నన్ను చూస్తే భయపడతాయి.
దగ్గరకు రావు, దూరంగా
పారిపోతాయి" అంది.
దానికి ఎలుక " అది
తెలిసే కదా నీతో పొత్తు
దుర్చుకోవాలనుకున్నాను.
దీనివల్ల నేను బ్రతుకుతాను,
నువ్వు విడుదల అవుతావు.
అందుకే నీ దగ్గర చేరాను"
అంటూ ఏ మాత్రం
సందేహించకుండా పిల్లి
పొదిగిట్లో చేరింది. ఎలుకను
పిల్లి పొదిగిట్లో చూసిన
గుడ్లగూబ, ముంగిస అక్కడి
నుండి తమ దారిన తాము
వెళ్లిపోయాయి. అవి వెళ్లటం
చూసిన ఎలుక ఎంతో
సంతోషించింది.

ముందు అనుకున్న విధంగా
పిల్లి ఉచ్చులను ఎలుక
గబగబా కొరకకుండా
మెల్ల మెల్లగా కొరుకుతూ
ఆలస్యం చేయసాగింది.
అది గమనించిన పిల్లి " నా
వల్ల ప్రయోజనం పొందిన
నీకు ఇది తగుతుందా,
ఉచ్చులను తెగ కొరకకుండా
జాప్యం చేయటం
సరైనదా, చేసిన మేలు
మరచిపోవటం న్యాయమా
? కీడు తలపెట్టకుండా
పట్టుదల పట్టి కొరుకు"
అంది. పిల్లి మాటలకు
ఎలుక 'ఆశ్రయించినవారిని
కాదనకుండా కాపాడే
స్వభావం నీది. అలాంటి
నీకు ఆపద కలిగిస్తానా?
నా భయంకొద్దీ నిన్ను
నమ్మలేక ఉరులు
తెంపలేకపోతున్నాను.
మనస్సులో తప్పు పట్టవద్దు.
వేటగాడిని చూడగానే
తాళ్లు తెగకొరుకుతాను.
నీవు ఉచ్చుల నుండి
బయటపడి నా మీద
శత్రుత్వం వలన ఏం
ఆలోచిస్తావో! ఒక మాట
విను. బలవంతుడైనవాడితో
ఎంతో ఉపాయంగా పొత్తు
పెట్టుకున్నా అతడి మీద
నమ్మకం ఉంచుకొనటం
నీతి కాదంటారు పెద్దలు.
వేటగాడి రాకను చూచి
నీవు వణికిపోతూ చెట్టుపైకి
పోతావు, అదే సమయంలో
నేను కలుగులోకి పోతాను.
అదుగో అపుడే నీకు
ఉపకారం చేస్తాను. ఇదే
చేయదగిన పని. నీకు
తెలియంది కాదు కదా! "
అంది.

( )

## కొత్త సినిమా –కథా కమీషు




గ్రామీణ ప్రాంత యువకుడైన వర్గీస్ పీటర్ (టొవినో థామస్) గవర్నమెంట్ ఉద్యోగం సంపాదించాలని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతుంటాడు. అలాగే చిన్ననాటి స్నేహితురాలు నాన్సీ (ప్రియంవద కృష్ణన్)తో ప్రేమలో ఉంటాడు. అయితే ఏ కారణంగా పెళ్లికి ప్రియంవద తండ్రి నిరాకరిస్తాడు. ఆ క్రమంలో పోలీస్ ఉద్యోగం వస్తుంది. తనకు ఇష్టం లేకపోయినా తల్లిదండ్రుల బలవంతంతో వాయ్‌నాడ్ ప్రాంతంలో పోలీస్ కానిస్టేబుల్‌గా చేరుతాడు. అయితే అప్పటికే ప్రభుత్వానికి వ్యతిరేకంగా గిరిజనులు భూపోరాటం చేస్తుంటారు. వారి పోరాటాన్ని ఉక్కుపాదంతో అణిచి వేసేందుకు పోలీస్ ఉన్నతాధికారి ఆదేశాలు ఇస్తాడు. ఏ కారణంగా వర్గీస్‌తో పెళ్లికి ప్రియంవద తండ్రి నిరాకరిస్తాడు? పోలీస్ ఉద్యోగం ఇష్టం లేదని చెబుతున్నా.. ఆ జాబ్‌లో చేరాలని వర్గీస్‌ను తల్లిదండ్రులు బలవంతం చేస్తారు? పోలీస్ ఉద్యోగంలో చేరిన తర్వాత బషీర్ (సూరజ్ వెంజరామూడు)తో ఎలాంటి అనుబంధం ఏర్పడింది. పోలీస్ ఉన్నతాధికారుల దౌర్జన్యాన్ని బషీర్, వర్గీస్ వ్యతిరేకించారు. గిరిజన ఆందోళనకారులపై ఎటాక్ చేయాలని ఆఫీసర్ ఇచ్చిన ఆదేశాలను బషీర్, వర్గీస్ ఎందుకు ఉల్లంఘించారు? పోలీస్ ఉన్నతాధికారులు వర్గీస్‌ను ఎలా టార్గెట్ చేశారు? పోలీసుల అరాచకాలకు, దౌర్జన్యానికి

వ్యతిరేకంగా పోరాటం చేసి.. గిరిజనులకు ఎలాంటి న్యాయాన్ని అందించాడు? అనే ప్రశ్నలకు సమాధానమే నరివెట్టా సినిమా కథ.

పోలీసులు సాగిస్తున్న వేటలో వర్గీస్ పట్టుబడటం లాంటి అంశంతో కథ ఆసక్తిని రేపుతుంది. కథలో ఏం జరిగి ఉంటుందనే క్యూరియాసిటీని ఆరంభంలో క్రియేట్ చేయడంలో దర్శకుడు అనురాజ్ తన ప్రతిభను చాటుకొన్నారు. ట్విస్టులు, టర్నులతో కూడిన స్క్రీన్ ప్లేతో స్టోరి చెప్పిన విధానం బాగుంది. ఫస్టాఫ్ కొంత రొటీన్‌గా సాగడం ఈ సినిమా కథలో లోపంగా కనిపిస్తుంది. కానీ సెకండాఫ్‌లో ఎత్తుకొన్న పాయింట్, అలాగే అమాయకులైన గిరిజనులపై పోలీసులు కిరాతకంగా వ్యవహరించిన సన్నివేశాలు చాలా ఎమోషన్‌ను క్రియేట్ చేస్తాయి. కథను ఆదరాబాదరాగా ముగించిన విధానం కొంత నిరాశకు గురి చేస్తుంది. కాకపోతే భావోద్వేగమైన క్లైమాక్స్ అందర్నీ కట్టిపడేస్తుంది.ఇటీవల కాలంలో మలయాళ ప్రేక్షకులను కాకుండా తెలుగు ప్రేక్షకులను మంచి కంటెంట్ ఉన్న సినిమాలతో ఆకట్టుకొంటున్న హీరో టొవినో థామస్. పెర్ఫార్మర్‌గా, యాక్షన్ హీరోగా రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ.. దక్షిణాది ప్రేక్షకులకు చేరవయ్యాడు. అలాంటి టాలెంటెడ్ హీరో టొవినో సమాజం పట్ల అవగాహన ఉన్న కామన్ మ్యాన్ పోలీస్ అయితే ఎలా ఉంటారు అనే పాయింట్‌కు తగినట్టుగా తన పాత్రలో ఒదిగిపోయాడు. సెకండాఫ్‌లో వచ్చే సన్నివేశాల్లో వర్గీస్ పాత్రలో జీవించాడు. తన వరకు ఈ సినిమాను పూర్తిగా నిలబెట్టిన యాక్టర్‌గా ఆయన ఫుల్ మార్కులు కొట్టేశాడు. ఇక బషీర్‌గా సూరజ్ మంచి పాత్రలో నటించాడు. డీఐజీగా చెరన్ కుటిలమైన పోలీస్ అధికారి పాత్రలో జీవించాడు. ప్రియంవదకు చాలా చిన్న పాత్రే.. అయినా తన వరకు గుర్తుండిపోయేలా నటించారు. గ్రామీణ, గిరిజన నేపథ్యంగా సాగే పోలీస్ బ్యాక్ డ్రాప్ కథ. మావోల పోరాటం, గిరిజన ఉద్యమాలతో సామాజిక సమస్యను ఎలిగెత్తి చూపే ప్రయత్నంగా ఈ సినిమా కథను రూపొందించారు. కథను పూర్తిగా చెప్పడంలో దర్శకుడికి కొంత గ్రిప్ మిస్ అయింది. దాంతో రొటీన్‌గా సాగే యాక్షన్ సినిమాగా మాత్రమే అనిపిస్తుంది. ఇంకాస్త కంటెంట్, సీన్లపై దృష్టి పెట్టి ఉంటే.. బెటర్ రిజల్ట్ ఉండేది. రూరల్ బ్యాక్ డ్రాప్‌తో రివేంజ్ డ్రామాను చూసి ఇష్టపడే వారికి ఈ సినిమా నచ్చుతుంది. సోని లివ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. తగినంత సమయాన్ని కేటాయించి.. పూర్తిగా సినిమాను ఒకే దఫా చేసేయండి.. మంచి అనుభూతి అందిస్తుంది.



# “పోన్‌మ్యాన్”

నేల మీద నిలబడని స్పైడర్ మ్యాన్‌లు, పైకి ఎగిరిపోయే హీమ్యాన్‌లు, పై నుంచి దూకేసే సూపర్ మ్యాన్‌లు చూశాం. పోన్‌మ్యాన్‌ని చూశారా? చూడకపోతే వెంటనే చూసేయండి. అస్సలు మిస్ అవ్వకండి. అయితే ఈ పోన్‌మ్యాన్‌కి ఎగరడాలు, దూకడాలు అస్సలు రావు. వార్నింగ్‌లు, ఫైటింగ్‌లు చేతకావు. కేవలం మనలో ఒకడు. మనలాంటి వాడు మాత్రమే. అయినా సరే.. వాళ్ల కంటే అద్భుతంగా కనిపిస్తాడు.ఈ సినిమాకి పోన్‌మ్యాన్ అని పేరు పెట్టిన డైరెక్టర్ ఆలోచనకి నేనైతే ఆల్ మోస్ట్ ఫిదా అయిపోయాను.అందులో ఆయన తెలివి, చమత్కారం, మంచి ఇంటెన్షన్ కనిపించాయి.

మామూలుగా చూస్తే పోన్‌మ్యాన్ ఇదొక డార్క్ కామెడీ సినిమాగా మాత్రమే అనిపిస్తుంది. నవ్వు తెప్పించే కామెడీయే కాదు.. కంటతడి పెట్టించే విషయాలు కూడా ఉన్నాయి. ఈ సినిమా మొత్తం బంగారం చుట్టూ తిరుగుతుందనిపిస్తుంది. కానీ కాదు “బంగారం లాంటి క్యారెక్టర్” చుట్టూ తిరుగుతుంది. నిప్పులో కాల్చినా, నీటిలో ముంచినా, మట్టిలో పూడ్చినా కూడా బంగారం విలువ ఏ మాత్రం తగ్గదు. అలాంటి ధృఢమైన క్యారెక్టరే పోన్‌మ్యాన్ సినిమా. పోన్ అంటే బంగారం, మ్యాన్ అంటే వ్యక్తి. ఈ సినిమా పేరు అర్థం ఇది. ఇందులో మెయిన్ లీడ్‌గా బాసిల్ జోసెఫ్ నటించాడు. బాసిల్ జోసెఫ్ తన నటనతో ఎంతగా మెప్పించాడంటే తను ఇచ్చే ప్రతి ఎక్స్‌ప్రెషన్, రియాక్షన్, డైలాగ్ మనల్ని కట్టిపడేస్తుంది. తనతోపాటు మనల్ని నడిపిస్తాడు, నవ్విస్తాడు, కవ్విస్తాడు, ఏడిపిస్తాడు. బహుశా ఈ క్యారెక్టర్‌ని బాసిల్ తప్ప ఇంకెవరూ ఇంత రియలస్టిక్‌గా చేయలేరేమోనని అనిపించేలా ఆ క్యారెక్టర్‌లోకి పరకాయ ప్రవేశం చేసేశాడు.

ఈ సినిమా కథ చెప్పాలంటే పీపీ అజేశ్ (బాసిల్ జోసెఫ్) గోల్డ్ జ్యూయలరీ సేల్స్ ఏజెంట్. అంటే బంగారం సేల్ చేసే వ్యక్తి కాదు. పెళ్లి సమయంలో పెళ్లి కూతురు కుటుంబానికి

బంగారాన్ని సమకూర్చి, వాటి డబ్బును చదివిపుల రూపంలో వచ్చిన వాటితో జమ చేసుకుంటాడు. దీనికోసం ముందుగానే అగ్రిమెంట్ కూడా చేసుకుంటాడు. అలా ఓ పెళ్లికూతురు కోసం 25 సవర్ల బంగారం ఇప్పిస్తాడు. తీరా పెళ్లిలో చదివింపులు కనీసం బంగారం విలువలో సగం కూడా రావు. దీంతో వచ్చిన చదివింపుల మేర బంగారం ఉంచుకుని, మిగతా బంగరం ఇచ్చేయమని కుటుంబాన్ని కోరతాడు. కానీ ఆ పెళ్లి కూతురు స్టెఫీ మొత్తం బంగారంతో అత్తారింటికి వెళ్లిపోతుంది. అజేశ్ మాత్రం తన నగలు కోసం పట్టు వదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తాడు.

మన హీరోలైతే.. ఒక ఫైటింగ్, వార్నింగ్‌తోనో ఫట్ ఫట్ మని ఆ బంగారాన్ని వెనక్కి తీసేసుకుంటారు. కానీ అజేశ్ ఒక సామాన్యమైన వ్యక్తి. ఇలాంటి వ్యక్తి అంత బంగారాన్ని వెనక్కి ఎలా తీసుకున్నాడన్నదే కథ. ఈ చిన్న లైన్‌తో డైరక్టర్ .. రెండున్నర గంటల సినిమాగా తీయడమే కాకుండా.. అందరూ కళ్లగప్పించి చూసేలా చేయగలిగాడు. అంతేకాదు అజేశ్ (బాసిల్) క్యారెక్టర్‌తో చాలా పెద్ద విషయాలను కూడా మనకు చెప్పాడు.

మామూలు మధ్య తరగతి మనుషులతో అవసరం, ఆకలి, ఆత్మవిశ్వాసం, నిజాయితీ దోబుచూలాడుతుంటాయి. అవసరాలు, ఆకలి ముందు చాలాసార్లు ఆత్మవిశ్వాసం, నిజాయితీ ఓడిపోతుంటాయి. కొన్ని విపత్కర సమయాల్లో నిజాయితీని,



ఆత్మవిశ్వాసాన్ని
కోల్పోకుండా ఉండగలగడం
అంత సులభమైన
విషయం కాదు. దానికి
చాలా ధృఢంగా ఉండాలి.
పట్టుదలగా, ఓర్పుగా
ఉండాలి. ఈ విషయమే
పోన్‌మ్యాన్ సినిమా చెప్పింది.
అందుకే సూపర్‌మ్యాన్
కంటే.. పోన్‌మ్యాన్..
మన మనస్సులను
గెలుచుకుంటాడు.

ఈ సినిమాలో అజేష్
ముందు తనను పార్టీలోంచి
తీసేశారనే బాధతో ఓ
వ్యక్తి ఉరివేసుకోవడానికి
ప్రయత్నిస్తాడు. ఆ
సమయంలో కొన్ని డైలాగ్స్
కచ్చితంగా అందరికి
తాకుతాయి.

1. పార్టీలోంచి తీసేస్తే..
వెళ్లేందుకు కూడా వేరే దారి
ఉంటుంది.

2. పార్టీలోంచి తీసేశారని
ఉరికి వేలాడితే మళ్లీ
తీసుకుంటారా? ..నీకంటూ
టైమ్ వస్తుంది వెయిట్
చేయాలి.

3.జీవితంలో ఏదో ఒకటి
సాధించాలనుకునేవాళ్లే
నష్టపోతున్నారు.

4. కష్టపడి పోరాడి బతికి
చూడు అప్పుడు తెలుస్తుంది.

5. మన బాబో, తాతో
మనకోసం 10 పైసలు
కూడా సంపాదించి
పెట్టలేదు. అందుకే దొరికిన
సమయంలో మనం సంతోష
పడాలి, లేని సమయంలో
మనం కష్టపడాలి అదే లైఫ్.

6. నేనేమి గొప్పోడిని
కాదు.. కానీ అవకాశం
దొరికితే గెలిచి చూపిస్తాను.
పోరాటమనేది వస్తే నించుని
పోరాడతాను.

ఇవే కాదు.. ఈ సినిమాలో
ప్రతి సన్నివేశం, ప్రతి సీన్,
ప్రతి డైలాగ్ కూడా చాలా
సాధారణంగా అనిపించినా..
ఆలోచన కలిగించేలా
చేస్తాయి. జీయో హాట్‌స్టార్‌లో
ఉంది.. చూడకపోతే వెంటనే
చూసేయండి.

★★★★

కొత్త సీరియల్

సీరియల్



# పడిలేచిన కెరటం

యశోదా కైలాష్

రోజులు ఎవరికోసం ఆగవన్నట్లు పరుగెడుతున్నాయి.

అన్నీ బాగున్నప్పుడు ఏమీ కనిపించని చాలా మందిని అలా తీసుకెళ్లి గర్భగుడి మెట్లమీద కూర్చోబెడుతుంది కాలం. తపస్వి ఏనాడూ ఇంట్లో పూజలు చేయలేదు. అలా అని దైవభక్తి లేకకాదు. ఇప్పుడు తపస్వి చాలా మారిపోయింది. తన కూతురే తన కంటి వెలుగు ఇప్పుడు. అది బాగుండాలి. మహిమను ఉన్నత స్థాయిలో చూడాలి. ఆశయాలు ఉంటే సరిపోదు. వాటిని నెరవేర్చుకోడానికి తగిన ప్రయత్నం తో బాటూ భగవంతుని అనుగ్రహం కూడా ఉండాలన్న సత్యాన్ని తెలుసుకుంది తపస్వి. ఆమె దినచర్య పూర్తిగా మారిపోయింది. పొద్దుటే లేవడం, స్నానం చేసి ఒక పావుగంట సేపు దేవుడి గదిలో ఆయన ఎదుట నిశ్చలంగా కూర్చుని భగవన్నామ స్మరణ చేసుకుంటుంది. లలితా సహస్రనామాలను, విష్ణు సహస్ర నామాలను భక్తిగా పారాయణం చేసుకుంటుంది. మహిమకు అన్నీ అమర్చి స్కూలుకి పంపి తను బేంక్ కు బయలదేరుతుంది.

ఆఫీస్ లో తపస్వి గురించి అందరికీ తెలుసు. ఆమె మీద సానుభూతి కంటే, ఆమెలోని

ధైర్యాన్ని ఆత్మవిశ్వాసాన్ని అందరూ మెచ్చుకుంటారు. ఒక క్రమశిక్షణ తో సమయానికి ఆఫీస్ కు వచ్చి తన పనిని ఏకాగ్రతగా చేసుకునే ఆమె పట్ల అందరికీ గౌరవమే. ఈ లక్షణాలే తపస్విని ఉద్యోగంలో ఉన్నత స్థాయిని చేసాయి. ప్రమోషన్ వచ్చి హైద్రాబాద్ లోనే ఒక బ్రాంచ్ కి మేనేజర్ అయింది.

మహిమ టెన్త్ క్లాస్ లోకి వచ్చింది. చూడడానికి అందాల బొమ్మ. తెలివితేటలతో బాటూ మంచి సంస్కారాన్ని, మంచితనాన్ని పుణికి పుచ్చుకుంది. ఇంట్లో అల్లరిచేస్తూ, పదిమంది పెట్టుగా ఉంటుంది. ప్రతీ క్లాస్ లోనూ ఫస్ట్ రేంక్ తెచ్చుకుంటూ స్కూల్లో అందరి మన్ననలనూ పొందుతోంది.

ఒకసారి మహీ సెవెన్త్ క్లాస్ లో ఉండగా ఒకరోజు స్కూల్ నుండి సుడిగాలిలా వచ్చేస్తూ, తల్లిని పట్టుకుని "మా నాన్న ఎవరమ్మా, చెప్పవూ, మన దగ్గర ఎందుకు లేరంటూ" ప్రశ్నల మీద ప్రశ్నలు కురిపించింది. దానికి సమాధానం చెప్పాల్సిన రోజు ఎప్పుడో రాకపోదనుకుంటున్న తపస్వి, ఆ సిట్యుయేషన్ ని ఎదుర్కోవాలని నిశ్చయించుకుంది. ఏవేవో కారణాలు చెప్పి మహిమను మాయపుచ్చాలని అనుకోలేదు. దానికి కూడా అర్ధం అవాలి. ఈ సమాజంలోని కొందరి వ్యక్తుల స్వభావాలు, వారి మోసపూరిత చేష్టలు. అప్పుడే అది యుక్త వయస్సుకి వచ్చాకా, ఆచీ తూచీ అడుగు వేయాలని, ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో నన్న విషయాన్ని గ్రహించగలదు.

దాన్ని కూర్చోపెట్టి, మెల్లిగా దానికి అర్ధమయ్యే రీతిలో తన తండ్రి గురించి చెపుతో, ఎందుకు తామిద్దరూ విడిపోయారోనన్న విషయాన్ని చెప్పింది. దాని కళ్లనిండా నీళ్లే. అటువంటి బేడ్ మేన్ ని ఎలా పెళ్లి చేసుకున్నావంటూ నిలదీసింది. నేనైతే పోలీసులకి చెప్పి అరెస్ట్ చేయించి ఉండేదాన్నంటూ పెద్ద ఆరిందాలా మాట్లాడింది. ఇంకెప్పుడూ మీ నాన్న గురించి మాట్లాడకు, ఎవరైనా నీ ఫ్రెండ్స్ అడిగితే మా నాన్న లేరని చెప్పేయి. డివోర్స్ తీసేసుకున్నారని చెప్పు మహీ, ఇందులో భయపడాల్సిందిగానీ, సిగ్గుపడాల్సింది గానీ లేదు. మనం మంచిగా, న్యాయంగా ఉన్నప్పుడు తలవంచుకోవడం ఎందుకు మహీ?"

"నిజమమ్మా అంటూ తల్లిని ఆర్తిగా కౌగలించుకుంది."

మహీ టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ పూర్తి అయ్యాయి.

అక్క పెద్ద కొడుక్కి పెళ్లి కుదిరిందని, మరో మూడు వారాల్లో పెళ్లి అని, వెంటనే శెలవు పెట్టేసి, మహీను

తీసుకుని వచ్చేయంటూ అక్కనుండి ఫోన్.

మహీ ఎగిరి గంతులేసింది. పెద్దమ్మ కొడుకులు, అర్జున్, వినయ్ అంటే మహీ కి ఎంతో ఇష్టం. సొంత అన్నయ్యల లాగే భావిస్తుంది. వాళ్ల దగ్గర అలుగుతుంది, గారాలు పోతుంది. వాళ్లకి కూడా మహీ అంటే మహా ముద్దు. "అప్పుడే అన్నయ్యకు పెళ్లామ్మా!" వదినొస్తుందిగా, అప్పుడు నేనూ వదినా ఫ్రెండ్స్ అయిపోయి అర్జున్ అన్న పని పట్టాం అంటూ" ఒకటే సంబరపడిపోతోంది. పెళ్లికని రక రకాల డ్రెస్స్ లు కొనుక్కుంది. ఏ డ్రెస్ ఎప్పుడు వేసుకోవాలో లిస్ట్ తయారు చేసేసింది. తనకే పెళ్లి అన్నట్లు హడావిడి చేసేస్తోంది. "మరీ మూడు వారాల ముందే రాలేను అక్కా, బేంక్ లో ఆడిటింగ్ జరుగుతోంది. పదిరోజుల ముందు రాగలనని చెప్పింది."

"అయితే వినయ్ ను పంపుతాను, మహీను తీసుకొస్తాడనేసరికి, తను సరేనంది."

మహీ ముఖంలో కోటి ఆనందాల మెరుపులు. వినయ్ తో వెళ్లిపోయింది ముందరే.

----

పెళ్లి బాగా జరిగింది. మానస, సందీప్ ల పెద్ద కొడుకు అర్జున్ బెంగుళూర్ లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు.అమ్మాయి వాళ్లది వైజాగ్. అర్జున్, రమ్యలది లవ్ మేరేజ్. రమ్య కూడా బెంగుళూర్ లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పనిచేస్తుంది. అక్క అందం, చదువూ ఉన్న చక్కని అమ్మాయిని కోడలిగా తెచ్చుకుందని తపస్వి మురిసిపోయింది.

ఎంత వివాహాలు దైవఘటనలైనా, భగవంతుడు కూడా వలపక్ష బుద్ధి చూపిస్తాడేమో. కొందరికి మంచి వ్యక్తులతో ముడిపెట్టి, మరికొందరికి మనసులేని దుర్మార్గులతో ఎందుకు ముడిపెడతాడో అర్థం కాదు తనకు. తను ఏ పాపం చేసిందని తనకీ శిక్ష. ఆక్సిడెంట్ లో కాలు పోగొట్టుకోవడమే కాదు, పెళ్లి విషయంలో అంతకంటే గొప్ప దెబ్బే తలిగి మనసునే పోగొట్టుకుంది. ఏ బంధంలోనైనా గౌరవం అనేది చాలా ముఖ్యం. బంధం బలంగా ఉండాలంటే పునాది లాంటి నమ్మకం కూడా అంతే బలంగా ఉండాలి. ఒకరిపై ఒకరికి గౌరవం ఉన్నప్పుడే ఆ బంధం బలంగా ఉంటుంది. తపస్వి మనసు పరి పరి విధాలుగా ఆలోచిస్తోంది.

తను ఆలోచనలతో అన్యమనస్కంగా ఉండగా మహీ, "అమ్మా అంటూ" తనను వెతుక్కుంటూ వచ్చింది.

పట్టులంగా, జాకెట్టులో మహీ ముద్దుగా అందంగా ఉంది. పెళ్లిలో అంతా తానై హుషారుగా అన్నలను

ఆటపట్టిస్తూ తిరిగింది. అందరి చూపూ మహీ వైపే. "ఎవరీ అమ్మాయంటూ!"

ఇంకో రెండురోజుల్లో తమ తిరుగు ప్రయాణం ఉందనగా బావ హడావిడిగా బయటనుండి వస్తూ "తపస్వీ అంటూ పిలిచాడు!" బావ ముఖంలోని ఆత్రుతను గమనిస్తూ "ఏమైంది బావా కంగారుగా ఉన్నావేమిటీ!" ఏమైందేమిటి?

"ఆ ఏం లేదమ్మా!" మహీ టెన్త్ రిజల్ట్స్ వచ్చాయి. దాన్ని పిలూ అంటూ" ఆత్రంగా పేపర్ తిరగవేసాడు.

"పెదనాన్నా అంటూ" రివ్వున పరుగెత్తుకు వచ్చింది మహీ. "ఇదిగో మహీ, మీ రిజల్ట్స్ వచ్చాయంటూ" పేపర్ ఆమె చేతికిచ్చాడు.

పేపర్లో ఆ సంవత్సరం లో పదో క్లాస్ లో తమ స్కూల్ సాధించిన ఘన విజయం అంటూ ప్రకటనతోబాటూ, టాప్ రేంక్ సాధించిన విద్యార్థుల ఫోటోలను కూడా పెట్టింది ఆ స్కూల్ యాజమాన్యం. మహీ పేపర్లో గబ గబా వెతికేస్తూ, "వావ్ నా ఫోటో కూడా వచ్చిందోచ్!" అంటూ ఒక్క అరుపు అరిచింది. "ఇదిగో అమ్మా, పెదనాన్నా, తొంభై ఏడు శాతం వచ్చింది నాకు, స్కూల్ ఫస్ట్ వచ్చానంటూ" ఆనందంతో డాన్స్ చేయసాగింది. "నాకు తెలుసు స్కూల్ ఫస్ట్ వస్తానని!" ఆ కళ్లనిండా ఆత్మవిశ్వాసం.

"మరీ అంత ఓవర్ కాన్ఫిడెన్స్ గా మాట్లాడకు మహీ. ఆత్మ విశ్వాసం ముఖ్యమేకానీ, మరీ అతిగా ఉండకూడదు." "అమ్మా ఒక్కమాట చెప్పు, ఇప్పటివరకు ఏ క్లాస్ లోనైనా ఫస్ట్ రేంక్ తప్పానా?" "ఇదీ అంతే!" అతి సునాయసంగా మాట్లాడుతున్న మహీ వైపు సందీప్ నవ్వు ముఖం తో చూస్తూ "కంగ్రాట్స్ రా బంగారు తల్లీ!" తరువాత ఏమి చదవాలని నిర్ణయించుకున్నావు? ఇంటర్ ఎమ్.పి.సి తీసుకుని ఐ.ఐ.టి కి ప్రిపేరే అవ్వాలని ఉందా?"

"నో వే పెదనాన్నా, ఐ.ఏ.ఎస్ నా లక్ష్యం!" అమ్మేమో అది చాలా కష్టం, నీ వల్లకాదు. హాయిగా ఇంటర్ తరువాత ఇంజనీరింగ్ చదవమని అంటోంది. నాకు ఇష్టమైన సబ్జక్ట్ పొలిటికల్ సైన్స్. సో, నేను ఇంటర్ మీడియట్ లో హ్యూమేన్ టీస్ గ్రూప్ తీసుకుని, తరువాత డిగ్రీ, పీ.జీ కూడా అదే స్ట్రీమ్ లో చేయాలని ఉంది. అంతవరకే ప్రస్తుతం ఆలోచిస్తున్నాను. ఆ తరువాత నా లక్ష్యం చాలా పెద్దది. దానిని అధిగమిస్తానా, లేదానన్నది తరువాత సంగతి."

"చూడు బావా, దీనికెన్ని ఆలోచనలో!" ఎవరో నూరిపోసినట్లుగా మాట్లాడేస్తుంది."

"చూడమ్మా తపస్వీ, ఇప్పటి పిల్లలకు అన్నీ తెలుసు. ఎవరూ చెప్పనవసరం లేదు. వాళ్ల భవిష్యత్ ను

వాళ్లే నిర్ణయించేసుకుంటారు. మన మహీ తెలివితక్కువది కాదు. "ఏ పుట్టలో ఏ పాముందో ఎవరికి తెలుసు!" దానికిష్టమైన చదువు చదువుకోనీ" అనగానే మహీ తల్లివైపు తనే గెలిచానట్లుగా కొంటెగా చూసింది.

తపస్వి, మహిమ బయలదేరే రోజు వచ్చేసింది. స్టేషన్ కు అక్క కుటుంబం అంతా వచ్చి వీడ్కోలు చెప్పింది. మానస తపస్విని హృదయానికి హత్తుకుంటూ, తరచుగా వస్తూండవే, మేమూ వస్తామంటూ ధైర్యం చెప్పింది. మహీ పెదనాన్న సందీప్, మహీ చేతిలో ఒక కవర్ పెట్టి, "ఈ డబ్బుతో నీకు నచ్చింది కొనుక్కోరా బంగారు తల్లీ"!" "ఏమిటిది పెదనాన్నా?" అంటూనే కవర్ ఓపెన్ చేసింది. బేంక్ చెక్ ఏభై వేలకు తపస్వి పేరు మీద రాసి ఉంది.

"పెదనాన్నా థాంక్యూ, టెన్త్ క్లాస్ పాసైతేనే ఏభైవేలు ఇచ్చావు, మరి ఐ.ఏ.ఎస్ పాసైతే!?" తల్లి వైపు ఓరగా చూస్తూ అనేసరికి అందరూ ఫక్కుమంటూ నవ్వేసారు. "హమ్మో, ఏమి తెలివి పిల్లా, మా నాన్న దగ్గర డబ్బంతా కొట్టేయాలనే?" వినయ్ అనేసరికి మరోసారి నవ్వుల వాన కురిసిందక్కడ.



# మోనాలిసా

ఈదర శ్రీనివాస రెడ్డి

మనదేశంలోని నిద్ర పోని నగరాలలో అదీ ఒకటి. అమాట కొస్తే పగలు నిద్రపోయి రాత్రి మేలుకొంటున్న నగరం అది. అర్ధరాత్రి దాటినా సినిమా హాళ్ళు, బార్లు, రెస్టా రెంట్లు ఇలా ఒకటేమిటి అన్నీ అర్ధ రాత్రి దాటినా అవిశ్రాంతంగా నడుస్తున్నాయి. ఇంక పబ్బుల గురించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది.అవి మొదలయ్యేదే చీకటి పడ్డ తరువాత, తెల్ల వార్లు తిన్నది అరగని యువత తైతక్కలాడి, ఏ తెల్లవారు ఝామున నలుగింటికో ఇంటికి చేరుకుంటారు.

ఈ మధ్య పబ్బుల్లో డ్రగ్స్ వాడకం ఎక్కువైపోయింది అని, పోలీసులు అడపాదడపా రైడ్లు చేస్తున్నా, డ్రగ్ పెడ్లర్స్ మాత్రమే దొరుకుతున్నారు, వాళ్ళ వెనుక వున్న పెద్ద తలకాయలు మాత్రం పట్టుబడటం లేదు. వాళ్ళ సంగతి తెలుద్దామని బయల్దేరాను.. ఇటు వంటి సాహసాలు నా వృత్తి లో కాస్త రిస్క్ అయినా తప్పదు. ఇన్వస్టిగేటివ్ జర్నలిస్ట్ అంటేనె పోలీసుకు ఎక్కువ, గుఢచారికి తక్కువ అన్నట్టు వుంటుంది. ఒకోసారి చావుని కూడా దగ్గరగా చూడాల్సి వస్తుంది.

పోలీసులకు ఉన్నట్లే మాకు ఇన్ఫార్మర్లు వుంటారు. ఆరోజు 'రెడ్ వైన్' అనే పబ్ లో పెద్ద ఎత్తున డ్రగ్స్ చేతులు మారబోతున్నాయని నాకు ఇన్ఫర్మేషన్ వచ్చింది. దాని సంగతి తేలుద్దామని బయల్దేరాను.

రాత్రి) 11:00 గం||లు దాటుతోంది.

'రెడ్ వైన్ పబ్ దగ్గర లోని బస్టాప్ దగ్గర బండి పార్క్ చేసి ఇనఫార్మర్ కోసం వేచివున్నా

ఇంతలో ఓ ఇరవైఐదు ,ఇరవై ఎనిమిది సంవత్సరాల మధ్యన వయస్సుంటుందేమో, ఓ యువతి స్కూటీ మీద వచ్చి, బండి నేను పార్క్ చేసిన చోటే పార్క్ చేసి వచ్చి నా పక్కనే నిలబడింది .

ముఖానికి అడ్డంగా స్కార్ఫ్ కప్పుకుని వుంది, కళ్ళు మాత్రం కనపడుతున్నాయి. కొంచెం బొద్దుగా వుంది.

బస్టాప్ దగ్గర నిలబడ్డ వాళ్ళను పలకరించాలని ప్రయత్నం చేస్తోంది. కొంత మంది అవిడ వంక ఎగాదిగా చూసి వెళ్లి పోతున్నారు. ఒకరిద్దరు మాట కలిపినా ఇష్టం లేనట్టు తప్పుకు పోతున్నారు. కొంతమంది వెకిలి నవ్వు నవ్వుతూ ఆవిడ చుట్టూ తిరుగుతున్నారు. అనవ్వుల్లో ఎన్నో అర్థాలు, వాటిని అర్థం చేసుకోలేని వయసు కాదు ఆమెది. వాళ్ళను పట్టించుకోకుండా, తనకు అవసరం అనుకున్న వాళ్ళ వంక చూస్తూ కళ్ళతోనే సైగలు చేస్తోంది.

ఇనాళ్ళ నా వృత్తి అనుభవంలో అక్కడేం జరుగు తుందో తెలియని వాడ్ని కాదు.

ఉద్యోగంలోకి వచ్చిన కొత్తల్లో వీళ్ళ గురించి చాలా రిసెర్చి చేసాను. ఓ సంచల నాత్మక ఆర్టికల్ రాయాలని, కాని వాళ్లందరి బతుకుబాధలు విన్న తరువాత ఆప్రయతనం విరమించుకున్నాను .

మళ్ళీ ఆ ప్రయత్నం చేయలేదు.

ఒక ఆడది తన శరీరాన్ని నడి బజార్లో అమ్ము కోటానికి బేరాలాడుతుంది అంటే అంతకన్నా దురదృష్టం ఇంకొకటిలేదు. ఎన్నో కస్టాలు , కన్నీళ్ళు, భాధలు చుట్టుముడితే కాని అంతగా దిగజారదు. ఇటువంటి వాళ్ళను చూసి సమాజం జాలిపడటం మానేసి, చీదరించు కోవటం లేదా అస్యహించుకోవటం చేస్తోంది. ఇంకా చెప్పాలంటే వాళ్ళను లొంగదీసుకుని వాడుకుందామని చూసేవాళ్ళే ఎక్కువ ఈ సమాజంలో .

ఆవిడని గమనిస్తూ వుండటంతో నాకు టైము కాస్త తెలియ లేదు. వాచి చూసుకుంటే ఒంటి గంట దాటి పోయింది. అప్పటికె అక్కడ జన సంచారం కూడా బాగా తగ్గిపోయింది. రోడ్డు మీద మనుషులు కూడా కనపడటం లేదు. ఒక్క సారి చుట్టూ చూసాను, ఎక్కడన్నా

కనుచూపు మేరలో ఇన్ఫార్మర్ ఉన్నాడేమోనని చుసాను .అతని జాడ కంటికి కనపడ లేదు .ఇంక ఇన్ఫార్మర్ రాడని నిర్ధారించుకుని, ఇంటికి తిరిగి వెళ్ళటానికి బండి తీసాను.

నాలాగే ఆ యువతికి కూడా ఎవ్వరూ దొరకలేదేమో, విసుగ్గా తన మొఖానికున్న స్కార్ఫ్ తీసేసి, బండి స్టార్ట్ చేసింది వెళ్ళిపోటానికి .ఆవిడ దురదృష్టానికి నాకూ జాలి వేసింది. బండి మీద కూర్చుని బండిని ముందుకు దూకించింది.

ఆ ఒక్క క్షణం లో ఆవిడ మొఖం నాకళ్ళ బడింది. ఆ మొఖం నాకు బాగా పరిచయమున్న మొఖమే. అవును తను మోనాలిసానే అని నేను నిర్ధారణ చేసుకునే లోపే, ఆవిడ బండి మీద వేగంగా దూసుకు వెళ్ళి పోయింది.

★★★★

'మోనాలిసా ' గురించి చెప్పాలంటే. ఓ రేండేళ్ళు వెనక్కి వెళ్ళాలి. అప్పుడు గోదావరికి పుష్కరాలు వచ్చాయి.

గోదావరి పుష్కరాలు అంటే ఆషామాషీ కాదు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి లక్షల్లో భక్తులు వస్తారు. మా విలేకరులకు కావలిసినన్ని కథనాలు దొరుకుతాయి. అందుకనే ఆ పుష్కరాలు జరిగే పన్నెండు రోజులూ మాటీమ్ అంతా రాజమండ్రిలోనే మకాం వెశాము

ఉదయాన్నే టిఫిన్ చేసి గోదావరి ఘాట్ల వెంట పడే వాళ్ళం వార్తల కోసం. తిరిగి తిరిగి ఏరాత్రికో రూముకు చేరుకునే వాళ్ళం.

ఓ రోజు అలా గోదావరి గట్ల వెంట తిరుగుతుంటే, నా కళ్ళ బడింది మోనాలీసా . మోనాలీసా అసలుపేరు మోనాలీసా కాదు. మోనాలీసా అసలు పేరు వెన్నల .

రాజమండ్రి నుంచి ఓ ముప్పై కిలోమీటర్లు లోపలికి వెళితే పాపికొండలు అందంగా మనకు దర్శన మిస్తాయి. వాటి చుట్టూ గోదావరి, ఓ కన్నెపిల్ల ఎదపైన తారట్లాడే మణిహారంలా ముచ్చట గొలుపుతూ వుంటుంది. ఆపాపికొండల నడుమ మనకు బాగా వెనుకబడ్డ గిరిజన తండాలు తారాసపడతాయి, వాటిల్లో పేరంటాంపల్లి ఒక చిన్న గిరిజన తండా .అక్కడే పుట్టి పెరిగింది వెన్నల .

పాపికొండల అందాలు చూడటానికి గోదావరిలో బోట్లు నడుస్తూ వుంటాయి. ఆ బోట్లు దారి మధ్యలో పేరంటాల పల్లి దగ్గర ఓ పదినిమిషాలు ఆపుతారు విశ్రాంతి కోసం. ఆ పదినిమిషాల్లో బోటులోని ప్రయాణీకులకు అడవుల్లో దొరికే పుట్టతేనె, ఉసిరికాయలు,

చింత చిగురు, చింతపండు వంటివి అమ్ముతూ చాలా మంది ఆ ఊరి వాళ్ళుజీవనం సాగిస్తూ వుంటారు. వాళ్ళలో వెన్నల తండ్రి , కూడా ఒకడు .

తండ్రి జబ్బు పడి మంచాన పట్టడంతో, ఆ బాధ్యత వెన్నల తన తలకెత్తుకుంది

ఉదయాన్నే అడవుల్లోకి వెళ్ళి , దొరికిన పళ్ళు, కాయలు ,తేనె తీసుకొచ్చి బోతల దగ్గర అమ్మటం అలవాటు చేసుకుంది వెన్నల. ప్రతిరోజు నాలుగు బోట్లు వచ్చి ఆగుతాయి. వాటిలోని సందర్శకులను ఏదోరకంగా మెప్పించి అమ్మ గలిగితే ఆ రోజు ఇంతలో పొయ్యి వెలుగు తుంది, లేక పోతే పస్తే .

పుష్కరాల పది రోజులు జనం బాగా వస్తారు, రాజమండ్రి లో గోదావరి ఘాట్ల ట్ల దగ్గర అమ్మ గలిగితే నాలుగు రాళ్లు వెనకేసుకోవచ్చని, ఊళ్ళో పిల్ల, పెద్ద ఒకళ్ళు ఏమిటి ఓపిక వున్న వాళ్ళందరూ అడవిలో ఏది దొరికితే అది ఒక వారం రోజుల ముందు నుంచే పోగెయ్యటం మొదలు పెట్టారు. వెన్నల కూడా తనకు దొరికిన వన్నీ పోగేసుకుని ఓరెండు గోతాల నిండా నింపుకుని , మొదటి సారి గోదావరి దాటి రాజమండ్రిలో అడుగుపెట్టింది.అప్పటిదాకా ఏనాడు వెన్నల గోదారి దాటింది లేదు

ఏ నాడు పాపికొండలు దాటి కాలు బయలు పెట్టిందిలేదు.

. ఇప్పటిదాకా పాపికొండల్లో , అడవి కాచిన వెన్నల , ఇప్పుడు గోదావరి గట్ల పైన రాజమహేంద్రవరం లో కురవబోతంది.

★★★

ఓ రోజు గోదావరి ఘాట్ల వెంట నడుస్తూ ఫోటోలు తీస్తూ వుంటే వెన్నల నాకంట పడింది.

వెన్నలను చూసిన క్షణం నేను తల తిప్పుకోలేక పోయాను.ఎందుకో వెన్నల అందాన్ని నా మూడో కన్నులో బంధించాలని అనిపించింది. వెంటనే వెన్నల చూడకుండా టకటక ఓ నాలుగు స్నాపులు లాగించాను, సాయంత్రం రూము కెళ్ళి , దగ్గరలోవున్న ఫోటో స్టూడియోలో ఫోటోలు ప్రింటు వేయించా .

ఫోటో స్టూడియో అతను, “ ఎవరు సార్ ఈ అమ్మాయి ఇంత అందంగావుంది” అంటూ అడిగాడు.అతని మాటలతో నేనుకూడా ఫోటోలను నిశితంగా పరిశీలించా. నిజమే వెన్నలది ఫోటోజెనిక్ ఫేస్, విడిగా చూసినప్పుడు నాకంతగా అందంగా అనిపించ లేదు కాని, ఫోటో లో చూసినప్పుడు మాత్రం వెన్నల చాలా అందంగా కనపడుతోంది.

ముఖ్యంగా ఆమె పెదాలపై కనపడీ కనపడనట్లు, విరిసీ విరియనట్లు తారట్లాడే చిరు నవ్వు గురించి చెప్పుకోవాలి . లియోనార్డో డావిన్సీ చిత్రించిన మోనాలిసా చిరునవ్వులా అస్పష్టంగా ఆమె పెదవులపై మెరుస్తూ ఉంటుంది . మోనాలిసా కొంత మందికి నవ్వినట్లు, మరికొంత మందికి నవ్వి నవ్వనట్లు అనిపిస్తుంది. ఆ చిరునవ్వులో ఏదో రహస్యం దాగి వుంది. వెన్నల పెదాలపై విరిసిన నవ్వు కూడా మోనాలీసా నవ్వులా వుంటుంది. ఇంకా చెప్పాలంటే వెన్నల అందం ముందు మోనాలీసా అందం దిగదుడుపే . అందుకే ఆ రోజు నుంచి వెన్నలకు మోనాలీసా అని పేరుపెట్టాను.

నిజానికి నేను ఫోటోలు తీస్తున్న సంగతి వెన్నలకు తెలియదు. వెన్నల తన దగ్గర ఉన్న వస్తువులను జనానికి అమ్ముతూ బాగా బిజీగా ఉన్నప్పుడు తీశాను ఫోటోలు, అందుకే అంత అందంగా లేదు. అదే ఆమెకి మేకప్ వేసి, సరైన ఫోజులు పెట్టి తీస్తే సినిమా తారలు కూడా బలాదూర్ అనిపించింది నాకు.

మరనాడు ఉదయం, ఘాట్ల వెంట వెతుకుతూ వెళితే, ఎక్కడా వెన్నల కనపడలేదు. వాకాబు చేస్తే , భక్తుల రద్దీ ఎక్కువ కావటం వల్ల వాళ్ళందరిని , శివాలయం పక్కకు పంపించారని తెలిసి అక్కడికి వెళ్ళాను. గుడికి వచ్చేపోయే వాళ్ళకు తనవస్తువులని అమ్ముతూ కనపడింది వెన్నల.

నిశ్శబ్దంగా వెళ్ళి, వెన్నల ముందు నిన్ననేను తీసిన ఫోటోలు వుంచాను.

వాటిని చూడగానే వెన్నల ఒక్క సారిగా ఆశ్చర్యానికి లోనయింది. వాటిని తన చేతిలోకి తీసుకుని మురిసి పోసాగింది. ఓ రెండు నిమిషాల తరువాత నావంక చూస్తూ ‘నా ఫోటోలు ఎందుకు తీసారు సామి’ అంది అమాయకంగా. ఆ అమాయకత్వంలో ఇంకా అందంగా మోనాలీసా నిజంగా నవ్వుతున్నట్టే వుంది.

“ నువ్వు చాలా అందగత్తె వి... తెలుసా అన్నాను నవ్వుతూ

జవాబు ఏమి చెప్పాలో తెలియక సిగ్గు పడిపోతు”పోండి సారు. “ అంది సాగదీస్తూ

నువ్వు అనుమతిస్తే ఇంకా మంచి ఫొటీలు తీస్తాను’ అన్నాను

నా ప్రశ్నకు జవాబు ఇవ్వకుండా మౌనంగా వుండి పోయింది

మౌనం అర్ధాంగికారం అని పెద్దలు ఊరికే అనలేదు గదా

ఆ సాయంత్రం వెన్నలని వెంట బెట్టుకుని , నిన్ని ఫోటోలు కడిగిన స్టూడియోకే తీసుకు వెళ్ళా, ఎందుకంటే వెన్నలలో వున్న అందాన్ని మొట్టమొదట చూసింది అతనే, అతనైతేనె వె న్నల ఫొటోలు చక్కగా తీయగలడని అనిపించింది నాకు.

మమ్మల్ని చూడగానే విషయం అర్ధమయిన వాడిలా చిరునవ్వుతో లోపలికి ఆహ్వానించాడు,

విషయం విని, "సార్ కాస్త మేకప్ చేస్తే బాగుంటుంది " అన్నాడు

"నో .. మేకప్ వద్దు. ఫోటో క్లాంపిటిషన్సకి పంపాలంటే ఒరిజినల్ గానే వుంటేనే బాగుంటుంది' అన్నాను

'సరే సార్ కాస్త మొఖం అన్నా కడుక్కుని రమ్మనండి. "అన్నాడు అయిష్టంగానే." సరే .."నంటూ వెన్నలకు సైగ చేసాను లోపలికెళ్ళి మొఖం కడుక్కు రమ్మని

మోనాలీసా మొఖం కడుక్కుని వచ్చిన తరువాత చూస్తే నిజంగా కడిగిన ముత్యం అంటే ఏమిటో అప్పుడు అర్ధమయ్యింది నాకు

మెరిసే ముత్యానికి మళ్ళీ పై పై మెరుగులెందుకు అని మనసు లోనే అనుకుంటూ వుండగా ,

స్టూడియో అతను తన దగ్గరున్న, చిన్నసైజు మేకప్ కిటీతో, వెన్నలకు పైపైన మేకప్ చేశాడు.

అంతగా ముచ్చటపడుతున్నాడని , నేను కూడా కాదనలేక పోయాను. ఓపావుగంట మేకప్ తరువాత, మెరుగుపెట్టిన ముత్యంలా మెరిసిపోసాగింది వెన్నల.

ఓపది ఫోజుల్లో వెన్నెల ఫోటీలు తీసి అప్పుటి కప్పుడు ప్రింట్లు వేసి ఇచ్చాడు . వాటిని చూసి వెన్నల ఆనందంతో ఆకాశం లో విహరించ సాగింది.

"సార్ ఇంతగా దగ్గరుండి, ఈ పిల్ల ఫోటోలు తీయిస్తు న్నారు, ఏం చేసుకుంటారు ఈ ఫోటోలని' అంటు అడిగాడు.

"నేను జర్నలిస్టుని. పత్రికల కవర్ పేజీలకు ఈ ఫోటోలు వాడతాం....! " అంటూ జవాబిచ్చాను

"అర్ధమయ్యింది సార్ .. ఈ ఫోటోలు చూసి పత్రికను కొంటారు .. అంటే ఇది ఓ అందమైన వ్యాపారమే.. "అన్నాడు చిన్నగా నవ్వుతూ

"ఏది వ్యాపారం కాదు చెప్పు.. కరీం బీడిల్ దగ్గర నుంచి – క్లోసప్ పేస్ట్ వరకు ప్రకటనలకోసం

అందమైన ఆడవాళ్ళ ఫోటోలు లేందే అమ్ముడు పోవటం లేదు " అంటు నవ్వుతూ అతనికి డబ్బులు ఇస్తూ అన్నాను

" సార్.. మీకు అభ్యంతరం లేక పోతే ఒక ఫోటో నా స్టూడి యోలో పెట్టుకుంటా .. "అన్నాడు ప్రాధేయ పడుతున్నట్టు

"ఎందుకు వ్యాపారం కోసమేనా".." అన్నాను అతని మట అతనికే అప్ప చెపుతూ

"అవును సార్.. "అన్నాడు కాస్త సిగ్గు పడుతూ

" సరే.. మరో రెండు కాపీలు వెయ్యి .. "అని అడిగాను

. అతను అప్పటికప్పుడు రెండు కాపీలు తీసి ఇచ్చాను

వాటిలో ఓ కాపీని వెన్నలకి ఇచ్చాను. వాటిని అపురూపంగా చూసుకుని తన కూడా

తెచ్చుకున్న సంచిలో దాచుకుంది పదిలంగా. ఎలా తీసుకొచ్చానో, అలాగే తీసుకెళ్ళి, వెన్నలను శివాల యం దగ్గర దింపాను.

వెన్నల సంతోషంగా నావంక చూడ సాగింది. బహశా ఈ సంఘతన తాను ఊహించి వుండదు. జేబులో నుంచి ఓ వెయ్యి రూపాయలు తీసి తన చేతులపెట్టాను.

"ఎందుకు సార్... 'అంది అయోమయంగా

వెన్నల ఫొటో ఏపత్రికకి పంపినా, కవర్ పేజికి వేసుకుని ఓ రెండు మూడు వేలు ఇవ్వక పోరు. ఒకరి కష్టాన్ని, స్వేదాన్ని ఊరుకునే వాడుకో కూడదు అనేది నా సిద్ధాంతం. అందుకే వెన్నలకి నాకొచ్చే ఆదాయంలో సగం ఇచ్చాను. ఇదంతా వెన్నలకి చెప్పినా అర్థంకాదు, అందుకనే "ఊరికినే పర్లేదు ఉంచుకో. బట్టలు కొనుక్కో నీ అన్నయ్య ఇచ్చాడనుకో .. ' అంటూ బలవంతం చేసాను

'వద్దు సామి ... "అంటు వెన్నెల అయిష్టంగానే రెండు ఇదొందల నోట్లు తన సంచిలో దోపుకుంది ఇంక అక్కడ నాకేమి పని లేక పోవటంతో అక్కడ నుంచి నిష్క) మించాను

★★★★★★

# ధర్మ సందేహాలు



సహస్ర వ్యాస కవి

ఏ గుడికి ఏ ఏ వేళల్లో వెళితే ఎంత పుణ్యం?

ఉదయాన్నే శ్రీ మహావిష్ణువు ఆలయానికి, సాయంత్రం పరమేశ్వరుని ఆలయానికి వెళ్ళడం మంచిది. శ్రీ మహావిష్ణువు స్థితికారుడు.కాబట్టి ఆయన మన జీవన పోరాటంలో నిత్యం వచ్చే సమస్యలను తొలగిస్తాడు. మన బుద్ధి ద్వార ఆపదలను తొలగించి మనల్ని

సుఖంగా ఉండేలా చూస్తాడు. మహేశ్వరుడు లయకారుడు. కాబట్టి రోజు పూర్తి అవుతున్న సమయంలో దర్శిస్తే రెట్టింపు ఫలాన్ని అందిస్తాడు. తొందర పడకుండాప్రశాంతంగా నెమ్మదిగా భగవంతున్ని దర్శించాలి.


గుడిలో శడగోప్యం (శతగోపనం) తలమీద పెట్టడం ద్వారా ఎం ఫలితం వస్తుంది? వాలయం లో దర్శనం అయ్యాక తీర్థం, శాదగోపం తప్పక తీసుకోవాలి. శతగోపనం అంటే అత్యంత రహస్యం. అది పెట్టె పూజారికి కూడా విన్పించానంతగా కోరికను తలచుకోవాలి. అంటే మీ కోరికే శదగోపం. మానవునికి శత్రువులైన కామం. క్రోధం, లోభం, మొహం మదం, మాత్సర్యములు వంటి వాటికి ఇక నుండి దూరంగా ఉంటామని తలుస్తూ తల వంచి తీసుకోవడం మరో అర్థం.


షడగోప్యం ను రాగి,కంచు, వెండి లతో తయారు చేస్తారు. పైన విష్ణు పాదాలు ఉన్టాయి. షడ గోప్యమును తల మీద ఉంచినప్పుడు శరీరంలో ఉన్న విద్యుత్, దాని సహజత్వం ప్రకారం శరీరానికి లోహం తగిలినపుడు విద్యుదావేశం జరిగి మనలోని అధిక విద్యుత్

బయటికివేలుతుంది. తద్వారా శరీరంలో ఆందోళన, ఆవేశం తగ్గుతాయి.

# పిల్లల సైన్స్ కథలు ..

## ఎడిసన్ కథ





ప్రపంచంలో మొట్టమొదటి కరెంటు బల్బు ఆవిష్కరించిన ప్రముఖ శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ జీవితంలో ఆయన తల్లి పాత్ర ఎంతో కీలకమైంది. ఎడిసన్ చిన్నతనంలో అయన తల్లి చేసిన ఒక పని వల్ల ఆయన ఒక గొప్ప శాస్త్రవేత్త అయ్యారు . ప్రపంచానికి చీకటి నుంచి వెలుగులోకి తీసుకువచ్చాడు. ఒకవిధంగా చూస్తే ఆయన తల్లి వల్లే ఇదంతా సాధ్యమైంది. వి థామస్ అల్వా ఎడిసన్ పాఠశాలలో చదువుకుంటున్న రోజులు.. ఒక రోజు ఎడిసన్ స్కూలు నుంచి వస్తూ తనతో పాటు ఒక లెటర్ తీసుకువచ్చాడు. దానిని తన తల్లికి ఇచ్చి.. ఇది స్కూలులో తనకు ఇచ్చారని, దానిలో ఏముందో గట్టిగా చదవి వినిపించమన్నాడు. తల్లి ఆ లెటర్‌ను తెరిచి, చదవడం ప్రారంభించింది. ఆ లెటర్ చదువుతున్న ఆమెకు కన్నీళ్లలో మునిగిపోయింది. తన కుమారుడు థామస్‌ను దగ్గరకు తీసుకుని ఏడ్చింది.


అది చూసిన చిన్నారి థామస్..

'అమ్మా అందులో ఏమి రాశారు?' అని అడిగాడు. అప్పుడు ఆమె ఆ లెటర్‌ను బిగ్గరగా చదవడం ప్రారంభించింది... "మీ కుమారుడు ఒక జీనియస్, థామస్ అద్భుతమైన తెలివితేటలు కలిగినవాడు , అయితే మేము ఇటువంటి కుర్రాడికి మా స్కూలులో చదువు చెప్పలేము, ఇక్కడ థామస్‌కు చదువు చెప్పడల సరైన ఉపాధ్యాయులు లేకపోవడమే దానికి కారణం. అందుకే థామస్‌కు మీరు ఇంట్లోనే చదువు చెప్పండి" అని రాశారు అంటూ ఆమె థామస్‌కు చెప్పింది.

ఆ రోజు నుంచి థామస్ ఇంట్లోనే తన తల్లి వద్ద చదువు నేర్చుకున్నాడు. తల్లి థామస్ చదవు గురించి శ్రద్ధ తీసుకొని అతడిని ఒక గొప్ప మేధావిగా తీర్చిదిద్దింది. తరువాతి కాలంలో థామస్ ఎడిసన్ ప్రపంచంలోనే గొప్ప ఆవిష్కర్తగా మారారు. కరెంటు బల్బును కనిపెట్టి 1093లో దానికి పేటెంట్ పొందారు. తరువాత విజయవంతమైన బిజినెస్ మ్యాన్‌గా మారారు. థామస్ విజయపరంపర కొనసాగిస్తున్న సమయంలోనే ఆయన తల్లి కన్నుమూసింది. ఒకరోజు థామస్ తన ఇంట్లోని పాత వస్తువులు తొలగిస్తుండగా.. ఒక లెటర్ కనిపించింది. అది తాను పాఠశాలలో చదువుకుంటున్న రోజుల్లో ఉపాధ్యాయులు తనకు ఇచ్చిన లెటర్.

ఆ లెటర్ చదివిన థామస్‌కు

# తాతయ్య కథలు ..



ఒక్కసారిగా షాక్ తగిలింది. అందులో ‘మీ కుమారుడు థామస్ మానసికంగా చాలా బలహీనుడు. ఇలాంటి కుర్రాడికి మా స్కూలులో చదువు చెప్పలేం. దయచేసి మీ అబ్బాయికి మీ ఇంట్లోనే చదువు నేర్పండి’ అని వుంది. ఈ లెటర్ చదవగానే థామస్ కన్నీళ్లు ఆపుకోలేకపోయాడు.

అప్పుడు థామస్‌కు.. తన తల్లి పడిన ఆవేదన, తనను ఇంతవాడిని చేయడానికి ఆమె పడిన కష్టం గురించి అర్థమైంది.

ఒకవేళ ఆ లెటర్‌లో ఉన్నది ఉన్నట్లు తన తల్లి చదివివుంటే.. తాను ఇన్ని ఆవిష్కరణలు చేసే అవకాశమే ఉండేదికాదని అనుకుంటూ.. థామస్ తన తల్లికి మనసులోనే కృతజ్ఞతలు తెలిపారు.

థామస్ జీవితంలోని ఈ ఘటన ద్వారా మనం ఒక ముఖ్యమైన విషయం తెలుసుకోవాలి. సాధారణంగా చాలామంది ఎదుటివారి లోపాలను చూసి వారిని కించపరిచి, వారిలోని ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తుంటారు. ఇలా చేయడం వలన వారు మరింత కుంగిపోతారు. దీనికి బదులు లోపాలున్నవారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేయాలి.


థామస్ అల్వా ఎడిసన్ ( 1847, ఫిబ్రవరి 11 – 1931 అక్టోబర్ 18) మానవ జాతిని ప్రభావితం చేసిన విద్యుత్ బల్బు, ఫోనోగ్రాఫ్ లాంటి అనేక ఉపకరణాలను రూపొందించిన ఒక గొప్ప అమెరికన్ శాస్త్రవేత్త, వ్యాపారవేత్త. అతను 1000 పేటెంట్లకు హక్కులు కలిగి ఉన్నాడు. 1889లో పారిస్లో గొప్ప వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. అందులో ప్రదర్శించబడ్డ వస్తువుల్లో తొంభై శాతానికి పైగా థామస్ ఎడిసన్ కు చెందినవే. 862 లో ఎడిసన్ ఒక స్టేషను మాస్టర్ బిడ్డను ప్రమాదం నుంచి రక్షించి అందుకు ప్రతిఫలంగా ఆయన వద్ద నుంచి టెలీగ్రఫీని నేర్చుకున్నాడు. 1868 లో టెలిగ్రాఫ్ పేటెంట్ ను పొందగలిగాడు. బతుకు తెరువు కోసం స్టాక్ ఎక్స్చేంజీ టెలిగ్రాఫ్ ఏజన్సీలో పనికి కుదిరాడు. తన టెలిగ్రాఫ్ పరికరాన్ని అమ్ముకున్నాడు. ఏ కొద్ది మొత్తమో లభిస్తుందని అనుకున్న ఎడిసన్ కి నలభై వేల డాలర్లు ముట్టడంతో ఆశ్చర్యపోయాడు. అంతే, అప్పటి నుండి ఆయన ఆవిష్కరణలకు అంతం లేకుండా పోయింది. 1878 లో ఎలక్ట్రిక్ బల్బ్ ను రూపొందించాడు. అది ఆర్థికంగా ఆయనకు మరింత ఎత్తుకు తీసుకుని వెళ్ళింది. థర్మో అయానిక్ ఎమిషన్ గురించి కూడా అదే సమయంలో ఎడిసన్ వెల్లడించాడు. 1887–1889 మధ్య కాలంలో టైప్ రైటర్, ఎలక్ట్రిక్ పెన్, గ్రామ్ ఫోన్, మోషన్ పిక్చర్ కెమేరా, అలాగ ఎన్నింటినో ఇతను రూపొందించాడు. 1931 న చనిపోయే నాటి వరకు సరికొత్త ఆవిష్కరణలు కోసం అనుక్షణం ఆరాట పడ్డాడు.

★★★★







దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి



బొమ్మకు రంగులు వెయ్యండి



తప్పులు కనిపెట్టండి




తేడాలు కనిపెట్టండి



# రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం....




కొలుకుల చంద్ర శేఖర్




ఈ మాసం మిశ్రమ ఫలితాలను అందించబోతోంది. ఒకవైపు ఆకస్మిక లాభాలు, పెరిగిన ధైర్యం మిమ్మల్ని ఉత్సాహపరిస్తే, మరోవైపు ఖర్చులు, వృత్తిపరమైన ఒత్తిడి మరియు ఆరోగ్య సమస్యలు మిమ్మల్ని పరీక్షించే అవకాశం ఉంది. గ్రహాల సంచారం మీకు కొన్ని విషయాల్లో అద్భుతమైన అవకాశాలను ఇస్తూనే, మరికొన్ని విషయాల్లో ఓర్పు, సహనం మరియు ప్రణాళిక అవసరాన్ని సూచిస్తోంది.




మీ భాగ్య, రాజ్య అధిపతి అయిన శని లాభస్థానంలో, మరియు లాభాధిపతి అయిన గురువు ధనస్థానంలో సంచరించడం వల్ల, ఈ నెలలో వృత్తి మరియు ఆర్థిక విషయాలలో మీరు ఊహించని శిఖరాలను అధిరోహిస్తారు. దాదాపు ప్రతి ప్రయత్నంలోనూ విజయం మిమ్మల్ని వరిస్తుంది.




జూలై 2025 వృత్తిపరంగా అత్యంత చురుకైన మరియు కీలకమైన మాసం కాబోతోంది. మీ రాశిలోనే దేవ గురువు బృహస్పతి ఉండటం, మరియు మీ రాజ్యస్థానంలో (10వ ఇల్లు) శని శక్తివంతంగా సంచరించడం వల్ల, మీ కెరీర్ కొత్త మలుపు తీసుకుంటుంది. ఈ నెలలో మీకు అపారమైన అవకాశాలు, గుర్తింపు లభిస్తాయి




వృత్తి జీవితంలో ఈ నెల కొంత కఠినంగా ఉండవచ్చు. మీ భాగ్యాధిపతి అయిన గురువు 12వ (వ్యయ) స్థానంలో ఉండటం వల్ల, మీరు చేసే కష్టానికి తగిన గుర్తింపు లభించడం లేదనే అసంతృప్తి కలగవచ్చు. పనులలో జాప్యాలు, అడ్డంకులు ఎదురయ్యే అవకాశం ఉంది. పై అధికారులతో అపార్థాలు రాకుండా చూసుకోవాలి.




వృత్తిపరంగా ఇది మీకు అత్యంత అనుకూలమైన మరియు విజయవంతమైన మాసం. మీ 10వ ఇంటి అధిపతి అయిన శుక్రుడు మొదట 10వ ఇంట్లో, ఆపై లాభస్థానంలో సంచరించడం, మరియు లాభస్థానంలో గురువు ఉండటం వల్ల మీరు కెరీర్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు. ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న పదోన్నతులు, జీతాల పెంపు, మరియు ఉన్నత అధికారుల నుండి ప్రశంసలు మీకు లభిస్తాయి




కన్యా రాశి వారికి జూలై 2025 కెరీర్, ఆర్థిక మరియు వ్యక్తిగత జీవితంలో ఒక మైలురాయిలా నిలిచిపోయే అద్భుతమైన మాసం. మీ 10వ (వృత్తి) మరియు 11వ (లాభ) స్థానాలు అత్యంత శక్తివంతమైన గ్రహాలతో నిండి ఉండటం వల్ల, మీరు ఊహించని విజయాలను మరియు గౌరవాన్ని అందుకుంటారు. మీ దీర్ఘకాలిక కోరికలు నెరవేరే సమయం ఇది.

# రాశి ఫలాలు



## ఈ నెల మీ అదృష్టం....




వృత్తిపరంగా మరియు అదృష్టం విషయంలో ఇది ఒక అద్భుతమైన మాసం, మీరు కొత్త శిఖరాలను అధిరోహిస్తారు. కానీ అదే సమయంలో, ఆరోగ్యం, పిల్లలు, మరియు మానసిక ప్రశాంతత విషయంలో కొన్ని తీవ్రమైన సవాళ్లను ఎదుర్కోవలసి ఉంటుంది.




మీ 4వ (గృహ) మరియు 10వ (వృత్తి) స్థానాలపై రాహు-కేతువుల ప్రభావం, మరియు మీ ధన, పంచమాధిపతి అయిన గురువు 8వ ఇంట్లో ఉండటం వల్ల, ఈ నెలలో మీరు వృత్తి, కుటుంబ మరియు ఆర్థిక జీవితంలో తీవ్రమైన ఒత్తిడిని మరియు ఆకస్మిక మార్పులను ఎదుర్కొంటారు. అయితే, నెల ద్వితీయార్థంలో గ్రహాల అనుకూలత పెరగడం మీకు కొంత ఊరటనిస్తుంది.




ఈ నెలలో మీ రాశ్యాధిపతి గురువు 7వ ఇంట్లో ఉండి మిమ్మల్ని అనేక గండాల నుండి కాపాడుతున్నప్పటికీ, మీ 8వ (ఆకస్మిక నష్టాలు) మరియు 4వ (గృహ సౌఖ్యం) స్థానాలు తీవ్రంగా ప్రభావితం కావడం వల్ల, మీరు వృత్తి మరియు కుటుంబ జీవితంలో అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. ఇది మీ ధైర్యానికి, వివేకానికి ఒక పరీక్షా సమయం.




మీ రాశ్యాధిపతి శని 3వ ఇంట్లో ఉండి మీకు అపారమైన ధైర్యాన్ని, పట్టుదలని ఇస్తున్నప్పటికీ, 2వ ఇంట్లో రాహువు, 8వ ఇంట్లో కేతువు, 6వ ఇంట్లో గురువు ఉండటం వల్ల ఆర్థిక, ఆరోగ్య మరియు ఆకస్మిక సమస్యలు మిమ్మల్ని తీవ్రంగా పరీక్షిస్తాయి. ఇది మీ ధైర్యంతో సవాళ్లను ఎదుర్కొని, అవకాశాలను అందిపుచ్చుకోవాల్సిన సమయం.




కొన్ని రంగాలలో అద్భుతంగా, మరి కొన్ని రంగాలలో సవాలుగా ఉండి, మిశ్రమ ఫలితాలను ఇస్తుంది. మీ 5వ ఇంట్లో గురువు మరియు శుక్రుల కలయిక వల్ల విద్య, పిల్లలు, ప్రేమ మరియు సృజనాత్మక విషయాలలో ఇది ఒక అద్భుతమైన మాసం. కానీ, మీ రాశిలో రాహువు, 7వ ఇంట్లో కేతువు ఉండటం వల్ల వ్యక్తిగత జీవితంలో మరియు భాగస్వామ్య సంబంధాలలో గందరగోళం, అసంతృప్తి ఉంటాయి.




మీ రాశిలో శని సంచారం (జన్మ శని) మరియు 12వ ఇంట్లో రాహువు ఉండటం వల్ల, వ్యక్తిగతంగా, వృత్తిపరంగా మరియు ఆర్థికంగా తీవ్రమైన ఒత్తిడి మరియు జాప్యాలను ఎదుర్కొంటారు. అయితే, మీ రాశ్యాధిపతి గురువు 4వ ఇంట్లో బలంగా ఉండటం మీకు ఒక వరం. ఇది కుటుంబ జీవితంలో ప్రశాంతతను, మానసిక స్థైర్యాన్ని అందించి, మిమ్మల్ని అనేక సమస్యల నుండి కాపాడుతుంది.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .
www.sumathimasapathrika.com

**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.

**రూ. 25 /-** రూపాయలు


సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**


ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక

రూ.200 విలువచేసే పుస్తకాలను

ఉచితంగా పంపబడును




చందా కట్టదలచిన వారు కింది

నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే

చెయ్యండి

7 8 9 3 1 1 1 9 8 5

చందా కట్టిన వారికి ప్రతి నెల

flip బుక్ పాస్ వర్డ్ తో

పంపబడును



వారం..వారం

# సుమతి సాహితీస్రవంతి

## సాహిత్య వార పత్రిక